తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM ఖమ్మం fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

8-1-2019 మంగళవారం సంపుటి : 24 సంచిక : 340 పేజీలు :16 వెల : 6.50

అగ్రవర్ణాలకూ 10%

రిజర్వేషన్లకు కేంద్ర కేబినెట్ ఆమోదం



నేడు లోక్‌సభకు బిల్లు.. 2 రాజ్యాంగ సవరణలకు సిద్ధం

సాలీనా రూ. 8లక్షల ఆదాయం.. లేదా 5 ఎకరాల భూమి..

1000 చదరపు అడుగుల స్థలం మించని వారు అర్హులు

ఇది ఎన్నికల జిమ్మిక్కుగా విమర్శించిన కాంగ్రెస్

రిజర్వేషన్ బిల్లుకోసం రాజ్యసభ ఒక్క రోజు పొడిగింపు

2లో

న్యూఢిల్లీ, జనవరి 7:అగ్రవర్ణాల్లో ఆర్థికంగా వెనుకబడిన వారికి జనరల్‌కేటగిరీలో పదిశాతం రిజర్వేషన్ అమలుచేసేందుకు కేంద్రమంత్రివర్గ సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగినమంత్రివర్గ సమావేశం ఇందుకు సంబంధించి ఒక బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నది. రాజ్యాంగసవరణ చేయాల్సి ఉన్నందున పార్లమెంటులో పదిశాతం రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెడుతున్నది. మంగళవారమే ఈ బిల్లు పార్లమెంటుకు వస్తున్నది. విద్యారంగంలోను, ఉద్యోగాల్లోను కూడా వీరికి పదిశాతం రిజర్వేషన్ అమలవుతుంది. ప్రభుత్వ కాలం ముగుస్తున్న దశలోను, దేశం మొత్తం ఈ ఏడాది ఎన్నికలకు వస్తున్న తరుణంలో ఈ రిజర్వేషన్ బిల్లు భారతీయ జనతాపార్టీకి, ఎన్‌డిఎ మిత్రపక్షాలకు భారీ ఓట్లవర్షం కురిపిస్తుందన్నది నిర్వివాదాంశం. ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ మాత్రం ఇదంతా ఎన్నికల జిమ్మిక్కులని పేర్కొన్నారు. దళితనాయకుడు రామ్‌దాస్ అథవాలే ఈ నిర్ణయాన్ని ఒక గొప్ప ఎత్తుగడగాపేర్కొన్నారు. కేంద్రం ఇప్పటికే రాజ్యాంగ సవరణ బిల్లును యోచిస్తోంది. మంగళవారం పార్లమెంటులో ఈ శీతాకాలసమావేశాల్లోనే ప్రవేశపెడుతోంది. శీతాకాలం సమావేశాల చివరిరోజున ఈ బిల్లు ప్రవేశపెట్టి రాజ్యాంగపరంగా రెండు సవరణలు తీసుకువస్తోంది. 15,16 అధికరణాలకు సవరణలు చేస్తుంది. ఉద్యోగాలు, విద్యాసంస్థల్లోప్రవేశాల్లో ఎలాంటి వివక్ష ఉండకూడదని ఈ సవరణలు చేస్తున్నది. సాలీనా ఎనిమిది లక్షల ఆదాయం ≫2



72 ఏళ్ల రికార్డు బద్దలు

ఆసీస్‌గడ్డపై కోహ్లీసేన నయా చరిత్ర

నెరవేరిన టీమిండియా దశాబ్దాల కల

2-1తో భారత్ చారిత్రక సిరీస్ విజయం

ఆస్ట్రేలియా గడ్డపై కోహ్లీసేన చరిత్ర సృష్టించింది. బోర్డర్- గవాస్కర్ టెస్టు సిరీస్‌ను కైవసం చేసుకుని రికార్డులు తిరగ రాసింది. 4 టెస్టుల సిరీస్‌ను భారత్ కైవసం చేసుకుంది.

ఆటలో

ఎవరున్నా వదిలేది లేదు..

స్మగ్లింగ్‌పై ఉక్కుపాదం



సోమవారం ప్రగతిభవన్‌లో పర్యావరణ పరిరక్షణ- అడవుల పెంపకంపై సమీక్ష చేసిన సిఎం కెసిఆర్

ఏడాదికి 100 కోట్ల మొక్కలు

కలప స్మగ్లింగ్ అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలపై ముఖ్యమంత్రి కెసిఆర్ సమీక్ష

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి7: రాష్ట్రంలో ఎట్టి పరిస్థితుల్లో కలప స్మగ్లింగ్‌కు అవకాశంలేని విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ≫2



రిపబ్లిక్ డే శకటాల్లో రాష్ట్రానికి

ఝలక్

ఎపి, తెలంగాణ శకటాలను తిరస్కరించిన కమిటీ

3లో

నేటి నుంచి సమ్మె

స్తంభించనున్న రవాణా.. బ్యాంకుల బంద్

15లో

కాళేశ్వరం ప్రాజెక్టు తరహాలోనే

పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతలు

ప్రాజెక్టుల నిర్మాణం, నిర్వహణ కోసం విధి విధానాలు

గోదావరి, కృష్ణా బేసిన్‌లో రాష్ట్ర నీటి వాటా వినియోగంపై వ్యూహం

సాగునీటి ప్రాజెక్టులపై సిఎం కెసిఆర్ సుదీర్ఘ సమీక్ష

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి7: సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, నిర్వహణ కోసం విధి విధానాలు రూపొందించాలని టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అధికారులను ఆదేశించారు. తెలంగాణలో కోటీ ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా గోదావరి, కృష్ణా బేసిన్లలో రాష్ట్రానికున్న నీటి వాటాను వినియోగించుకునే వ్యూహం అమలు చేయాలన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం వస్తేనే, ప్రాజెక్టులన్నీ పూర్తి చేసి, సాగునీళ్లు అందిస్తారనే విశ్వాసంతో ప్రజలు తమకు మరోసారి అవకాశం ఇచ్చారన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని,ఈ టర్మ్‌లో అన్ని ప్రాజెక్టులు నూటికి నూరు శాతం పూర్తి చేస్తామన్నారు. దీనికి అధికారులు,వర్క్ ఏజెన్సీలు సహరించాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టు మాదిరిగానే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని శరవేగంగా పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. ప్రాజెక్టుల నిర్మాణానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించడంతో పాటు ఇతర ఆర్థికసంస్థల నుంచి కూడా నిధులు సేకరిస్తామని చెప్పారు. ప్రాజెక్టులు పూర్తయిన ≫2

నెలలో 'భగీరథ' పూర్తి!



తెలంగాణభవన్‌లో సోమవారం నాగార్జున సాగర్ కార్యకర్తలతో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న కెటిఆర్

ఫ్లోరోసిస్‌ను తరిమికొడతాం!

జానారెడ్డి, ఉత్తమ్‌లు నల్గొండ జిల్లాలో ఫ్లోరోసిస్ సమస్యపై దృష్టి పెట్టలేదు!

16 మంది ఎంపీలను గెలిపిస్తే ఢిల్లీ గద్దెపై ఎవరుండాలో తెలంగాణ నిర్ణయిస్తుంది

ఏ ఎన్నిక జరిగినా గులాబీజెండా రెపరెపలాడేందుకు కార్యకర్తలు శ్రమించాలి

టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్, జనవరి 7 ప్రభాతవార్త: ప్రతిఇంటికి నల్లా నీళ్లు ఇచ్చే మిషన్ భగీరథ రాబోయే నెల రోజుల్లో పూర్తి కాబోతుందని.. ఫ్లోరోసిస్‌ను శాశ్వతంగా తరిమికొడతామని టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ తెలిపారు. నల్లగొండలో ఫ్లోరోసిస్ సమస్యపై టిఆర్ఎస్ పోరాడితే ఆనాడు మంత్రులుగా ఉన్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జానారెడ్డిలు పట్టించుకోలేదని ఆయన మండిపడ్డారు. నల్గొండ జిల్లాలో 2 లక్షల మంది జీవచ్ఛవాలుగా ఉన్నా..కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వం పట్టించుకోలేదని దుయ్యబట్టారు. కిరణ్‌రెడ్డి సొంత జిల్లా చిత్తూరుకు 9 వేల కోట్లు తీసుకుపోతుంటే కాంగ్రెస్‌లోని తెలంగాణ మంత్రులు నోరు మెదపలేదని కేటిఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణభవన్‌ల సోమవారం నాగార్జునసాగర్ నియోజకవర్గానికి చెందిన వివిధ పార్టీల నేతలు, కార్యకర్తలు గులాబీ కండువాలు కప్పుకున్నారు. ఈసందర్భంగా కేటిఆర్ మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ విజయం సామాన్య విజయం కాదని..ఓటుతోనే కాంగ్రెస్, బిజెపిలకు ప్రజలు బద్ధిచెప్పారన్నారు. బిజెపి, కాంగ్రెస్ ≫2

పంచాయతి ఎన్నికలకు నామినేషన్ ఘట్టం

39832 వార్డులకు నోటిఫికేషన్

14లో



తెలంగాణభవన్‌లో సోమవారం నాగార్జున సాగర్ కార్యకర్తలతో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న కెటిఆర్

నెలలో 'భగీరథ' పూర్తి!

పార్టీల అగ్రనేతలు తెలంగాణలో ప్రచారం చేసినా.. వారి డొల్ల మాటలకు తెలంగాణ ప్రజలు పడిపోలేదన్నారు. తండాల్లో చైతన్యం వచ్చింది కాబట్టే జానారెడ్డిని ఇన్నేళ్లు ఏం చేశావు అని నిలదీశారన్నారు. గ్రామ పంచాయతీలుగా చెస్తామని దశాబ్దాలుగా చెప్పారు కానీ..కేసిఆర్ సిఎం అయిన తర్వాతే 3400 తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత సిఎం కేసిఆర్‌దేనని కేటిఆర్ పేర్కొన్నారు. 12 వేలకు పైగా గ్రామ పంచాయతీలుంటే అందులో 25% గిరిజనులే సర్పంచ్‌లు కాబోతున్నారన్నారు. ఇతర పార్టీల నుంచి మహామహులు కాలికి బలపం కట్టుకుని తిరిగినా తెలంగాణ ప్రజలు ధృడసంకల్పంతో టిఆర్ఎస్‌ను గెలిపించారని వారిని కేటిఆర్ పేర్కొన్నారు. నల్గొండలో జనారెడ్డి సహా మహామహులు మట్టి కరిచారన్నారు. నల్గొండలో టిఆర్ఎస్‌యే నైతికంగా అన్ని స్థానాలు గెలుచుకుందన్నారు. ట్రక్కు గుర్తు వల్లే నకిరికేల్‌ల ఓడామని ఆయన చెప్పారు. మంత్రులుగా ఉన్నప్పుడు జానారెడ్డి, ఉత్తమ్‌లు నల్గొండ జిల్లాలో ఫ్లోరోసిస్ సమస్యపై దృష్టి పెట్టలేదని విమర్శించారు. జానా, ఉత్తమ్‌లు పదవులు పట్టుకున్నారు కానీ.. ప్రజల కోసం ఆలోచన చేయలే దన్నారు. మిషన్ భగీరథ సమర్ధుడైన సిఎం కేసిఆర్ ఉండబట్టే సాధ్యపడిందన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత పరిపాలన సౌలభ్యం కోసం కొత్తగా జిల్లాలు, మున్సిపాలిటీలు, మండలాలు, గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేసుకున్నామన్నారు. నల్గొండ ప్రజల రుణం తీర్చుకోవడానికి చేయాల్సిన కార్యక్రమాలుచేస్తామన్నారు. హాలియా, నందికొండ మున్సిపాలిటీలకు నిధులిచ్చి,అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వంలో మాట్లాడుతానన్నారు. నెల్లికల్లు లిఫ్ట్ పథకం వస్తుంది కాబటి దీని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి తొందరగా పనులు పూర్తయ్యేందుకు కృషిచేస్తానని కేటిఆర్ హామీ ఇచ్చారు. తెలంగాణను ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కేసిఆర్ అహర్నిశలు పనిచేస్తున్నారని కేటిఆర్ కొనియాడారు. కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు కావాల్సిన మ్యాజిక్ నంబర్ 273 కాంగ్రెస్‌కు, బిజెపికి వచ్చే పరిస్థితి కనిపించడం లేదని కేటిఆర్ వ్యాఖ్యానించారు. ఈ2పార్టీలకు కలిపి కూడా మ్యాజిక్ నంబర్ రాకపోవచ్చునన్నారు. 16 ఎంపీ స్థానాలు కేసిఆర్‌కు గెలిపించి ఇస్తే ఢిల్లీ గద్దెపై ఎవరు ఉండాలో తెలంగాణ ప్రజలు నిర్ణయిస్తారన్నారు.

తల్లిదండ్రులకు కన్నీళ్లే మిగిలాయి

కుటుంబాన్ని చిదిమేసిన రోడ్డు ప్రమాదం
మాకు దిక్కేదంటూ మిన్నంటిన రోదనలు
చివరి చూపు కోసం ఎదురుచూస్తున్న గ్రామం



రోదిస్తున్న కుటుంబ సభ్యులు



పుదుక్కోటైలో మరణించిన ప్రవీణ్‌గౌడ్



గతంలో రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన నవీన్

మెదక్ ప్రభాతవార్త ప్రతినిధి: శబరిమల యాత్రకు తిరిగి వస్తున్న క్రమంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో జిల్లలోని నర్సాపూర్ మండలానికి చెందిన 11 మంది మృత్యువాత పడ్డ సంగతి తెలిసిందే. మృతుల కుటుంబాల్లో ఒక్కొక్కరి బాధ వర్ణతీతంగా మారింది. అందులో ప్రవీణ్ కుటుంబ సభ్యుల పరిస్థితి మరి దయనీయంగా మారింది. ఈ ప్రమాదం వారికి తీరని శోకాన్ని మిగిల్చింది. గతంలో జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో జరిగిన ప్రవీణ్ సోదరుడు నవీన్‌గౌడ్ మృతి చెందాడు. తమ పెద్దకుమారుడు ఇక లేడు అని ఇప్పుడిప్పుడే చిన్న కుమారుని ఆశలు పుట్టకుని బ్రుతుకుతతున్న ఆ తల్లిదండ్రులకు ఈ ప్రయాదం కన్నీళ్ళే మిగిల్చాయి. తమకు ఆ దేవుడు ఇచ్చిన ఇద్దరు కుమారులు తమ కళ్ళ ముందే మరణించడంతో వారు పడే ఆవేదనను ఎవరు ఓదార్చలేకపోతున్నారు. తమ ఇద్దరు కుమారులు మరణించడంతో ఇక ఎవరి కోసం బ్రతాకాలంటూ రోదిస్తున్న తల్లిదండ్రుల రోదనలు అందరి చేత కంట తడి పెట్టిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే మెదక్ మండలంలోని మగ్దూంపూర్(గడ్డమాన్‌పల్లి) గ్రామ మాజీ సర్పంచి ప్యాట శ్రీనివాస్‌భాగ్య దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. వీరిద్దరు వారి అమ్మమ్మతాతయ్యలు అయిన అంజాగౌడ్‌లక్ష్మిల వద్ద నర్సాపూర్ మండలంలోని చిన్నచింతకుంట గ్రామంలో ఉండేవారు. అందదులో నవీన్ గౌడ్(20) గత తొమ్మిది సంవత్సరాల క్రితం బైక్‌పై వెళుతూ ట్రక్టర్ ఢీకొనడంతో మృతిచెందాడు. అప్పటికే పెద్ద కుమారుడు మరణించడంతో తీవ్ర మనోవేదనకు గురై ఆ తల్లిదండ్రులు ఇప్పుడిప్పుడే చిన్న కుమారుడు ప్రవీణ్‌ను చూసుకుంటూ ఆ బాధను దిగమింగుతున్నారు. కానీ ఆ దేవుడు ఆ ఆనందాన్ని ఎక్కువ రోజులు మిగల్చలేదు. అమ్మమ్మ దగ్గరే ఉంటున్న చిన్న కుమారుడు ప్రవీణ్(22) తోటి స్నేహితులతో కలిసి శబరిమాల అయ్యప్ప స్వామి దర్శనానికి వెళ్ళాడు. తిరిగి వస్తున్న క్రమంలో తమిళనాడు పుదుక్కొట్టై వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆ తల్లిదండ్రుల రోదనలు అందరిని కంటతడి పెట్టిస్తున్నాయి. ఉన్న ఇద్దరు కుమారులు రోడ్డు ప్రమాదంలోనే చనిపోవడం వారితో వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులను ఒక్కసారిగా తీవ్ర విషాదంలోకి నెట్టంది. ఈ ప్రమాదంతో కుటుంబ పెద్దను కోల్పోయిన వారు కొందరు అయితే మరికొంత మందికి పుత్ర శోకాన్ని మిగిల్చింది. ఇటివలే వివాహం అయిన ఖాజీపేటకు చెందిన జెర్రి మహేశ్ భార్య అనుషా రోదనలు అందరిని కంటతడి పెట్టిస్తున్నాయి.

చివరి చూపుకోసం ఎదురుచూపులు....

ఈ ప్రమాదంలో మృతిచెందిన 11 మంది కుటుంబ సభ్యులు వారి వాళ్ళను చివరి చూపు చూసుకోవడానికి అశ్రునయనాలతో ఎదురుచూస్తున్నారు. నర్సాపూర్ మండలంలోని చిన్నచింతకుంట, రెడ్డిపల్లి, ఖాజీపేట్, మంతూర్ గ్రామాల్లో విషాదచాయలు అలుముకున్నాయి. వారి కుటుంబ సభ్యులతో పాటు బంధుమిత్రుల రోదనలతో మారుమ్రోగుతున్నాయి. మృతులతతో పాటు క్షతగాత్రులను తీసుకురవడానికి ఆదివారం బయలుదేరిన అధికారులు, నాయకులు తమిళనాడులోని పుదుకొట్టేంకు చేరుకున్నారు. అక్కడి అధికారులు, వైద్య సిబ్బంది సకాలలో స్పందించి వారికి చికిత్సలు నిర్వహిస్తున్నట్లు వారు క్షతగాత్రుల కుటుంబ సభ్యులకు తెలియచేశారు. అదేవిధంగా మరణించిన వారికి పోస్టుమర్టం నిర్వహించి అప్పగిస్తారని వారి మృతదేహాలు మంగళవారవ వారి వారి గ్రామాలకు చేరుకోనున్నట్లు తెలుస్తుంది.

వార్తాఫలం

మేషం: అన్ని రంగాల వారి పరిస్థితులు అనుకూలిస్తాయి. శుభాలు పొందుతారు.

వృషభం: ఇరు వర్గాల సమీక్షలు చేస్తారు. వ్యవహారములు పరిష్కరిస్తారు. సామాన్య లాభం.

మిథునం: ఇరు వర్గాల సమీక్షలు చేస్తారు. వ్యవహారములు పరిష్కరిస్తారు. సామాన్య లాభం.

కర్కాటకం: అన్ని రంగాల వారి పరిస్థితులు అనుకూలిస్తాయి. శుభాలు పొందుతారు.

సింహం: భూ గృహ లాభం. సోదరులచే ప్రయోజనం, కుటుంబ సౌఖ్యం, కోపంగా ఉంటారు.

కన్య: ఈ రోజు అన్ని రంగాలవారి పరిస్థితులు అనుకూలిస్తాయి. శుభాలు పొందుతారు.

తుల: ఆర్థిక వ్యయాలు తగ్గుటకు ప్రణాళిక ఏర్పాటు చేసుకొనుట మంచిది. భగవత్ చింతన.

వృశ్చిక: అన్ని రంగాల వారి పరిస్థితులు అనుకూలిస్తాయి. శుభాలు పొందుతారు.

ధనస్సు: ఆర్థిక వ్యయాలు తగ్గుటకు ప్రణాళిక ఏర్పాటుచేసుకొనుట మంచిది. భగవత్ చింతన.

మకరం: అన్ని రంగాలవారి పరిస్థితులు అనుకూలిస్తాయి. శుభాలు పొందుతారు.

కుంభం: ఆర్థిక వ్యయాలు తగ్గుటకు ప్రణాళిక ఏర్పాటుచేసుకొనుట మంచిది. భగవత్ చింతన.

మీనం: ఉద్యోగులకు యోగం బాగుంది. చెడుకాలం సంప్రాప్తమున్నా ఆందోళన వద్దు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

రాజ్యసభ ఒకరోజు పొడిగింపు

న్యూఢిల్లీ, జనవరి 7: పార్లమెంటు శీతాకాలస మావేశాల్లో రాజ్యసభ సమావేశాలను ఒకరోజు పొడిగించారు. అగ్రవర్ణపేదలకు 10శాతం రిజర్వేషన్ బిల్లుకు రాజ్యాంగ సవరణ బిల్లునుప్రవేశపెట్టాల్సి రావడంతో బుధవారం వరకూ రాజ్యసభను పొడిగించారు. సాధారణ కేటగిరీలో ఆర్థికంగా వెనుకబడిన తరగతుల ప్రజలకు 10% ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో రిజర్వేషన్లు కల్పించేందుకు నిర్ణయించిన సంగతి తెలిసిందే. సోమవారం మోడీ అధ్యక్ష తన జరిగిన కేబినెట్ భేటీలో10% రిజర్వేషన్‌ను ఆమోదించినసంగతి తెలిసిందే. ఇందు కోసం రాజ్యాంగంలోని 15,16 అధికరణాలను సవరించాల్సి ఉంది. వాటిలో కొత్తసెక్షన్లను జోడిస్తారు. సభలో మూడింటరెండొంతుల మెజార్టీతో బిల్లు ఆమోదం పొందాల్సి ఉంది.

పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతలు

తర్వాత కూడా వాటినిర్వహణ కోసం అవసరమైన నిధులను బడ్జెట్‌లో కేటాయిస్తామని వెల్లడించారు. రైతులకు సాగునీరు ఇవ్వడంతో పాటు పరిశ్రమలకు, మంచినీటికి కూడా ఎంత నీరు అవసరమవుతుందో లెక్క కట్టి, ఏ ప్రాజెక్టు నుంచి ఎంత నీరు వాడాలో నిర్ణయించాలన్నారు. ప్రాజెక్టుల నుంచి వచ్చే నీటితో మొదట చెరువులు నింపడానికి ప్రాధాన్యత ఇవ్వాలని సిఎం ఆదేశించారు. దీని కోసం ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. ఏ ప్రాంతంలో అయినా ప్రాజెక్టు పనులు పూర్తి కావడానికి ఆలస్యమైనా సరే, చెరువులు నింపడానికి కావాల్సిన ఏర్పాట్లు మాత్రం యుద్ధ ప్రాతిపదికన జరగాలని చెప్పారు. ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కెసిఆర్ సాగునీటి ప్రాజెక్టులపై సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఇటీవలే అన్ని ప్రాజెక్టుల పనులను స్వయంగా సందర్శించి వచ్చిన రిటైర్డ్ ఇంజనీర్లు,వివిధ ప్రాజెక్టు పనులను పర్యవేక్షిస్తున్న అధికారులు,ప్రభుత్వ ముఖ్య అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ప్రతీ ప్రాజెక్టు పురోగతపై రిటైర్డ్ ఇంజనీర్ల బృందం ముఖ్యమంత్రికి వివరించింది. ఈ సందర్భంగా ఎక్కడ ఏ లోపం ఉందో చర్చించి, అక్కడికక్కడే లోపాన్ని సవరించడానికి అధికారులకు సూచనలు చేశారు. పనుల్లో జాప్యం జరుగుతున్నచోట,జాప్యానికి కారణాలు తెలుసుకుని పరిష్కార మార్గాలు చూపారు. పనుల్లో నిర్లక్ష్యం వహించే వర్క్ ఏజెన్సీలను మార్చాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

తెలంగాణ రాష్ట్రం కోసం ప్రజలు దశాబ్దాల తరబడి పోరాడారు. ప్రాణాలు కూడా అర్పించారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే సాగు నీరు వస్తుందని ఆశపడ్డారు. మొదటి టర్మ్‌లో సాగునీటి ప్రాజెక్టులను ప్రారంభించాం. మిషన్ కాకతీయ ద్వారా చెరువులు పునరుద్ధరించే పనులు చేపట్టాం. అన్ని పనులు పురోగతిలో ఉన్నాయి. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో టిఆర్ఎస్ ప్రభుత్వానికున్న విశ్వసనీయతను ప్రజలు గుర్తించారు. ప్రాజెక్టులు పూర్తి చేయడం ఈ ప్రభుత్వం వల్లనే అవుతుందని నమ్మారు. 75 శాతం ఇదే కారణంతో టిఆర్ఎస్‌కు మళ్లీ ఓటు వేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేసి, సాగునీరు అందించాం. వలసలు పోయిన వారు వాపస్ వచ్చారు. ఈ పరిస్థితిని చూస్తే అక్కడి ప్రజలు 13సీట్లలో టిఆర్ఎస్‌ను గెలిపించారు. ఈ టర్మ్‌లో ప్రాజెక్టులన్నీ పూర్తి చేసి, తెలంగాణలో కోటీ ఎకరాల్లో నీరు పారించాల్సిన బాధ్యత మనపై ఉంది. ఐదేళ్ల పూర్తి సమయం మనకుంది. రాజకీయ సుస్థిరత ఉంది. నిధులకు కొరత లేదు. రైతులకు సాగునీరు అందివ్వడమే ధ్యేయంగా పనిచేయడానికి పునరంకితమవుదాం' అని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

దుమ్ముగూడెం వద్ద నిర్మిస్తున్న సీతారామ ప్రాజెక్టు ద్వారా ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయాలి. మే నెలలో కూడా దుమ్ముగూడెం వద్ద ఆ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటితో నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలోని ఆయకట్టుకు నీరివ్వాలి. బయ్యారం వరకు నీటిని తీసుకురావాలి. ఎస్ఆర్ఎస్పీ ఆయకట్టుకూ నీరు అందాలి. ఈ అంశాలను దృష్టిలో పెట్టుకుని అవసరమైన నిర్మాణాలు చేపట్టాలి' అని ముఖ్యమంత్రి చెప్పారు. 'ఉమ్మడి మహబూబ్‌నగర్,నల్లగొండ, రంగారెడ్డి(ప్రస్తుత వికారాబాద్) జిల్లాలకు సాగునీరు అందివ్వడానికి ఉద్దేశించిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం వేగం పెరగాలి. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడం ద్వారా మహబూబ్‌నగర్ జిల్లా ప్రజల్లో ప్రభుత్వంపై ఎంతో నమ్మకం వచ్చింది. పాలమూరు ప్రాజెక్టును పూర్తి చేసి,మహబూబ్‌నగర్ జిల్లాను సస్యశ్యామలం చేయాలి. శ్రీశైలం సోర్స్ నుంచి 70 టిఎంసీల వరకు తీసుకునే అవకాశం ఉంది. మహబూబ్‌నగర్‌జిల్లా ప్రజలకు ఎంతో మేలు చేసే ఈ ప్రాజెక్టును ఆ జిల్లాకు చెందిన రాజకీయ నాయకులే కోర్టుల్లో కేసులు వేసి అడ్డుకున్నారన్నారు.

వారం - వర్జ్యం

8-1-2019 మంగళవారం
శ్రీ విళంబినామ సంవత్సరం,
దక్షిణాయణం, మార్గశిరమాసం,
శుక్లపక్షం, కార్తి-పూర్వాషాఢ
శు విదియ ఉ.11.54
శ్రవణం రా.11.41
వ. రా. తె. 4.13-6.01వ
రా.మ.3.00-4.30
యమ ఉ. 9.00-10.30

స్మగ్లింగ్‌పై ఉక్కుపాదం

ఆదేశించారు. పోలీసుల సహకారంతో కలప స్మగ్లింగ్‌కు పాల్పడే వారిపై పడి యాక్ట్ నమోదు చేయాలని చెప్పారు. కలప స్మగ్లర్లు ఎంతటి వారైనా,ఎంత పలుకుబడి కలిగిన వ్యక్తయినా ఏ రాజకీయ పార్టీకి చెందినా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలో పర్యావరణ పరిరక్షణను నాలుగు విభాగాలుగా విభజించుకుని చర్యలు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా కోట్లాది మొక్కల పెంపకం, అడవి పునరుద్దరణ, హైదరాబాద్ నగరం లోపలా బయటా పచ్చదనం పెంచడం, కలప స్మగ్లింగ్ అరికట్టడంపై కార్యాచారణ రూపొందించుకుని రంగంలోకి దిగాలని సిఎం సూచించారు. పర్యావరణ పరిరక్షణ,అడవుల పెంపకంపై ముఖ్యమంత్రి కెసిఆర్ సోమవారం ప్రగతి భవన్‌లో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. అడవుల్లో సహజంగా చెట్లు పెరుగుతాయి. అడవుల ద్వారా లభించే పచ్చదనమే ఎక్కువ. ఓవైపు అడవులు నశించిపోతుంటే,హరితహారం లాంటి కార్య క్రమాల ద్వారా ఎన్ని చెట్లు పెంచినా పెద్దగా ప్రయోజనం ఉండదు. అడవులను కాపాడితే పచ్చదనం కాపాడినట్లే, అడవులను కాపాడడమంటే,భూమి ధర్మాన్ని కాపాడినట్లే,కలప స్మగ్లింగ్ వల్ల అడవులకు పెద్ద ముప్పు వాటిల్లుతుంది. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో కలప స్మగ్లింగ్ జోరుగా సాగుతున్నది,కొందరు కలప స్మగ్లింగ్ చేయడమే పనిగా పెట్టుకున్నారు. అలాంటి ప్రాంతాలను, వ్యక్తులను గుర్తించాలి. అక్కడ నిబద్ధత కలిగిన అధికారులను నియమించాలి. కలప స్మగ్లింగ్ అరికట్టడమే లక్ష్యంగా వారు పనిచేయాలి. పోలీసుల సహకారంతో అటవీ శాఖ అధికారులు కార్యాచరణ రూపొందించాలి.సాయుధ పోలీసుల అండతో కలప స్మగ్లింగ్‌ను నూటికి నూరు శాతం అరికట్టాలి.కలప స్మగ్లింగ్‌కు పాల్పడేవారు ఎవరైనా సరే ఉపేక్షించవద్దు, కఠిన చర్యలు తీసుకోవాలి. వారికి సహరించే అధికారులను గుర్తించి చర్యలు తీసుకోవాలి. రాజకీయ నాయకులు ఎవరైనా స్మగ్లింగ్‌కు పాల్పడినా వదిలిపెట్టవద్దు, టిఆర్ఎస్ నాయకులు ఎవరైనా ఈ పనిచేస్తే ముందు వారిపైనే చర్యలు తీసుకోండి. గతంలో నక్సలైట్ల కారణంగా అడవుల్లోకి వెళ్లడం సాధ్యం కావట్లేదు అని సాకులు చెప్పేవారు. ఇప్పుడు అలాంటి సమస్య కూడా లేదు. అడవులను కాపాడడమే లక్ష్యంగా పనిచేయండి. పోలీస్,అటవీ అధికారులు సంయుక్త సమావేశం ఏర్పాటు చేసుకుని కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలి' అని ముఖ్యమంత్రి ఆదేశించారు. కొందరు పలుకుబడి కలిగిన వ్యక్తులు ఇండ్లు నిర్మించుకునే సందర్భంలో తాము ఎంత కావాలంటే అంత కలప అందిస్తామని కొందరు అధికారులు తరచూ చెపుతుంటారని సిఎం చెప్పారు. అడవుల్లో చెట్లు నరకడం వల్లే ఈ కలప సమకూరుతున్నదని, ఇలాంటి అక్రమాన్ని అరికట్టాలని సూచించారు. కట్టె కోత మిషన్ల(సామిల్స్) నిర్వహణపై కూడా నియంత్రణ ఉండాలని, కొత్తగా ఎలాంటి సామిల్స్‌కు అనుమతి ఇవ్వవద్దన్నారు. అడవులను రక్షించడంతో పాటు, చెట్ల నరకివేత వల్ల పోయిన అడవిని పునరుద్దరించడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. రూట్ స్టాక్‌ను ఉపయోగించుకుని అడవుల పునరుద్దరణ చేపట్టాలని సూచించారు. సామాజిక అడవుల అభివృద్ధి కన్నా,అటవీ ప్రాంతంలో అడవి పెంచడం సులువు, ఎక్కువ ఉపయోగం' అని సిఎం అన్నారు.

తెలంగాణకు హరితహారం కార్యక్రమం కింద ప్రతీ ఏటా నాటే మొక్కల సంఖ్యను పెంచాలి. వచ్చే వర్షాకాలం నుంచి ఏడాదికి వంద కోట్ల చొప్పున మొక్కలు నాటాలి. దీనికి అవసరమైన కార్యాచరణ రూపొందించాలి' అని ముఖ్యమంత్రి చెప్పారు.

హైదరాబాద్ నగరం పరిధిలో లక్షా 50వేల ఎకరాల అటవీ బ్లాకులున్నాయి. కానీ అందులో చెట్లు లేవు. ఈ అటవీ బ్లాకుల్లో పెద్ద ఎత్తున చెట్లు పెంచాలి. దేశ రాజధాని నగరం ఢిల్లీలో ప్రస్తుతం విపరీతమైన వాయు కాలుష్యం ఉంది. చెట్లు లేకపోవడం, వాహన కాలుష్యం వల్ల ఈ పరిస్థితి వచ్చింది. హైదరాబాద్ నగరంలో కూడా వాహనాల సంఖ్య పెరుగుతోంది. కాలుష్యం పెరుగుతోంది. దీన్ని నివారించాలంటే చెట్లు పెంచడం ఒక్కటే మార్గం. అన్ని పార్కులు, అటవీ బ్లాకుల్లో విరివిగా చెట్లు పెంచాలి. వాటిలో వాకింగ్ పాతులు కూడా నిర్మించి ఉపయోగంలోకి తేవాలి' అని ముఖ్యమంత్రి సూచించారు.

చెట్ల పెంపకం కార్యక్రమానికి నిధుల కొరత లేదని సిఎం అన్నారు. కాంపా నిధులు, నరేగా నిధులు, బడ్జెట్ నిధులు, నగర పాలక సంస్థల నిధుల ద్వారా వచ్చే నిధులు అందుబాటులో ఉన్నాయన్నారు. పచ్చదనం పెంచడానికి తీసుకునే చర్యలకు నిధుల కొరత ఉండదని,చిత్తశుద్ధితో పనిచేయాలని సిఎం కోరారు. సిఎం కెసిఆర్ వద్ద జరిగిన సమావేశంలో హోమ్ మంత్రి మహమూద్ అలీ,ప్రభుత్వ ముఖ్య సలహాదారు రాజీవ్‌శర్మ, సలహాదారు అనురాగ్ శర్మ,సిఎస్ఎస్ కె జోషి, డిజిపి మహేందర్‌రెడ్డి, పిసిసిఎఫ్ పికె ఝా, సీనియర్ అధికారులు ఎస్.నర్సింగ్‌రావు, రామకృష్ణారావు, రాజీవ్ త్రివేది, నిరంజన్‌రావు,స్మితా సభర్వాల్,రాజశేఖర్‌రెడ్డి,భూపాల్‌రెడ్డి,ప్రియాంక వర్గీస్,పలువురు అటవీశాఖ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

అగ్రవర్ణాలకూ 10%

కలిగిన కుటుంబాలు, లేదా ఐదెకరాల వ్యవసాయ భూమి మించని వారు వెయ్యిచదరరపు అడుగుల స్థలం ఏదేనిపట్టణంలోను, వంద చదరపు అడుగుల ఇల్లు నోటిఫైడ్ మున్సిపల్‌ప్రాంతంలో ఉన్న కుటుంబాలు ఈరిజర్వేషన్ కోటాకు అర్హులుగా కేంద్రం ప్రకటించింది. ఈవర్గాలు ఎంతోకాలంనుండి తమను వెనుకబడిన తరగతులుగాగుర్తించాలని, ఒబిసి కేటగిరిగా గుర్తించి 27శాతం ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యాసంస్థల్లోప్రవేశాల్లో కోటాను కల్పించాలని డిమాండ్ చేస్తూవస్తున్నాయి. ప్రస్తుత నిర్ణయం వల్ల బిజెపి కూటమికి ఎగువ కులాల ఓటుబ్యాంకును భారీగా రాబట్టుకునే అవకాశం కలుగుతున్నది. బిజెపికి మద్దతిస్తున్న కులాల్లో మూడు ఎగువకులాల మద్దతు ఇపుడు దండిగా లభించనున్నది. ఇతర వెనుకబడిన కులాలు(ఒబిసి), కొత్త దళిత ఉపకులాలను మరో రెండు స్తంభాలుగా బిజెపి భావిస్తోంది. గత ఏడాదిబిజెపి ప్రభుత్వం ఎస్‌సిఎస్టీ చట్టాన్నికొంతమేర సవరించేందుకుప్రయత్నించింది. భారీ ఎత్తున పెల్లుబికిన హింస నిరసనలతో తిరిగి ఎలాంటి మార్పులు చేయడంలేదన్న కేంద్రం వివరణ ఎగువకులాలకు ఆగ్రహం కలిగించింది. ఇటీవలి ఐదు అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమికి కారణం కూడా ఎగువకులాలేనని, అందువల్ల ఈ వర్గాలను తమవైపు మళ్ళించుకోవాలంటే తప్పనిసరిగా కొంత వారికి తోడ్పాటు కల్పించాలని బిజెపి కొత్త ఎత్తుగడ వేసింది. రానున్న సార్వత్రిక ఎన్నికలను ముందుగానే దృష్టిలో ఉంచుకుని బిజెపి ఎన్‌డిఎ ప్రభుత్వం ఈ ఎత్తుగడవేసిందని కాంగ్రెస్‌అధికార ప్రతినిధి అభిషేక్ సింఘ్వి వెల్లడించారు. నాలుగేళ్ల ఎనిమిదినెలల్లో ప్రభుత్వానికి ఈ ఆలోచన ఎందుకురాలేదని, ఎన్నికల నియమావళి ఇక అమలులోనికివస్తుందనగా హడావుడిగా చర్యలు తీసుకోవాల్సిన అవసరంఏమొచ్చిందని పేర్కొన్నారు. పార్లమెంటులోమెజార్టీ రాకుండా ఈ బిల్లును ఎలా ఆమోదింపచేసుకుంటుందని ఆయన ప్రశ్నించారు. మూడునెలలకు ముందు కోడ్ కూస్తుందనగా అత్యవసరంగా ఎందుకు ప్రవేశపెడుతున్నదో తెలుసని ఆయన పేర్కొన్నారు. రిజర్వేషన్ కోటా 50శాతానికి మంచకూడదన్న గరిష్టపరిమితి మీకు తెలియదా అని ఆయన ప్రధాని మోడీని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి రామ్‌దాస్ అథవాలే పదిశాతం ఎగువకులాలకు రిజర్వేషన్లు స్వాగతించారు. ఇతర పార్టీలు ఈ బిల్లుకు ఎలాంటి తిరస్కృతి చెప్పకూడదని, శీతాకాలసమావేశాలు చివరిరోజున పార్లమెంటులో ఏకగ్రీవంగా ఆమోదించాలనికోరారు. ఇదొక మాస్టర్‌స్ట్రోక్ అని మరిన్ని పోట్లు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని తమ నేత మోడీ శక్తివంతమైన బ్యాట్స్‌మాన్ అని రానున్నకాలంలో మరికొన్ని సిక్స్‌లు, ఫోర్లు ఉంటాయని అథవాలే పేర్కొన్నారు. రిపబ్లికన్‌పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు అయిన అథవాలే ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు అంటే ఎగువకులాల్లో బలహీనవమైన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించాలని కోరుతున్నారు. ఇప్పటికే ఒబిసిలు 27శాతం కోటా కోరుతున్న తరుణంలో ప్రభుత్వం నిర్ణయించిన 10శాతం రిజర్వేషన్‌తో ఎగువకులాల్లోని ప్రతిభావంతులకు మేలుజరుగుతుందని అంచనా.

SINGAM KUIL YELLOW MONDAY : Draw No:187 DrawDate on:07/01/19

SINGAM SERIES
1st Prize Rs.50,000/- 281798
2nd Prize Rs.7,000/- 58483
3rd Prize Rs.3,500/-
03079 08101 15343 15914 38847 42888 46943 49810 55712 91570
4th Prize Rs.200/-
0213 2097 2722 5919 5974 7073 8122 8752 9674 9992
5th Prize Rs.100/-
0533 2459 2839 4531 5443 5698 6782 8721 9343 9663
6th Prize Rs.50/-
0181 2406 4059 5190 6273 7506 8799
0184 2455 4110 5296 6349 7522 9020
0433 2478 4184 5552 6467 7613 9182
0558 2485 4215 5686 6508 7616 9251
0870 2544 4245 5694 6723 7765 9396
1135 2609 4470 5751 6806 7932 9404
1258 2806 4501 5849 6833 7985 9668
1266 2945 4696 5936 6853 8020 9716
1334 3044 4700 5947 6995 8221 9734
1440 3155 4734 6039 7147 8394 9944
1515 3442 4775 6041 7205 8419
1977 3448 4851 6056 7220 8426
2199 3597 4915 6088 7235 8576
2264 3657 5160 6128 7243 8618
2378 3977 5180 6196 7493 8647

KUIL SERIES
1st Prize Rs.50,000/- 161177
2nd Prize Rs.7,000/- 73791
3rd Prize Rs.3,500/-
09574 30997 32334 50808 57322 67930 74259 77265 92333 96125
4th Prize Rs.200/-
0536 1927 2219 3770 5360 6189 6340 7347 8447 9094
5th Prize Rs.100/-
0854 4011 4750 5080 5319 6337 6665 9145 9201 9440
6th Prize Rs.50/-
0019 2083 3634 4872 5839 7249 8809
0139 2094 3816 5017 5841 7365 8833
0214 2132 3981 5128 5850 7400 9202
0304 2168 4140 5148 5918 7558 9253
0658 2238 4175 5162 5993 7841 9582
0885 2339 4199 5195 6118 8213 9640
1111 2383 4235 5266 6155 8224 9664
1182 2415 4315 5285 6246 8234 9846
1289 2734 4350 5426 6362 8329 9912
1358 2877 4433 5441 6466 8388 9986
1519 2962 4570 5493 6717 8427
1671 3107 4582 5495 6720 8437
1753 3347 4649 5532 6768 8515
1759 3355 4654 5605 6802 8595
2036 3500 4865 5832 7162 8763

ROSA DEER ROYAL MONDAY : Draw No:187 DrawDate on:07/01/19

ROSA SERIES
1st Prize Rs.50,000/- 775493
2nd Prize Rs.7,000/- 43564
3rd Prize Rs.3,500/-
08988 09892 16138 57852 60833 67746 80001 81621 84122 97487
4th Prize Rs.200/-
0461 1710 1722 1769 3970 4295 6779 6930 7846 8969
5th Prize Rs.100/-
0592 0947 1732 2495 2520 2896 2988 3358 6274 9769
6th Prize Rs.50/-
0387 1891 3286 4804 6105 8128 9256
0408 1905 3344 4884 6121 8173 9330
0529 2030 3352 4891 6213 8202 9366
0563 2031 3469 4940 6220 8372 9529
0619 2055 3595 5166 6330 8416 9616
0809 2081 3665 5185 6561 8540 9642
0941 2294 3758 5210 6755 8561 9775
1024 2342 3776 5227 6784 8756 9814
1197 2377 3794 5277 6821 8858 9821
1329 2547 3834 5346 6822 8907 9915
1521 2797 3916 5382 6947 8916
1792 2864 4240 5491 7163 8929
1797 2974 4469 6084 7762 9054
1799 2984 4712 6087 7914 9119
1801 3141 4790 6091 7997 9215

DEER SERIES
1st Prize Rs.50,000/- 445541
2nd Prize Rs.7,000/- 29817
3rd Prize Rs.3,500/-
09804 10324 35368 41258 45032 46755 59368 64008 80773 91516
4th Prize Rs.200/-
2799 3604 3784 4146 4286 5709 6686 6772 7751 8317
5th Prize Rs.100/-
1810 2369 2675 3198 5431 6517 6543 7044 8350 9099
6th Prize Rs.50/-
0078 1860 3615 4380 5961 7580 9292
0338 1867 3669 4408 6011 7600 9385
0351 2157 3722 4644 6094 7612 9446
0712 2178 3777 4765 6114 7835 9538
0792 2297 3789 4985 6193 7850 9542
0998 2376 3995 5135 6264 8264 9735
1022 2437 4001 5141 6287 8565 9909
1078 2530 4037 5245 6515 8577 9913
1225 2672 4080 5275 6604 8625 9922
1246 2738 4112 5432 6745 8839 9961
1314 2960 4197 5505 6816 8943
1433 3226 4202 5525 6928 9168
1532 3293 4230 5734 7218 9221
1547 3315 4246 5760 7431 9266
1757 3551 4253 5776 7577 9268

THANGAM NALLANERAM LUCK MONDAY
Draw No:187 DrawDate on:07/01/19

THANGAM SERIES
1st Prize Rs.50,000/- 697365
2nd Prize Rs.7,000/- 80369
3rd Prize Rs.3,500/-
05007 10944 22460 44583 54094 67818 76603 86024 90460 96788
4th Prize Rs.200/-
1791 2590 3033 3333 3864 4965 8827 9085 9588 9911
5th Prize Rs.100/-
1108 1315 2555 2556 5019 5782 6584 6994 7639 8670
6th Prize Rs.50/-
0115 1766 2571 3765 5627 6918 8745
0341 1813 2642 3787 5807 7043 8899
0342 1823 2843 3829 6010 7246 8976
0479 1897 2928 4484 6016 7396 9120
0544 1920 2993 4485 6119 7596 9227
0617 1933 3009 4599 6282 7664 9332
0646 2022 3057 4673 6310 7722 9413
0789 2029 3091 4796 6320 7866 9700
0806 2270 3189 4935 6395 7896 9740
0829 2289 3285 5014 6505 8144 9786
1003 2396 3544 5016 6552 8311
1014 2397 3625 5040 6574 8552
1209 2436 3715 5047 6630 8611
1348 2453 3735 5065 6805 8635
1662 2543 3745 5204 6884 8698

NALLANERAM SERIES
1st Prize Rs.50,000/- 892463
2nd Prize Rs.7,000/- 19815
3rd Prize Rs.3,500/-
23967 36681 45380 48426 54756 55375 70083 70772 82652 87742
4th Prize Rs.200/-
0845 1454 1624 2073 2302 3613 4101 4772 6983 7705
5th Prize Rs.100/-
0939 1462 1550 2092 4142 4275 4384 6981 7177 9755
6th Prize Rs.50/-
0082 1953 2766 4417 6059 7797 9178
0634 2038 3034 4626 6313 7848 9204
0686 2075 3239 4668 6566 7876 9269
0788 2076 3240 4672 6664 8072 9312
0888 2117 3327 4687 6691 8169 9365
1026 2141 3472 4780 6907 8171 9552
1118 2242 3679 4921 6929 8177 9682
1168 2269 3686 5215 7096 8377 9687
1560 2310 3728 5280 7118 8485 9884
1751 2326 3749 5294 7191 8623 9901
1784 2391 3883 5623 7368 8762
1842 2449 4009 5635 7473 8797
1861 2492 4078 5650 7497 8805
1874 2540 4183 5756 7559 8857
1889 2560 4277 6036 7576 8952

KUMARAN VISHNU SUN MONDAY
Draw No:187 DrawDate on:07/01/19

KUMARAN SERIES
1st Prize Rs.50,000/- 283244
2nd Prize Rs.7,000/- 80586
3rd Prize Rs.3,500/-
10618 21042 25573 27253 40354 52914 66011 72912 83652 96068
4th Prize Rs.200/-
1291 2143 2916 4385 4751 5308 8150 8472 8825 9096
5th Prize Rs.100/-
3401 4021 5489 6237 6608 6796 7498 8017 8998 9409
6th Prize Rs.50/-
0212 1838 3806 5305 6535 7465 9483
0334 1913 4220 5363 6553 7588 9498
0360 2032 4383 5427 6658 7641 9522
0367 2184 4429 5598 6714 7749 9558
0745 2479 4548 5648 6804 7961 9607
0774 2541 4639 5657 6831 8015 9844
0802 2647 4665 5679 6950 8176 9950
0973 2723 4704 5716 6978 8190 9973
1141 2824 4770 5757 7046 8287 9977
1474 3029 4812 5908 7092 8441 9998
1526 3070 4934 5916 7268 8649
1657 3073 5048 6183 7316 8719
1690 3104 5078 6343 7324 8879
1748 3477 5151 6403 7382 9156
1835 3493 5234 6439 7414 9370

VISHNU SERIES
1st Prize Rs.50,000/- 338727
2nd Prize Rs.7,000/- 29045
3rd Prize Rs.3,500/-
15186 25210 26032 34543 42619 45257 48529 66574 68511 96902
4th Prize Rs.200/-
0036 0307 0388 1140 1518 4234 4270 5088 5265 8737
5th Prize Rs.100/-
0865 1909 3006 3321 4646 5196 5994 8729 9193 9463
6th Prize Rs.50/-
0114 1777 3402 4897 5968 7839 9140
0196 1816 3587 4932 6053 7907 9316
0226 1830 3683 5084 6133 8037 9359
0348 2010 3976 5112 6194 8212 9571
0621 2017 4030 5223 6210 8275 9575
0794 2077 4441 5270 6766 8292 9736
0798 2079 4450 5318 6887 8332 9779
0974 2166 4477 5421 7019 8505 9787
0999 2290 4601 5588 7084 8578 9868
1104 2412 4611 5595 7210 8601 9928
1114 2777 4652 5607 7374 8690
1190 2814 4739 5866 7521 8767
1224 2855 4741 5874 7691 8770
1458 2930 4763 5878 7729 8838
1701 2985 4771 5932 7812 8934

SWARNALAXMI PEARL MONDAY
Draw No:187 DrawDate on:07/01/19

SWARNALAXMI SERIES
1st Prize Rs.50,000/- 176190
2nd Prize Rs.7,000/- 18043
3rd Prize Rs.3,500/-
09523 09751 24721 25331 27874 67700 81733 93200 95006 98724
4th Prize Rs.200/-
0613 1592 1610 1642 2654 5171 8293 8621 8659 8673
5th Prize Rs.100/-
1037 3229 3523 5906 6022 6071 6715 6837 7962 9436
6th Prize Rs.50/-
0283 1210 1587 1805 2885 3407 4173 5004 5626 6055 6689 7369 8596 9229 9864
0576 1274 1647 1818 2887 3466 4256 5105 5674 6360 6747 7422 8720 9317 9949
0700 1332 1673 1952 2999 3933 4267 5208 5721 6385 6864 7440 8831 9338
0779 1373 1679 2098 3019 4038 4362 5256 5752 6412 6922 7545 8999 9448
0900 1383 1692 2156 3032 4097 4506 5312 5901 6431 7146 7683 9019 9541
1039 1470 1738 2209 3046 4114 4875 5326 5926 6614 7198 7901 9060 9641
1142 1527 1746 2514 3353 4126 4923 5490 6049 6644 7363 7987 9133 9813

ప్రగతిపథంలో లోటు బడ్జెట్ రాష్ట్రం

- సిఎం చంద్రబాబు చలువతోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి
- రు.5500 కోట్లతో 22వేల కిలోమీటర్ల రోడ్లు
- తిరువూరు నియోజకవర్గాభివృద్ధికి రు.216కోట్లు
- ప్రజాసేవే లక్ష్యంగా రాజకీయాల్లోకి..
- ఎపి ఐటి మంత్రి నారా లోకేష్



ప్రారంభోత్సవం చేస్తున్న మంత్రి నారా లోకేష్

విజయవాడ, జనవరి 7, ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని, ప్రజా సంక్షేమం కోసం 150 పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సిఎం చంద్రబాబుకు దక్కుతుందని పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. ఆరోవిడత జన్మభూమి, మాఊరు కార్యక్రమంలో భాగంగా కృష్ణాజిల్లా తిరువూరు మండలం ముష్టికుంట్లలో సోమవారం జరిగిన గ్రామసభకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కృష్ణాజిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ 2014లో రాష్ట్ర విభజన సమయానికి ఆంధ్రప్రదేశ్ రు.16వేల కోట్ల లోటుబడ్జెట్ వుందన్నారు. మిగులు తెలంగాణాకు ఇచ్చి, లోటుతో ఆంధ్రప్రదేశ్‌ని అనాథని చేశారని ఆరోపించారు. ఎన్నికల్లో గెలిచి అధికారం చేపట్టిన తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చిందన్నారు. లోటుబడ్జెట్‌లో వున్న రాష్ట్రానికి కేంద్రం నుండి ఎటువంటి సహాయం అందలేదని, అయినా అభివృద్ధి ఏ దశలోనూ ఆగలేదన్నారు. రైతు రుణమాఫీ కింద రు.15వేల కోట్లను ఆయా రైతుల ఖాతాల్లో జమచేశామని, త్వరలోనే మరో రు.8వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేస్తామన్నారు. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వందరోజుల్లోనే 24గంటల కరెంటు సరఫరా చేయడం ఒక్క ముఖ్యమంత్రి చంద్రబాబుకు మాత్రమే సాధ్యమన్నారు. వేలకోట్లు వెచ్చించి చంద్రన్న పెళ్ళికానుక, చంద్రన్న బీమా, సంక్రాంతి కానుక, రంజాన్‌తోఫా, క్రిస్మస్ గిఫ్ట్‌లను ప్రభుత్వం అందిస్తుందన్నారు. పంచాయితీభవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు పెద్ద ఎత్తున నిర్మించామని తెలిపారు. పల్లెలన్నింటికి సిసి రోడ్లు వేశామని, రు.5500 కోట్లతో 22వేల కిలోమీటర్లు రహదారులు వేశామన్నారు.

తిరువూరు నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు రు.216 కోట్లు మంజూరు చేశామన్నారు. దాదాపు 300 చెరువుల అభివృద్ధి, మరికొన్ని రోడ్ల మంజూరు తప్పనిసరిగా చేస్తామన్నారు. సభలో ఎంపి కేశినేని నాని, జడ్‌పి ఛైర్మన్ గద్దె అనురాధ, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు, నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి నల్లగట్ల స్వామిదాసు, టిడిపి నేతలు పాల్గొన్నారు.

జనసేన తరఫున పార్లమెంటు కమిటీలు వేసేందుకు సన్నాహాలు

- 25 మందితో పార్లమెంటు కమిటీ
- సంక్రాంతికి గ్రేటర్ రాయలసీమ జిల్లాలకు కమిటీలు
- గత రెండురోజులుగా నేతలతో పవన్‌కళ్యాణ్ సమాలోచనలు

అనంతపురం, జనవరి 7 ప్రభాతవార్త ప్రతినిధి : జనసేన తరఫున ఏపిలోని 13 జిల్లాలకు పార్లమెంటుక కమిటీలను నియమించేందుకు ఆపార్టీ అధినేత, సినీ నటుడు పవన్ కళ్యాణ్ సన్నాహాలు చేస్తున్నారు. సంక్రాంతి లోగా గాని ఆతరువాత వారం రోజుల్లో గాని రాయలసీమలోని నాలుగు జిల్లాలతో పాటు నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు పార్లమెంటు స్థాయిలో కమిటీలను వేయాలని తాజాగా నిర్ణయం తీసుకున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. రాష్ట్రంలో ఇప్పటికే కోస్తా జిల్లాల్లో జిల్లా కమిటీలు వున్నాయి. కోస్తా జిల్లాల్లో ఆయా కమిటీల ఆధ్వర్యంలోనే పార్టీ కార్యక్రమాలు జరుగుతున్నాయి. అయితే కొన్ని జిల్లాల్లో జిల్లా కమిటీలకు, అభిమానులకు కొత్తగా పార్టీలోకి వచ్చిన నేతలకు మధ్య ఇబ్బందులు తలెత్తినట్లు సమాచారం. జిల్లా కమిటీల వల్ల సమస్యలు తలెత్తాయని ఆపార్టీ రాష్ట్ర నాయకత్వం భావిస్తోంది. ఈనేపథ్యంలో జిల్లా కమిటీలు నియమించిన జిల్లాల్లో ముఖ్యంగా రాయలసీమ జిల్లాల్లో జిల్లాకమిటీలకు బదులు పార్లమెంటు కమిటీలను నియమించాలని ఒక నిర్ణయానికి ఆపార్టీ నాయకత్వం వచ్చింది. ఎన్నికలు దగ్గరపడుతున్న నేపథ్యంలో జనసేన ఆశయాలను, లక్ష్యాలను ముఖ్యంగా జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఐడియాలజీని జనంలోకి తీసుకెళ్లేందుకు వీలుగా పార్లమెంటు కమిటీలను నియమించాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఎన్నికలు దగ్గర పడ్డుండటం రాబోయే రోజుల్లో నియోజకవర్గం వారీగా అభ్యర్థులన ప్రకటించాల్సి వుండటంతో పార్టీ పరంగా బలోపేతం చేసేందుకు, నాయకుల కొరత లేకుండా వుండేందుకు పవన్‌కళ్యాణ్ చొరవ చూపుతున్నట్లు తెలిసింది. సిపిఐ, సిపిఎంతో పొత్తు పెట్టుకుని జనసేన ఎన్నికల బరిలో దిగనుంది. రాష్ట్రంలోని అన్ని స్థానాల్లో పోటీ చేయాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారు.



జనసేన అధినేత పవన్‌కళ్యాణ్

పార్టీ అంతర్గత సమావేశాల్లో జిల్లా నేతలతో పొత్తుల విషయం చర్చించడం లేదని, అన్ని నియోజకవర్గాలకు అభ్యర్థులను సిద్ధం చేయాలని ఆలోచనతోనే పవన్‌కళ్యాణ్ వున్నట్లు జనసేన నేతలు చెబుతున్నారు.

ఆదివారం అనంతపురం జిల్లాకు చెందిన జనసేన నాయకులతో పవన్ కళ్యాణ్, ఇతర ముఖ్య నాయకులు సమావేశమై పార్టీ పరిస్థితిని చర్చించారు. సోమవారం కర్నూలు జిల్లా నేతలతో సమావేశం కావాల్సి వుంది. అయితే అనివార్య కారణాలతో కర్నూలు జిల్లా సమావేశాన్ని వాయిదా వేసినట్లు సమాచారం. ఈవిధంగా గ్రేటర్ రాయలసీమ జిల్లాల నేతలతో సంక్రాంతి లోగ సమావేశాలు నిర్వహించి పార్లమెంటు కమిటీలు వేయాలని యోచిస్తున్నారు. అందులో భాగంగా అనంతపురం, హిందూపురం పార్లమెంటు కమిటీలను నియమించబోతున్నారు. ఈకమిటీలో పార్టీలో కీలకంగా పనిచేస్తున్న నాయకులను సభ్యత్వం ఇవ్వడంతో పాటు అన్ని సామాజిక వర్గాల వారికి ప్రాతినిధ్యం కల్పించాలని యోచిస్తున్నట్లు తెలియవచ్చింది. ఆదివారం అనంతపురం జిల్లాకు చెందిన కొందరు ముఖ్య నేతలతో పవన్‌కళ్యాణ్ ప్రత్యేకంగా సమావేశం అయినట్లు, ఆసమావేశంలో జిల్లాకు చెందిన ముఖ్య నాయకులు టిజె వరుణ్, మాసూలు శ్రీనివాసులు, జయరామిరెడ్డి, చౌడప్ప, రమేష్, మధుసూదన్‌రెడ్డి, భవాని రవికుమార్, పద్మక్క, ఉమాగౌతం తదితరులు పాల్గొన్నట్లు తెలియవచ్చింది.

చిలకలూరిపేట జన్మభూమిలో మంత్రులు పుల్లారావు, శిద్దా

చిలకలూరిపేట జనవరి 7, ప్రభాతవార్త : రాష్ట్రంలో 90 శాతం మంది ప్రజలు ప్రభుత్వ పనితీరుపై ఎంతగానో సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మళ్ళీ చంద్రబాబు ప్రభుత్వం రావాలని, కొత్త రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే నారా చంద్రబాబునాయుడు గెలిపించుకోవాలని మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. గుంటూరు జిల్లా చిలకలూరిపేట పట్టణంలోని 21,22,23వ వార్డులలో సోమవారం జన్మభూమి - మా ఊరు బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నారా చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి మరలా ప్రజలు మళ్ళీ చంద్రబాబునాయుడు రావాలని కోరుకుంటున్నారని ఆయన అన్నారు. మాట్లాడుతూ అన్ని వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్_ందని, చిలకలూరిపేటలో గృహ ప్రవేశాలకు 5 వేల ఇళ్ళు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఎన్నికల నాటికి మిగిలిన అన్ని పనులు పూర్తిచేస్తామన్నారు. రాష్ట్రంలో ప్రజలందరికీ ఆరోగ్యరక్షణ కల్పిస్తున్నామని తెలిపారు.

అందరికీ ప్రభుత్వ ఫలాలు అందించేది చంద్రబాబు నాయుడు ప్రభుత్వమే - శిద్దా

స్థానిక మున్సిపల్ స్కూల్లో ఏర్పాటు చేసిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమానికి రాష్ట్ర అటవీశాఖామంత్రి శిద్దారాఘవరావు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సిద్దా రాఘవరావు మాట్లాడుతూ ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రైతులను ఆదుకొనేందుకు కోట్ల రూపాయలను రుణమాఫీ చేశాం అన్నారు. ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం కింద ఉచితంగా సివిల్స్ కోచింగ్ ఇస్తున్నామని, విదేశీ విద్యకు వెళ్ళేవారికి ఒక్కొక్కరికి రూ.15 లక్షలు ఆర్థిక సహాయం చేశామని మంత్రి సిద్ద రాఘవరావు తెలిపారు. ముఖ్యమంత్రి యువనేస్తం పథకం కింద యువతకు నెలకు రూ.1000 నిరుద్యోగ భృతి ఏర్పాటు చేశామని తెలిపారు. జన్మభూమి - మా ఊరు కార్యక్రమం ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మంత్రి తెలిపారు. పోలవరం పూర్తి అయితే రాష్ట్రంలో తాగు నీటికి, సాగునీటికి ఇబ్బంది ఉండదని మంత్రి వివరించారు. అనంతరం సిఎం సహాయ నిధి చెక్కులను పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమీషన్ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, రూరల్ ఎస్పీ రాజశేఖర్‌బాబు, గుంటూరు జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ షేక్ జానీమూన్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ గంజి చెంచు కుమారి, మున్సిపల్ కమిషనర్ నామా కనకారావు, వైస్ ఛైర్‌పర్సన్ నజీరున్నీసాబేగం, 23వ వార్డు కౌన్సిలర్ నల్లమోతు వెంకాయమ్మ, 21వ వార్డు కౌన్సిలరు చెవిటిగంటి శివపార్వతీ, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

30 శాతం ఇవిఎంలు, వివిపాట్‌లను పరిశీలించాలి

సుప్రీం కోర్టులో భారత ఎన్నికల సంఘంపై పిటిషన్



న్యూఢిల్లీ, జనవరి 7 : ఎన్నికల్లో వినియోగించిన ఇవిఎంలు, పేపర్ ట్రయల్ యంత్రాలను కనీసం 30శాతం పరికరాలను తనిఖీలు పరిశీలనలు చేయాలని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఎలాంటి అపోహలకు తావులేకుండా వీటిని తనిఖీ చేయాలని సుప్రీంకోర్టు భారత ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. స్వచ్ఛందసంస్థ దాఖలుచేసిన పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన సుప్రీంకోర్టు ఇవిఎంలు, వివిపాట్‌లు రెండింటినీ కనీసం 30శాతం యంత్రాలను పరిశీలించాలని కోరింది. ఛీఫ్‌జస్టిస్ ఆఫ్ ఇండియా రంజన్‌గగోయ్ ఆధ్వర్యంలోని బెంచ్ ఎన్నికల సంఘానికి మార్గనిర్దేశనంచేస్తూ ఆదేశాలుజారీచేసింది. మాజీ ఐఎఎస్ అధికారి ఎంజి దేవసహాయం, మాజీ విదేశాంగశాఖ అధికారి కెపి ఫాబియన్, రిటైర్డ్ బ్యాంకర్ అయిన థామస్ ఫ్రాంకో రాజేంద్రదేవ్‌లు సంయుక్తంగా ఈపిటిషన్ దాఖలుచేసారు. వీరి తరపున న్యాయవాది ప్రసన్న ఎస్ తన వాదనలు వినిపించారు. కమిషన్ వెంటనే ఈ కసరత్తులుచేయాలని ఇటీవలి రాష్ట్ర శాసనసభల ఎన్నికల్లో వెల్లువెత్తిన ఫిర్యాదులను పురస్కరించుకుని చర్యలు చేపట్టాలనికోరింది. మొత్తం పోలింగ్ కేంద్రాల్లో ఒకటిశాతం కేంద్రాలనుఎంపికచేసుకుని వివిప్యాట్‌లు, ఇవిఎంలను తనిఖీచేయాలని కోరింది. అయితే ఒకటిశాతం మాత్రమే తనిఖీచేయాలనడం ఏకపక్షంగా ఉందని, ఎంతమాత్రం సహేతుకం కాదని, రాజ్యాంగంలోని 14వ అధికరణాన్ని ఉల్లంఘించినట్లే అవుతుందని తెలిపారు. ప్రజాస్వామ్యంలో మౌలికసూత్రాలను ఉల్లంఘించడం అంటే కేవలం ఎన్నికలనే కాదని, స్వేచ్ఛగా నిర్భీతిగా నిజాయితీగా జరిగేవిధానాన్ని ఉల్లంఘించడమేనని పేర్కొన్నారు. ఇవిఎం, వివిపాట్‌ల వినియోగంలోఎలాంటి అవకతవకలు లేకుండా ఒక్కొక్క నియోజకవర్గంలో కనీసం 30శాతం పోలింగ్‌కేంద్రాల్లోని పరికరాలను పరీక్షచేయాలని కోరింది. డా.సుబ్రహ్మణియన్‌స్వామి వెర్సస్ ఇసిఐ కింద 2013లో వెలువరించిన తీర్పులో ఇవిఎంలతోపాటు ఎన్నికల్లో వివిపాట్‌లను సైతం వినియోగించాలన్న సైఊచన వచ్చింది. దీనివల్ల ఓటర్లు తమంతట తామే సరిచూసుకునే అవకాశం కలుగుతుందని వెల్లడించారు. కోర్టు తీర్పుసైతం ఓటర్లలో విశ్వాసాన్ని, పారదర్శకతను చూపించేవిధంగా ఉండాలని, ఎన్నికల విధానంలో వినియోగించే యంత్రాలను సరిచూసి తనిఖీలుచేయడంవల్ల అవకతవకలపై అపోహలను నిర్మూలించినట్లవుతుందని పిటిషనర్లు వాదించారు. అలాగే సాంకేతికపరమైన లోపాలు, ఇవిఎంల పనితీరు దెబ్బతినడం వంటివి కూడా అరికట్టవచ్చని వాదించింది.

ఆర్థికవృద్ధి 7.2% గతేడాదితో పోలిస్తే మెరుగే..

న్యూఢిల్లీ, జనవరి 7: భారత ఆర్థిక వ్యవస్థ 2018-19 ఆర్థికసంవత్సరంలో 7.2శాతం వృద్ధినమోదుచేసింది. అంతకుముందు సంవత్సరం 6.7శాతంతో పోలిస్తే ఆశాజనకమైన వృద్ధిని సాధించిందనిఅంచనా. వ్యవసాయం, ఉత్పత్తిరంగాల్లో ఆశాజనకమైన వృద్ధి కనిపించిందని, ఆయారంగాల్లో పనితీరు మెరుగుపడిందని కేంద్ర అర్థగణాంకశాఖ సోమవారం వెల్లడించింది. ముందస్తు అంచనాలను విడుదలచేసనిన సిఎస్ఒ జాతీయ ఆదాయం 2018-19 సంవత్సరానికిగాను జిడిపి వృద్ధి 7.2శాతంగా ఉందని వెల్లడించింది. 2017-18 ఆర్థికసంవత్సరంలో 6.7శాతం వృద్ధితోపోలిస్తేమరింతగా మెరుగు పడిందని అంచనా. వాస్తవ స్థూల విలువజోడింపు ఏడుశాతంగా వృద్ధి ఉన్నట్లు అంచనావేసింది. అదే గత ఏడాది 6.5శాతం మాత్రమే ఉందని అంచనా. సిఎస్ఒ గణాంకాలనుచూస్తే వ్యవసాయం, అటవీశాఖ,మత్స్యశాఖలు 3.8శాతం చొప్పున ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో వృద్ధిని నమోదుచేసాయి. అంతకు ముందు ఏడాది 3.4శాతంగా ఉంది. ఉత్పత్తిరంగం వృద్ధి 8.3శాతంగా నమోదయింది. 2017-18లో 5.7శాతంగా ఉందని వెల్లడించింది. ఇక జిడిపి 2016-17 సంవత్సరంలో 7.1శాతంగా ఉంది. అలాగే 2015-16 సంవత్సరంలో 8.2శాతానికి పెరిగిన సంగతి తెలిసిందే.

నాలుగోసారి బంగ్లా ప్రధానిగా షేక్ హాసీనా

47 మందితో కొత్త కేబినెట్ ప్రమాణస్వీకారం



ఢాకా(బంగ్లాదేశ్), జనవరి 7: బంగ్లాదేశ్‌ప్రధాన మంత్రిగా షేక్ హాసీనా వరుసగా నాలుగోసారి పదవీస్వీకారం చేసారు. అవామీలీగ్ వెల్లువలా విజయఢంకా మోగించడంతో హాసీనా ప్రధాని అభ్యర్థిత్వానికి పోటీయే లేకుండా పోయింది. డిసెంబరు 30వ తేదీ జరిగిన ఎన్నికల్లో హాసీనాపార్టీ అవామీలీగ్ ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించింది. రాష్ట్రపతి ఎండి అబ్దుల్ హామీద్ 71 ఏళ్ల హాసీనాచేత బంగాభబన్‌లోప్రధానిగా ప్రమాణస్వీకారం చేయించారు. హాసీనాకు నాలుగోసారి ప్రధానిపదవిని అధిష్టించినట్లయింది. హాసీనా 24 మంది మంత్రులు, 19మంది సహాయ మంత్రులు, ముగ్గురు సహాయ స్వతంత్ర ప్రతిపత్తి మంత్రులతో మంత్రివర్గాన్ని ఏర్పాటు చేస్తున్నారు. కొత్త మంత్రులు, సహాయ మంత్రులు, డిప్యూటి మంత్రులు సైతం ప్రమాణస్వీకారాలుచేసారు. అధికారంలోని మహాకూటమి 96శాతం స్థానాలను డిసెంబరు 30వ తేదీనాటి ఎన్నికల్లో చేజిక్కించుకుంది. ఎన్నికల్లో హింస ప్రజ్వరిల్లిందని, ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసి, హింసను రెచగొట్టారని, బాలట్‌లను ధ్వంసంచేసి అధికారపార్టీ ఏకపక్షంగా సాగిందన్న ఆరోపణలు వచ్చాయి. అయితే అవామీలీగ్ వీటినికొట్టివేసింది. ఈసారి ఆమె మంత్రివర్గం కొత్త ముఖాలతో వస్తోంది. మొత్తం 31 మంది కొత్త కేబినెట్‌సభ్యులు మొదటిసారి విజేతలే ఉన్నారు. అవామీలీగ్ సభ్యులతోనే ఎక్కువగా కేబినెట్ రూపకల్పనచేసారు. గడచిన గురువారమే ఆమెను పార్లమెంటుపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బంగ్లాదేశ్ వ్యవస్థాపకుడు బంగాబంధు షేక్ ముజిబుర్ రెహమాన్ కుమార్తె అయిన హాసీనాను దేశంలో అందరూ ఉక్కుమహిళగా పేర్కొంటుంటారు. అనేకమంది సీనియర్లను మంత్రిమండలినుంచి ఉపసంహరింపచేసారు. రక్షణశాఖ వంటి కీలక శాఖలను హాసీనావద్దనే ఉంచుకున్నారు. అవామి లీగ్ కీలక భాగస్వామి ది జాతీయ పార్టీ పార్లమెంటులోని ప్రతిపక్ష స్థానాలను ఆక్రమించుకుంటున్నది. ప్రధాన ప్రతిపక్షం బంగ్లాదేశ్ నేషనలిస్టుపార్టీ అధినేత మాజీ ప్రధాని ఖలీదాజియా ఈ ఎన్నికలను తిరస్కరించినా ప్రస్తుతం ఆమెజైలులో ఉండటంతో ఎన్నికల్లోఅనర్హత వేటుపొందారు. మానవత్వం కలిగిన మాతృమూర్తిగా ఆమెను అభివర్ణిస్తారు. రోహింగ్యాశరణార్థులను వేలాదిమందిని తన దేశంలోనికి అనుమతించారు. పొరుగుననే ఉన్న మైన్మార్‌దేశంలో వారిపై సైనికచర్యలకు దిగినవెంటనే వారు దేశం వీడి బంగ్లాదేశ్‌కు వచ్చినవారిని అక్కున చేర్చుకుని ఆశ్రయం కల్పించారు. ప్రతిపక్ష నేతలు ఆమె ప్రత్యర్థి ఖలీదాజియాను రాజకీయపరమైన అభియోగాలతో జైలుపాలుచేసారని విమర్శలు చేస్తుంటారు. సామూహిక అరెస్టులు, కొందరిని గల్లంతుచేయడం, పత్రికాస్వేచ్ఛపై ఉక్కుపాదం మోపే చట్టాలను తీసుకురావడం వంటి వాటిపై ఆమెను విమర్శిస్తుంటారు. హాసీనా 1975 ఆగస్టులో విదేశాల్లోనే ఉన్నారు. అప్పటి మిలిటరీ అధికారులు ఆమె తండ్రిని బంగ్లాదేశ్ మొట్టమొదటి అధ్యక్షుడుషేక్ ముజిబుర్ రెహమాన్, భార్య, ముగ్గురు కుమారులను హత్యచేయడంతో ఆమె స్వదేశానికి వచిచన రాజకీయ కెరీర్‌ను ప్రారంభించారు. 1981లోనే శరణార్థి ఆశ్రయంనుంచి బైటికి వచ్చి అవామి లీగ్ నేతగా పాదంమోపి బంగ్లాదేశ్‌లోప్రజాస్వామ్య వ్యవస్థ ఏర్పాటుకు ఎంతో పోరాటంచేసారు. ఖలీదాజియా బిఎన్‌పితో కలిసి మిలిటరీనియంత హుస్సేన్‌ముహ్మద్ ఎర్షాద్‌ను 1990లో గద్దెదించేంతవరకూ కలిసి పనిచేసారు. తర్వాత ఇరువురూ వేరుపడి ఒకరిపై ఒకరు యుద్ధానికి ఉపక్రమించారు. బంగ్లాదేశ్ రాజకీయాల్లో గడచిన 30 ఏళ్లుగా వీరిద్దరి రాజకీయాలే ప్రముఖంగా కొనసాగాయి. 1996లొ హాసీనా మొదటిసారి ప్రధానమంత్రిగా ఎన్నికయ్యారు. 2001లో మరోసారి ఓటమి చవిచూసినతర్వాత 2008 ఎన్నికల తర్వాత డిసెంబరులో మళ్లీ అధికారంలోనికి వచ్చారు. మిలిటరీ అంతకు కొన్ని నెలల ముందుగానే ఆమెను జైలుపాలుచేసినప్పటికీ ఆమె ఎన్నికయ్యారు. 2009నుంచి ఆర్థిక వృద్ధివైపు నడిపేందుకు కృషిచేసారు. జిడిపి వృద్ధిరేటు 7.86శాతంగా ఉంది. హాసీనా ఈ వృద్ధిరేటును రెండంకెల ప్రగతికి తీసుకువెళతామని వెల్లడించారు.

రూ.109 కోట్ల లెక్కలు తేలని రాబడి గుర్తింపు

కన్నడ సినీరంగ ప్రముఖుల ఇళ్లలో ఐటి అధికారుల విస్తృత సోదాలు

బెంగళూరు, జనవరి 7: కన్నడ చిత్రరంగ ప్రముఖుల ఇళ్లల్లో జరిపిన సోదాలనుంచి మొత్తం ఆదాయపు పన్నుశాఖ అధికారులు 109 కోట్ల రూపాయలు విలువైన నగదు ఆభరణాలను స్వాధీనంచేసుకున్నారు. 2.85 కోట్ల నగదురూపంలోను, 25.3 కిలోల బంగారు ఆభరణాలను స్వాధీనంచేసుకున్నట్లు తేలింది. నాలుగురోజుల తనిఖీలు, స్వాధీనం ఆపరేషన్‌లో మొత్తం లెక్కలులేని ఆదాయం 109 కోట్ల రూపాయలవరకూ ఉందని ఆదాయపుపన్నుశాఖవెల్లడించింది. అనేక అంశాలపై నిర్దిష్టమైన ఆధారాలు లభించాయని, అయితే ఇప్పటివరకూ వారు ఒప్పుకోలేదని వెల్లడించారు. మొత్తం ఈ లెక్కలు తేలని ఆదాయం గుర్తింపు గరిష్టంగా ఉంది. అధికారులు మొత్తం 11 కోట్ల విలువైన లెక్కలులేని ఆస్తులను స్వాధీనంచేసుకున్నారు. వాటిలో 2.85 కోట్ల నగదు, 25.3 కిలోల బంగారు ఆభరణాలున్నాయి. చిత్ర నిర్మాతలు, ఫిలిమ్ ఫైనాన్షియర్లు, నటులు వంటివారున్నారు. మెగా బడ్జెట్‌చిత్రాలు కెజిఎఫ్, ది విలన్, నటసర్వభౌమ నిర్మాణంసస్థలు, నిర్మాతల నివాసాలపై సోదాలు జరిగాయి. విజయ్ కిరంగదూర్, సిఆర్ మనోహార్; రాక్‌లైన్ వెంకటేష్ వంటివారిళ్లను సమగ్ర తనిఖీలునిర్వహించారు. నటుల్లో యాష్, సుదీప్, శివరాజ్‌కుమార్, పునీత్‌రాజ్‌కుమార్ వంటివారితోపాటు కీలక పంపిణీదారు జయన్న కూడా ఉన్నారు. గురువారం నుంచి ప్రారంభించిన తనిఖీలు ఆదివారం ఉదయానికి ముగించారు. చిత్రనిర్మాణంలో వచ్చిన రాబడులను తక్కువచేసి చూపించినట్లు గుర్తించారు. చిత్ర పంపిణీ, ప్రదర్శనలపరంగా కూడా అవకతవకలు జరిగాయని ఐటి అధికారులు చెపుతున్నారు. లెక్కలుతేలని థియేటర్ వసూళ్ల నగదురూపంలో కూడా ఉందని, పన్నుల ఎగవేతకు ఇదంతాచేస్తున్నట్లు గుర్తించామన్నారు. అలాగే థియేటర్లనుంచి వచిమచననగదును వడ్డీకి ఇతర రాబడులకు పంపిణీ చేసారని, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు వీటిపై కూడా గురిపెట్టి వాటినిసైతం గుర్తించాయన్నారు. అలాగే జిఎస్‌టి కమిషనరేట్‌తోను, ఇడిడైరెక్టరేట్‌తో సంయుక్తంగా ఈ విచారణ నిర్వహిస్తామని ఐటిశాఖ చెపుతున్నది.

గవర్నర్‌ను కలిసిన ఎపి బిజెపి నేతలు

రాష్ట్రంలో శాంతిభద్రతలపై ఫిర్యాదు

హైదరాబాద్, జనవరి 7 ప్రభాతవార్త : ఏపి బిజెపి నేతలు సోమవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ నరసింహన్‌ను కలిశారు. ఏపిలో శాంతిభద్రతలపై గవర్నర్‌కు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. అనంతరం బిజెపి నేత సుధీష్ రాంబొట్ల మీడియాతో మాట్లాడుతూ ఏపిలో బిజెపి నేతలకు రక్షణ కల్పించాలని గవర్నర్‌ను కోరామన్నారు. ఏపిలో ఆరాచక పాలన సాగుతోందని ఆయన విమర్శించారు. ఏపి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కన్నా లక్ష్మీనారాయణ ఇంటిపై టిడిపి కార్యకర్తలు దాడికి యత్నించారని ఆరోపించారు. బిజెపి మహిళా కార్పొరేటర్ ఫినిష్ అయిపోతా రంటూ.. టిడిపి నేతలు వ్యాఖ్యానిచండం సరికాదన్నారు. వచ్చే ఎన్నికల్లో ఏపిలో టిడిపి మటాష్ అవడం ఖాయమని సుధీష్ రాంభొట్ల హెచ్చరించారు. కాగా గవర్నర్‌ను కలిసిన ప్రతినిధి బృందంలో మాజీ డిజిపి దినేష్‌రెడ్డి, కెవి. రావు, పి. విజయ్‌బాబులు ఉన్నారు.

రిపబ్లిక్ డే శకటాల్లో తెలుగు రాష్ట్రాలకు ఝలక్

ఎపి, తెలంగాణ శకటాలను తిరస్కరించిన కమిటీ

హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త : రిపబ్లిడే సందర్భంగా తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలకు కేంద్రం మొండిచెయ్యి చూపించింది. రెండు రాష్ట్రాలకు చెందిన ప్రభుత్వ విభాల శకటాలకు అనుమతి లేదంటూ రాష్ట్ర ప్రభుత్వాలకు సమాచారం అందించింది. ఢిల్లీలో జరిగే రిపబ్లిక్ డే ఉత్సవాల్లో వివిధ రాష్ట్రాలకు సంబంధించిన ప్రభుత్వ శాఖల శకటాలను ప్రదర్శించడం సర్వసాధారణం. ఇందులోభాగంగా ప్రతీ ఏటా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి రాష్ట్ర ప్రభుత్వ శాఖల ప్రగతిని తెలియచేసే శకటాలను ప్రదర్శిస్తున్నారు. గణతంత్ర దినోత్సవం రోజున దేశ రాజధాని ఢిల్లీలో జాతీయ జెండా వందనం నిర్వహిస్తారు. ఆ సమయంలో దేశంలోని అన్ని రాష్ట్రాలకు సంబంధించిన శకటాలను అక్కడ ఊరేగిస్తారు. ఆయా రాష్ట్రాల ప్రత్యేకతను తెలియచేసేలా శకటాలను ఏర్పాటు చేస్తారు. ప్రతీ ఏటా ఏర్పాటు చేస్తున్న మాదిరిగా కాకుండా శకటాలను కొంచెం ప్రత్యేకతగా ఉంటేటట్లు రూపొందించాలని సంబంధిత కమిటీ రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. ఇందులోభాగంగా ఈ సారి జరిగే రిపబ్లిక్ డే ఉత్సవాల్లో గాంధీజీ 150వ జయంతి సందర్భంగా ఆయన జీవితంతో సంబంధం ఉండేలా ఆకృతులను తయారు చేయాలని అగస్టు నెలలో తెలుగు రాష్ట్రాలకు కేంద్ర రక్షణ శాఖ సూచించింది. కేంద్రం చెప్పినట్లుగా రెండు రాష్ట్రాలు శకటాలను రూపొందింప చేస్తున్నాయి. ఈవిధంగా రూపొందించిన శకటాలను ముందుగా కేంద్ర రక్షణ శాఖకు చూపించాల్సి ఉంటుంది. ఇందులోభాగంగా ఆయా రాష్ట్రాలు 3 డీ మోడల్స్‌ను పంపించాయి. అయితే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల శకటాలకు కేంద్ర రక్షణ శాఖ గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. తెలంగాణ అధికారులు తయారు చేసిన శకటం ఈ సారి కూడా ఢిల్లీలో అధికారులను మెప్పించ లేకపోయింది. 2015 సంవత్సరంలో బోనాల థీమ్‌తో గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ శకటం 2016, 2017, 2018లోనూ అవకాశం దక్కించుకో లేదు. 2016, 1017లో బతకమ్మ థీమ్‌ని పంపగా అది అధికారులను మెప్పించడంలో విఫలమైంది. కాగా 2018లో మేడారం జాతర థీమ్‌ని పంపించారు. అది కూడా అధికారులను మెప్పించ లేకపోయింది. ఈ ఏడాది మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయన మీద తెలంగాణ అధికారులు తయారు చేసిన శకటం అక్కడి అధికారులను ఆకట్టులేకో లేకపోయింది. దీంతో మరోసారి తెలంగాణకు అవకాశం దక్క లేదు. అదేవిధంగా విజయవాడలోని గాధీ కొండ, పుందూరు ఖద్దరు, మహిళలు బంగారం అందిస్తున్నట్లుగాను, కొండపై గాంధీ ఉపదేశం ఇస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శకటాన్ని రూపొందించింది. అయితే ఆఖరి రౌండ్‌లో తొలగిస్తున్నట్లు రక్షణ శాఖ ప్రకటించింది. దీంతో ఆంధ్రప్రదేశ్ అధికారులు ఒక్కసారిగా ఖంగుతిన్నారు. ఎందుకు తొలగించారో దానిపై సరియైన వివరణ ఇవ్వడం లేదని అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఏపీ శకటాన్ని వద్దనడం తమకు బాధను కలిగించిందని ఢిల్లీలోని ఏపీ భవన్ అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గాంధీ స్ఫూర్తిని ప్రతిబింబించేలా తయారు చేసిన ఈ నమూనాను రక్షణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని కమిటీ పరిశీలించి అంగీకరించిందని, ఆపై తాము త్రీడీ నమూనాను అందించామని అధికారులు తెలిపారు.

ఢిల్లీలో ఫ్యాక్టరీ సూపర్‌వైజర్‌పై సాయుధ దుండగుల కాల్పులు

ఢిల్లీ, జనవరి 7: ఢిల్లీలోని జిల్‌మిల్ పారిశ్రామిక ప్రాంతంలో శనివారం రాత్రి ఇద్దరు సాయుధ దోపిడీ దొంగలు ఓ వ్యక్తిని దోచుకుని చంపేశారు. ఇక్కడి ఓ ఫ్యాక్టరీలో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్న హరిఓంశర్మ (35) విధులు ముగించుకుని గేటు బయటకు రాగానే ఇద్దరు దొంగలు అతడిపై దాడిచేసి కాల్పులు జరిపి నగదు బ్యాగుతో పారిపోయారు. నిందితులను పోలీసులు ఇంకా కనుగొనలేదు. హరిఓంశర్మ రాత్రి 8 గంటల సమయంలో విధులు ముగించుకుని రూ. 2.5 లక్షల నగదు బ్యాగుతో ఫ్యాక్టరీ యజమాని నివాసానికి బయలుదేరారని సహోద్యోగి ఒకరు చెప్పారు. నగదు ఉన్న బ్యాగుతో బైక్‌పై ఫ్యాక్టరీ గేటు బయటకు రాగానే ఇద్దరు వ్యక్తులు అతడిని ఢీకొన్నారు. బాధితుడు వారితో కలబడినా ప్రయోజనం లేకపోయింది. వారు అతడిపై దాడిచేసి తుపాకీతో కాల్పులు జరిపినట్లు సిసిటివిలో రికార్డయింది. తుపాకీ కాల్పుల శబ్దానికి ఫ్యాక్టరీ బయటకు వచ్చిన సెక్యూరిటీ గార్డులు ఘటనా స్థలం వద్ద పరుగెత్తినప్పటికీ దోపిడీదొంగలు కాల్చేస్తామని వారిని బెదిరించడంతో వెనక్కు తగ్గారు. ఆ తర్వాత నగదు బ్యాగును తీసుకొని దుండగులు బైక్‌పై పారిపోయారు. సెక్యూరిటీ గార్డులు పోలీసులకు సమాచారం ఇవ్వగా ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు బాధితుడిని ఆసపత్రికి తరలించారు. దోపిడీదొంగలు ఐదురౌండ్ల కాల్పులు జరపగా మూడు బుల్లెట్లు సూపర్‌వైజర్ శర్మకు తగిలాయని పోలీసులు తెలిపారు. పోలీసులు నిందితులపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారని పోలీసులు తెలిపారు. పోలీసులు సిసిటివి ఫుటేజీని విశ్లేషిస్తున్నారని, ఫ్యాక్టరీలోని కొందరు ఉద్యోగులను ప్రశ్నించారని పోలీసు వర్గాలు తెలిపాయి. నగదు బ్యాగుతో శర్మ గేటు బయటకు వస్తున్న విషయాన్ని సహోద్యోగులెవరో దోపిడీదొంగలకు సమాచారం ఇచ్చి ఉండవచ్చని కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసు అధికారులు అనుమానిస్తున్నారు.

మద్యం పట్టించి ఆమత్తులో అకృత్యాలు

ముజఫరాపూర్‌షెల్టర్ హోంపై సిబిఐ ఛార్జిషీట్

పాట్నా,జనవరి 7: ముజఫరాపూర్‌షెల్టర్‌హోమ్‌లో బాలికలపై లైంగిక వేధింపులకు సంబంధించి మరికొన్ని వాస్తవాలు వెలుగులోనికి వచ్చాయి. సిబిఐ కేసునమోదుచేసి దర్యాప్తుచేసిన తర్వాత శక్తివంతమైన రాజకీయ వేత్తలు, అధికారులుసైతం ఈ షెల్టర్‌హోం బాలికలపై అత్యా చారాలకు పాల్పడినట్లు తేలింది. 73 పేజీల ఛార్జిషీట్‌లో సిబిఐ వ్యవస్థాపకుడు బ్రజేష్ ఠాకూర్ మొత్తం వివరాలను వెల్లడించినట్లు ప్రస్తావించింది. పోక్సోచట్టం పరిధిలో అదనపు జిల్లా జడిజ్జ ఆర్‌పి తివారికోర్టులో గతనెల 19వ తేదీఛార్జిషీటు దాఖలుచేసారు. ఠాకూర్‌తోపాటు మరో 20 మందిని నిందితులుగాచేర్చారు. వారిలో సిబ్బంది కూడా ఉన్నారు. వీరందరిపైనా పోక్సోచట్టాన్ని నమోదుచేసారు. చార్జిషీటు వివరాలప్రకారం బాలికలను చిన్నచిన్న దుస్తులుధరించి భోజ్‌పూరి పాటలకు నృత్యాలుచేయాలని ఒత్తిడితెచ్చేవారని, వారికి మాదకద్రవ్యాలు పట్టించి అనంతరం ఆ మత్తులోనే వారిపై అత్యాచారాలుచేసేవారని ఠాకూర్‌కు వచ్చే అతిథులకు వీరిని ఎరవేసేవాడని వెల్లడించింది. అతిథులకు ఎవరు ఎదురుతిరిగినా వారికి కేవలం రోటి ఉప్పు మాత్రమే రాత్రిపూట ఇచ్చేవారని, ఎవరైతే డాన్సులుచేసేవారో వారికి మాత్రమే ఆహారం ఇచ్చేవారని సిబిఐ ఉటంకించింది. బాలికలపై ఈ లైంగిక వేధింపులు ప్రభుత్వపరిధిలోని షెల్టర్‌హోంలోనే జరగడం అత్యంత దారుణమైన విషయమని, ముందుగా టిస్ ఈభాగోతం బైటపెట్టిందని సిబిఐ వెల్లడించింది. సుమారు 42 మంది బాలికల్లో 34 మంది బాలికలపై లైంగికవేధింపులు జరిగాయని, ముజఫరాపూర్ మున్సిపల్‌కార్పొరేషన్ ఇపుడు షెల్టర్‌హోంను స్వాధీనం చేసుకుంది.

రద్దయిన సెక్షన్ పరిధిలో అరెస్టులుచేస్తారా?

ప్రభుత్వంపై సుప్రీంకోర్టు సీరియస్

న్యూఢిల్లీ, జనవరి 7: ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ చట్టంలోని తొలగించిన సెక్షన్‌ను నమోదుచేసి ఆపరిధిలో అరెస్టులుచేయడంపై సుప్రీంకోర్టు సోమవారం తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. అలాంటి చర్యలను ప్రభుత్వం అడ్డుకోలేకపోవడంపై చురకలువేసింది. ఐటిచట్టంలోని సెక్షన్ 66(ఎ)ను సుప్రీంకోర్టు తొలగించింది. సైబర్, ఇ-కామర్స్‌నేరాలపై చర్యలు తీసుకునే అంశానికి సంబంధించిన ఈసెక్షన్ అస్పస్టంగా చట్టవిరుద్ధంగా ఉందని 2015లోనే సుప్రీం తీర్పుచెప్పింది. అయినా ఈ సెక్షన్ కింద 22 మందిపై విచారణజరిగిందని ఒక స్వచ్ఛందసంస్థసుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలుచేసింది. పౌరహక్కుల ప్రజాయూనియన్ అనే ఎన్‌జిఒ సంస్థ ఈ పిటిషన్ దాఖలుచేసింది. ఈ పిటిషన్‌ను విచారిస్తూ సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింద.ఇ కఠిన చర్యలు తీసుకుంటామని, సెక్షన్ 66(ఎ) ఆధారంగా అరెస్టలకు ఆదేశించిన అధికారులను అవసరమైతే జైళ్లకు పంపుతామని హెచ్చరించింది. రద్దుచేసిన సెక్షన్ పరిధిలో అరెస్టులు జరగడం వాస్తవమే అయితే అది విస్మయం కలిగించే అంశమనివివరించింది. దీనిపై ప్రభుత్వం నాలుగువారాల్లోపు స్పందించాలని గడువు విధించింది. మీడియా కథనాలు,జాతీయ నేరాల రికార్డులబ్యూరో, ఇతర ఆన్‌లైన్ డేటాబేస్‌లద్వారా పరిశోధించి రద్దయిన చట్టం కింద అరెస్టులు జరిగిన విషయం తెలుసుకున్నట్లు పియుసిఎల్ సుప్రీంకోర్టుకు నివేదించింది. సెక్షన్ 66(ఎ) కింద గతంలో సోషల్‌మీడియాలో కామెంట్లపైపలువురి నెటిజన్ల అరెస్టులుజరిగాయి. దీంతో ఈ సెక్షన్‌ను సవాలుచేస్తూ పిటిషన్లు దాఖలయ్యాయి. పౌరుల భావప్రకటనస్వేచ్ఛను నిరోధించే ఐటి చట్టంలోని సెక్షన్ 66(ఎ) చట్టవిరుద్ధమని సుప్రీంకోర్టు 2015 మార్చిలోనే తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే.

వార్త

మితిమీరిన ఆశలకు పోయేవారే ఎక్కువగా మోసాలకు గురి అవుతూ ఉంటారు.

-అరిస్టాటిల్

భక్తులపాలిట మృత్యుశకటం!

పుణ్యంకోసంపోతే ఏదో చుట్టుకున్నట్లు ఎంతో భక్తిశ్రద్ధలతో నియమ నిబంధనలతో అయ్యప్ప దేవుడిని సందర్శించుకుని తిరిగి పయనమైన 11 మంది భక్తులు ఆదివారం జరిగిన రోడ్డుప్రమాదంలో మరణించిన అత్యంత విషాదకర సంఘటన తమిళనాడులోని పుదుక్కొట్టయ్‌లో జరిగింది. తెలంగాణలోని మెదక్ జిల్లాకు చెందిన 15 మంది అయ్యప్ప స్వామి భక్తులు మూడు రోజులక్రితం శబరిమలై యాత్రకు బయలుదేరి శనివారం స్వామిని దర్శించుకుని రాత్రికి తిరుగు ప్రయాణంలో రామేశ్వరంలోని రామనాథస్వామిని దర్శించుకుని బయలుదేరి ఆదివారం మధ్యాహ్నం పుదుక్కొట్టయి జిల్లాలో తిరుమయం వద్ద తిరుచ్చి రామేశ్వరం రహదారిలో ఎదురుగావస్తున్న కంటైనర్‌ను ఢీకొనడంతో వ్యాన్ డ్రైవర్‌తోసహా ఏడుగురు అక్కడికక్కడే మరణించారు. మరో ఎనిమిది మందివరకూ గాయపడగా క్షతగాత్రులకు చికిత్స అందేలోపల మరోనలుగురు మృతిచెందారు. మిగిలిన వారి పరిస్థితికూడా ఆందోళనకరంగా ఉన్నట్లు వైద్యవర్గాలు వెల్లడిస్తున్నాయి. అయ్యప్ప భక్తులు మృతిచెందడంపట్ల తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. మృతుల దేహాలను రప్పించేందుకు ప్రభుత్వపరంగా అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందుకోసం నర్సాపూర్ తహసీల్దార్, పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రత్యేక విమానంలో తమిళనాడుకు వెళ్లారు. రహదారి భద్రతలో వేగంకన్నా ప్రాణంమిన్న అనే ప్రధానసూత్రంగా పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నారు. భద్రతకు సంబంధించి అటు రాష్ట్ర ప్రభుత్వాలు ఇటు కేంద్ర ప్రభుత్వం అనేకచర్యలు చేపడుతూనే ఉన్నాయి. ఎప్పటికప్పుడు రోడ్లను అభివృద్ధిచేస్తూనే ఉన్నారు. దేశవ్యాప్తంగా లక్షలాది కోట్లను కుమ్మరిస్తూనే ఉన్నారు. ఇంకొకపక్క గంటకు 100నుంచి 200 కిలోమీటర్ల వేగంతో దూసుకువెళ్లే వాహనాలను తయారుచేస్తున్నారు. వాటిలో భద్రతకు సంబంధించి అనేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రమాద నివారణకు తీసుకోవాల్సిన చర్యలు గురించి ఎప్పటికప్పుడు ప్రకటిస్తూనే ఉన్నారు. నిబంధనలమీద నిబంధనలు పెడుతున్నారు. ఐనా ప్రమాదాల సంఖ్య ఆగడంలేదు. దేశవ్యాప్తంగాకానీ తెలుగురాష్ట్రాల్లోకానీ రహదారులు రక్తసిక్తం అవుతున్నాయి. ఇంటినుంచి బైటికి వెళ్లిన మనిషి తిరిగి క్షేమంగా ఇంటికి వచ్చే గ్యారంటీ లేని అభద్రతాభావం రోజురోజుకూ పెరిగిపోతున్నది. ఏ నిమిషానికి ఎప్పుడు ఏ ప్రమాదం ఏరూపంలో ముంచుకువస్తుందో ప్రాణాలు పోతాయోనన్న భయాందోళనలు వ్యక్తమౌతున్నాయి. ఏటా వేలాదిమంది రోడ్డుప్రమాదాల్లో మరణిస్తుండగా అంతకు పదిరెట్లు ఎక్కువగా క్షతగాత్రులవుతున్నారు. వీరిలో కొందరు శాశ్వత వికలాంగులుగా మారిపోతున్నారు. నిబంధనలు మరింత పటిష్టంచేసేకొద్దీ ప్రమాదాల సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతున్నది. గత ఐదేళ్లలో ఉభయ తెలుగురాష్ట్రాల్లోనే దాదాపు ఈప్రమాదాల్లో యాభై వేలకుపైగా మరణించినట్లు అధికారిక సమాచారమే చెపుతోంది. రెండున్నర లక్షల మందికి పైగా క్షతగాత్రులైనట్లు అధికారుల గణాంకాలు న్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే.. రాబోయే ఐదేళ్లలో ఈ సంఖ్య రెట్టింపయ్యే అవకాశం ఉందని నిపుణులే అభిప్రాయపడుతున్నారు. ఇది ఎంతో ఆందోళనకు గురిచేసే విషయం .భర్తలను కోల్పోయిన భార్యలు, తల్లితండ్రులను కోల్పోయిన పిల్లలు, పిల్లల్ని కోల్పోయిన తల్లితండ్రులు రాష్ట్రంలో గత పదేళ్లలో లక్షకుపైగా కుటుంబాలు పడుతున్న మానసిక వేదన వర్ణనాతీతం. కుటుంబసభ్యులను కోల్పోయిన అభాగ్యులకు ఏమిచ్చినా ఎంత ఊరటకలిగించినా ఆ లోటు తీర్చలేము, పూడ్చలేము. ప్రమాదాలకు గురై అసువులుబాసిన వారి శవాలను స్వగ్రామాలకు తీసుకెళ్లే ఆర్థిక స్తోమత లేక బంధువులు అక్కడికక్కడే ఖననంచేసిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. తమ ఆప్తులను కడసారి చూసుకోడానికికూడా నోచుకోనివారెందరో ఉన్నారు. తమిళనాడులో జరిగిన ప్రమాదంలో ప్రాణాలుకోల్పోయిన అయ్యప్ప భక్తుల మృతదేహాలను ప్రభుత్వం చొరవచూపి తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నదికనుక ఆ పార్థివ దేహాలను కుటుంబ సభ్యులు కడసారి చూసుకునే అవకాశం కలుగుతున్నది. ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోయినా.. ఆ శవాలు అక్కడే ఖననం చేయాల్సిన పరిస్థితి. ఎన్నో ప్రమాదాల్లో మరణించిన ఎన్నోమృతదేహాలను అక్కడికక్కడే ఖననంచేసిన సంఘటనలు కోకొల్లలు. గత ఏడాది జగిత్యాల జిల్లా కొండగట్టు ప్రాంతంలో జరిగిన ఆర్టీసీ బస్సుప్రమాదంలో మరణించిన 60 మందికిపైగా మృతదేహాల్లో అధికశాతం అక్కడే సామూహికంగా ఖననం చేసిన సంఘటనను చూసాం. వేలాది మందిని పొట్టనబెట్టుకుంటున్న ఈ ప్రమాదాల నివారణకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం జరగడంలేదనే చెప్పవచ్చు. పెద్దపెద్ద ప్రమాదాలు జరిగినపుడో,ప్రమాదాల్లో పెద్దలుచనిపోయినపుడో నేతలుచేసే హడావిడి అంతా ఇంతా కాదు. ప్రకటనలమీద ప్రకటనలివ్వడం హెచ్చరికలు జారీ చేయడం నిబంధనలను మరింత పటిష్టం చేస్తామని చెప్పడం అవసరమైతే చట్టానికి పదునుపెడతామనడంలాంటి మాటలు ఎన్నో చెపుతున్నారు. కేంద్ర ప్రభుత్వంకూడా ఈ విషయంలో పటిష్టమైన చట్టంకోసం కొంత కసరత్తే చేసింది. రోడ్డుప్రమాదాల నివారణ విషయంలో పెద్దఎత్తున కసరత్తు జరుగుతున్నది. సమీక్షలకు సమావేశాలకు కొదవలేకుండా పోతున్నది. అధ్యయన కమిటీల నివేదికలను పరిశీలించి నిర్దిష్టమైన చర్యల ప్రతిపాదనలు చేస్తున్నారు. కానీ ఆ తర్వాత వాటిని మరిచిపోతున్నారు. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి దాదాపు రెండు దశాబ్దాలక్రితమే రోడ్డు సేఫ్టీ అథారిటీని ఏర్పాటుచేసారు. ఈ 20 ఏళ్లలో అథారిటీ ఏం చేసిందో, ఎంతఖర్చుపెట్టారో పరిశీలిస్తే విస్మయం కలుగుతోంది. ఇప్పటికైనా ప్రభుత్వం రోడ్డుప్రమాదాల నివారణ విషయంలో ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలి. ఆదాయమే లక్ష్యంగా వ్యవహరించకుండా మానవతా దృష్టితో ప్రమాద నివారణకు నడుంకట్టాలి. ముఖ్యంగా మద్యంసేవించి వాహనం నడిపే వారిపై ఉక్కుపాదం మోపాలి. ప్రమాదాలకు కారకులైన డ్రైవర్ల లైసెన్సులు రద్దుచేయడమేకాక వారుజీవితంలో స్టీరింగ్ పట్టకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి.

దేశంలో ఒకచోట రోడ్డుప్రమాదానికి కారణమైన వ్యక్తి మరోచోట కొత్త డ్రైవింగ్ లైసెన్సు తీసుకుంటున్నాడు. అదే ఆధార్‌తో అనుసంధానం చేస్తే తప్పుడు చిరునామా,ధ్రువీకరణ పత్రాలతో కొత్త లైసెన్సు పొందలేడు.



రవిశంకర్ ప్రసాద్
కేంద్రమంత్రి

బిజెపి దేశంలో ఒకతరహా సంస్కృతిని ప్రవేశపెడుతుంది. భవిష్యత్తులో ఆ పార్టీకి వ్యతిరేకంగానూ అదే సంస్కృతి పనిచేయక తప్పదు.



అఖిలేశ్ యాదవ్
సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు

ప్రజావాక్కు



కొత్త వేతన సవరణ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు కొత్తవేతన సవరణ కోసం ఎదురు చూస్తున్నారు. ఐదేళ్లకోమారు వచ్చే పీఆర్సీ గత జూలై ఒకటి నుండి అమలు కావాల్సి ఉంది. గత పే రివిజన్ కమిటీలు ఉద్యోగుల వేతనాల పెరుగుదలకు సూచించిన సిఫారసులు లోపభూయిష్టంగా ఉన్నాయి. ప్రతి వ్యక్తి నిత్యావసరాలు తీరి, సమాజంలో హుందాగా బతకాలంటే సరిపోయే ఆదాయంఉండాలి.ఇంటి అద్దెలు,ఉద్యోగుల వయోపరిమితి గురించి సముచితంగా నిర్ణయాలు తీసుకోవాలి. వేతన సవరణకు దీర్ఘకాలం తీసుకోకూడదని చిత్తరంజన్ బిశ్వాల్ కమిటీ నియామకం జరిగిన మే 2018లో స్వయంగా ముఖ్యమంత్రి ప్రకటించారు. సీనియర్, జూనియర్ ఉద్యోగులకు తగిన నిష్పత్తిలో వేతనాల పెంపుదల శాస్త్రీయ ప్రాతిపదికగా ఉండాలి.

-జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

పర్యావరణ విద్య

భావితరాలకు పర్యావరణ పరిరక్షణ అవశ్యకతను తెలియచేసే లక్ష్యంతో ఇంటర్మీడియేట్‌లో ప్రవేశపెట్టిన పర్యావరణ విద్య తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోంది.ప్రైవేట్‌కాలేజీలు ఈ పాఠ్యాంశం బోధనను ఏమాత్రం పట్టించుకోవడంలేదు. విద్యార్థులకు కనీస అవగాహనను కూడా కల్పించడం లేదు. ఇంటర్‌లో విధిగా ఈ సబ్జెక్టును చదవలన్న సుప్రీంకోర్టు ఆదేశాలు బేఖాతరు అవుతున్నాయి.స్థానిక కళాశాలలే మూల్యాంకనం చేయాల్సి ఉండగా, ఒకటి రెండుగంటలు నామమాత్రంగా క్లాసులుపెట్టి, ఎలాంటి పరీక్షలు నిర్వహించకుండా మమ అనిపించేస్తున్నారు. ఈ సబ్జెక్టును విధిగా బోధించేలా,కళాశాలలు కాకుండా ఇంటర్ బోర్డు నుండి ప్రశ్నాపత్రాలు రూపొందించి రెగ్యులర్ పరీక్షల తోపాటు పరీక్షనిర్వహించేలా రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

-సి.ప్రతాప్, శ్రీకాకుళం

పంచాయతీ ఎన్నికలు

జయశంకర్ భూపాలపల్లిజిల్లా మంగపేట మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా వలస వచ్చిన గిరిజనేతరులు కోర్టు ద్వారా అడ్డుకుంటున్నారు.ఇది సామాజిక న్యాయానికి విరుద్ధ. ప్రజాస్వామ్యానికి చాలా ప్రమాదకరం. జయశంకర్ భూపాలపల్లి మంగపేట మండలం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం. 90 శాతం ఆదివాసీ జనాభాగల మండలం. మంగపేట మండలం ఐదవ షెడ్యూల్డ్ ఆదివాసీ భూభాగంలోనిది. ప్రభుత్వ ఉద్యోగస్తులు ఏజెన్సీ అల వెన్నులు తీసుకుంటూ ఆ మండలంలో ఉద్యోగాలు చేస్తున్నారు.

-వూకె రామకృష్ణ, వరంగల్‌జిల్లా

అసెంబ్లీ ఎన్నికల ప్రభావం

ఇటీవల అయిదు రాష్ట్రాలకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు జాతీయ రాజకీయాలలో రాబోయే స్పష్టమైన మార్పుకు సంకేతంగా నిలిచాయి.దేశంఎదుర్కొంటున్న ముఖ్యంగా హిందీ ప్రాబల్య రాష్ట్రాలను వేధిస్తున్న సమస్యలు ఈ ఎన్నికల ద్వారా వెలుగులోనికి వచ్చాయి. తెలంగాణ మినహా ప్రతీ రాష్ట్రంలో పాలకపక్షంపై ఈ ఎన్నికలలో వ్యతిరేకత వ్యక్తమైంది. మిజోరమ్‌లో స్వయంగా ముఖ్యమంత్రి ఓడిపోవడం, వివిధ రాష్ట్రాలలో మంత్రులు మట్టికరవడమే ఇందుకు ఉదాహరణ. సంక్షోభంలోఉన్న వ్యవసాయరంగాన్ని విస్మరించడం,యువత ఉపాధి కల్పనకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం, పాలకపక్షం ప్రజావ్యతిరేక నిర్ణయాలు ప్రభుత్వాలపై ప్రజలలో వ్యతిరేకతను పెంచాయి. ఈ ఎన్నికల ద్వారా వ్యవస్థాపరంగా కాంగ్రెస్ పునరుజ్జీవనం సాధించడం ఒక కొత్త పరిణామం.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

ఉజ్వల భారత్

భారతదేశంలో విద్యా,వైద్యం ఒక వ్యాపారంగా మారి విషవలయంగా తయారై ప్రతి సామాన్యున్ని పీడిస్తున్నాయి. కావున తక్షణమే ఆ రెండు రంగాలను జాతీయస్థాయిలో ప్రభుత్వ ఆధీనంలోకి తేవాలి. రైతుల ఆత్మహత్యలు లేకుండా చూడాల్సినబాధ్యత నుండి పాలకులు దూరం కావొద్దు. స్వామినాథన్ కమిషన్ నివేదిక సూచనలు పాటించాలి. మంచి నీళ్ల వ్యాపారాన్ని జాతీయస్థాయిలో నిషేధించాలి.కల్తీనివారణ చర్యలు చేపట్టాలి. జాతీయస్థాయిలో మద్యనిషేధాన్ని అమలు చేయాలి.

-గడీల సుధాకర్ రెడ్డి, సిద్ధిపేట

శ-రణం అయ్యప్పా!

శబరిమల దేవాలయంలో మహిళా ప్రవేశం అనంతరం జరుగుతున్న ఆందోళనలు, దాడులు,ఆస్తినష్టాలు బాధాకరంగా పరిణమిస్తున్నాయి. మతరాజకీయాల ఉప్పెనలో ప్రజాజీవనం అల్లకల్లోలంగా మారడం, సమస్యని పరిష్కరించడం కన్నా అందులోనే వీలైనంత స్వప్రయోజనాల్ని పిండుకోవాలని బాధ్యులు తలపోయడం పరిస్థితిని దిగజారుస్తోంది. మన రాజ్యాంగం ప్రకారం దేశం లౌకికరాజ్యం. శబరిమల అంశం కేవలం భక్తులకే చెందినదైతే అసలు సమస్యగానే ఉండేదికాదు. పది సంవత్సరాల నుండియాభై సంవత్సరాల వయస్సు వరకు మహిళల ప్రవేశం నిషేధం. ఎవరికీ ఏ హానీ చేయని ఆ ఆచారాన్ని ఒక ఆలయానికి సంబంధించిన ఆచారంగా మాత్రమే చూడాలి.

-బి.సురేష్, శ్రీకాకుళం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

గల్ఫ్ కార్మికులను ఆదుకోవాలి

ఎడారి కొలువుల్లో ఎన్నికష్టాలున్నా, భారతదేశంలోని దాదాపు 80 లక్షల మంది కార్మికులు పెట్రోల్ ఎగుమతి చేసే ముఖ్యమైన ఆరు గల్ఫ్‌దేశాల్లో పనిచేస్తున్నారు. ఇందులో కేరళ రాష్ట్రం తరువాత మన తెలంగాణ రాష్ట్ర ప్రజలే అక్కడ వివిధ సంస్థల్లో కార్మికులుగా పనిచేస్తున్నారు. అక్కడి పనివేళలు, జీతాలు, ఇతర కార్మిక సౌకర్యాలు మనదేశంలోని పరిస్థితులకన్నా అధ్వాన్నంగా ఉన్నాయని అందరూ అంగీకరిస్తారు. కానీ అక్కడి కార్మికులకు ఎన్ని కష్టాలున్నా, వారికి ఇక్కడి కన్నా ఎక్కువ జీతాలు వస్తాయనే ఆశతోనే, అన్ని రకాల కష్టనష్టాలను భరించి ఈ రోజుకు కూడా వలస వెళ్లుతున్నారు. రాష్ట్రం నుండి వలస వెళ్లుతున్న కార్మికుల్లో 95 శాతం మంది ఎలాంటి నైపుణ్యాలు, విద్యార్హత లేని వారే.



సి.హెచ్.వి ప్రభాకర్ రావు
సీనియర్ జర్నలిస్టు

భారతదేశంలోని ఎంతో మంది పేదలు తమ జీవితాన్ని బాగు చేసుకోవడానికి ఆర్థికంగా, సామాజికంగా ఎదగడానికి తమ స్వస్థలాలను వదిలి వలస వెళ్లడం ఎన్నాళ్లుగానో సాగుతుంది. దేశంలోని వివిధ ప్రాంతాలలో ఉపాధి అవకాశాలు సన్నగిల్లడం, వ్యవసాయంలో అవసరానికి మించిన మానవ వనరులు చేరడంతో వ్యవసాయేతర ఉపాధి పనులను చూసుకోవడం, గ్రామీణ ప్రజలకు, పట్టణాల్లోని నిరక్షరాస్యులు, నైపుణ్యం లేని కార్మికులు, యువతకు అనివార్యమైపోయింది. ఈ నేపథ్యంలో పెట్రల్ ధరలు పెరగడంతో గల్ఫ్ దేశాలలో నైపుణ్యం లేని కార్మికుల అవసరాలు పెరిగిపోయాయి. భారతదేశంలోని ఎన్నో రాష్ట్రాల కార్మికులు గల్ఫ్ దేశాలకు ఉపాధి కోసం వెతుక్కొంటూ వెళ్లారు. ఇంకా నేటికీ గల్ఫ్ దేశ ఎడారులలో ఉపాధి వెతుక్కొంటూ అనేక బాధలు పడుతున్నా, ఆ ఎడారుల్లో ఒయాసిస్‌లా కనబడుతున్న ఉపాధి అవకాశాలను ఉపయోగించుకొంటున్నారు. ఎడారి కొలువుల్లో ఎన్నికష్టాలున్నా, భారతదేశంలోని దాదాపు 80 లక్షల మంది కార్మికులు పెట్రోల్ ఎగుమతి చేసే ముఖ్యమైన ఆరు గల్ఫ్‌దేశాల్లో పనిచేస్తున్నారు. ఇందులో కేరళ రాష్ట్రం తరువాత మన తెలంగాణ రాష్ట్ర ప్రజలే అక్కడ వివిధ సంస్థల్లో కార్మికులుగా పనిచేస్తున్నారు. అక్కడి పనివేళలు, జీతాలు, ఇతర కార్మిక సౌకర్యాలు మనదేశంలోని పరిస్థితులకన్నా అధ్వాన్నంగా ఉన్నాయని అందరూ అంగీకరిస్తారు. కానీ అక్కడి కార్మికులకు ఎన్ని కష్టాలున్నా, వారికి ఇక్కడి కన్నా ఎక్కువ జీతాలు వస్తాయనే ఆశతోనే, అన్ని రకాల కష్టనష్టాలను భరించి ఈ రోజుకు కూడా వలస వెళ్లుతున్నారు. రాష్ట్రం నుండి వలస వెళ్లుతున్న కార్మికుల్లో 95 శాతం మంది ఎలాంటి నైపుణ్యాలు, విద్యార్హత లేని వారే. తప్పనిసరి పరిస్థితుల్లో ఏజెంట్ల మోసాలను కూడా భరించి, వలస వెళ్లే కార్మికుల జీవితాల్లో వెలుగు నింపాలని ఎంతో మంది ప్రయత్నిస్తున్నా, ప్రభుత్వాలు ఇంతవరకు విదేశాలలో పనిచేస్తున్న ఇలాంటి సాధారణ కార్మికుల జీవితాలను బాగుచేయడానికి మాత్రం ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వడం లేదు. ఐక్యరాజ్యసమితి కార్మిక చట్టాలను కూడా గల్ఫ్ దేశాల్లో అమలు చేయడం లేదు. గల్ఫ్‌సహకార దేశాలు (జి.సి.సి)గా ఒక కూటమిలా ఉన్న ఆరు దేశాలైన సౌదీ అరేబియా, కువైట్, బహ్రెయిన్, ఖతార్, ఒమన్,యు.ఎ.ఇ దేశాల్లో మన దేశం కన్నా అధ్వాన్న పరిస్థితుల్లో అక్కడి కార్మిక చట్టాలున్నాయి. అక్కడి ప్రభుత్వాల కన్నా, ఉపాధి కల్పించే సంస్థల అధినేతలకే ఎక్కువ అధికారాలున్నాయి. చాలా దేశాల్లో కఫాలి వ్యవస్థ ఉంది. దీనివల్ల అక్కడి ప్రైవేట్‌రంగ సంస్థల్లో పనిచేసే కార్మికులను ఒకరకంగా నిర్బంధ కూలీలుగా అక్కడ పనిచేయడం జరుగుతుంది. జిసిసి దేశాల్లో కార్మిక చట్టాలను సక్రమంగా అమలు చేయాలని ఐక్యరాజ్యసమితితో సహా అనేక దేశాల దేశాధినేతలు కోరుతున్నారు. ఈ దేశాల్లో మన కార్మికుల అవసరాలు వారికి కూడా ఉన్నాయని గ్రహించి ఆ దేశాధినేతలు కూడా ఇటీవలికాలంలో కొంతమేర కార్మికుల పట్ల ఉదారంగా వ్యవహరిస్తున్నాయి. అయినా అక్కడ కార్మికుల మానవ హక్కులకు భంగం కలుగుతుందని, వారికి కనీసం తమ పని ప్రదేశం విడిచి నగరాల్లో స్వేచ్ఛగా తిరగడానికి కూడా అవకాశం లేకుండా చాలా సంస్థలు కార్మికుల పాస్‌పోర్టులను స్వాధీనపరుచుకోవడం అక్కడి కార్మికుల దుస్థితికి అద్దంపడుతుంది. కార్మికులను కనీసం మనుషులుగా కూడా చూడడం లేదని మానవ హక్కుల వాచ్ అనే అంతర్జాతీయ సంస్థ తన నివేదికలో పేర్కొంది. ప్రపంచ ఒత్తిడి, ఆర్థిక మాంద్యం దృష్ట్యా అరబ్ దేశాలు కొంత మేరకు కార్మికుల విషయంలో సానుకూలంగా వ్యవహరిస్తున్నా, ఇంకా ఎంతో మార్పు రావాల్సిన అవసరం ఉంది. ఈ సంధికాలంలో ఆయా దేశాధినేతలతో మన ప్రభుత్వాధినేతలు సరైన రాజ్యాంగ మార్గాల్లో చర్చలు చేయాలి. అక్కడి కార్మిక జనాభాలో మన భారత కార్మిక జనాభా, కొన్ని దేశాల్లో 30 నుండి 60 శాతం వరకు ఉన్నారు. అక్కడి కార్మికుల సంక్షేమం కోసం మన ప్రభుత్వాలు చేసే ప్రతి ప్రయత్నం మన రాష్ట్రంలోని అనేక కుటుంబాల సంక్షేమం ఆధారపడి ఉందనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. అక్కడి నుండి మన రాష్ట్రానికి వారుపంపే ప్రతిపైసా మన గ్రామాభివృద్ధిలో, సామాజిక స్థిరీకరణలో ఎంతో ప్రభావం చూపుతుంది. గల్ఫ్‌దేశాలలో జరుగుతున్న అభివృద్ధి అంతా పెట్రోల్ ధరలపై ఆధారపడి ఉందనే విషయం అందరికీ తెలుసు. రెండు సంవత్సరాల క్రితం ఆదేశాలలో వచ్చిన ఆర్థిక మాంద్యం వల్ల వేల సంఖ్యలో కార్మికులను ఉద్యోగాల నుండి తొలగించారు. కానీ ఇటీవలికాలంలో అక్కడ పరిస్థితులు సర్దుకొని మళ్లీ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. గల్ఫ్‌దేశాల్లో అభివృద్ధి జరగాలంటే అక్కడ విదేశీ కార్మికుల అవసరం ఎంతో ఉంది. దానికి అనుగుణంగా అక్కడ కార్మిక చట్టాలను మార్చి, కార్మికులకు కనీస సౌకర్యాలు, వేతన చట్టబద్ధత, ఉద్యోగ భద్రత కల్పించే అవసరాన్ని మనదేశ ప్రభుత్వాలు ఆయా దేశాధినేతలతో చర్చించాల్సి ఉంది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయంలో కొంత చొరవ తీసుకొని విదేశీ మంత్రిత్వశాఖలో ప్రవాసభారతీయుల వ్యవహారాల మంత్రిత్వశాఖను ప్రారంభించారు. దాన్ని బిజెపి ప్రభుత్వం మళ్లీ అసాధారణ విదేశీ మంత్రిత్వశాఖలో కలిపివేసింది. ఈ శాఖ గల్ఫ్ కార్మికుల విషయంలో రాష్ట్రాల సమస్యలను వినడానికి, ఆయా రాష్ట్రాలలోని కార్మికుల సమస్యలను పరిశీలించడానికి అప్పుడప్పుడు కొంతమేర పనిచేసినా ఫలితాలు అంతగాలేవు. అప్పుడప్పుడు ఆయా గల్ఫ్‌దేశాల్లో కార్మిక సమస్యలు పెద్దఎత్తున వచ్చినప్పుడు, ముఖ్యంగా 2016లో ఏర్పడిన ఆర్థికమాంద్యంతో అక్కడి వేలాది మంది కార్మికులను ఉద్యోగాల నుండి తీసేస్తే, వారిలో కొంతమందికి రెండువారాల పాటు తిండిలేని పరిస్థితుల్లో భారతదేశ విదేశీ శాఖ వారిని కలుసుకొని అందులో కొంత మందిని ప్రభుత్వ ఖర్చుతో ఇండియాకు తెచ్చారు. ఇంతకంటే ఎక్కువగా అక్కడి కార్మికులకు భారతదేశ ప్రభుత్వం చేసింది ఏమీలేదు. ఇప్పటికైనా భారతదేశ ప్రభుత్వంతోపాటు రాష్ట్రాలు కూడా గల్ఫ్‌దేశాలలోని కార్మికుల సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించే కృషి చేయాలి. ●

తెలివితేటలొక్కటే ప్రతిభకు గీటురాయి కాదు

అలేఖ్య

ప్రపంచంలో అత్యంత మేధావి ఎవరిని అడిగితే, ఎవరైనా టక్కుమని చెప్పే సమాధానం 'అల్బర్ట్ ఐన్‌స్టీన్' తర్వాత వరుసలో న్యూటన్, ఎడిసన్, అసలు 'ఐన్‌స్టీన్' బుర్రలో ఇన్ని తెలివితేటలు ఎలా వచ్చాయి అని పరిశోధనలు చేసే తెలివిగల వాళ్లు ఉన్నారు. తన మరణానంతరం తన దేహాన్ని పూడ్చి, పూజించేకన్నా, కాల్చి ఆ బూడిదను రహస్యంగా ఎవ్వరికీ తెలియని ప్రాంతంలో చల్లాలని ఆశించాడు. ఎదుకంటే అప్పటికే ఐన్‌స్టీన్‌ని దేవుడిలా ఆరాధించే వాళ్లు ఎక్కువయ్యారు. అటువంటి విగ్రహారాధకులకు అవకాశమివ్వకూడదని తన శరీరాన్ని కాల్చమని చెప్పాడు. కాని థామస్‌హార్వే, ఐన్‌స్టీన్ చనిపోయిన ఏడుగంటల్లో అతడి మెదడును దొంగిలించి భద్రపరిచాడు. తదనంతరం దాన్ని 240 ముక్కలు చేసి వాటిని పరిశోధనలు చేసే వారికి ఇచ్చాడు. ఐన్‌స్టీన్ మెదడు మామూలు మనుషుల మెదడులో కన్నా ఎక్కువ ముడతలున్నాయని, మెదడున్యూరాన్ల సాంద్రత ఎక్కువగా ఉందని, మెదడులోని కణాలు చాలా పలుచగా ఉన్నాయని, రకరకాల విశ్లేషణల తర్వాత పరిశోధనాల పత్రాలు విడుదలయ్యాయి. కాని ఇవేవి నిజం కావని, ఐన్‌స్టీన్ మెదడుకి, మామూలు మనుషుల మెదళ్లకు ఏ తేడాలేదని వాదించే వారూ ఉన్నారు. ఈ వాదనలన్నీ పక్కనపెడితే తెలివిగలవాళ్లు, తెలివితేటలతో పుడతారా? అది దేవుడిచ్చిన వరమా? లేక తెలివి తేటలను అందిపుచ్చుకోవచ్చా? అసలు తెలివితేటలు అంటే ఏమిటి? ఆక్స్‌ఫర్డ్ నిఘంటువు ఇచ్చిన నిర్వచనం ప్రకారం తెలివితేటలు అంటే అసాధారణమైన మేధోశక్తి, లేదా అసాధారణమైన సృజనాత్మక శక్తి లేదా అసాధారణమైన సహజ సామర్థ్యం. ఈ నిర్వచనాలకన్నా తాను సంపాదించిన విషయ పరిజ్ఞానాన్ని సరైన సమయంలో సరైన సందర్భంలో వినియోగించడమే తెలివితేటలు అనే నిర్వచనం సరైనదని భావించవచ్చు. ఎందుకంటే అసాధారణమైన మేధోశక్తితో ఎవ్వరూ పుట్టరు. పోనీ ఏదో రకంగా తెలివిగల వాళ్లు ఉన్నారనుకొందాం. మరి ఈ తెలివితేటల్ని కొలవటానికి పరిమితులు ఏమన్నా ఉన్నాయా అంటే 'మేధోశక్తి సూచిక ' (ఐక్యూ)తో వీటిని అంచనా వేస్తారు. ఐ.క్యూ 150 కన్నా ఎక్కువ ఉన్న వారిని తెలివిగల వారికింద పరిగణిస్తారు. ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యధిక ఐ.క్యూ విలువ (230)తో టెర్రెన్స్‌టావో అనే గణితశాస్త్ర ఆచార్యుడు ముందున్నాడు. తరువాతస్థానంలో 225 విలువతో క్రిస్టొఫర్ హిరాటా అనే ఖగోళశాస్త్రవేత్త, ఇమ్వుంగ్ యాంగ్ (210) అనే సివిల్ ఇంజినీరు, రెండు,మూడు స్థానాల్లో ఉన్నారు. కానీ ఇటీల కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం మానసిక శాస్త్రవేత్తలు చేసిన పరిశోధనల్లో ఒక మనిషి మేధావిగా మారటానికి, అతని ఐ.క్యూకు ఎటువంటి సంబంధం లేదని నిరూపించారు. దీనికి ప్రత్యక్ష ఉదాహరణ రిక్కిరోస్నర్, మెర్లిన్ వాస్ స్వాన్త్ వంటివారు. మెర్లిన్ 1985లో అత్యధిక ఐ.క్యూతో గిన్నీస్‌బుక్‌లో స్థానం సంపాదించింది. కేవలం అత్యధిక ఐ.క్యూ ద్వారా పేరు ప్రఖ్యాతులు పొందటం తప్ప సాధించింది ఏమీ లేదు. కాని అదే సమయంలో వీరితోపాటు ఐ.క్యూ తక్కువగా ఉండి, తెలివిగల వాళ్లకింద అంగీకరించబడని చిన్నారుల్లో కొంత మంది, ఎదిగిన తరువాత తమ ప్రతిభతో ప్రపంచ ప్రసిద్ధులైన వారూ ఉన్నారు. లూయిస్ వాల్టర్ అటువంటివాడే. ప్రాథమిక మూలకాల మీద చేసిన పరిశోధనలకు భౌతికశాస్త్రంలో నోబుల్ బహుమతి సాధించాడు. విలియమ్ షాకలీ గురించి ఎలక్ట్రానిక్స్ రంగంలో తెలియని వారుండరు. వాణిజ్యపరంగా ట్రాన్సిస్టర్‌ను మార్కెట్లోకి తీసుకొచ్చి సిలికాన్ వ్యాలిలో ఓ గొప్ప విప్లవానికి నాంది పలికాడు. ఇటువంటి ఐ.క్యూ తక్కువ వున్న సామాన్యుడు లేకపోతే నేటి యాపిల్, అమెజాన్, గూగుల్ ఉండేవికావు. మోటారు కార్ల ప్రపంచంలో నూతన అధ్యయానికి నాంది పలికిన హెన్రీఫోర్ట్, ఫేస్‌బుక్‌తో నేడు యువతను ఉర్రూతలూగిస్తున్న జూకర్‌బర్గ్, డి.ఎన్.ఏ అంతు చూసిన జెమ్స్‌వాట్సన్, క్వాంటమ్ మెకానిక్స్‌లో నోబుల్ గ్రహీత ఫెన్‌మాన్. వీరందరి ఐ.క్యూ చాలా తక్కువ. కాని నేడు వీరి గురించి తెలియనివారులేరు. మహాత్మాగాంధీ, ఐన్‌స్టీన్ అంతటి మేధావికాదు. కాని ఐన్‌స్టీన్ కన్నా గొప్ప ప్రజాభిమానం కల వ్యక్తి. నిజం చెప్పాలంటే ప్రజాభిమానం గెలవాలంటే వారిలా ఆలోచించాలి. వారిస్థాయిలో తెలివితేటలు ఉండాలి. కాని వారికన్నా ఎక్కువస్థాయిలో, ఎక్కువ ఐ.క్యూ కలిగి ఉండటం వారి నుండి దూరం చేస్తుంది. అందుకనే మేధావులనబడే ఎక్కువ మంది శాస్త్రవేత్తలు వారి ప్రయోగశాలలకే పరిమితమవుతున్నారు. మెదడుతో ఆలోచిస్తే అది ఐ.క్యూ అంటారు. అదే హృదయంతో ఆలోచిస్తే దాన్ని ఐ.క్యూ అంటారు. ఎవరి జీవితంలోనైనా కేవలం పదిశాతం మాత్రమే అనుకున్నవి జరుగుతాయి. మిగిలిన 90 శాతం జరిగిన వాటిని అంగీకరించడం తప్ప చేయగలిగింది ఏమీ లేదు. ఈ 90 శాతం పరిణామాలు జరిగినప్పుడు మన భావోద్రేకాలను అదుపులో పెట్టగలగటమే ఐ.క్యూ. ఎస్.క్యూ అంటే ఆధ్యాత్మిక సూచి. ఐ.క్యూ, ఇ.క్యూ తమానుకున్న పరిధిలోనే ఆలోచిస్తే, ఎస్.క్యూ పరిధి దాటి ఆలోచింపచేస్తుంది. ఆధ్యాత్మిక తెలివితేటలు అంటే దేవుడికో, మతానికో సంబంధించినవి కావు. మనిషి ఊహలకు, ఆశలకు రూపం ఇచ్చి, తన జీవిత పరమార్థాన్ని తెలియచెప్పేదే. ఎస్.క్యూ కేవలం ఐ.క్యూ, ఇ.క్యూ ఉన్నంత మాత్రాన మనిషి పరిపూర్ణుడు కాలేడు. తన గురించి పూర్తిగా తెలుసుకున్న రోజే పరిపూర్ణుడు కాగలడు. అది కేవలం ఎస్.క్యూతోనే సాధ్యం. మెదడుతో ఆలోచిస్తే ప్రతిభావంతుడవుతాడు. మనసు ఆలోచిస్తే ప్రజల మనిషి అవుతాడు. అంతరాత్మతో ఆలోచిస్తే మహాత్ముడవుతాడు మనిషి. అందుకే శంకరాచార్యుడు, వివేకానందుడు, మహాత్మాగాంధీ వంటి వారు దేవుళ్లుగా కీర్తించబడుతున్నారు. మరి ఇవాల్టి విద్యావిధానంలో విద్యార్థులను దేనితో ఆలోచింపచేయిస్తున్నారు. అంతరాత్మ మాట దేవుడెరుగు. మనసుతో కాదుకదా, మెదడుతో కూడా వీళ్లని ఆలోచించటానికి అవకాశం ఇవ్వడం లేదు. గానుగెద్దుల్లాగా కేవలం చదివిందే చదివిస్తూ, బట్టీపట్టిస్తూ మరబొమ్మల తయారు చేస్తున్నారు. వీరికో మెదడు, మనసుందని వీరి తల్లిదండ్రులే గుర్తించనప్పుడు, ఊళ్లోని ఉపాధ్యాయులెలా గుర్తిస్తారు. ఒకవేళ గుర్తించినా, వారి స్వంత ఆలోచనలకు ఏమాత్రం విలువనివ్వకుండా మొగ్గలోనే తుంచివేస్తూ బొన్సాయి మొక్కల్లా పెంచుతున్నారు. అందుకనే నేటి తరంలో ఓ సుభాష్‌చంద్రబోస్, సర్దార్‌వల్లభాయ్‌పటేల్, అల్లూరిసీతారామరాజు వంటి మహావృక్షాలు కానరావు. ఇకనైనా తల్లిదండ్రులూ, ఉపాధ్యాయులు విద్యార్థులకు ఐ.క్యూ, ఇ.క్యూ, ఎస్.క్యూ అందించే సమగ్రమైన విద్యనందించే ప్రయత్నం చేసి వారి పిల్లలను మహావృక్షాలుగా ఎదగనిస్తారని ఆశిద్దాం. ●

కార్మిక చట్టాల సవరణల వ్యతిరేక పోరాటం!

ఎస్. శంకరాంజనేయులు

నేటి సమాజంలో పేద, ధనికుల మధ్య ఆర్థికవ్యత్యాసం పెరిగి కార్మికవర్గం చిన్నాభిన్నం అవుతుంది. ఈ తరుణంలో కార్మికవర్గం తరతరాలుగా పోరాడి ఆత్మబలిదానాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను సవరించి కార్పొరేట్ యాజమాన్యాలకు అనుకూలంగా చేయాలని ప్రభుత్వాలు చూస్తున్నాయి. ఆత్మబలిదానాలతో సాధించుకున్న చట్టాలను సవరించి హక్కులను హరించే విధంగా చేస్తే మిన్నకుండేది లేదని కార్మిక సంఘాలు పేర్కొంటున్నాయి. ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ నేపథ్యంలో ఇప్పటికే ప్రభుత్వరంగ సంస్థల్లో కాంట్రాక్టీకరణ విపరీతంగా పెరిగిపోయింది. గతంలో సాధించుకున్న చట్టాలతోనే బహుళజాతి యాజమన్యాల చేతిలో కార్మికులు కొంతవరకు బతికి బట్టకడుతున్నారు. 'మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా పేరుతో విదేశీ సంస్థలను పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానిస్తున్నారు. విదేశీ పెట్టుబడులు రావడానికి కార్మిక చట్టాలు అడ్డుగా ఉన్నాయని భావించిన పాలకవర్గాలు శ్రమను చౌకధరకు దోచిపెట్టడానికి పూనుకుని కార్మికులకు మాత్రం కాలం చెల్లిన చట్టాలను రద్దు చేసి వాటిస్థానంలో సౌకర్యవంతమైన చట్టాలను తెస్తాం అని మోసపూరిత హామీలతో కార్మికులను నమ్మించాలని చూస్తున్నారు. చట్టాలు అమలులో ఉన్న సమయంలోనే అడ్డంకులు సృష్టిస్తున్నారు. గత యుపిఏ ప్రభుత్వం నుంచి కార్మిక చట్టాలను సవరించాలని విశ్వప్రయత్నం చేశారు. కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలు, సదస్సులు మిలియన్ మార్చుల నేపథ్యంలో వాటిని పార్లమెంట్‌లో ప్రవేశపెట్టకుండా మిన్నకుండిపోయింది. ఆ తరువాత పీడిత తాడిత కార్మికుల పక్షాన నిలబడతాం. పేదరిక నిర్మూలనే మా ధ్యేయం అని కార్మికుల ఓట్లు దండుకొని గద్దెనెక్కి అధికారం చేపట్టిన మరో ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి పేద,కార్మిక ప్రజలను చిన్నాభిన్నం చేసింది.అంతటితో ఆగకుండా కార్మిక చట్టాలను సవరించి పారిశ్రామికవేత్తలకు అండగా ఉండేందుకు కంకణం కట్టుకుని ముందుకు సాగుతున్నాయి. వీటికి వ్యతిరేకంగా 2014 సెప్టెంబర్ 15న సార్వత్రిక సమ్మె జరిగింది. కోట్ల మంది కార్మికులు విధుల్లోకి వచ్చి నినదించారు. అయినా పాలకుల వైఖరిలో మార్పురాలేదు. పాలకవర్గాలకు వ్యతిరేకంగా కార్మిక సంఘాలు 2016 మార్చి 10వ తేదీనాడు అఖిల భారత కార్మిక నిరసన దినం పాటించాయి. అయినా పాలకులు నిరంకుశంగా కార్మిక చట్టాలను సవరించడానికి ముందుకు వెళ్లడంతో 2016 సెప్టెంబరు 2న సార్వత్రిక సమ్మె చేశారు. ఆ సమయంలో కార్మిక సంఘాలతో చర్చలు జరిపి అనేక హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా మొండిగా ముందుకు వెళ్తుండటంతో జాతీయ కార్మిక సంఘాలుఅన్ని ఏకమై ప్రభుత్వ ఆలోచనలను ఎదుర్కోవడానికి 18 డిమాండ్లతో సమ్మెకు కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. దేశంలో 94 శాతం కార్మికులు అసంఘటిత రంగంలో పనిచేస్తున్నారు. ఆరుశాతం సంఘటితరంగంలో ఉన్నవారిని కూడా నిర్వీర్యం చేసి అసంఘటిత రంగంగా మార్చడానికి ప్రయత్నం చేస్తున్నారు. గతంలో అనేక కమిటీలు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని ప్రభుత్వాలకు నివేదికలు సమర్పించాయి. అయినా ప్రభుత్వాలు వాటిని పెడచెవిన పెట్టాయి. శ్రమను దోపిడీ చేస్తున్నాయి. గత సంవత్సరంలో దేశసర్వోన్నత న్యాయస్థానం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పును వెలువరించింది. అంతేకాకుండా సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుంటే దేశ ప్రగతి, సామాజిక భద్రతకు ముప్పు వాటిల్లుతుంది అని వ్యాఖ్యానించింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 17 ప్రకారం ఎదుటి వ్యక్తి జీవించే హక్కుపై దాడి చేసినట్లే అని పేర్కొంది. సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుంటే సంక్షేమ రాజ్యం అనే మాటలకు అర్థమేవుండదు. కార్మికశాఖ అంటేనే కార్మికులను రక్షిస్తూ వారికి సంక్షేమ పథకాలు అందించడమే వారి కర్తవ్యం. కార్పొరేట్ శక్తులు ఏవిధమైన దోపిడీ చేసినా శిక్షించే హక్కు ఆ శాఖ అధికారులకు లేకుండా చేశారు. పేరుకు మాత్రమే కార్మిక శాఖ ఉంది. కేవలం ప్రభుత్వాలకు ఆదాయం సమకూర్చే పనులు తప్ప ఎలాంటి కార్మిక ప్రయోజన పనులు చేయడం లేదు. కఠినతరమైన చట్టాలు ఉన్నప్పుడే కార్మికులకు దిక్కులేదు. చట్టసవరణలు చేస్తే భారత దేశంలో బ్రిటిష్ పరిపాలనల కార్మికులు యాజమాన్యాల కబంధహస్తాల్లో నలిగిపోవాల్సిందే. ఉద్యోగభద్రత, వేతన భద్రత, సామాజిక భద్రత లేని కార్మికులు చట్టాల సవరణకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తున్నారు. వారికి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీసం వేతనం 18వేలు అమలు చేయాలని, నిత్యావసర వస్తువుల ధరలు నియంత్రించాలని, భవిష్యనిధి చట్టంలో సవరణలు చేయాలని, వైద్య ఆరోగ్య సదుపాయాలు మెరుగుపరచాలని, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, ఉపాధి హామీ పథకంలో రైతు కూలీలకు 200 పనిదినాలు కల్పించాలని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేస్తామని ఇచ్చిన హామీలను అమలు చేయాలని 18 డిమాండ్‌లతో రెండు రోజుల సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయి. ●

24వ పాశురం



అన్ఱి ఇవ్వులకమళన్దాయ్! అడిల్‌పోత్తి,
చ్చెన్ఱంగు త్తెన్ఱిలంగై శెత్తాయ్! తిఱల్ పోత్తి,
పొన్ఱ చ్చగడ ముత్తైత్తాయ్! పుకళ్‌పోత్తి
కన్ఱు కుణిలా వెఱిందాయ్! కళల్‌పోత్తి
కున్ఱు కుడైయా వెడుత్తాయ్! గుణమ్‌పోత్తి
వెన్ఱుపగై కెడుక్కుమ్ నిన్‌కైయిల్ వేల్‌పోత్తి.
ఎన్ఱెన్ఱున్ శేవగమే యేత్తిప్పఱై కొళ్వాన్,
ఇన్ఱు యామ్ వన్దోం ఇరంగేలో రెమ్బావాయ్!

ఇరవై నాల్గవ పాట

ఆనాడు ఈ భూమినంత కొల్చి
అద్భుతంబునముంచె, ఆ దివ్యపాదమున
శ్రీమంగళం

తిరుప్పావై

శౌర్య రూపము దాల్చి స్వర్ణలంకను చేరి,
రాక్షసాదులు తుంచె,
ఆ భుజ బలమునకు జయమంగళం
కపటి శకటాదుల కాలితో తన్ని
బంతులాడిన ఆ పైడి పాదములకు
శుభమంగళం
గోవర్ధనంబెత్తి గోటిపై నిలిపి
గొడుగుగా పట్టిన గొప్పగుణదామునకు
శ్రీమంగళం
నీ చేతిబల్లెమునకు శుభమంగళం
నీలిమేఘశ్యామ! నినుకోరి వచ్చితిమి
కరుణతో మము చూడు కమలనాభ
మేము నోచిన మా నోము పండునట్లు.

భావం: బలి చక్రవర్తి దగ్గర నుండి మూడడుగుల దానము స్వీకరించి కొలిచిన నీ పాదములకు మంగళం. రామావతారములో దక్షిణ దిశ యందు అందమైన లంకానగరమును ధ్వంసమొనర్చిన నీ బలమునకు మంగళము.
కృష్ణావతారములో శకటరూపములో నున్న రాక్షసుని కాలితో తన్ని వాని ప్రాణములు తీసిన కీర్తికి మంగళము.
అదే అవతారములో దూడరూపమున నున్న రాక్షసుణ్ణి కాళ్లతో పట్టుకుని వడిసెలలో రాయివలె విసిరి వెలగచెట్టు రూపమున నున్న మరొక రాక్షసుణ్ణి చంపిన నీ పాదములకు మంగళం.
గోవర్థన పర్వతమును ఎత్తి అందరిని రక్షించిన నీ గుణమునకు మంగళము.
గోవర్థన పర్వతమును ఎత్తి అందరిని రక్షించిన నీ గుణమునకు మంగళము.
శత్రువులనందరిని చంపిన నీచేతిలోని వేలాయుధమునకు మంగళము.
నీ వీరచరితమును స్తుతిస్తున్నాము. 'పర'యను సాధనమును పొందుటకు వచ్చినాము. అనుగ్రహింపుము.

ఫలం: శుభప్రదమైన జీవితం. ❐

స్త్రీవాదానికి పెరుగుతున్న ఆదరణ



యౌవ్వనం సృష్టి ప్రసాదించిన అద్భుతమైన వరం. అంతవరకు తల్లిదండ్రులు లేదా కుటుంబ పెద్దల అజమాయిషీలో నడిచే వయస్సు రెక్కలు విప్పుకుంటుంది. స్వేచ్ఛగా విహరించాలనే కోర్కెలు తీర్చుకోవాలనే ప్రయాస పురివిప్పి నాట్యం చేస్తుంది. కుటుంబంలో ఆర్థిక ఇబ్బందులు, ఇంట్లో తల్లిదండ్రుల మధ్య తగాదాలు, పెద్దల అదుపు ఆ జ్ఞలు ఎన్ని అవాంతరాలు వున్నా యువతరం ఆశల ఊయలలో ఊగాలని ఎదురు చూస్తూంటారు. ఆ లేత వయస్సులో అమ్మాయి అయినా అబ్బాయి అయినా సహజంగా స్నేహ మాధుర్యాన్ని ఆశ్రయిస్తారు. క్రమేపీ స్నేహం నుంచి ప్రేమ వెతుక్కుంటూ వస్తుంది. ప్రేమ ఫలించటం, వైఫల్యం మాట ఎలా వున్నా, ప్రేమికులకు వేరే ప్రపంచం వుండదు. జీవితంలో విద్యాభ్యాసం, ఉద్యోగ ఉపాధి అవకాశాల వైపు ప్రగాఢమైన ఆకాంక్ష, తల్లిదండ్రుల, పెద్దల కుల, మత భావనలు ఏవీ ప్రేమోన్మాదాన్ని ఆపలేవు. యౌవన ప్రాంగణంలో అడుగు పెట్టిన ఆధునిక యువత ప్రేమలో చిక్కుకొంటే సంప్రదాయాన్ని లెక్కచేయని సంఘటనలు అనేకం వున్నాయి. ఆచితూచి ప్రేమలోకి అడుగువేయటం అంతతేలికగా సాధ్యంకాదు. ప్రస్తుత అత్యాధునిక సమాజంలో విలువలు ఆలోచించి అడుగు వేయలి తప్పదు. శారీరక బాంధవ్యాలు శృతిమించితే ప్రేమపలాయనం చిత్తగిస్తుంది. పెళ్ళి అనేది కేవలం ఆ యిద్దరికీ సంబంధించిన వ్యవహారం కాకపోవటంతో అటూ ఇటూ సానుకూల వాతావరణం అవసరమవుతుంది.

> ప్రస్తుతం, యువతరం సమాజాన్ని నడిపిస్తోంది. అన్నిరంగాలలో యువతరం కుటుంబాన్ని, జీవన రంగాన్ని శాసిస్తోంది. మేధావంతులైన విద్యాధికులైన యువతీ యువకులైనా, కాయకష్టంతో శ్రామిక జీవనం గడిపే వారైనా అత్యధిక శాతం యువతరం కావటంతో సమాజానికి సారధ్యం వహిస్తున్నారు. కుటుంబాలను ఆదుకోంటున్నారు. బాధ్యతల పట్ల జవాబుదారీగా వ్యవహారిస్తున్నారు. వృద్ధులను గౌరవిస్తున్నారు.

తామరాకు ముల్లు సామెత ఉండనే వుంది. ప్రస్తుతం సమాజంలో యువతరం ఆకర్షణల, వ్యామోహాల వలయంలో పరిభ్రమిస్తోంది. పెద్దలు కుదిర్చిన సంబంధాలు కూడా బెడిసికొట్టిన ఉదాహరణలు కోకొల్లలు. సాధ్యమైనంతవరకు యువతులు ఆర్థికంగా నిలద్రొక్కుకోవడానికి ప్రాధాన్యత యిచ్చిన తరువాతనే ప్రేమ, పెళ్ళి వంటి అంశాలను ఆలోచించాలి. ఎటువంటి పరిస్థితులలో అనాలోచిత నిర్ణయాల అమలుకు అవకాశం యివ్వకూడదు. ప్రస్తుతం, యువతరం సమాజాన్ని నడిపిస్తోంది. అన్నిరంగాలలో యువతరం కుటుంబాన్ని, జీవన రంగాన్ని శాసిస్తోంది. మేధావంతులైన విద్యాధికులైన యువతీ యువకులైనా, కాయకష్టంతో శ్రామిక జీవనం గడిపే వారైనా అత్యధిక శాతం యువతరం కావటంతో సమాజానికి సారధ్యం



వహిస్తున్నారు. కుటుంబాలను ఆదుకోంటున్నారు. బాధ్యతల పట్ల జవాబుదారీగా వ్యవహారిస్తున్నారు. వృద్ధులను గౌరవిస్తున్నారు. మరొక పార్శ్వం పరిశీలిస్తే వ్యసనాలకు లోనవుతున్నారు. ఎదురు తిరిగి ప్రశ్నిస్తున్నారు. యువత అసంతృప్తి, ఆవేదనలతో రగిలితే సమాజం శాపగ్రస్తమవుతుంది. 21వ శతాబ్దంలో, మహిళాలోకం సమానత్వం కోరుతోంది. ప్రతీ రంగంలో యువతులు చైతన్య వంతంగా పురోగమిస్తున్నారు. మనదేశంలో రాజ్యంగం ప్రసాదించిన హక్కుల పోరాటాలలో మహిళలు న్యాయపరంగా నిమగ్నమవుతున్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎన్నో అంశాలలో బాసలుగా నిలుస్తోంది. సుప్రీం న్యాయం మత సంప్రదాయాలను ఖాతరు చేయకుండా సామాజిక సమావతా న్యాయానికి ప్రాధాన్యతయిస్తోంది. తలాక్, అయ్యప్ప దర్శనం వంటివి సంప్రదాయ ధర్మాన్ని కదిలిస్తున్నాయి. స్త్రీవాదానికి సర్వత్రా మద్దత్తు లభిస్తోంది. యువతి సమాజంలో అంతర్భాగంగా, అవరోధాలను అధిగమించే శక్తి సమకూర్చుకోవాలి. ఆత్మవిశ్వాసంతో అడుగులు ముందుకు వేయాలి. అవకాశాల కోసం నిరంతరం తపించక తప్పదు. కేవలం దైవాధీనంపై ఆధారపడటం వలన బాధ్యతల నుంచి పారిపోవటానికి అవకాశం లభిస్తుంది. కానీ మరో ప్రయోజనం సాధించలేరు. మహిళలలో విద్యాధికుల శాతం పెరుగు తోంది. బాలికలు, యువతులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల వారు స్పందిస్తున్నారు. న్యాయవాదులు, వైద్యులు, ఉన్నతాధికారులు ఎందరో ముందుకు సంఘటితంగా వస్తున్నారు. ఏ రంగంలో వున్నా యువతులు తమ కాళ్ళ మీద నిలబడి మానవత, సామాజిక సేవలకు అంకితమై బాధిత మహిళల జీవితాలలో వెలుగులు నింపాలి.



- జయసూర్య

చెలి చిట్కాలు

అందానికి పెరుగు

పల్చని బట్టతీసకొని రెండు మడతలుగాచేసి దాన్ని మజ్జిగలో ముంచి తీసి ముఖం మిద పెట్టుకొని అట్లా ఓ పది ని॥లు ఉంచుకోండి మళ్ళా మరోసారి మజ్జిగలో ముంచి పది ని॥లు ముఖం మీద పెట్టుకొని తీసేయాలి. ఆ తర్వాల నీళ్ళతతో కడగకూడదు. మరో పల్చని బట్ట వేడినీళ్ళల్లో మడత ముంచి దానితో ముఖాన్ని మెత్తగా అద్దుకోవాలి. రాత్రి పడుకొనేముందు యిలచేసి పడుకోండి .

చిన్నగిన్నె పెరుగులో బియ్యప్పిండి కలిపి పేస్టులాగాచేసి, ఈ పేస్టును మెడకి, చేతులకు,కాళ్ళకు, ముఖానికి రుద్ది పదిహేను ని॥లు తర్వాత స్నూత్తుగా స్నానం చేయవలెను.

పెరుగు తింటే కాన్సర్‌గాని,గుండెజబుగాని మనదరిదాపులకు రావు.

కంఠస్వరం బాగుండాలంటే

ప్రతిరోజూ ఉదయాన్నే ఒకస్పూన్ నిమ్మరనాన్ని కలిపి తాగాలి.

ఆసమయంలో ఇంక ఏమీ తినకూడదు ఆ తర్వాత ఒక అరంగంట ఆగి ఒకటొమాలోని తినాలి టొమాటోలో ఒ రొట్టెనను వెన్నతో తిని " టీ " త్రాగితే వెంటనే (ట్రైట్‌గా) గాత్రం బాగుంటుంది. ఉల్లిపాయల్ని ఉడికించి చిన్న క్యారెట్‌లను కలిపి శాండివిచెస్‌గా చేసి తింటే కంఠంబాగా పలుకుతుంది. యాపిల్ పళ్ళు ఎక్కువగా తింటే మంచి గాత్రం వస్తుంది. పాటపాడే ముందు రోజు వంటలో ఉప్పు బాగా తగ్గించాలి . చక్కని కంఠస్వరం రావాలంటే వీలైనంతవరకు శాకాహారం మంచిది.

పొదీనా ఆకు ఉపయోగం

పొదీనాఆకు వాసన మనిషికి ఎంతో మంచి మూడ్‌నిస్తుంది. తలనొప్పికి ఈ అకును రుబ్బి కట్టుకుంటే (నుదుటకు) తగ్గుతుంది. పొదీనాఆకులో ఉండే మింథాల్ మెదడు, గుండెకి చెరేరక్తనాళాలని వెడల్పు చేస్తుంది. ఆస్తమా,పడిశం,హృద్రోగానికి పుదీనాని మింథాల్‌ని చికిత్సకి వాడుతారు మింధాలు పూర్వకాలంలో నిద్ర పట్టటానికి వాడుతుండేవారు.



పొదీనాలోని మింథాల్ వాడితే అంటురోగాలు రావు. దీంట్లో ఆకలిని పెంచి జీర్ణశక్తిని అభివృద్ధిచేసే గుణం ఉంది కాబట్టి ఇది రోజు వాడదగ్గది అని ఆయు ర్వేదం చెప్తోంది. బాగా పడిశంపట్టి గొంతు వాచిన ప్పుడు పొదీనా ఆకును నీటిలో ఉడికించి ఆ నీటితో నోటిని పుక్కిలిస్తే గొంతు తీవ్రల తగ్గుతుంది. ❐

ఉన్నతస్థాయికి ఎదగాలంటే..



- మీరు ఉన్నత స్థానంలో నిలవాలంటే మీకు తప్పక ఉండాల్సిన గుణాలు ప్రతిభ, సాధించాలనే పట్టుదల అందుకు తగ్గ తెగువ, మీ మాటల్లో ఎప్పుడూ మనీ సంబంధాలు కాకుండా, మానవ సంబంధాలు ఉండేలా చూసుకోవాలి. మీరు చేసే పని ఎంత చిన్నదైనా సరే మంచిదైతే, మీకు మేలు చేసేదైతే తప్పకుండా చేయండి. తప్పు చేయనంత వరకూ ఏ పని చేసినా పర్వాలేదు.
- మీరంటే ఇతరులు నమ్మేలా వారికి మీ పైన నమ్మకం కలిగేలా ప్రవర్తించండి. అలా కాకుండా మీ బాధ్యతలను ఎప్పుడు మరచి పోకండి. బాధ్యతలను గుర్తెరిగి ప్రవర్తించండి. అలా కాకుండా మీ బాధ్యతలను వదిలేసి హక్కుల గురించి ప్రశ్నించడం అవివేకమైన పని అని తెలుసుకోండి. మంచి మనుషులతో ఎప్పుడూ సత్సంబంధాలను కొనసాగించండి. మీ శ్రేయస్సుకు ఇవి ఎంతో అవసరం.
- ప్రతి రోజూ కనీసం కొంత సమయం భగవంతుని స్మరణకు సమయాన్ని కేటాయించాలి. పవిత్రమైన,నిర్మలమైన మనస్సుతో ఆ భగవంతున్ని ధ్యానిస్తే ఎనలేని ప్రశాంతత, ఆత్మసంతృప్తి మీకు కలుగుతుంది. భగవంతున్ని మనస్సులో స్మరించుకోవడం, ఆయన కీర్తనలు ఆలపించుకోవడం మీలో ఎనలేని మానసిక ప్రశాంతతను సమకూరుస్తుంది.
- సెలవు రోజుల్లో, తీరికగా ఉన్న సమయాల్లో మీఈ ఊరిలోనే మీకు దగ్గరగా ఉన్న ప్రాచీన ఆలయాలను దర్శించి కొంతసేపు అక్కడ గడపండి. మనస్సుకు ఎంతో ప్రశాంతత, ఆహ్లాదం కలుగుతుంది. ఎక్కడా లభించని ప్రశాంతత వాతావరణం అక్కడ లభిస్తుంది. కనీసం వారానికి ఒక్క రోజైనా ప్రాచీన ఆలయాలను దర్శించండి.
- మంచి పుస్తకాలు చదవడం ఒక హాబీగా మార్చుకోండి. మీ వ్యక్తిత్వంపై అమితమైన ప్రభావాన్ని చూపుతాయి. ఎందుకంటే పుస్తకానికున్న పవర్ అలాంటిది. నేడు సమాజంలో గొప్పవారిగా చెలామణీ అవుతున్న వారిలో చాలా మంది పుస్తక ప్రియులే. వాటి ప్రభావంతోనే వారు తమ వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసుకొని గొప్పవారిగా ఎదిగారని మరచిపోకండి.
- మీరు ఏ కార్యం చేపట్టిన విజయం సాధించగలమనే ధీమాతో ప్రరంభించండి. అనుక్షణం మీ మదిలో నిలుపుకొంటూ అందులో విజయం సాధించేవరకు కష్టపడండి. గెలవగలమనే ధీమాను ఎట్టి పరిస్థితుల్లోనూ వీడకండి. తప్పకుండా గెలుపు మీ సొంతమవుతుంది.
- ఎప్పటికీ ఎదుటివారి నుండి గొప్ప గుణాలను స్వీకరించండి. చెడును మాత్రం నిరాకరించండి. మీకిష్టమైన పనిని ఆహ్లాదకరమైన వాతావరణంలో మీ మెదడు ఉత్సాహంగా ఉన్నప్పుడు చేయండి. ఆ పనిని మరింత బాగా చేయగలుగుతారు. ఎదుటి వారి మాటలకు కూడా విలువివ్వండి. వినదగినవి, ఆచరింపదగినవి ఉంటే తప్పక తెలుసుకొండి. అందులో ఏ మాత్రం తప్పు లేదు.
- ఎప్పుడూ ఎవ్వరికీ మీకు చేతకాని విషయాలను చేస్తామని హామీ ఇవ్వకండి. వీలైనంత వరకు చేతనైన సాయం చేయండి. మీరు ఎవ్వరికైనా సాయం చేస్తే ఆ విషయాన్ని తక్షణమే మరచిపోండి. ఆ విషయం మీరెవరితోనూ చెప్పకండి. మీకెవరైనా సాయం చేస్తే వారిని ఎప్పుడూ మరచిపోకండి.
- మీరు చేసే ఏ పనినైనా మనస్ఫూర్తిగా ఇష్టపడే చేయండి. అలా చేయడం వలన మీరు చేసే పని మీకు కష్టంగా కాక ఇష్టంగా అనిపిస్తుంది. ఎంత శ్రమ పడినను మీలో అలసట కనిపించక పని చేసే కొద్ది ఉత్సాహం కలుగుతుంది. మీరు తలపెట్టిన కార్యంలో మీరు తప్పకుండా విజయం సాధించగలుగుతారు.
- మీకు లభించిన సమయాన్ని మిమ్మల్ని మీరు బాగు చేసుకునేందుకు ప్రయత్నించండి. ఇలా అయితేనే ఇతరులను విమర్శించడానికి మీకు ఏ మాత్రం సమయం దొరకదు. మీ మనస్సులో మీ మీద మీకు నమ్మకం, విశ్వాసం ఉంటే, విజయం తప్పకుండా మిమ్మల్ని వరిస్తుంది. మీ ఆలోచన బలహీనంగా ఉంటే అపజయంబ మిమ్మల్ని పలకరిస్తుంది.
- ఎప్పుడూ మీకు మంచే జరుగుతుందని భావించండి. మీ భావి జీవితం కూడా ఎలాంటి చీకూ చింత లేకుండా ఆనందంగా గడిచిపోతుందన్న విశ్వాసాన్ని కలిగి ఉండండి. ఎవ్వరైనా హాని కలిగిస్తారేమో, మనకు ప్రమాదాలేమైనా సంభవిస్తాయేమో, భవిష్యత్ ఎలా ఉంటుదో ఏమో అనే అనవసర ఆందోళనలతో మీ జీవితంలో లేని పోని నెగటీవ్ ఆలోచనలను తెచ్చుకుని మీరూ బాధపడుతూ తోటి వారిని కూడా బాధపెట్టకండి.
- మీరేం మాట్లాడుతారో, ఆలోచిస్తారో, ప్రవర్తిస్తారో, ఊహిస్తారో అదే మీరన్న విషయం తెలుసుకోండి. మీ మాటలు, ఆలోచనలు, ప్రవర్తనలు, ఊహలు ఎలా ఉండాలో మీరే నిర్ణయించుకోండి. మిమ్మల్ని మీరు నమ్మండి. మీ పైన మీకు ఎనలేని నమ్మకాన్ని కలిగించుకోండి. ఎన్నడూ మీ మీద మీరు నమ్మకాన్ని కోల్పోకూడదు. మీ మీదే మీరు నమ్మకాన్ని కోల్పోతే ఇతరులకు మీ మీద ఎటువంటి నమ్మకం కలిగించలేవని, విజయం సాధించలేరు. మీ జీవితంలో అన్నింటినీ గుర్తుంచుకొని బాధపడడం అవివేకం. వేటిని గుర్తుంచుకోవాలో వాటినే గుర్తుంచుకొని మిగతా వాటిని మరచిపోవడం ఉత్తమం. ఎప్పుడూ జీవిత ంలో వెలుగునే చూడడం నేర్చుకోండి. అప్పుడు అసలు చీకటే కనిపించదు. ఎప్పుడూ వెలుతురు వైపే మన దృష్టిని మరలిస్తే మన నీడ కూడా మనకు కనబడదని గుర్తుంచుకోండి.


- సత్యం




ముత్యాల ముగ్గులు



కాసర సరోజారెడ్డి,
జంగారెడ్డిగూడెం
పశ్చిమగోదావరి జిల్లా



17 చుక్కలు మధ్యచుక్కతో 9 వరకు



శాంతి నర్సా
సరూర్‌నగర్
హైదరాబాద్



15 చుక్కలు 5 వరుసలు ఇటు అటు వదిలి 5 వచ్చేవరకు



సి.రాజ్యలక్ష్మి
ఎ.ఎస్.రావ్ నగర్,
హైదరాబాద్



15 చుక్కలు 5 వరుసలు, 5 వరకు, సరిచుక్కలు

చేపల పెరుగు కర్రీ



కావలసినవి

కొరమీను చేప (చర్మంలేని)-ఒక కిలో
నూనె-అరకప్పు, పెరుగు-ఒక కప్పు
ఉల్లిపాయలు-3, టమాటాలు-3
వెల్లుల్లి తరుగు-అర టేబుల్‌స్పూన్
అల్లం తరుగు-అరటేబుల్ స్పూన్
పచ్చిమిర్చి (నిలువుగా చీరాలి)-5
కొత్తిమీర-ఒక టేబుల్‌స్పూన్, ఉప్పు-రుచికి తగినంత
కారం-రెండు టేబుల్‌స్పూన్లు, పసుపు-పావు టేబుల్‌స్పూన్
ధనియాలపొడి-ఒక టేబుల్ స్పూన్, కస్తూరి మెంతి- రెండు టేబుల్‌స్పూన్లు
గరంమసాలా-ఒక టేబుల్ స్పూన్


తయారుచేసే విధానం

చేపని శుభ్రపరిచి ముక్కలుగా కోసి పెట్టుకోవాలి. ఉప్పు, కారం, పసుపు, ధనియా లపొడి, కస్తూరిమెంతి, అల్లం, వెల్లుల్లి పెరుగులో వేసి బాగా కలిపి చేపముక్కలకు పట్టించి అరగంట పక్కనుంచాలి. కడాయిలో ఉల్లితరుగు దోరగా వేగాక టమాటా ముక్కలు, చేపముక్కలు, పచ్చిమిర్చి వేసి ఉడికించాలి. చేపముక్కలు ఉడికి, నూనె పైకి తేలినప్పుడు కొత్తిమీర చల్లి దించితే నోరూరించే మీకు నచ్చిన డిష్ రెడీ. ❐

ఇస్మార్ట్ శంకర్..కు మణిశర్మ సంగీతం

రామ్ పోతినేని హీరోగా, పూరీ జగన్నాథ్ తెరకెక్కిస్తున్న ఇస్మార్ట్ శంకర్ సినిమాకు మణిశర్మ సంగీతం అందిచనున్నారు.. ఆరోసారి వీళ్లిద్దరూ కలిసి పనిచేయబో తున్నారు..






గతంలో పూరీ జగన్నాథ్, మణిశర్మ కలిసి పనిచేసిన అయిదు సినిమాలు మ్యూజికల్ హిట్స్‌గా నిలిచాయి.. ఈ ఇద్దరూ చివరగా టెంపర్ సినిమాకు కలిసి పనిచేశారు. ఆ చిత్రానికి నేపథ్య సంగీతం అందిం చారు మణిశర్మ.. టెంపర్ బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచింది.. ఇపుడు రామ్ హీరోగా నటిస్తున్న ఈచిత్రా నికి మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. వీరిద్దరి కాంబినేషన్ లోవస్తున్న తొలిసినిమా ఇదే..యాక్షన్ ఎంటర్ టైనర్‌గా తెరకెక్కుతున్న ఈచిత్రానికి రాజ్ తోట సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది.. చిత్రం రెగ్యులర్‌షూటింగ్ జనవరి చివరిలో మొదలుకానుంది.. పూరీ జగన్నాథ్ టూరింగ్ టాకీస్, పూరీ కనెక్ట్స్ నిర్మాణ సంస్థలపై దర్శకుడుపూరీ జగన్నాథ్, చార్మి కౌర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.



అందరూ ఎంజాయ్ చేస్తారు'

విక్టరీ వెంకటేష్, మెగ్రాప్రిన్స్ వరుణ్‌తేజ్ హీరోలుగా తమన్నా, మెహరీన్ హీరోయిన్లుగా శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్‌రాజు నిర్మాణంలో రూపొందుతున్నచిత్రం ఎఫ్2.. అనిల్ రావిపూడి దర్శకుడు.. సంక్రాతి కానుకగా ఈచిత్రాన్ని ఈనెల 12న విడుదల కాబోతోంది.. ఈసందర్భంగా సోమవారం హైదరాబాద్‌లో రామానాయుడు స్టూడియోలో ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈసందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ, ముందుగా అనిల్ కు థ్యాంక్స్ చెబుతూ. చాలా రోజుల తర్వాత ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు , మల్లీశ్వరి, నువ్వునాకునచ్చావ్.. తర్వాత ఫుల్ ఫ్లెజ్డ్ కామెడీ మూవీ చేయలేదేని, చాలా గ్యాప్ తర్వాత అలాంటి మూవీ చేశానని అన్నారు. ఇందులో వరుణ్ చాలా చక్కగా చేశాడన్నారు. తమన్నా, మెహరీన్ సహా అందరితో నటించటం హ్యాపీగా ఉందన్నారు. తప్పకుండా ఈసినిమాను ప్రేక్షకులు ఎంజాయ్‌చేస్తారన్నారు. కార్యక్రమంలో వరుణ్‌తేజ్, దిల్‌రాజు, దర్శకుడు అనిల్ రావిపూడి, తమన్నా, మెహరీన్, ఝాన్సీ తదితరులు మాట్లాడారు.





జి సినీ అవార్డ్స్ 2018లో తళుక్కుమన్న తారలు

విజయమ్మ పాత్రలో ఆశ్రిత వేముగంటి

వైఎస్ బయోపిక్ సినిమా యాత్ర షూటింగ్ చాలా వేగవంతంగా జరుగుతోంది.. ఫిబ్రవరి 8న రిలీజ్ కానున్న ఈ సినిమాను అనుకున్న టైమ్‌కు విడుదల



చేయాలని యూనిట్ భావిస్తోంది.. వైఎస్ పాత్రలో విలక్షణ నటుడు మమ్ముట్టి, రాజారెడ్డిగా జగపతి బాబు నటిస్తున్నారు.. అన్ని పాత్రలు బయటకు వచ్చాయి కానీ సినిమాలో కీలకపాత్ర అయిన వైఎస్ విజయమ్మ కేరెక్టర్ మాత్రం బయటకు రాలేదు.. ఇపుడు సస్పెన్స్ వీడింది.. విజయమ్మపాత్రలో ఆశ్రిత వేముగంటి నటించింది.. విజయమ్మ పాత్రకు అచ్చుగుద్దినట్టుగా సరిపోయింది ఆమె ..బాహుబలి2 చూసిన వారికి అందరికీ ఆశ్రిత వేముగంటి పరిచయమే.. ఈసినిమాలో అనుష్క వదినగా నటించింది ఆశ్రిత.

వాలెంటైన్స్‌డే గిఫ్ట్..


బన్నీ.. నా పేరుసూర్య తర్వాత చేయబోయే సినిమాతోఇండస్ట్రీలో హిట్ కొట్టాలని కసరత్తుచేస్తున్నారు.. దాదాపు 6 నెలల నుంచిమంచి కథ కోసం వెయిట్ చేస్తూనే ఉనానరు.. మధ్యలో విక్రమ్‌కుమార్ , పరశురామ్ వంటి పేర్లు విన్పించినా.. ఫైనల్‌గా త్రివిక్రమ్‌కే అవకాశం దక్కింది..



త్రివిక్రమ్ బన్నీ కాంబినేషన్‌లో ఇప్పటి వరకు రెండు సినిమాలు వచ్చినసంగతి తెలిసిందే.. ఒకటి జులాయి, సన్నాఫ్ సత్యమూర్తి.. ఈ రెండు బాగా ఆడాయి.. తాజా గా వీరిద్దరి కాంబినేషన్‌లో కొత్త మూవీ ఫిబ్రవరి 14న వాలెంటైన్స్‌డే రోజు లాంచ్ జరగనుంది..ఫిబ్రవరిలో మూవీ స్టార్ట్‌చేసి దసరా నాటికి రిలీజ్ చేయాలనే ఉద్దేశ్యంతోఉన్నారని తెలిసింది..

ఆకట్టుకున్న 7 టీజర్

దర్శకుడు రమేష్ వర్మ నిర్మాణంలో ప్రముఖ కెమెరా మెన్ నిజార్ షఫీ దర్శకత్వంలో రొమాంటిక్ సస్పెన్స్ డ్రామాగా రాబోతున్న చిత్రం సెవెన్ (7), రెహ్మాన్,



హవిష్, రెజీనా, నందితా శ్వేత, అదితి ఆర్యా, అనితా , పూజితా పొన్నాడ, త్రిధా చౌదరి వంటి తారాగణం నటిస్తు న్నారు.. కాగా ఈ మధ్య విడుదలైన టీజర్ ఇపుడు సోషల్ మీడియాలో ఆకట్టుకుంటోంది.. సరికొత్తగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన టీజర్ ప్రేక్షకుల్లో సినిమాపట్ల ఆసక్తిపెంచింది.. ఆర్ఎక్స్ 100 వంటి బ్లాక్ బస్టర్‌కు సంగీతం అందించిన చైతన్ భరద్వాజ్ ఈచిత్రానికి సంగీతం



న్యూ ఫొటోలుక్ నభా నటేష్

'నిన్ను తలచి' ఫస్ట్‌లుక్

ఎస్ఎల్ఎం ప్రొడక్షన్స్ , నేదురుమల్లి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం నిన్ను తలచి.. అనిల్ తోట దర్శకత్వంలో నేదురు మల్లి , అజిత్‌రెడ్డి నిర్మిస్తున్న చిత్రంలో వంశీ , స్టెఫీ పాటిల్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈసం దర్భంగా ప్రసాద్ ల్యాబ్స్‌లో ఫస్ట్‌లుక్‌ను లాంచ్ చేశారు.. నిర్మాత అజిత్ మాట్లాడారు.. కొత్త బ్యానర్‌తోపాటు కొత్త హీరో హీరోయిన్లతో చేస్తున్న సినిమా అన్నారు. అందరికీ మంచి పేరు రావాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ స్టెఫీ పటేల్, దర్శకుడు అనిల్ , పూర్ణచారి, హీరో వంశీ తదితరులు మాట్లాడారు.




రాజ్ కందుకూరి తనయుడు శివ చిత్రం ప్రారంభం

పెళ్లిచూపులు, మెంటల్ మదిలో చిత్రాలను నిర్మించి జాతీయ అవార్డు, ఫిల్మ్‌ఫేర్ అవార్డులను అందుకున్న రాజ్ కందుకూరి .,..ఇపుడు ధర్మప్రథ క్రియేషన్స్ బ్యానర్‌పై మరోలేడీ డైరెక్టర్‌ను పరిచయం చేయనునానరు.. అందులో తన కుమారుడు శివ కందుకూరి హీరోగా కన్పించబో తున్నా డు.. శివ కందుకూరి అమెరికాలో చదువు పూర్తిచేసుకుని ఈ మధ్యే ఇండియాకు వచ్చాడు.. ఇంతకుముందు ప్రముఖ దర్శకుడు సుకుమార్ , క్రిష్ వద్ద అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేసిన శేష సింధురావ్‌ను ఈచిత్రంతో దర్శ కురాలిగా రాజ్ కందుకూరి పరిచయం చేయనునానరు.. గోపీసుందర్ సంగీతం అందిస్తున్నారు.. తమిళంలో ఇటీవల విడుదలై ఘన విజయంసాధించిన 96 చిత్రం ఫేం వర్ష ఇందులో హీరోయిన్‌గా పరిచయం కాబోతోంది.. మహానటి చిత్రానికి స్క్రీన్‌ప్లే, మాటలు అందించిన పద్మావతి విశ్వేశ్వర్ ఈచిత్రానికి దర్శకురాలితో కలిసి కథ, స్క్రీన్‌ప్లే, మాటలు అందించారు.. రవితేజ గిరిజాల ఈచిత్రానికి ఎడిటర్.. ప్రముఖ నిర్మాతలు దగ్గుబాటి సురేష్‌బాబు, మధుర శ్రీధర్ ఈచిత్ర నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారు.



యూత్ స్పెల్ బౌండ్


కొంతకాలంగా ప్రఖ్యాత బ్రాండ్‌కు ప్రమోషన్ చేస్తోంది దిశాపటానీ.. దీపావళి మొదలు ఈ అమ్మడు ఈ సిరీస్‌లో ఇప్పటి వరకు దాదాపు పలుభంగిమలతో



కూడుకున్న ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ కుర్రకారును రెచ్చ గొడుతూ కెల్విన్ క్లెయిన్ లో దుస్తులతో ప్రచారం చేసింది.. లోఫర్ భామ తాజాగా మరోసారి లో దుస్తుల్ల దర్శనమి చ్చింది.. ఇప్పటి వరకు ఈసిరీస్‌లో ప్రమోట్ చేసిన ఐదో ఫొటోను విడుదల చేసింది.. యువతరం వాట్సాప్ సామాజిక మాధ్యమాల్లో జోరుగా వైరల్ అవుతోంది.. దిశా స్టైకింగ్ లుక్‌కు యూత్ స్పెల్ బౌండ్ అయిపోయారు..

పిఎం మోడీ

ప్రధాని మోడీ బయోపిక్ గురించి కొంత కాలంగా ఆసక్తికర చర్చసాగింది.. ఓమంగ్ కుమార్ దర్శకత్వంలో ఈ బయోపిక్ తెరకెక్కనుందని వివేక్ ఒబెరాయ టైటిల్ పాత్ర పోషిస్తారని ప్రచారం జరిగింది. తాజాగా ఈసినిమాకు సంబం ధించిన ఫస్ట్‌లుక్ లాంచ్ చేశారు.. నరేంద్ర మోడీగా ఒబెరాయ్ లుక్



ఎలా ఉంటుందో పోస్టర్ ద్వారా రివీల్ చేశారు.. తొలి పోస్టర్‌ను మహారాష్ట్ర సిఎం దేవేంద్ర ఫడ్న విస్ విడుదల చేశారు.. మొత్తం 23 భాషల్లో ఈ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను రివీల్ చేశారు.. ఈపోస్టర్ వివరా లను ప్రఖ్యాత క్రిటిక్ తరుణ్ ఆదర్శ్ వెల్లడిం చారు. వివేక్ ఆనంద్ ఒబెరాయ్ నరేంద్రమోడీ బయోపిక్‌లో నటిస్తున్నారు.. టైటిల్ పిఎం మోడీ. 23 భాషల్లో ఈచిత్రం వస్తుంది.. అన్నిభాషల్లో పోస్లర్లు ను సిఎం దేవేంద్ర లాంఛ్ చేశారని తెలిపారు. ఒమంగ్ దర్శకత్వం వహించే ఈచిత్రాన్ని సురేష్ ఒబెరాయ్.సందీప్ సింగ్ సంయుక్తంగా నిర్మిస్తున్నారని తెలిపారు.

పక్కా ప్లాన్




సోనాక్షి సిన్హా.... తన ఉనికిని చాటుకు నేందుకు షాట్‌గన్ వారసులు పోటీ బరిలో వేడి పెంచు తోంది.. నవతరం భామలతో పోటీపడుతూ సోనాక్షి సామాజిక మాధ్యమాల్లో జోరుగానే పాపులర్ అవుతోంది.. లేటెస్ట్ ఫొటోషూట్‌తో ఈ భామ కుర్రకారులో అగ్గి రాజేసింది.. ఫుల్ బ్లాక్‌లో జిప్డ్ బ్లాక్ కోట్ ధరించిన సోనాక్షి స్టన్నింగ్ లుక్‌తో కట్టిపడేసింది.. పైనుంచి ఓ జిప్, బాటమ్ నుంచి మరోజిప్ ..ఈ డిజైన్ ఆ కోటుకు పర్ఫెక్ట్‌గా సెట్టయ్యింది.. సోనాక్షి ట్రాక్ రికార్డును పరిశీలిస్తే.. సల్మాన్‌ఖాన్, ప్రభుదేవా బ్యాచ్ సోనాక్షి కమర్షియల్ స్టార్‌గా ఎలివేట్ చేశారు.. ఆ తర్వాత వరుసగా ప్రయోగాత్మక చిత్రాలకు సంతకాలు చేస్తున్నా.. తనదైన మార్క్ చూపించేందుకు అన్నిరకాల పాత్రల్ని ఎంపిక చేసుకుంటోంది.. ఎప్పటికపుడు పరిశ్రమలో ముంచుకొచ్చే యంగ్ టాలెంట్ తాకిడిని తట్టుకునేందుకు కొత్త ఒరవడిలో కెరీర్ పరంగా వెనుకబాటు లేకుండా ప్లాన్ చేసుకుంటోంది.. ప్రస్తుతం అజయ్ దేవగన్, ఫాక్స్ స్టార్ స్టూడియోస్ కాంబినేషన్ మూవీ టోటల్ ధమాల్ చిత్రంలో నటిస్తోంది.. కరణ్‌జోహార్ భారీ హిస్టారికల్ చిత్రం కళాంక్ లో సోనాక్షి ఓ కథానాయిక.. మాధురి దీక్షిత్ ఆలియా వరుణ్ ధావన్ ఇతర తారాగణం.. వీటన్నిటినీ మించి మిషన్ మంగళ్ అనే స్పెషాలిటీ ఉన్న మూవీలో కూడ నటిస్తూ నిరంతరం వార్తల్లోనిలుస్తోంది.. అక్షయ్ నటిస్తున్న ఈ స్పేస్ బ్యాక్‌డ్రాప్ మూవీలో సోనాక్షి తోపాటు టాప్ స్టార్లు నటిస్తున్నారు.





యాత్ర




వార్త, ఖమ్మం, మంగళవారం జనవరి 8 2019

పర్యాటకంగా పెంచలకోన!

దక్షిణ భారతదేశంలోని ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రాలలో ఒకటిగా శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని పెంచలకోనక్షేత్రంపేరుగాంచింది. భక్తుల కొంగుబంగారంగా శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహస్వామి విశేష పూజలందుకొంటున్నారు. ఈ పుణ్యక్షేత్రం దర్శించుకొన్న వారి పాపాలు తొలగిపోతాయని భక్తులు భావిస్తారు. ఎంతో ప్రాశస్త్యం ఉన్న శ్రీ లక్ష్మీసమేత పెనుశిల నరసింహస్వామి భక్తుల ఇలవేల్పుగా వెలిసారు. చెంచురాజు కుమార్తె చెంచులక్ష్మి సంచరించిన నాటి చెంచుల కోనే నేటి పెంచలకోనగా మారినట్లు పురాణాలు చెపుతున్నాయి. పుణ్యక్షేత్రాలలో ప్రసిద్ధిగాంచిన ఆనాటి ఛత్రవటి నారసింహక్షేత్రం నేటి శ్రీపెనుశిలలక్ష్మీనారసింహ క్షేత్రం. స్వామి వారికి వెండిగొడుగులవాడని మరొక పేరు. పెంచలకోన సమీపంలో ఉన్న భైరవకోనకు స్వామి వాహ్యాళికి వెళ్లినపుడు మునులు గొడుగులు పట్టేవారని, ఇప్పటికి ప్రతి వైశాఖ మాసంలో తెల్లటి వెండి గొడుగులు ఇక్కడ దర్శనమిస్తుంటాయని భక్తులు చెపుతుంటారు. అందుకనే ఈ కోనను ఛత్రవటి క్షేత్రమని కూడా పిలుస్తారు. అందువల్ల బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులు స్వామి వారికి మొక్కుబడిగా గొడుగులు సమర్పించుకుంటారు. చుట్టూ సర్పాకృతి కలిగిన దట్టమైన చెట్లతో కూడిన కొండల నడుమ ఆకర్షణీయంగా ఉంటుంది ఈ దేవస్థానం. నెల్లూరు జిల్లా కేంద్రానికి 80 కిలోమీటర్ల దూరంలో సముద్రమట్టానికి 3 వేల అడుగుల ఎత్తున ఉన్న కోన క్షేత్రం నిత్య శోభాయమానంగా వెలుగొందుతున్నది. తూర్పు కనుమల పర్వత ప్రాంతాలలో నెల్లూరు, కడప జిల్లాల మధ్యలో ఈ క్షేత్రం ఉంది. ఈ ప్రాంతం దట్టమైన కీకారణ్యంలో ఉన్నప్పటికీ ఇక్కడికి వచ్చే భక్తులకు క్రిమి కీటకాల నుండి ఎటువంటి ఆపదలు తలెత్తవు. దీంతో ఇక్కడి స్వామి వారిని కొండి కాసుల వాడని కూడా పిలుస్తుంటారు. దుష్ట శిక్షణ - శిష్ట రక్షణ చేయు శ్రీ మహావిష్ణువు కృతయుగాన ప్రహ్లాదుడిని రక్షించేందుకు నరసింహావతారంతో హిరణ్యకశిపుని సంహరించిన అనంతరం ఉగ్రరూపాన వెలిగొండల కీకారణ్యంలో గర్జిస్తూ ఆవేశంగా సంచరిస్తున్న సమయంలో చెంచురాజు కుమార్తె చెంచులక్ష్మి తన చెలికత్తెలతో కలిసి అడవిలో సంచరిస్తుండగా స్వామి ఎదురు పడటంతో ఆయన భీకర రూపాన్ని చూసిన చెలికత్తెలు పారిపోగా చెంచులక్ష్మి మాత్రం స్వామి వారిని చూసి భయపడకుండా నిలబడిపోయింది. ఆమె ధైర్యసాహసాలు, అందచందాలకు ముగ్ధుడైన స్వామి శాంతించి ఉగ్రరూపం విడిచి చెంచురాజుకు కప్పం చెల్లించి చెంచులక్ష్మిని వివాహం చేసుకుని ఆ సుందర వనితను పెనవేసుకొని శిలారూపంలో ఇక్కడ స్వయంభువుగా వెలసినట్లు చెపుతారు. దీంతోనే స్వామిని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహస్వామిగా పిలుస్తారు. చెంచులక్ష్మిని స్వామి వివాహమాడారని తెలుసుకున్న ఆయన భార్య ఆదిలక్ష్మి అమ్మవారు ఆగ్రహించి స్వామికి అల్లంత దూరంలో ఏటి అవతల గట్టుపైకి వెళ్లినట్లు చెపుతారు. అక్కడ అమ్మవారికి ఆలయం నిర్మించారు. పూర్వం ఈ క్షేత్రంలో కణ్వమహర్షి తపస్సు ఆచరించారని







స్వామి ఆశ్రమం పక్కనే ఉన్న ఈ ఏరును కణ్వలేరుగా పిలిచేవారని కాలక్రమంలో కణ్వలేరు కండలేరుగా మారినట్లు చెపుతారు. కణ్వమహర్షి ఆశ్రమంలోనే శకుంతల, దుశ్యంతులకు భరతుడు జన్మించాడు. పెంచలకోనకు ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న గోనుపల్లి గ్రామానికి చెందిన ఒక గొర్రెల కాపరి గొర్రెలను మేపేందుకు ప్రతిరోజు పెంచలకోన అడవులలోకి వెళ్లివస్తుండగా ఒకరోజు అతనికి స్వామి వృద్ధుడి రూపంలో కనిపించి శ్రీ పెనుశిలలక్ష్మీ నరసింహస్వామి శిలా రూపంలో ఇక్కడ వెలసి ఉన్నారని ఈ విషయం గ్రామస్తులకు తెలిపి ఇక్కడ ఆలయం కట్టి పూజలు నిర్వహించాలని గ్రామస్తులకు చెప్పాలని, గ్రామానికి వెళ్లే సమయంలో వెనుతిరిగి చూడకుండా వెళ్లాలని కాపరిని ఆదేశించగా ఆ కాపరి సరేనని కొద్ది దూరం నడిచి వెనుతిరిగి చూడటంతో శిలగా మారిపోయాడని ఈ ప్రాంత వాసులు చెపుతుంటారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు స్వామి వారికి ఆలయం నిర్మించి పూజా కార్యక్రమాలు నిర్వహించేవారు. దీంతో ఇప్పటికి సైతం బ్రహ్మోత్సవాల సమయంలో స్వామి వారి తొలి దర్శనం ఈ గొల్లబోయిన స్వామికి ఇస్తారు. పెంచలకోన స్వామి గర్భగుడి సుమారు 700 సంవత్సరాల క్రితం నిర్మించినట్లు తెలుస్తున్నది. 1959లో దేవాదాయ శాఖ ఆధీనంలోకి రావడంతో దినాదినాభివృద్ధి చెందుతోంది.

చుట్టూ దట్టమైన కొండలతో ఉన్న పెంచలకోన దేవస్థానాన్ని పుణ్యక్షేత్రంగానే కాకుండా పర్యాటక కేంద్రంగా కూడా అభివృద్ధి చేస్తున్నారు. అటవీశాఖ ఆధ్వర్యంలో ఔషధ మొక్కల ప్రదర్శన, పార్కు, అటవీ అతిథి గృహాలు ఉన్నాయి. కోనకు వచ్చే భక్తులకు కోన ముఖద్వారం వద్ద అటవీ పార్కు ఆకట్టుకుంటుంది. పెంచలకోన ప్రవేశద్వారం పక్కనే ప్రపంచ దేశాలలో హిందూమత గొప్పతనాన్ని చాటుతూ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన భగవతి కరుణామయి శ్రీశ్రీశ్రీ విజయేశ్వరీ దేవి నెలకొల్పిన శ్రీ మణిద్వీప మహాసంస్థానం భక్తులను ఆకట్టుకుంటుంది. పెంచలకోన క్షేత్రానికి జిల్లా కేంద్రమైన నెల్లూరు జిల్లాకు 75 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. రైలులో గూడూరు రైల్వే జంక్షన్ వరకు వచ్చి అక్కడి నుండి రావూరు మీదుగా బస్సులో చేరుకోవచ్చు.



వియత్నాం రాజధాని నగరమైన హానోయి ఎంతో విశాలంగానూ ప్రశాంతంగానూ ఉంటుంది. వియత్నాంకి జాతిపిత అనదగ్గ హోచిమిన్ ఇక్కడి నుంచే తన కార్యకలాపాలను సాగించారు. అమెరికాతో జరిగిన యుద్ధంలో ఆ

అందాల హానోయి

దేశాన్ని ఓడించి, ఉత్తర, దక్షిణ వియత్నాంలను పునరేకీకరించి అభివృద్ధి దిశగా వియత్నాంను నడిపించిన మహోన్నత నాయకుడాయన. ఆయన పార్థివదేహాన్ని ఎంబామింగ్ ఎంబామింగ్ చేసి ఓ అందమైన భవంతిలాంటి సమాధిలో ఉంచారు. సమాధికి ఎదురుగా వియత్నాం జాతీయ అసెంబ్లీ ఉంది. ఆ పక్కనే హోచిమన్ మ్యూజియం ఉంది. అందులో హోచిమన్ నిలువెత్తు కాంస్య విగ్రహమూ, ఆయన వాడిన వస్తువులు, ఫొటోలు, బొమ్మలు ఉంటాయి.




ఇంకా మార్క్స్, లెనిన్ వంటి నాయకుల చిత్రపటాలు కూడా చాలానే ఉన్నాయి. హానోయిలో వన్ పిల్లర్ పగోడా, టెంపుల్ ఆఫ్ ద జేడ్ మౌంటెయిన్, ట్రాన్ క్యుయెక్ పగోడా, టెంపుల్ ఆఫ్ లిటరేచర్ వంటి ప్రదేశాలు చూడదగ్గవి. చిన్న వ్యాపారుల నుంచి బహుళజాతి కంపెనీల వరకూ ఉండే ఓల్డ్ క్వార్టర్ అనే ప్రాంతం ప్రధాన వ్యాపార కూడలి. తరువాత సూది నుంచి కంప్యూటర్ల వరకూ ఏ వస్తువైనా దొరికే చో డాంగ్ క్సు వాన్ మార్కెట్టు కూడా ఉంటుంది. అక్కడ సాయంత్రం మూడు గంటలకల్లా షాపులన్నీ మూసివేస్తారు. తరువాత గంటలో జిగేల్మనే కాంతు లతో స్ట్రీట్ మార్కెట్ దర్శనమిస్తుంది. వియత్నాం క్రమక్రమంగా అభివృద్ధి చెందుతూ పర్యాటకుల్ని ఆకర్షిస్తున్నది.



రచనలకు ఆహ్వానం

విభిన్న ప్రాంతాలలోని యాత్రా విశేషాలు, చూడదగ్గ ప్రదేశాలు, టూరిస్టు కేంద్రాల ప్రత్యేకతలు, ప్రముఖుల పర్యటనానుభవాలు, ప్రసిద్ధ క్షేత్రాల వెనుక గల ప్రాధాన్యతలు, తదితర అంశాలపై రచనలు 'యాత్ర' శీర్షికకు పంపండి. చిరునామా:ఎడిటర్, వార్త దినపత్రిక, 396, లోయర్ ట్యాంక్‌బండ్ హైదరాబాద్-500080.

ఇ మెయిల్: features@vaartha.com



ఎత్తైన పర్వతాలున్న నేపాల్

ప్రపంచంలో ఎత్తయిన పది పర్వత శిఖరాల్లో ఎనిమిది నేపాల్ భూభాగంలో ఉన్నాయి. దీంతో పర్వాతారోహకులకు ప్రియమైన దేశంగా నేపాల్ మారిపోయింది. యావత్ దేశం పర్వత ప్రాంతం కావడంతో పర్యాటకులు భారీగానే నేపాల్ సందర్శనకు వెళుతుంటారు. పర్యాటకుల ద్వారా వచ్చే ఆదాయమే ఈ దేశానికి కీలకం. హిందూ, బౌద్ధ వారసత్వ విశేషాలతో భారత్, చైనా మధ్యలో ఉన్న ఈ చిన్న దేశాన్ని సందర్శించాలంటే భారతీయులకైతే వీసా అక్కర్లేదు పాస్‌పోర్టు ఉంటే చాలు. హైదరాబాద్ నుంచి నేపాల్ రాజధాని ఖాట్మండుకు విమానంలో వెళ్లవచ్చు. నేపాల్ పొరుగునే ఉన్న దేశం కనుక రోడ్డు, రైలు మార్గం ద్వారా నేపాల్ సరిహద్దుకు చేరుకుని పర్యటన ప్రారంభించవచ్చు. ఢిల్లీ నుంచి ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ వరకు రైళ్లు అందుబాటులో ఉన్నాయి. నేపాల్‌లో చూడాల్సిన పశుపతినాథ్ దేవాలయం, పరమశివుడు స్వయంభువుగా కొలువైన ప్రాంతమిది. ఈ ఆలయం ఖాట్మండులోని బాగ్మతీ నదీ తీరంలో ఉంది. సీతాదేవి జన్మస్థానంగా చెప్పబడే జానక్ పూర్ సందర్శనలో భాగమే. దీనికి మిథిలానగరమనే పేరు కూడా ఉంది. జనకమహారాజుకు సీతాదేవి భూమిలో ఒక పెట్టెలో లభించింది ఇక్కడేనని చెపుతారు. గౌతమబుద్ధుడు, వర్ధమాన మహావీరుడు కూడా జానక్‌పూర్‌లో నివసించినట్లు చరిత్రలో ఉంది. రాజప్రసాదంలో జానకీదేవి మందిరం ఉంటుంది. ఫెవా తాల్ సరస్సు పక్కనే ఉన్న పొఖారా పట్టణం ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో ఒకటి. నాటు పడవలో విహరిస్తూ అన్నపూర్ణ పర్వత శిఖరాల అందాలను చూడడం ఎంతో ఆనందాన్నిస్తుంది. ఖాట్మండ్ సమీపంలోని నాగర్ కోట్ కూడా ప్రముఖ పర్యాటక ప్రాంతమే. ఎవరెస్ట్, కాంచన్‌జంగ, లోట్సే, మకాలు, చోఓయు, దౌలగిరి, మనస్లు, అన్నపూర్ణ వంటి అత్యంత ఎత్తయిన పర్వత శిఖరాలు ఇక్కడ ఉన్నాయి. అన్నపూర్ణ శాంక్చురీ ట్రెక్ ఇక్కడ పాపులర్. నేపాలీ రాజకుటుంబం లోగడ నివసించిన దర్బార్ స్క్వేర్ ప్రస్తుతం సందర్శకులకు అందుబాటులో ఉంది. తెల్లటి వర్ణంలో ఉండే బౌద్ధనాథ్ స్థూపం యునెస్కో ప్రపంచ వారసత్వ కట్టడాల జాబితాకెక్కింది. ఖాట్మండుకు పది కిలోమీటర్ల దూరంలో భక్తపూర్ ఉంది. 1702 కాలం నాటి పొడవైన న్యాటపోల ఆలయాన్ని ఇక్కడ చూడవచ్చు. రాయల్ ప్యాలస్, ఆర్ట్ గ్యాలరీ తదితర విశేషాలు కూడా ఇక్కడ ఉన్నాయి. అధిక సంఖ్యలో ఆలయాలతో కూడిన పఠాన్ ప్రాంతం కూడా సందర్శనీయ స్థలాల్లో ఒకటి. లాంగ్ టాంగ్ నేషనల్ పార్కు పర్యాటకులు చూడతగినది. ఎత్తయిన పర్వత ప్రాంతంలో మంచు, జలపాతాలు, వృక్షాలతో చూడచక్కగా ఉంటుంది. నేపాల్ సందర్శన ఒక అందమైన అనుభూతిగా మిగులుతుంది.



అలలపై హాయిగా..

మనదేశంలో ముంబయి, కొచ్చిన్ కేంద్రాలుగా క్రూజ్ విహారం అందుబాటులో ఉంది. ముంబయి నుంచి కొచ్చిన్‌కు, గోవాకు క్రూజ్ సర్వీసులు అందుబాటులో ఉన్నాయి. మాల్దీవులు, సింగపూర్, కేప్‌టౌన్, దుబాయ్, రోమ్ తదితర ప్రాంతాలకు క్రూజ్ సర్వీసులు పరిమితంగా ఉన్నాయి. ఒకట్రెండు దేశాలు తిరిగి రావాలంటే క్రూజ్‌లో వెళితే వసతి, భోజనం ఉంటాయి. ప్రత్యేక వసతులు కోరుకుంటే ప్యాకేజీ ధరలు పెరుగుతాయి. సముద్రయానం మొదట్లో చాలా మందికి సరిపడదు. దీనిని సీ-సిక్‌నెస్ అంటారు. సీ-సిక్‌నెస్ బారిన పడకుండా ఉండాలంటే.. మానసికంగా సన్నద్ధం కావాలి. కడుపును ఖాళీగా ఉంచకుండా తరచూ ఆహారం తీసుకోవాలి. పై అంతస్తులో గది తీసుకుంటే ఈ సమస్య చాలా వరకు ఉండదు. క్రూజ్ బుకింగ్ సమయంలో ఉచితంగా పొందే సేవలేమిటి? వేటికి ఎంత చెల్లించాలో తెలుసుకోవాలి. నౌకలో వైద్యసేవలు ఇరవైనాలుగు గంటలు అందుబాటులో ఉంటాయి. క్రూజ్ ప్యాకేజీలు ఎంత ముందుగా బుక్ చేసుకుంటే అంత తక్కువకు లభిస్తాయి. ప్యాకేజీలు మూడు నెలలు ముందు ప్రకటిస్తారు. క్రూజ్ విహారంలో చాలా నియమాలు ఉంటాయి. ప్రయాణం పూర్తయ్యేనాటికి ఆరునెలల గడువున్న



పాస్‌పోర్ట్ ఉండాలి. ఏ దేశాలకు వెళుతున్నారు. ఆ దేశాలకు చెందిన వీసా ఉండాలి. నౌకలోకి వెళ్లగానే ప్రయాణికుల పాస్‌పోర్ట్ అక్కడి అధికారులు తీసుకుంటారు. ప్రయాణం పూర్తియిన తరువాతే చేతికిస్తారు. క్రూజ్ ప్రయాణం భలేగా సాగాలంటే కొన్ని విషయాలు పరిగణనలోకి తీసుకోవాలి. నీటిమట్టానికి పైన ఉన్న డెక్‌లు, బాల్కనీ వ్యూ ఉన్న గదులు తీసుకోవాలి. మరచిపోలేని అనుభూతి మిగులుతుంది. కొన్ని భారీ క్రూజ్‌లలో యోగా, మెడిటేషన్, ఆక్వా జుంబా వంటి యాక్టివిటీలు ఉంటాయి. ఫుట్‌బాల్, టెన్నిస్‌తో పాటు రకరకాల



75కు దూసుకువస్తున్న రూపాయి..!



న్యూఢిల్లీ, జనవరి 7: గత సంవత్సరం దేశీయ స్టాక్ మార్కెట్లలో ఈక్విటీ, కమోడిటీ, బాండ్స్, నగదు వంటి అంశాలు గ్లోబల్ మార్కెట్ల ప్రభావానికి తీవ్రంగా లోనయ్యాయి. ప్రతిసారీ ఇలా జరుగుతుందని కాదు కానీ, 2018లో మాత్రం ఇది జరిగింది. డాలరుతో మారకంలో రూపాయి విలువలో కొంత నిలదొక్కుకున్నప్పటికీ, 2019లో రూపాయి క్షీణత మరింత ఉండ వచ్చని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. రనాలుగేళ్ల క్రితం ముడిచమురు ధరలు బాగా పడిపోవడంతో దేశీయంగా బలమైన ఈక్విటీ మార్కెట్ వృద్ధికి దోహద పడింది. డాలర్ల ప్రవాహం దేశంలోకి పెరగడంతో రూపాయి పుంజుకుంది. 2019 క్యాలెండర్ కూడా మార్కెట్ల విషయం లో గ్లోబల్ పరిస్థితులకు అనుగుణం గా ఉండొచ్చు. 2018లో రూపాయి 9శాతం క్షీణించింది. 2018 అక్టోబర్ లో రూపాయి దాదాపు 15శాతం నీరసించింది. డాలరు పుంజుకోవడం, క్రూడాయిల్ ధరలు బ్యారెల్‌కు 86డాలర్లు కావడం వంటి కారణాల వల్ల రూపాయి క్షీణత తప్పడం లేదని తెలుస్తోంది. ఈ గత ఏడాది 2018 చివరి నాటికి క్రూడాయిల్ ధరలు క్షీణించినా, 2019లో మాత్రం ఇది పెరగొచ్చనే ఎనలిస్టులు భావిస్తు న్నారు. ఒపెక్ దేశాల నిర్ణయాలు, ఇరాన్‌పై అమెరికా చమురు ఆంక్షల ప్రభావం వల్ల రానున్న కొద్ది నెలల్లో క్రూడాయిల్ ధరలు మళ్లీ పెరగవచ్చని ఆయిల్ రంగ విశ్లేషకులు భావిస్తున్నారు. ఒకవేళ అది జరిగితే, మళ్లీ రూపాయి పతనబాటలో నడుస్తోందని భావిస్తున్నారు. రూపాయి విషయంలో గ్లోబల్ కారణాలు, దేశీయ మార్కెట్ల పరిస్థితుల ప్రభావం చూపవచ్చు. ఇక రూపాయి బలోపేతానికి రిజర్వ్‌బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) తీసుకునే చర్యలపైనే రియల్ ఎఫెక్టివ్ ఎక్స్ఛేంజ్‌రేటు ఆధారపడి ఉంటుంది. 2019లో రూపాయి మారకపు విలువను పలు అంశాలు ప్రభావితం చేయను న్నాయి. యుఎస్ ఫెడరల్ వడ్డీరేట్ల పెరుగుదల, క్రూడా యిల్ ధరలు, మన దేశం నుంచి ఎగుమతులు, దిగు మతుల రేషియో వంటివి రూపాయి విలువను నిర్ణయిం చన్నాయి. దేశంలోని ఫోరెక్స్ నిల్వలు పెరిగితే, రూపాయి పెరుగుతుంది. అదే దేశంలో ఉన్న డాలర్లు విదేశాలకు నగదు రూపంలోచెల్లించాల్సి వస్తే, రూపాయి బలహీన పడుతుంది. ఇక బ్రెగ్జిట్ ఉదంతం వల్ల యూరో కంటే డాలర్‌నే ఇన్వెస్టర్లు నమ్ముతున్నారు. అంతర్జాతీయంగా మిగతా కరెన్సీల కంటే, డాలర్‌నే మార్కెట్లు నమ్మే పరిస్థితి వచ్చింది. ఇక దేశంలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలు కూడా మార్కెట్లను ప్రభావితం చేయను న్నాయి. సుస్థిర ప్రభుత్వం ఏర్పడకుండా సంకీర్ణం లాంటివి ఏర్పడితే, తిరిగి రూపాయి పతనం ప్రారంభమవుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. డిసెంబరు 2019 నాటికి రూపాయి విలువ డాలరుతో పోలిస్తే, రూ.75వరకూ చేరుకోవచ్చని ఎనలిస్టులు భావిస్తు న్నారు. అదే జరిగితే, దేశీయ స్టాక్ మార్కెట్లలో ఇన్వెస్టర్లు ఐటి, ఆయిల్, మెటల్ వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టుకోవడం సురక్షితమని బ్రోకరేజ్ సంస్థలు భావిస్తున్నాయి. మనదేశం నుంచి ఎగుమతి అయ్యే ఉత్పత్తులు, కమోడిటీస్ మీద పెట్టుబడులు లాభాలను తీసుకురావచ్చని ఎనలిస్టుల భావన. రానున్న సంవత్సరంలో అంతర్జాతీ యంగా మెటల్, ఐరన్, కాపర్ ధరలకు మద్దతు దొరకచ్చ న్న సెంటిమెంట్ ఉంది. కాబట్టి ఆయా రంగాల్లో షేర్ల ఎంపిక కూడా ప్రధానమైనది నిపుణులు భావిస్తునానరు. 2019లో విదేశీ ఇన్వెస్టర్లు దేశీయ మార్కెట్లలో పెట్టుబ డులు పెంచితే, రూపాయి పెరగొచ్చు. ఒక వేళ అలా జరగక పోయినా, మిడ్‌క్యాప్ రంగం, బ్యాంకింగ్ రంగంలో పెట్టు బడులు దీర్ఘకాలికంగా లాభాలు తీసుకు రావొచ్చని ఎనలి స్టులు పేర్కొంటున్నారు. అదేవిధంగా సోమవారం మార్కె ట్లో రూపాయి పుంజుకుంది. దేశీయ స్టాక్ మార్కెట్లు లాభా ల్లో ప్రారంభం కావడంతో ఇంటర్ బ్యాంకు ఫోరెక్స్ మార్కెట్లో 30పైసలు పెరిగి 69.42వద్ద ప్రారంభ మైంది. ప్రస్తుతం మరింత పెరిగింది. 45పైసలు పెరిగి 69.27వద్ద ట్రేడవుతోంది. శుక్రవారంరూపాయి 48పైసలు పెరిగి రూ.69.72వద్ద స్థిరపడింది.

22% క్షీణించిన టెలికాం రాబడి



న్యూఢిల్లీ, జనవరి 7: టెలికాం కంపెనీల నుంచి ప్రభుత్వానికి రాబడులు 22శాతం తగ్గినట్లు తేలింది. గత ఆర్థికసంవత్సరంలో టెలికాం రంగంలో అనుమతులిచ్చిన కంపెనీల ద్వారా రాబడులు భారీగా తగ్గాయి. టెలికాం సేవల కంపెనీలు రాబడులు కూడా తగ్గడమే ఇందుకు కారణమని ఆశాఖ చెపుతున్నది. ప్రభుత్వం టెల్కోలనుంచి లైసెన్సుఫీజురూపేణా కొంత, స్పెక్ట్రమ్ వినియోగఛార్జీల కింద మరికొంత వసూలుచేస్తుంది. టెలికాం సేవల విక్రయం ద్వారానే ఈ సుంకాలను రాబడుతుంది. సర్దుబాటుచేసిన స్థూల రాబడి కింద స్పెక్ట్రమ్ వినియోగఛార్జి రాబడులు సర్దుబాటు రాబడులతో పోలిస్తే తక్కువగానే ఉందని కేంద్ర టెలికాం మంత్రి మనోజ్‌సిన్హా వెల్లడించారు. 2017-18 సంవత్సరంలో పరిశ్రమ సర్దుబాటు రాబడులు 18.62శాతం క్షీణించి రూ.1,30,844.9 కోట్లకు చేరింది. అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో రూ.1,60,787.9 కోట్లుగా ఉంది. ఇక లైసెన్సుఫీజుల రూపంలో ప్రభుత్వ రాబడులు 18.12వాతం దిగజారి రూ.10,670.6కోట్లకు చేరింది. అంతకుముందు 2016-17లో 13,032.9 కోట్లుగా ఉన్నట్లు అంచనా. అంతేకాకుండా స్పెక్ట్రమ్ వినియోగఛార్జీల్లో కూడా తగ్గుదల నమోదయింది. ఈ ఛార్జీలు 29శాతం తగ్గాయి. 2017-18లో రూ.4983.75 కోట్లకు పడిపోయాయి. అంతకుముందు సంవత్సరంలో రూ.7048 కోట్లుగా ఉందని టెలికాం శాఖ మంత్రి చెపుతున్నారు. వీటికితోడు టెలికాం రంగంలో పెరిగిన అవాంఛిత పోటీవల్ల కొన్ని కంపెనీలు మూసివేత దిశగా వెళుతున్నాయి. మరికొన్నింటిని పెద్ద కంపెనీలు కొనుగోలుచేస్తున్నాయి. ఈకారణంగా అసలు టెల్కోలు చెల్లించాల్సిన యూసేజి ఛార్జీలు, లైసెన్సురూపంలో చెల్లించాల్సిన మొత్తాలను బకాయిలో పెడుతున్నాయి. అత్యధికంగా టెలికాం రంగంలో ఈ బకాయిలే ఎక్కువ కనిపిస్తున్నాయి.

లాభాలు / నష్టాలు

రూ.లలో రూ.లలో

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
వక్రాంగీ	36.10	4.94
యాక్సిస్‌బ్యాంకు	637.45	2.88
డిఎల్ఎఫ్	179.80	2.65
ఐటిసి	281.65	0.25
బయోకాన్	620.65	0.34
వేదాంతా	193.45	0.29
ఎసిసి	1477.95	0.60
హెచ్‌సిఎల్	941.55	0.99
టెక్‌మహీంద్రా	687.50	0.94
ఏసియన్‌పెయింట్స్	1396.00	0.73
ఒఎన్‌జిసి	147.85	1.48

మార్కెట్ నష్టాలు (బిఎస్ఇ)

బజాజ్‌ఆటో	2658.55	-2.77
అశోక్‌లేలాండ్	93.45	-3.46
లూపిన్	820.45	-1.02
బిపిసిఎల్	355.55	-1.08
హిండాల్కో	208.55	-1.11
గ్రాఫైట్ ఇండియా	721.00	-1.12
టివిఎస్ మోటార్స్	534.75	-1.15
ఎస్‌బ్యాంకు	187.15	-1.32
అపోలోటైర్స్	230.15	-1.39
టాటాస్టీల్	485.50	-0.44
కోల్‌ఇండియా	234.50	-0.85

టైటాన్‌కు శుభఘడియలు!

ముంబై, జనవరి 7: ఈ సంవత్సరం మూడవ త్రైమాసికంలో బిజినెస్ విభాగాలన్నింటా ప్రోత్సాహకర ఫలితాలను ప్రదర్శించినట్లు టైటాన్ కంపెనీ తెలిపింది. అంతేకాకుండా ఇకపై కూడా మంచి ఫలితాలను సాధిస్తామంటూ టైటాన్ తెలపడంతో విదేశీ రీసెర్చ్ సంస్థలు మోర్గాన్ స్టాన్లీ, సెటీ, టైటాన్ కంపెనీ కౌంటర్‌కు ఓవర్‌వెయిట్ రేటింగ్‌ను ఇచ్చాయి. మోర్గాన్ స్టాన్లీ షేరుకి రూ.1250టార్గెట్ ధరను ప్రకటించగా, సిటి రూ.1020ను లక్ష్యంగా పేర్కొంది. దీంతో ప్రస్తుతం ఈ షేరు ఎన్ఎస్ఇలో 2.5శాతం పెరిగి రూ.953వద్ద ట్రేడవుతోంది. ఇంట్రాడేలో రూ.964వద్ద గరిష్టాన్ని, రూ.949వద్ద కనిష్టానికి చేరింది. ఆటో విభాగాల దిగ్గజం భారత్ ఫోర్జ్ లిమిటెడ్ షేరుకి విదేశీ బ్రోకింగ్ సంస్థ సిఎల్ఎస్ఎ సెల్ రేటింగ్‌ను ప్రకటించడంతో ఈ షేరు అమ్మకాల ఒత్తిడిలో మునిగింది. ఫలితంగా ఎన్ఎస్ఇలో ఈ షేరు ఒక శాతం క్షీణించి రూ.483దిగువన ట్రేడవుతోంది. అమెరికా సహా దేశీయంగా ట్రక్ పరిశ్రమ నుంచి డిమాండ్ మందగించనున్న కారణంగా రానున్న రెండేళ్ల కాలంలో లాభదాయకత తగ్గనున్నట్లు సిఎల్ఎస్ఎ అంచనా వేసింది. ఇపిఎస్ వృద్ధి



16నుంచి 24 శాతం మేర అభిప్రాయపడింది. దీంతో ఈ షేరు టార్గెట్ ధరను రూ.680 రూ.420కి తగ్గించింది.

బులియన్ ధరలు

	5 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	32000	32320
22 క్యారెట్లు (10గ్రా)99.5	30120	30440
వెండి .999 (కేజి)	39570	41528
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	31990	32300
22 క్యారెట్లు (10గ్రా)99.5	30110	30420
వెండి .999 (కేజి)	39568	41534
చెన్నయ్		
24 క్యారెట్లు10గ్రా)	31980	32330
22 క్యారెట్లు	30100	30450
వెండి బార్ (కేజి)	39572	41522
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	32010	32340
22 క్యారెట్లు (10గ్రా)	30130	30460
వెండి (కేజి)	39567	41537
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	31980	32330
22 క్యారెట్లు (10గ్రా)99.5	30100	30450
వెండి .999 (కేజి)	39570	41528
విశాఖపట్నం		
24 క్యారెట్లు10గ్రా)	31560	32330
22 క్యారెట్లు	30100	30450
వెండి బార్ (కేజి)	39570	41528

ఎపిలో దేశంలోనే అతిపెద్ద పేపర్ మిల్లు

న్యూఢిల్లీ, జనవరి 7: ఇండోనేషియా పల్ప్, పేపర్ దిగ్గజం ఆసియా పల్ప్ అండ్ పేపర్ గ్రూప్ ఆంధ్రప్రదేశ్‌లోని రామాయపట్నంలో భారతదేశపు అతిపెద్ద పేపర్ మిల్లును నెలకొల్ప నుంది. ఇది భారతదేశంలో ఒక గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్టులో అతిపెద్ద ఎఫ్‌డిఐలలో ఒకటి. ఈ ప్రాజెక్ట్ ఖర్చు రూ.24,500 కోట్లు. నివేదిక ప్రకారం, ఆ మిల్లు సంవత్సరానికి 5 మిలియన్ టన్నుల సామర్థ్యం కలిగి ఉంటుంది. కంపెనీ ఇప్పటికే, 2,500ఎకరాల స్థలంలో తీరాన్ని గుర్తించింది. ప్రాజెక్టు నుంచి సుమారు 15,000 ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు సృష్టించబడతాయి. ఈ మిల్లులో ప్రత్యేక కాగితం, ప్రింటింగ్ కాగితం, రాయడానికి ఉపయోగపడే కాగితం, ప్యాకేజింగ్ కాగితం ఉత్పత్తి చేస్తుంది ఒక నివేదిక ద్వారి తెలిపింది. ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు సిఇఒ కృష్ణ కిషోర్ వార్తను ధృవీకరించింది. తనకు తెలిసి 3.5బిలియన్‌ల పెట్టుబడుల ఒకే సైట్లో అంటే భారతదేశం యొక్క అతిపెద్ద ఎఫ్డిఐ అని అర్థం. ఇది 50,000పల్ప్ వుడ్‌రైతులకు లబ్ధి చేకూరుస్తుంది. అదేవిధంగా 4,000 ప్రత్యక్ష ఉద్యోగాలను, 10,000పరోక్ష ఉద్యోగాలను సృష్టిస్తుంది. ప్రాజెక్టు కోసం అవసరమైన 50శాతం భూమిని



ఇప్పటికే ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. మిగిలినవి ప్రక్రియలో ఉన్నాయని కూడా కిషోర్ పేర్కొన్నారు. ఎపిఇడిబి అధికారుల ప్రకారం, ఈ ప్రాజెక్టు కోసం ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకుంది. ఎందుకంటే తీరం వెంట భూమిని పొందగలిగారు. దీని వలన ముడి పదార్థాల దిగుమతి, చైనా వంటి పెద్ద మార్కెట్లకు ఎగమతి చేయడం సులభతరం అవుతుంది.

రెప్కో హోమ్ ఫైనాన్స్, ఎఫ్ఎల్ఎఫ్ దూకుడు

న్యూఢిల్లీ, జనవరి 7: ఒప్పందంలో భాగంగా కోటక్ మహీంద్రా జనరల్ ఇన్సూరెన్స్, లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీల బీమా ఉత్పత్తుల పంపిణీ చేపట్టనున్నట్లు రెప్కో హోమ్ పేర్కొంది. దీంతో ఈ షేరు ప్రస్తుతం ఎన్ఎస్ఇలో దాదాపు 5శాతం పెరిగి రూ.413వద్ద ట్రేడవుతోంది. ఇంట్రాడేలో రూ.415నుంచి 397మధ్య ఊగిసలాడింది. కంపెనీలో ప్రమోటర్లకు 37.13శాతం వాటా ఉంది. కంపెనీలో ఎఫ్‌పిఐల పెట్టుబడి పరిమితిని పెంచినట్లు వెల్లడికావడంతో ఫ్యూచర్ లైఫ్‌స్టైల్ ఫ్యాషన్స్ కౌంటర్ ఇన్వెస్టర్లను ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం ఎన్ఎస్ఇలో ఈ షేరు 2 శాతం పెరిగి



రూ.397వద్ద ట్రేడవుతోంది. ఇంట్రాడేలో 400నుంచి 391మధ్య ఊగిసలాడింది. ప్రస్తుతం కంపెనీలో ఎఫ్‌పిఐలు 24శాతం వాటా వరకూ ఇన్వెస్ట్ చేసేందుకు అనుకూలంగా ఉంది.

గుడ్ల ధరలు

Ph:040-23234068

వందకు, రూ.లలో		Rs.per 100 eggs
హైదరాబాద్ నెక్ రేట్లు (6 - 1 - 2019)	426	Hyderabad NECC RATES
(రిటైల్ ధర రూ.5.00		(Retail Price Rs.5.00)
విజయవాడ	453	Vijayawada
గోదావరి	453	Godavari
విశాఖపట్నం	458	Visakha
వరంగల్	441	Warangal
చిత్తూరు	448	Chittoor
చెన్నై	445	Chennai
ముంబయి	494	Mumbai
న్యూఢిల్లీ	460	New Delhi
కోల్‌కతా	492	Kolkata
బెంగళూరు	445	Bangalore
నమక్కల్	430	Namakkal

సెన్సెక్స్ 155పాయింట్లు పెరుగుదల, 10,772కు చేరిన నిఫ్టీ

ముంబై, జనవరి 7: సోమవారం నాడు స్టాక్ మార్కెట్ 0.5శాతం పెరిగింది. బిఎస్‌సి సెన్సెక్స్ 0.43శాతం 155 పాయింట్లు పెరిగి 35,850 వద్ద నిలిచింది. నిఫ్టీ ఇండెక్స్ 0.41 శాతం 44 పాయింట్లు పెరిగి 10,772 కు చేరింది. ఐటి స్టాక్స్, రియాల్టీ స్టాక్స్ నేడు ముందంజలో వున్నాయి. ఐటి ఇండెక్స్ 1.1శాతం పెరిగింది. మైండ్‌ట్రీ, ఇన్ఫోసిస్, టాటాకన్సెల్టెన్సీ పెరిగిన షేర్లలో వున్నాయి. గాడ్రెజ్ ప్రాపర్టీస్, శోభా షేర్లు రియాల్టీ రంగంలో పెరిగి రియాల్టీ నిఫ్టీ 1.2శాతం పెరిగేలా చేశాయి. ఇంట్రాడేలో రియల్‌ఎస్టేట్ కంపెనీల షేర్లు 20శాతం వరకు పెరిగాయి. వీటిపై జిఎస్‌టి రేట్లు 5శాతం మేరకు తగ్గుతుందనే ఆశాభావంతో రియల్ ఎస్టేట్ షేర్లు పెరిగాయి. ఇక బందన్ బ్యాంక్, గృహ ఫైనాన్స్ కంపెనీలు వీలీనం కాబోతున్నాయి అనే వార్త వల్ల అవి 5శాతం తగ్గాయి. బంధన్ బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సి కంట్రోల్‌లో వున్న గృహ ఫైనాన్స్ విలీనానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని త్వరలోనే రేషియో కూడా నిర్ధారిస్తాయని వార్తలు వచ్చాయి. బందన్ బ్యాంక్ షేర్ 5.2శాతం తగ్గి 501వద్ద నిల్చింది. గత నాలుగు రోజుల నుంచి ఈ షేర్ తగ్గుతూ వస్తున్నది. గృహ్ ఫైనాన్స్ 4.5శాతం తగ్గి 304 రూపాయలకు చేరింది. మిడ్‌క్యాప్ ఇండెక్స్ 5 పాయింట్లు పెరిగి 15,152కు చేరింది. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 9పాయింట్లు పెరిగి 14,601కి చేరింది. ఇక అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు 1.5శాతం పెరిగాయి. అమెరికా, చైనాల మధ్య వాణిజ్య యుద్ధం త్వంలో ముగుస్తుందని వార్తలు వెలువడడంతో



చమురు ధరలు అంతర్జాతీయ మార్కెట్లో పెరిగాయి. ఇక పెరిగిన షేర్లలో ఆక్సిస్ బ్యాంక్, టాటామోటార్స్, ఇన్ఫి, మారుతీ, ఎన్‌టిపిసి. ఓఎన్‌జిసి, టీసిఎస్, పవర్ గ్రిడ్, హెచ్‌సిఎల్‌టెక్, ఐసిఐసిఐ బ్యాంక్, ఐటిసి, హెచ్‌డిఎఫ్‌సి మొదలైనవి ఉన్నాయి. నష్టపోయిన షేర్లలో : టాటాస్టీల్, ఎల్ఎన్‌టీ, కోల్ ఇండియా, స్టేట్‌బ్యాంక్, సన్‌ఫార్మా, బాజాజ్ ఫైనాన్స్, ఎస్‌బ్యాంక్, బజాజ్ ఆటో వున్నాయి.

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)		(Rs. Per Kg)
ఫామ్‌గేట్	(Farmgate)	97
డ్రెస్స్‌డ్	(Dressed)	109
విత్ స్కిన్	(with skin)	158
స్కిన్‌లెస్	(Skinless)	180

రికవరీ బాటలో హౌసింగ్ మార్కెట్

ముంబై, జనవరి 7: గత ఏడాది 2018లో హౌసింగ్ ఫైనాన్స్ సంస్థలు డీలాపడ్డాయి. కానీ ఈ నూతన సంవత్సరం ప్రారంభంలోనే, ముఖ్యంగా నగరాల్లో హౌసింగ్ మార్కెట్లు రికవరీ అవుతుండడంతో తిరిగి ఇన్వెస్టర్లు వీటిపై ఎక్కువ దృష్టిచూపుతున్నారు. సాధారణంగా డొమెస్టిక్ ఇన్వెస్టర్లకు దేశీయ హౌసింగ్ రంగం అనేది ఎప్పుడూ ఆకర్షణీయంగానే ఉంటుంది. హైకేపిటల్ గ్రోత్, ప్రధాన నగరాల్లో గృహ నిర్మాణ రంగంలో అధిక డిమాండ్ వంటివి ఇన్వెస్టర్లను ఊరిస్తుంటాయి. అయితే, 2014 నుంచి సెక్టార్ కుంటుపడింది. రియల్ ఎస్టేట్ మందగమనం గృహ నిర్మాణ రంగాన్ని నిరుత్సాహపరిచింది. ఒకప్పుడు దాదాపు 40శాతం లాభాలను ఇచ్చిన హౌసింగ్ ఫైనాన్స్ కొద్దికొద్దిగా క్షీణించడం ప్రారంభించింది. దీంతో ఇన్వెస్టర్లు దీనిపై ఆసక్తి కోల్పోయారు. నాన్ బ్యాంకింగ్ సెక్టార్ క్షీణించడం, హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలకు నగదు కొరత ఏర్పడడం, మొండి బకాయిలు పేరుకుపోవడం వంటి కారణాలతో హౌసింగ్ సెక్టార్ నెమ్మదించింది. కానీ, 2017 సంవత్సరం ముగింపు సమయంలో కొంత రికరవీ ఏర్పడింది. ఆస్తుల ధరలను స్థిరీకరించడం ద్వారా ఇన్వెస్టర్లు విశ్వాసాన్ని ప్రోత్సహించాయి దేశీయ మార్కెట్లు. 2018 సంవత్సరం ఐఎల్అండ్ఎఫ్ఎస్ సంక్షోభాన్ని చవిచూడడంతో నాన్ బ్యాంకింగ్ సంస్థలు ఆర్థిక సమస్యలతో సతమతమయ్యాయి. ఏడాది ఆఖరిలో కొంత నగదు లభ్యత సాధ్యమైనందనే చెప్పొచ్చు. ఇక 20-19 జనవరి ఆరంభంలోనే, దేశంలో ముఖ్యమైన నగరాల్లో హౌసింగ్ డిమాండ్ పెరగడం ప్రారంభమైంది. ముంబై, గురుగావ్, నోయిడా, పుణె, బెంగళూరు వంటి నగరాల్లో గృహ నిర్మాణ కార్యకలాపాలు జోరందుకున్నాయి. మార్కెట్లో ఇది 24శాతం పెరుగుదలను చూపిస్తుంది. గత త్రైమాసికంలో ఇది 17శాతంగా ఉండటం విశేషం. ఈ పెరుగుదల ఇన్వెస్టర్లలో తిరిగి ఆసక్తిని పెంపొందించడానికి దోహదపుడుతుందని ఎనలిస్టులు భావిస్తున్నారు. ఈ రంగానికి ముఖ్యంగా మూడు కారణాలు సపోర్ట్ చేస్తున్నాయని ఎనలిస్టులు భావిస్తునానరు. పెద్ద నగరాల్లో ఊహించినట్లే, ఆస్తుల ధరలు పుంజుకోవడం, కొనుగోలుదారుల అధిక విశ్వాసం, తేలికపాటి పెట్టుబడుల లభ్యత వంటి కారణాల వల్లే, ఈ హౌసింగ్ రంగం పెరగడం మనం గమనించవచ్చు. అదేవిధంగా దేశ వ్యాప్తంగా ఉద్యోగాల కల్పన పెరగడం, ప్రధాన నగరాల్లో ప్రైవేట్ సెక్టార్‌లో జీతభత్యాలు పెరగడం కూడా గృహ కొనుగోళ్లపై ఆసక్తిని పెంచుతున్నాయి. సిటీల్లో సింగిల్ బెడ్‌రూం, డబుల్ బెడ్‌రూం ఫ్లాట్లకు డిమాండ్ అధికంగా ఉందని, కొనుగోలుదారులు కూడా ఎక్కువగా రుణాలు ఇచ్చే సంస్థల హామీలతోనే కొనుగోళ్లు చేస్తున ఆనరని బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధి అంటు న్నారు. అంతేకాకుండా గృహాల కొనుగోలు చేసిన తర్వాత 1నుంచి 2 సంవత్సరాల్లోనే స్థిరాస్తి రేట్లు పెరుగుతున్నందున ఈ రంగంలో పెట్టుబడులు సురక్షితమని ఇన్వెస్టర్లు భావిస్తున్నారు. భూమి రేటు ఎప్పటికి స్థిరంగా ఉంటుందన్న సెంటిమెంట్ తిరిగి మార్కెట్లలో ప్రవేశించిందని ఎనలిస్టులు పేర్కొంటున్నారు. రియల్ ఎస్టేట్ రంగం కూడా రానున్న సార్వత్రిక ఎన్నికల తర్వాత పుంజుకోవచ్చని, అందుకే ఇప్పుడు తక్కువ ధరల్లోనే గృహ కొనుగోళ్లు జరపాలని ప్రజలు కోరుకుంటున్నారని బ్రోకరేజ్ నిపుణులు పేర్కొంటున్నారు. అంతేకాకుండా గృహ నిర్మాణ రంగంలో రెరా, జిఎస్‌టి నిబంధనల సవరింపు కూడా ఈ రంగంపై ఇన్వెస్టర్లు ఆసక్తి పెంచడానికి దోహదపడింది. గృహ నిర్మాణంపై జిఎస్‌టి శ్లాబురేట్లు తగ్గించ వచ్చన్నది నిపుణులు అంచనా. ప్రస్తుతం దేశంలోని రియల్ ఎస్టేట్ పరిశ్రమ అసంఘటిత రంగంలో ఉన్నప్పటికీ, 2019 చివరికల్లా, సంఘటితం అవ్వొచ్చన్నది రియల్టర్ల అంచనా.

> *హైకేపిటల్ గ్రోత్, ప్రధాన నగరాల్లో గృహ నిర్మాణ రంగంలో అధిక డిమాండ్ వంటివి ఇన్వెస్టర్లను ఊరిస్తుంటాయి.*



చక్కెర యాజమాన్యాలకు తీపి కబురు!



న్యూఢిల్లీ, జనవరి 7: చెరకు రైతులకు, చక్కెర ఉత్పత్తి యాజమాన్యాలకు ప్రభుత్వం తీపి కబురు చెపుతోంది. ముందుగా చెరకు రైతులకు కనీస మద్దతుధరను పెంచాలని నిర్ణయించింది. ముందు చక్కెకర కనీస విక్రయధరను పదిశాతం పెంచాలని నిర్ణయించింది. ప్రస్తుతం పది నుంచి క్వింటాలుకు 29 రూపాయలకు పెంచుతూ రానున్న కొన్ని వారాల్లోనే 32రూపాయలు పెంచాలని నిర్ణయించింది. గత ఏడాది కేంద్ర ఆహార మంత్రిత్వశాఖ ఎక్స్ఫ్యాక్టరీ చక్కెర ధర క్వింటాలుకు రూ.29గా పనిచేస్తోంది. దేశీయంగా చ్కెర మిల్లులు, రిటైల్ చక్కెరధరలు పడిపోకుండా కనీస మద్దతు ధరలను ప్రకటించింది. అయితే చెరకకు బకాయిలు పెరగడం తాజా క్రషింగ్‌సీజన్ 2018-19కూడా రానుండటంతో పరిశ్రమవర్గాలు ఎక్కువ చక్కెర విక్రయధరను క్వింటాలుకు రూ.35 పెంచాలని లేకుంటే తమకు మార్జిన్లు పెరగడవని వెల్లడించాయి. అంతేకాకుండా ఈ పెంపుతో చెరకు రైతులకు ఉన్న మొత్తం బకాయిలనుసైతం పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని వెల్లడించారు. క్వింటాలుకు రెండు, మూడు రూపాయలు ప్రస్తుత చెరకు విక్రయ సీజన్‌లోపెంచతాలని నిర్ణయించారు. అయితే చక్కెర కంపెనీలకు ఎంఎస్‌పిధరలు పెరిగిన తర్వాత ప్రభుత్వం నుంచి మరే మినహాయింపులు కోరేందుకు వీలులేకుండా పరిమితులు విధించింది. గత ఏడాది జూన్‌నెలలో కేంద్రం చెరకు పరిశ్రమ రంగానికి నగదు లభ్యత కొరతను తీర్చేందుకుగాను రూ.7వేల కోట్ల ప్యాకేజీని ప్రకటించింది. అంతేకాకుండా కిలో చక్కెరను శుద్ధిచేసిన కేటగిరీలో కిలోకు రూ.29గా నిర్ణయించింది. అంతేకాకుండా ఆర్థికవ్యవహారాల కేబినెట్‌కమిటీ మూడు మిలియన్ టన్నుల బఫర్ స్టాక్‌ను కూడా నిర్వహించాలని ఆమోదం తెలిపింది. దేశంలోనే అత్యంత చక్కెర ఉత్పత్తిచేసే ఉత్తరప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్‌ప్రభుత్వం రూ.4వేల కోట్ల రుణప్యాకేజిని ప్రకటించింది. రైతుల బకాయిలు చెల్లించేందుకు మాత్రమే వీటిని వినియోగించాలన్న షరతు విధించింది. చెల్లింపులను మరింత సులభతరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరింతగా ప్యాకేజిలతో ఆఫర్లు వచ్చింది. ప్రభుత్వం కేంద్రానికి లేఖరాస్తూ రాష్ట్ర చక్కెరకోటాను నెలకు 1.1 మిలియన్ టన్నులుగా చేయాలని ఎక్స్‌ఫ్యాక్టరీ చక్కెర విక్రయాల ధరను రూ.29 నుంచి రూ.32.50కి పెంచాలని కోరింది. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం వద్ద సంప్రదింపులు జరిపి యుపి మిల్లుల్లో ఉన్న 96వేల టటన్నుల చక్కెరను క్లియర్ చేసుకునేందుకు అనుమతులివ్వాలని కోరింది. యుపిలో ప్రస్తుత సీజన్‌లో మిల్లులు సుమారు 12.5 మిలియన్ టన్నుల చక్కెర ఉత్పత్తిచేసే అవకాశం ఉందని అంచనా. అంతకుముందు సీజన్‌లో మొత్తం 6500 కోట్ల రూపాయలు బకాయిలున్నాయి. యుపి, మహారాష్ట్రల్లోనే ఎక్కువగా చెరకు ఉత్పత్తికి ఆస్కారం ఉంది. దేశం మొత్తం ఉత్పత్తిలో 50శాతం ఇక్కడే జరుగుతుంది. అంతకుముందు అఖిలభారత చక్కెర వాణిజ్యసంఘం (ఇస్టా)ఛైర్మన్‌రపఫుల్ విఠలాని మాట్లాడుతూ బకాయిలు పేరుకుని పోవడం ప్రతిసీజన్‌లోను జరుగుతున్నదని, తాజా చక్కెర ఉత్పత్తి అక్టోబరు నుంచి ప్రారంభం అవుతుందని అన్నారు. అయితే చైనా ప్రపంచ మార్కెట్లలో అత్యంత ఎక్కువ ముడిచక్కెర దిగుమతి మార్కెట్‌గా నిలిచింది. 4-5 మిలియన్ టన్నులు దిగుమతిచేసుకుంటుంది. దీనివల్ల కొంత మిగులునిల్వల భారం తగ్గవచ్చని అంచనా. అంతేకాకుండా బంగ్లాదేశ్, శ్రీలంక, ఆఫ్రికా దేశాలకుసైతం ఎగుమతులు చేసుకునే అవకాశం ఉంది.

రూ.118 కోట్లు డిపాజిట్ చేయాలని సుప్రీం ఆదేశం

ఎరిక్‌సన్
బకాయిలకేసుపై ఆర్‌కామ్‌కు ఊరట

న్యూఢిల్లీ, జనవరి 7: సుప్రీంకోర్టు అనిల్ అంబానీకి చెందిన ఆర్‌కామ్ సంస్థకు 118 కోట్లు డిపాజిట్ చేసేందుకు అనుమతులిచ్చింది. రెండు డిమాండ్ డ్రాఫ్టులుగా చెల్లించాలని ఆదేశించింది. తమకు బకాయిలు చెల్లించలేదని ఎరిక్‌సన్ కంపెనీ దాఖలుచేసిన పిటిషన్‌పై సుప్రీం వెంటనే



స్పందించింది. రూ.550 కోట్లు బకాయిలు చెల్లించడంలేదని ఎరిక్‌సన్ సుప్రీంలో సైతం దావా వేసిన సంగతి తెలిసిందే. అంతేకాకుండా సుప్రీంలో కోర్టుధిక్కాకర పిటిషన్ నుసైతందాఖలు చేసింది. ఎరిక్‌సన్ దాఖలుచేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఆర్‌కామ్‌ను నాలుగువారాల్లోపు స్పందించాలని ఆదేశించింది. అయితే ఆర్‌కామ్ డాట్‌పై ధిక్కారపిటిషన్ దాఖలుచేసింది. కంపెనీకిడాట్ ఎన్‌ఒసి జారీచేయడంలేదని వెల్లడించడంతో ఆర్‌కామ్, రిలయన్స్‌జియో ఇన్ఫోకామ్‌లు రెండూ డాట్ సమస్యపై స్పందించిన వెంటనే ఎన్‌ఒసి జారీచేస్తుందని సుప్రీం బెంచ్ స్పష్టంచేసింది. పాత బకాయిలు ఎవరుచెల్లిస్తారన్న అంశంపై స్పష్టత ఇవ్వాలని ఆదేశించింది. అలాగే ఆర్‌కామ్, ఆర్‌జియో రెండూ పరస్పరం చర్చించుకుని పరిష్కరించుకోవాలని సుప్రీంకోర్టు వెల్లడించింది. వచ్చే శుక్రవారానికి కేసును వాయిదా వేసింది.

అసోం బావుల్లో ఒఎన్‌జిసి రూ.6వేల కోట్ల పెట్టుబడి

న్యూఢిల్లీ, జనవరి 7: ప్రభుత్వరంగంలోని ఒఎన్‌జిసి అస్సాంలో తవ్వకాలు జరుపుతున్న బావుల్లో మరింత చమురు, గ్యాస్ వెలికితీతకోసం రూ.6వేల కోట్లు పెట్టుబడులు పెడుతున్నది. ఎగువ అస్సాంలోని శివసాగర్, ఛారేయిడియో



జిల్లాల్లో అన్వేషణల కోసం సుమారు 300 మంది కొత్త ఉద్యోగులను నియమించుకుంటున్నది. వచ్చే ఏడేళ్లపాటు అస్సాంలో 200 బావుల్లో తవ్వకాలు జరిపేందుకు ఈ 6వేల కోట్లు వ్యయంచేస్తుంది. ఒఎన్‌జిసి డైరెక్టర్ ఎస్‌కె మొయిత్రా వివరాలప్రకారం చూస్తే సుమారు 200కిపైగా సంస్థపరిధిలోని బావులను వివిధ క్షేత్రాల్లో ఉన్నవాటిని గుర్తించామని, శివసాగర్, ఛారైదియో జిల్లాల్లో ఉన్న ఈ బావుల్లో మరింతగా తవ్వకాలు జరపాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్రస్తుత ఆర్థికసంవత్సరం నుంచి వచ్చే ఏడేళ్లపాటు తవ్వకాలు జరుపుతామని వెల్లడించారు. 2022 నాటికి ప్రస్తుతం ఉన్న ఉత్పత్తిలో పదిశాతాన్ని పెంచుతామని, అలాగే ఆఏడాదినాటికి దిగుమతులను కూడా 10శాతం తగ్గించేలక్ష్యంతో దేశీయ ఉత్పత్తిని పెంచుతున్నట్లు వెల్లడించారు. ఈశాన్య హైడ్రోకార్బన్ లక్ష్యం 2030 కింద ఈ తవ్వకాలు జరుపుతున్నట్లు వెల్లడించారు. 2019సంవత్సంలో అస్సాం బావులపై ప్రత్యేక దృష్టిపెట్టామని కొత్త సంవత్సర కానుకగా 308 కొత్త ఉద్యోగులను తీసుకుంటున్నట్లు మోయిత్రా వెల్లడించారు.

కేంద్రానికి ఆర్‌బిఐ రూ.40వేల కోట్ల డివిడెండ్!

ముంబయి, జనవరి 7: భారతీయ రిజర్వుబ్యాంకు తాత్కాలిక డివిడెండ్ రూపంలో కేంద్ర ప్రభుత్వానికి రూ.40వేల కోట్లు చెల్లించనున్నది. ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ వచ్చే ఫిబ్రవరి ఒకటవ తేదీ కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టేనాటికి ఈ తాత్కాలిక డివిడెండ్ అందచేయాలని చూస్తోంది. ఆర్‌బిఐ కొత్త గవర్నర్‌గా శక్తికాంతదాస్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ముందు తాత్కాలిక డివిడెండ్ రూపంలో నిధులు బదలాయించేందుకు నిర్ణయించినట్లు సమాచారం. మార్చి చివరాఖరికి రూ.40వేల కోట్లు అందచేస్తామని వెల్లడించారు. ఈ డివిడెండ్ అందచేతతో ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వానికి బడ్జెట్‌లోటును భర్తీ చేసుకునేందుకు వీలవుతుంది. పన్నువసూళ్లలో తగ్గుదలను సైతం ఈ డివిడెండ్ భర్తీ చేస్తుందని అంచనా. కేంద్ర ఆర్థికశాఖ మాజీ కార్యదర్శి శక్తికాంతదాస్‌ను కొత్త



గవర్నర్‌గా ఆర్‌బిఐకి నియమించిన సంగతి తెలిసిందే. ప్రభుత్వం ఆర్‌బిఐ ఇటీవలి కాలంలో ఈ మిగులునిధుల బదలాయింపుపై తీవ్ర అంతర్యుద్ధం నడిపిన సంగతి తెలిసిందే. 30వేల కోట్లకు పైగా నిధులు బదలాయిస్తామని ఆర్‌బిఐ అధికారులు చెపుతున్నారు. ఆర్థికలోటు స్థూల దేశీయోత్పత్తి అంటే జిడిపిలో 3.3శాతానికి తీసుకువచ్చే లక్ష్యానికి అనుగుణంగా ఈ లోటును పూడ్చేందుకు ఈ నిధులు వినియోగిస్తారని చెపుతున్నారు. ప్రభుత్వ రాబడులు లక్షకోట్ల రూపాయలకుపైబడి తగ్గుతుండటంతో ఆర్‌బిఐ డివిడెండ్‌తో కొంతమేర భర్తీ చేసేందుకు ఆర్థికశాఖ నిర్ణయించింది. అందులోనూ వచ్చే కొత్తబడ్జెట్‌లోపే లోటు అంచనాలను చేరుకోవాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

7.38శాతానికి పెరిగిన నిరుద్యోగం!

న్యూఢిల్లీ, జనవరి 7: భారత్‌లో నిరుద్యోగం 27 నెలల గరిష్టానికి చేరింది. డిసెంబరునెలలో 7.38శాతం పెరిగిందని అంచనా. గత ఏడాది మొత్తంగాచూస్తే కోటిమందికిపైగా ఉపాధినష్టం జరిగిందని అంచనా. మొత్తం అంతకు ముందు ఏడాది డిసెంబరు చివరినాటికి 40.678 మందికి ఉపాధి కల్పిస్తే 2018 డిసెంబరు నెలలో కేవలం 39.49 కోట్ల మందికి ఉపాధి లభించిందని భారత ఆర్థిక వ్యవస్థ పర్యవేక్షణ కేంద్రం (సిఎంఐఇ) వెల్లడించింది. గత ఏడాది డిసెంబరులో నిరుద్యోగం 6.62శాతం నుంచి 7.38శాతానికి పెరిగింది. అదే డిసెంబరులో 2018 సంవత్సరంలో 4.78శాతంగా ఉంది. ఒకదశలో 8.46శాతానికి సైతం ఎగబాకింది. మొత్తం 1.09 కోట్ల ఉద్యోగాలు గడచిన 12నెలల కాలంలో నియమించాల్సి ఉంటే 83శాతం అంటే 91.4 లక్షల మందికి ఉపాధి నష్టంజరిగిందని, వారికి ఉపాధి లేకుండా పోయిందని తేలింది. మొత్తం 1,58 లక్షల కుటుంబాలను ప్రామా ణికంగా తీసుకుని ఉపాధి గణాంకాలు లెక్కిస్తారు. 2017 డిసెంబరులో మొత్తం 26.94 కోట్లు మందికి ఉద్యోగాలు గ్రామీణ ప్రాంతాల్లో లభించాయి. అయితే డిసెంబరు 2017తో పోలిస్తే కొంతమేర తగ్గిందనే చెప్పాలి. 26.94 కోట్ల నుంచి 26.03 కోట్లకు తగ్గారు. మిగిలిన వారు 18 లక్షల మంది అర్బన్‌ప్రాంతాల్లో నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. మొత్తంగాచూస్తే 13.84 కోట్ల నుంచి 13.66 కోట్లకు చేరింది. సిఎంఐఇ డేటానుచూస్తే



కార్మిక ఉపాధి అంచనాలు, ఉద్యోగ వయసు ప్రజల్లోను, ఉపాధిపై పనిచేసేం దుకు ఇష్టం ఉన్న జనాభా కూడా కొంతమేర నిరుద్యోగం రేట్ కంటే పడిపోతున్నది. ఇక కార్మిక భాగస్వామ్య రేట్ సైతం క్షీణిస్తోం ది. 43.57శాతంగా డిసెంబరు నెలలో ఉంది. అలాగే 2018 డిసెంబరులో ఈరేట్ 42.47కి దిగివచ్చింది. 2016 డిసెంబరులో ఈ కార్మిక భాగస్వామ్య శాతం 45.15శాతంగా ఉంది. సెప్టెంబరులో 47.84గా కొనసాగింది. గ్రామీణప్రాంతాల్లోనే ఎక్కువగా ఉపాధి నష్టం జరుగుతున్నట్లు అంచనా. పట్టణప్రాంతాల్లో కూడా గత ఏడాది కొంత ఉపాధినష్టం క్రమేపీ పెరుగుతూ వస్తోందని సిఎంఐఇ వెల్లడించింది.

శోభా లిమిటెడ్, బిహెచ్‌ఇఎల్‌లు పైపైకి

న్యూఢిల్లీ, జనవరి 7: ఈ సంవత్సరం మూడవ త్రైమాసికంలో 2.6శాతం తక్కువగా 9.08 చదరపు అడుగుల అమ్మకాలను సాధించినట్లు శోభా లిమిటెడ్ తాజాగా తెలిపింది. వీటి విలువ రూ.699కోట్లు కాగా, చదరపు అడుగు రియలైజేషన్ ఒక శాతం పెరిగి రూ.6604కు చేరినట్లు వెల్లడించింది. రానున్న రెండు, మూడు త్రైమాసికాల్లో గుజరాత్‌లోని గిఫ్ట్‌సిటీలో



అందుబాటు ధరల హౌసింగ్ ప్రాజెక్టులను ప్రవేశపెట్టనున్నట్లు తెలియచేసింది. ఈ నేపథ్యంలో ఈ షేరు ప్రస్తుతం ఎన్‌ఎస్‌ఇలో 3శాతం పెరిగి రూ.453వద్ద ట్రేడవుతోంది. అదేవిధంగా బిహెచ్‌ఇఎల్ తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉత్పాదక సంస్థ కోసే 800మెగావాట్ల కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్‌ను రికార్డ్ టైమ్‌లో పూర్తి చేసినట్లు వెల్లడికావడంతో బిహెచ్‌ఇఎల్ షేరు జోరందుకుంది. ప్రస్తుతం ఎన్‌ఎస్‌ఇలో 2శాతం పెరిగి రూ.73వద్ద ట్రేడవుతోంది. ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్, కన్‌స్ట్రక్షన్ పద్ధతిలో చేపట్టిన ఈ ప్రాజెక్టును 46నెలల్లో పూర్తిచేసింది.

ప్రత్యక్ష పన్నుల వసూళ్లు రూ.7.43 లక్షల కోట్లు

న్యూఢిల్లీ, జనవరి 7: ప్రత్యక్ష పన్నుల వసూళ్లు ఏప్రిల్ డిసెంబరునెలల మధ్యకాలంలో గత ఏడాది 13.6శాతం పెరిగినట్లు ఆర్థికశాఖ వెల్లడించింది. గత ఏడాది తొమ్మిదినెలల కాలంలో 7.43లక్షల కోట్ల పన్నులు వసూలయ్యాయని అంచనా. మొత్తం బడ్జెట్ అంచనాల్లో 64.7శాతం లక్ష్యాలు సాధించినట్లు వెల్లడించింది. 2018-19 ఆర్థిక సంవత్సరానికి పన్నువసూళ్లు 11.50 లక్షలకోట్లుగా నిర్ణయించిన సంగతి తెలిసిందే. స్థూలంగా డిసెంబరు చివరివరకూ రూ.8.74 లక్షల కోట్లుగా ఉంది. 14.1శాతం పెరిగింది. ఇక రీఫండ్స్‌కకూడా 1.30 లక్షల కోట్లుగా ఉన్నట్లు సిబిడిటి వెల్లడించింది. అంతకుముందు సంవత్సరం కంటే 17శాతం ఎక్కువ ఉన్నట్లు అంచనా. ఇక కార్పొరేట్ ఆదాయపు పన్ను వసూళ్లు 14.8 శాతం పెరిగాయి. వ్యక్తిగత ఆదాయపు పన్ను



సెక్యూరిటీల లావాదేవీల పన్నుతో సహా చూస్తే మొత్తం తొమ్మిదినెలల కాలంలో 17.2శాతం పెరిగింది. ఇక రీఫండ్స్ సర్దుబాట్లు తర్వాత నికరంగా కార్పొరేట్ పన్ను వసూళ్లు 16శాతం పెరిగాయి. ఇక వ్యక్తిగత ఆదాయపు పన్ను వసూళ్లు 14.8శాతం పెరిగినట్లు వెల్లడించారు. అంతకు ముందు 2017-18 ఆర్థిక సంవత్సరంలో స్వచ్ఛంద ఆదాయ వెల్లడి పథకం కింద 2016నుంచి చూస్తే 10,844కోట్లు మూడోవిడత చివరి వాయిదా కింద వసూలయిందని, ప్రస్తుత రాబడుల్లో వీటిని కలపలేదని ఐటిశాఖ వెల్లడించింది. అడ్వాన్సు పన్నురూపంలో ఇప్పటి వరకూ 3.64 లక్షల కోట్లు వసూలు చేసింది. అంతకుముందు సంవత్సరంతో పోలిస్తే 14.5శాతంగా నిలిచింది. అడ్వాన్సు పన్ను 23.8శాతంగా ఉందని ఐటిశాఖ వివరించింది.

ఏందబ్బా ఈ కొత్త రకం పొదుపు..!



ముంబై, జనవరి 7: కేంద్ర, రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు కేంద్ర ప్రభుతం శుభవార్త చెప్పింది. జాతీయ పెన్షన్ స్కీమ్‌లో కేంద్ర ప్రభుత్వ కంట్రిబ్యూషన్ మూల వేతనంలో 14శాతానికి పెంచింది. ప్రస్తుతం ఇది 10శాతం మాత్రమే ఉంది. అయితే ఉద్యోగుల కంట్రిబ్యూషన్ 10శాతం మాత్రమే ఉంటుంది. అయితే ఇది ప్రభుత్వ ఉద్యోగులకే కాదు. కేంద్ర ప్రభుత్వం నేషనల్ పెన్షన్ స్కీమ్‌ను సాధారణ ప్రజల కోసం కూడా నిర్వహిస్తోంది. ఇందులో రూ.1000 చొప్పున సేవింగ్స్ చేస్తే రూ.రెండు లక్షలు వెనక్కి వస్తాయి. దాంతోపాటు జీవితాంతం నెలకు రూ.5,000చొప్పున పెన్షన్ కూడా వస్తుంది. నేషనల్ పెన్షన్ స్కీమ్ అంటే ఏంటీ? కేంద్ర ప్రభుత్వం 2004లో ప్రభుత్వ ఉద్యోగులకు నేషనల్ పెన్షన్ స్కీమ్ ప్రకటించింది. ఆ తర్వాత 2009లో సాధారణ ప్రజలకు కూడా అందుబాటులోకి తీసుకొచ్చింది. 2011లో కార్పొరేట్ ఉద్యోగుల్ని కూడా చేర్చింది. నేషనల్ పెన్షన్ స్కీమ్‌లో లాభాలు ఎలా లెక్కిస్తారు?: ఉదాహరణకు మీరు రూ.1,000 చొప్పున ప్రతీనెల 25ఏళ్లపాటు పొదుపు చేస్తే దానిపై 80శాతం వడ్డీ వస్తుంది. మొత్తం పెన్షన్ రూ.9.49లక్షలు వస్తాయి. నిబంధనల ప్రకారం మీరు 40శాతం అంటే రూ.3,79,600వెనక్కి తీసుకోవచ్చు. మిగతా డబ్బును నెలకు రూ.5,062చొప్పున పెన్షన్ ఇస్తారు. నిజానికి రూ.1000చొప్పున 25ఏళ్ల పాటు మీరు చెల్లించింది రూ.3,00,000 మాత్రమే. 18-65ఏళ్లలోపు వాళ్లు ఎవరైనా ఈ స్కీమ్‌లో ఇన్వెస్ట్‌చేయొచ్చు. సంప్రదాయంగా ఉండే పెన్షన్ స్కీమ్‌తో పోలిస్తే నేషనల్ పెన్షన్ స్కీమ్ వేరు. ఈ స్కీమ్‌లో పెట్టుబడి పెట్టినవారి డబ్బును షేరు, బాండ్ మార్కెట్‌లో ఇన్వెస్ట్ చేశారు. అయితే లాభం మార్కెట్ హెచ్చుతగ్గులపై ఆధారపడి ఉంటుంది. ఎన్‌పిఎస్‌లో దీర్ఘకాలం పెట్టుబడులు పెడితే మంచి లాభాలువస్తాయి. ఎన్‌పిఎస్‌లో టైర్-1, టైర్-2 అకౌంట్లు ఉన్నాయి. ఎన్‌పిఎస్ కోసం టైర్-1 అకౌంట్ తప్పనిసరి. టైర్-2 అకౌంట్ ఐచ్ఛికం. టైర్-1 అకౌంట్‌లో టాక్స్ బెనిఫిట్ లభిస్తుంది. టైర్-1 అకౌంట్‌లో నెలకు కనీసం రూ.500చొప్పున ఏడాదికి రూ.6000చొప్పున ఇన్వెస్ట్ చేయాలి. ఒకవేళ ఈ స్కీమ్ మధ్యలో డబ్బులు చెల్లించడం ఆపేస్తే మీ అకౌంట్ ఫ్రీజ్ అవుతుంది. అకౌంట్ రీఓపెన్ చేయడానికి ప్రతీ సంవత్సరానికి రూ.100చొప్పున జరిమానా చెల్లించాలి. టైర్-2 అకౌంట్‌లో టాక్స్ బెనిఫిట్స్ లభించవు. అయితే ఎప్పుడైనా ఫండ్స్ విత్‌డ్రా చేసుకోవచ్చు. టైర్-2 అకౌంట్ మ్యూచువల్ ఫండ్‌లా పనిచేస్తుంది. మ్యూచువల్ ఫండ్స్‌లో మీరు చెల్లించేదానికంటే ఇందులో తక్కువ ఛార్జీలుంటాయి. కార్పొరేట్ ఉద్యోగులు ఈ స్కీమ్‌లో పెట్టుబడులు పెట్టొచ్చు. కంపెనీలు కూడా ఈ స్కీమ్లుఓ ఇన్వెస్ట్ చేయొచ్చు. టాక్స్ బెనిఫిట్స్ లభిస్తాయి. ఈపిఎఫ్‌తో కలిపి ఎన్‌పిఎస్‌లో ఇన్వెస్ట్ చేయొచ్చు. ఎన్‌ఆర్‌ఐలు కూడా నేషనల్ పెన్షన్ స్కీమ్‌లో పెట్టుబడులు పెట్టొచ్చు. సర్వీస్ ప్రొవైడర్ల ద్వాఆర ఇన్వెస్ట్ చేయొచ్చు. కొన్ని ఆర్థిక సంస్థలు కూడా ఈ సేవల్ని అందిస్తున్నాయి. ఆ సర్వీస్ ప్రొవైడర్ల జాబితా ఎన్‌ఎస్‌డిఎల్ వద్ద ఉంటుంది. నేషనల్ పెన్షన్ స్కీమ్‌కు కావాల్సిన పత్రాలను ఎన్‌ఎస్‌డిఎల్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. కేవైసి చేసిన తర్వాత పర్మనెంట్ రిటైర్మెంట్ అకౌంట్ నంబర్ లభిస్తుంది. ఇన్వెస్టర్లకు రెండు ప్రత్యామ్నాయాలు: యాక్టివ్, ఆటో పద్ధతుల్లో ఏదో ఒకటి ఎంచుకోవచ్చు. యాక్టివ్ ఇన్వెస్టర్లు వారి అసెట్ క్లాస్ ఎంచుకోవాలి. మొదటిది ఈఈక్లాస్. ఈ క్లాస్ ఎంచుకుంటే 50పైసలు ఈక్విటీలో ఇన్వెస్ట్ చేస్తారు. ముందు కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారమే ఇన్వెస్ట్ చేస్తారు. రెండోది సీ క్లాస్. వీటిలో డబ్బును కార్పొరేట్ బాండ్లలో ఇన్వెస్ట్ చేస్తారు. మూడోది జీ క్లాస్. ఈ డబ్బును బాండ్స్‌తో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సెక్యూరిటీస్‌లో ఇన్వెస్ట్ చేస్తారు. ఆటో ఆప్షన్‌లో ఇన్వెస్ట్ చేసేది ఎంత అన్నది ఫండ్ మేనేజర్ నిర్ణయిస్తారు. 18నుంచి 35 ఏళ్ల వయస్సు గల ఇన్వెస్టర్ల పెట్టుబడిలో 50శాతం ఈక్విటీలో, 30 శాతం కార్పొరేట్ బాండ్లలో, 20 శాతం గవర్నమెంట్ సెక్యూరిటీల్లో ఇన్వెస్ట్ చేస్తారు. 36ఏళ్ల తర్వాత ప్రతీ ఏడాది రెండు శాతం చొప్పున ఈక్విటీలో పెట్టుబడి తగ్గిస్తారు. 55 ఏళ్లకు చేరుకోగానే ఈక్విటీ పెట్టుబడులు 10శాతం మాత్రమే ఉంటాయి. రిటైర్మెంట్ నాటికి ఈక్విటీ తగ్గిపోతుంది. ఎన్‌పిఎస్‌లో రెండు రకాల టాక్స్ లాభాలు ఉంటాయి. మూల వేతనం, డిఎలో 10శాతం ఎన్‌పిఎస్‌లో ఇన్వెస్ట్‌చేస్తే టాక్స్ లాభాలు పొందవచ్చు. సెక్షన్ 80సిసిడి-1కింద రూ.1.5వరకు పన్ను మినహాయింపులు పొందవచ్చు. సెక్షన్ 80 సిసిడి-1బి కింద అదనంగా రూ.50,000రిబేట్ లభిస్తుంది. కార్పొరేట్లు కూడా తమ ఉదోయగుల కోసం ఈ స్కీమ్ తీసుకుంటే 80సిసిడి కింద పన్ను లాభాలు పొందవచ్చు.

కిర్లోస్కర్ ఎలక్ట్రిక్, జెట్‌ఎయిర్‌వేస్ అప్

ముంబై, జనవరి 7: సుబ్రమణ్యనగర్, ఇండస్ట్రీయల్ సబర్బ్‌లో గల 1,065 ఎకరాల భూమిని విక్రయించేందుకు రియల్టీ సంస్థ బ్రిగేడ్ ఎంటర్‌ప్రైజెస్ ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు కిర్లోస్కర్ ఎలక్ట్రిక్ తాజాగా పేర్కొంది. డీల్ విలువ రూ.55కోట్లు కాగా, మార్చిలోగా విక్రయం పూర్తికానున్నట్లు తెలియచేసింది.



దీంతో ఈ షేరు ప్రస్తుతం ఎన్‌ఎస్‌ఇలో 20 శాతం ర్యాలీ తీసి రూ.20.5వద్ద ఫ్రీజం య్యింది. ఈ కౌంటర్‌లో గత రెండు వారాల్లో సగటున 7,000షేర్లు మాత్రమే ట్రేడవుతూ రాగా, నేటి ట్రేడింగ్‌లో ఇప్పటివరకూ 3.3లక్షల షేర్లు చేతులు మారడం విశేషం. ప్రైవేట్ రంగ విమాన యాన సంస్థ జెట్‌ఎయిర్‌వేస్ తాజాగా టికెటల ధరల్లో 50శాతం వరకూ డిస్కౌంట్‌ను ప్రకటించింది. కొన్ని ఎంపిక చేసిన దేశ, విదేశీ రూట్లలో డిస్కౌంట్ ధరలు వారం రోజుల పాటు అమలుకానున్నట్లు తెలియడంతో ఈ షేరు ప్రస్తుతం 1.5శాతం పెరిగి రూ.249వద్ద ట్రేడవుతోంది. మొదట రూ.253 వరకూ పెరిగింది.

వార్త, ఖమ్మం, మంగళవారం 8 జనవరి 2019

గ్రామీణ పరిస్థితులను దిగజారుస్తున్న బిజెపి: చిదంబరం



న్యూఢిల్లీ, జనవరి 7: రాష్ట్రాల్లో అమలుపరచాల్సిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉద్యోగ హామీ చట్టాన్ని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పి.చిదంబరం ఆరోపించారు. ఉద్యోగ కార్యక్రమం ప్రస్తుతం మందకొడిగా సాగుతున్న దని ఆరోపించారు. ఎంజిఎన్ఆర్ఇజిఏకు కేటా యించాల్సిన నిధులలో మూడు నెలలకు సం బంధించి 331 కోట్లు మాత్రమే ఇచ్చారని, కేంద్రం ఎక్కువ మొత్తంలో కేటాయించాల్సి ఉందని ఆయన చెప్పారు. ఎంజిఎన్ఆర్ఇజిఏకు ప్రస్తు తం అందించాల్సిన నిధులే ముందు కూడా నడిచేందుకు నిధులు అందు బాటులో ఉండాలని ఆయన వరుసగా చేసిన ట్వీట్‌లో తెలిపారు. నిధులు అందుబాటులో లేక పోతే పంచాయతీల్లో పనులు పూర్తిగా నిలిచిపోయే పరిస్థితులు ఏర్ప డతాయని ఆయన పేర్కొన్నారు. ఎంజిఎన్ఆర్ఇజిఏ పట్ల భారతీయ జనతాపార్టీ చేస్తున్న నిర్లక్ష్యంతో గ్రామాల అభివృద్ధి క్షీణిస్తుందని ఇది ప్రభుత్వానికి సరైన చర్య కాదని కాంగ్రెస్ నాయ కుడు స్పష్టం చేశారు. పంటల ధరలు తక్కువ స్థాయిలో ఉన్నాయని, ఉద్యోగ అవకాశాలు నిరా శాజనకంగా ఉన్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో ఎంజిఎన్ఆర్ఇజిఏను కూడా నిధులు కేటాయిం చకుండా అడుగంటిస్తున్నారని ఆయన అన్నారు.

ఐదు రాష్ట్రాల ఓటమికి అమిత్‌షాదే బాధ్యత



న్యూఢిల్లీ, జనవరి 7: త్వరలో లోక్‌సభ ఎన్నికలు జరగను న్నాయి. దీంతో పార్టీలు తమ బలహీనతలు, బలాలపై స్వీయపరిశీలనలో మునిగిపోయాయి. ఇటీవల ఐదు రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఓడిపోవ డం, కాంగ్రెస్ గెలవడంతో బిజెపిలో నిరసన జ్వాలలు పెరిగిపోతున్నాయి. ఏకంగా జాతీయ అధ్యక్షుడు అమిత్ షాపై విమర్శల్ని కురిపిస్తున్నారు. ఇందులో భాగంగా ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఓటమికి పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా బాధ్యత వహించాలని ఆ పార్టీ ఉత్తరప్రదేశ్ సీనియర్ నాయకులు కేంద్ర మాజీ మంత్రి సంఘ ప్రియగౌతమ్ అన్నారు. అలాగే, వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాని నరూంద్రమోడి మేజిక్ పనిచేయలేదని చెప్పారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి లబ్ధి చేకూరాలంటే పలువురు నాయకులను ఆయా పదవుల నుంచి తప్పించి, ఇతరులను వారి స్థానంలోకూర్చోబెట్టాలని కూడా సూచించారు. ఈ మేరకు ఆయన ప్రధాని నరేంద్రమోడికి బహిరంగ లేఖ రాశారు. అమిత్‌షా స్థానంలో శివరాజ్‌సింగ్ బిజెపి జాతీయ అధ్యక్షులుగా అమిత్‌షాను తొలగించి, ఆయన స్థానంలో మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, పార్టీ సీనియర్ నేత శిరాజ్‌సింగ్ చౌహాన్‌ను నియమించాలని సూచించారు. అలాగే కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీని ఉపప్రధానమంత్రిగా నియమించాలని డిమాండ్ చేశారు. ఉత్తరప్రదేశ్ ముఖ్య మంత్రిగా యొగి ఆదిత్యానాథ్‌ను తొలగించి కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు ఆ బాధ్యతలు అప్పగించాలని చెప్పారు. మోడి మంత్ర పని చేయదు ఇటీవల జరిగిన ఐదురాష్ట్రాల ఎన్నికల్లో ఛత్తీస్‌గఢ్‌లో బిజెపి ఓడిపోయింది. మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో బిజెపి గట్టిపోటీ ఇచ్చింది. కానీ ఎవరికీ మెజార్టీ రాలేదు. దీంతో బిఎస్పీతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. దీనిపై సదరు బిజెపి నేత గౌతమ్ మాట్లా డుతూ ఈ ఓటమికి మోడి, అమిత్‌షాలు బాధ్యత వహించాలన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో మోడి మంత్రం, అమిత్‌షా చాణక్యం పని చేయదన్నారు. బిజెపి ఇప్పటికే మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్తాన్‌లలో అధికారం కోల్పోయిందన్నారు.

మళ్లీ గెలుపు అనివార్యం 2019 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి మళ్లీ గెలవడం, నరేంద్రమోడి మరలా ప్రధాన కావడం అనివార్యమని గౌతమ్ చెప్పారు. అలా జరగాలంటే పలు మార్పులు, చేర్పులు జరగాలని సూచిం చారు. కాగా, గౌతమ్ రెండుసార్లు రాజ్యసభకు ప్రాతి నిధ్యం వహించారు. ఆటల్‌బిహారీ వాజ్‌పేయ్ హయాం లో కేంద్రమంత్రిగా ఉన్నారు. గతంలో నితిన్‌గడ్కరి గెలిచినప్పుడు తమవల్లే గెలిచామని గొప్పలు చెప్పుకునేవారు ఓడిపోయిన తర్వాత కూడా అదేవిధంగా ఓట మిని భుజంపై వేసుకోవాలని అధిష్టాన్ని పరోక్షంగా హెచ్చరించారు. దీంతో పార్టీలో అప్పుడే అంతర్గత విభే దాలు చోటు చేసుకుంటున్నట్లుగా తెలుస్తోంది. ఇప్పుడు తాజాగా గౌతమ్ అమిత్‌షాపై విమర్శల్ని గుప్పించడంతో పార్టీలో కలకలం రేగింది. గతంలో నరేంద్రమోడి 'చాయ్‌వాలా' అనే నినాదంతో ఎన్నికల ప్రచారం చేసి, గెలుపొందిన ఆయన ఇప్పుడు అదే మంత్రం పని చేయక పోవచ్చని పార్టీవర్గాలు భావిస్తున్నాయి. అదేవిధంగా అమిత్‌షాపై కొంతమంది సీనియర్‌పార్టీ నేతలు అసం తృప్తితో ఉన్నట్లుగా తెలుస్తోంది.

ఆ అధికారులను జైలుకు పంపుతాం: 'సుప్రీం' హెచ్చరిక!



న్యూఢిల్లీ,జనవరి 7: తొలగించబడిన చట్టం పేరును చెబుతూ, పలువురిని అరెస్ట్ చేస్తున్నా రన్న అరోపణలపై సుప్రీం కోర్టు తీవ్రంగా స్పందించింది. 2015 నాటి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టంలో సెక్షన్ 66(ఏ)ను ఇప్పటికే తొలగించగా, 22 మందిని ఈ చట్టం కింద ప్రాసిక్యూట్ చేశారని పీయూసీఎల్ (పీపుల్స్ యూనియన్ ఫర్ సివిలి లిబర్టీస్) వేసిన పిల్ పై ధర్మాసనం విచారణ జరిపింది. "మేము చాలా తీవ్రమైన చర్యలకు ఆదేశిస్తాం. ఇదే నిజమైతే చాలా సీరియస్ అవుతుంది. వారిని అరెస్ట్ చేయమని అదేశించిన అధికారులను జైలుకు పంపించక తప్పదు. ఈ చట్టం రాజ్యాం గ విరుద్ధమని ఏనాడో నిర్ణయమైపోయింది. దాన్ని ,చూపూతూ అరెస్ట్ లేంటి? నాలుగు వారాల్లో ప్రభుత్వం సమాధానం ఇవ్వాలి" అంటూ ధర్మాసనం కేసు విచారణను వాయిదా వేసింది.

పెట్రోలు పోసుకుని ఆత్మహత్యాయత్నం చేసిన బిజెపి ఎమ్మెల్యే.. కర్ణాటకలో కలకలం!

బెంగళూరు, జనవరి 7: కర్ణాటకలోని హోసదుర్గ నియోజకర్గ ఎమ్మెల్యే బీజెపి నేత గూలినహట్టి శేఖర్ తన ఒంటిపై పెట్రోలు పోసుకుని ఆత్య హత్యా యత్నానికి పాల్పడబోవడం తీవ్ర కలకలం రేపింది. తన అనుచరులను పోలీసులు అక్రమంగా కేసుల్లో ఇరికిస్తున్నారని అరోపించిన అయన హోసదుర్గ పోలీసు స్టేషన్ వద్దకు తన మద్దతుదారులతో వచ్చి నిరసన తెలిపారు. ఇసుక అక్రమ రవాణా కేసుల్లో తన వారిని ఇరికించి ఇబ్బందులు పెడుతున్నారని అరోపించిన ఆయన, ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిపపం టించుకోబోయారు. అయన్ను బలవంతంగా అడ్డుకున్న పోలీసులు, స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

లోక్‌సభ టికెట్ వద్దు: రాహుల్‌కి ప్రియాదత్ లేఖ



న్యూఢిల్లీ, జనవరి 7: 2019 లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయాలన్న ఉద్దేశం తనకు లేదని, తనకు టికెట్ కేటాయించవద్దని లెజండరీ యాక్టర్ సునీల్‌దత్ కుమార్తె, మాజీ ఎంపీ ప్రియాదత్, కాం గ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు రాహుల్ గాంధీకి లేఖ రాశారు. ముంబై కాంగ్రెస్ యూనిట్‌లో కొనసాగుతున్న వివాదాలను ఆమె తన లేఖలో ప్రస్తావించారు. కాంగ్రెస్ పార్టీలో రోగ నిరోధక శక్తి తగ్గిందని ఆరోపించిన ఆమె, ఆ శక్తిని పెంచేందుకు ఎటువంటి చర్యలనూ తీసుకోవడం లేదు అన్నారు. రాహుల్ గాంధీ ఓ మంచి నేతని, ఆయన ఆధ్వర్యంలో పార్టీ సరైన దిశలోనే సాగుతుందని భావిస్తున్నాని ఆమె తన లేఖలో పేర్కొన్నారు.

'కౌరవ' వ్యాఖ్యలతో సంబంధం లేదు!

న్యూఢిల్లీ, జనవరి 7: కౌరవులందరూ టెస్ట్‌ట్యూబ్ బేబీలని ఆంధ్రా విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్స్‌లర్ జి. నాగేశ్వర రావు చేసిన వ్యాఖ్యలు శాస్త్రీయంగా ఆమోదయోగ్యం కావని కేంద్ర ప్రభుత్వ ప్రధాన శాస్త్రీయ సలహాదారు కె. విజయ్ రాఘవన్ తెలిపారు. పంజాబ్‌లోని జలంధర్‌లో జరిగిన 106వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్‌లోని అంశాలను, వక్తలను నిర్ణయించడంలో ప్రభుత్వ పాత్ర లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్(ఐఎస్‌సీఏ) వక్తల ప్రసంగాలను వడపోత చేయలేదన్నారు. ఓసారి వక్తను ఎంపిక చేసుకున్నాక, వాళ్లు మాట్లాడే అంశంపై ఎలాంటి తనిఖీలు, వడపోతలు జరగవని తేల్చి చెప్పారు.'శాస్త్రవేత్తలు ఏదైనా పిచ్చిమాటలు మాట్లాడినప్పుడు వర్గం నుంచి నిరసనలు ఎదుర్కొంటారు. ఓ రాష్ట్ర విశ్వవిద్యాలయానికి విసిగా ఉండి నాగేశ్వరరావు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరం' అని రాఘవన్ వ్యాఖ్యానించారు.

కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఓటు వేయాలి
ప్రజలను హెచ్చరించిన కేజ్రీవాల్



న్యూఢిల్లీ, జనవరి 7: రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి పార్టీని ఓడించేందుకు కాంగ్రెస్ పార్టీతో కలిసి ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) పొత్తు పెట్టుకునే అవకాశం ఉందని ఊహాగానాలు విస్తరించినప్పటికీ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఓటు వేయాలని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్ ప్రజలను హెచ్చరించారు. కక్రో లాలో జరిగిన సమావేశంలో అరవింద్‌కేజ్రీవాల్ మాట్లాడుతూ బిజెపి పార్టీకి ఓటు వేయకూడదని, ఏడు మంది సిట్టింగ్ కేంద్రమంత్రులు ఢిల్లీ రాష్ట్ర అభివృద్ధి కోసం ఏమీ చేయలేదని ఆయన అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీకి కూడా ఓటు వేయవద్దని, ఒకవేళ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే అది నరేంద్ర మోడీకి బలం చేకూరుస్తుందని, మీ ఓటును వృధా చేయవద్దని, ఏడు గురు ఆప్ కేంద్ర మంత్రులకు ఓటు వేయమని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. 2019 పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి పార్టీని ఓడించేందుకు ఎన్నికల ముందే కాంగ్రెస్‌తో కలిసి ఢిల్లీలో కూటమిని ఏర్పాటు చేయడం ఖాయమనే ఊహాగానాలు వినిపిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. జనవరి 15తర్వాత ఢిల్లీ, పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లోని నాయకులు, పార్టీ కార్యకర్తలు కలిసి కూటమి ఏర్పాటుకు సంబంధించి పొలిటికల్ అఫైర్స్ కమిటీ త్వరలో పిలుపును అందుకుం టుందని ఆప్ సీనియర్ నాయకుడు గోపాల్ రాయ్ వెల్లడించారు. ఢిల్లీ కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్ మెకెన్ తన పదవికి రాజీనామా చేశారు. ఆయనకు ఆప్ పార్టీతో పొత్తుపెట్టుకోవడం ఇష్టం లేదు. ఆయన స్థానంలో పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ముఖ్యమంత్రి అయిన షీలా దీక్షిత్ ఆప్ పార్టీతో కలిసి పొత్తుపెట్టుకునే అంశంపై జాతీయ నాయకులు నిర్ణయం తీసుకుంటారని, అందుకు తాను కట్టుబడి ఉంటానని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయవద్దని, ఎందుకంటే రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఆప్‌పార్టీ ఇండిపెండెండెంట్‌గా పోటీచేసేందుకు సిద్ధంగా ఉందని కేజ్రీవాల్ ప్రజలను కోరారు. లోక్‌సభ ఎన్నికల్లో ఢిల్లీ, పంజాబ్, హర్యానా, గోవా, చండీఘర్‌లలో మొత్తం 33 సీట్ల కోసం పోటీ చేయనున్నట్లు ఆప్ నేషనల్ ఎగ్జిక్యూటివ్ ఇటీవల జరిగిన ఒక సమావేశంలో పేర్కొన్నారు.

మాతో పొత్తు పెట్టుకుంటే ఓకె..
లేకపోతే కనుమరుగైపోతారు: అమిత్ షా వార్నింగ్



ముంబాయ్,జనవరి 7: తమ మిత్రపక్షమైన శివసేనకు బీజెపి జాతీయ అధ్యక్షుడు అమిత్ షా హెచ్చరికలు జారీ చేశారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో తమతో పొత్తు పెట్టుకునే పార్టీలను తాము గెలిపించుకుంటామని.. పొత్తు పెట్టుకోని పక్షంలో ఆ పార్టీలు కనుమరుగైపోతాయని అన్నారు. మహారాష్ట్రలోని లాతూరులో ఉస్మానాబాద్, హింగోలి, నాందేడ్, లాతూరు జిల్లాల పార్టీ శ్రేణులతో అమిత్ షా,ముఖ్యమంత్రి ఫడ్నవీస్‌లు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫడ్నవిస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో బీజెపి 48 స్థానాలకు 40 స్థానాలను కైవసం చేసుకోవాలని, దీని కోసం బీజెపి కార్యకర్తలంతా కష్టపడాలని చెపా ్పరు. అనంతరం అమిత్ షా మాట్లాడుతూ శివసేనతో పొత్తు విషయంలో బీజెపి శ్రేణులు గందరగోళానికి గురి కావద్దని సూచించారు. వాళ్లు మనతో పొత్తు పెట్టుకుంటే వారి విజయానికి మనం హామీ ఇస్తామని.. లేని పక్షంలో వారిని చిత్తుగా ఓడిద్దామని పిలుపునిచ్చారు. ఈ దిశగా ప్రతి బూత్ స్థాయిలో కార్యాచరణను మొదలుపెట్టాలని దిశానిర్దేశం చేశారు. ఈ ఎన్నికల్లో గెలిస్తే... రానున్న 50 ఏళ్ల పాటు బీజెపిదే అధికారమని తెలిపారు. 2014 ఎన్నికల్లో యూపీలో 73 లోక్‌సభ స్థానాలను గెల్చుకున్నామని.. ఇప్పుడు ఎస్పీ, బీఎస్పీలు చేతులు కలిసినా మనం 74 స్థానాలను గెలుచు కోబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. మరోవైపు, అమిత్‌షా వ్యాఖ్యలపై శివసేన కూడా అదే స్థాయిలో స్పందించింది. ఎవరి సవాళ్లనైనా స్వీకరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపింది. బీజెపి నిజస్వరూపాన్ని అమిత్ షా వ్యాఖ్యలు బట్టబయలు చేశాయని శివసేన అధినేత ఉద్ధవ్ థాకరేకు అత్యంత సన్నిహితుడైన ఒకనేత విమర్శించారు. హిందుత్వ రామమందిరం నిర్మాణం గురించి తొలి నుంచి తాము మాట్లాడుతున్నమని కానీ, మరెవరూ హిందుత్వ గురించి మాట్లాడకూడదని బీజెపి కోరుకుంటుందని అన్నారు. హిందుత్వ విషయంలో బీజెపితో కలసి తమ ప్రయాణం సరిగా ముందుకు సాగడం లేదని చెప్పారు.

ఇటీవలి కాలంలో బీజెపిపై శివ సేన విమర్శల దాడిని పెంచింది. రామ మందిరం నిర్మానం విషయంలో కూడా బీజెపిపై తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చేందుకు యత్నిస్తోంది. ఈ నేపథ్యంలో, రానున్న ఎన్నికల్లో బీజెపితో శివసేన పొత్తుపెట్టుకోకపోవచ్చనే వార్తలు వెల్లువెత్తుతూన్నాయి. తాజాగా అమిత్ షా చేసిన వ్యాఖ్యలతో రెండు పార్టీల మధ్య బంధం మరింత చెడే అవకాశం ఉందని విశ్లేషకులు అంటున్నారు.

మద్యం పట్టించి ఆ మత్తులో అకృత్యాలు

ముజఫరాపూర్ షెల్టర్‌హోంపై సిబిఐ ఛార్జిషీట్

పాట్నా,జనవరి 7: ముజఫరాపూర్‌షెల్టర్‌హోమ్‌లో బాలికలపై లైంగికవేధింపులకు సంబంధించి మరికొన్ని వాస్తవాలు వెలుగులోనికి వచ్చాయి. సిబిఐ కేసునమోదుచేసి దర్యాప్తుచేసిన తర్వాత శక్తివంతమైన రాజకీయ వేత్తలు, అధికారులుసైతం ఈ షెల్టర్‌హోం బాలికలపై అత్యా చారాలకు పాల్పడినట్లు తేలింది. 73 పేజీల ఛార్జిషీట్‌లో సిబిఐ వ్యవస్థాపకుడు బ్రజేష్ ఠాకూర్ మొత్తం వివరాలను వెల్లడించినట్లు ప్రస్తావించింది. పోక్సో చట్టం పరిధిలో అదనపు జిల్లా జడ్జి ఆర్‌పి తివారికోర్టులో గతనెల 19వ తేదీఛార్జిషీటు దాఖలుచేసారు. ఠాకూర్‌తోపాటు మరో 20 మందిని నిందితులుగాచేర్చారు. వారిలో సిబ్బంది కూడా ఉన్నారు. వీరందరిపైనా పోక్సో చట్టాన్ని నమోదు చేసారు. చార్జిషీటు వివరాలప్రకారం బాలికలను చిన్నచిన్న దుస్తులుధరించి భోజ్‌పూరి పాటలకు నృత్యాలుచేయాలని ఒత్తిడితెచ్చేవారని, వారికి మాదకద్రవ్యాలు పట్టించి అనంతరం ఆ మత్తులోనే వారిపై అత్యాచారాలు చేసేవారని ఠాకూర్‌కు వచ్చే అతిథులకు వీరిని ఎరవేసేవాడని వెల్లడించింది. అతిథులకు ఎవరు ఎదురుతిరిగినా వారికి కేవలం రోటి ఉప్పు మాత్రమే రాత్రిపూట ఇచ్చేవారని, ఎవరైతే డాన్సులుచేసేవారో వారికి మాత్రమే ఆహారం ఇచ్చేవారని సిబిఐ ఉటంకించింది. బాలికలపై ఈ లైంగిక వేధింపులు ప్రభుత్వ పరిధిలోని షెల్టర్‌హోంలోనే జరగడం అత్యంత దారుణమైన విషయమని, ముందుగా టిస్ ఈభాగోతం బైటపెట్టిందని సిబిఐ వెల్లడించింది. సుమారు 42 మంది బాలికల్లో 34 మంది బాలికలపై లైంగికవేధింపులు జరిగాయని, ముజఫరాపూర్ మున్సిపల్‌కార్పొరేషన్ ఇపుడు షెల్టర్‌హోంను స్వాధీనంచేసుకుంది. సుప్రీంకోర్టు కథనం ప్రకారం షెల్టర్‌హోం నిర్వాహకుడు ఠాకూర్ అత్యంతశక్తివంతమైన వ్యక్తి అని ఆతణ్ణి వెంటనే రాష్ట్రం బైటి జైలుకు తరలించాలని,ప్రస్తుతం కొనసాగుతున్న దర్యాప్తునకు ఎలాంటి అవాంతరాలు లేకుండా తక్షణమే ఠాకూర్‌ను రాష్ట్రం బైట జైలుకు తరించే ఏర్పాట్లుచేయాలని సుప్రీం ఆదేశించడంతో ఠాకూర్‌ను పంజాబ్‌లోని జైలుకు తరలించారని సమాచారం.



ఎమ్ఎన్ఎస్ అధినేత రాజ్‌ఠాక్రే పశ్చాత్తాపం



ముంబాయి, జనవరి 7: విదర్భలోని యావత్‌మల్‌లో ఈవారం జరగ నున్న మరాఠీ సాహిత్య సమావేశానికి సాహిత్య అకాడమి అవార్డు పొందిన నయనతారా సెఘల్‌ను ఆహ్వానించడంలో మహారాష్ట్ర నవ్‌నిర్‌మ్ సేనా (ఎమ్ఎన్ఎస్) పార్టీ కార్యకర్తలు చేసిన పనికి తాను పశ్చాత్తాపం పడుతున్నట్లు పార్టీ నాయకుడు రాజ్‌ఠాక్రే అభిప్రాయం వ్యక్తం చేశారు. 92వ అఖిలభారతీయ మరాఠీ సాహిత్య సమ్మేళన్ ప్రారంభోత్సవానికి నయనతారాను ఆహ్వానించడంపై స్థానిక పార్టీ నాయకులు వ్యతిరేకతను వ్యక్తం చేశారు. నయనతారా ఇంగ్లీషులో రాస్తుందని, మరాఠీ సాహిత్యానికి సంబంధించిన కార్యక్రమాలకు తనను ఆహ్వానించకూడదని, అందుకే స్థానిక నాయకులు, ఆర్గనైజర్లు నయనతారాను మరాఠీ సాహిత్య సమావేశానికి ఆహ్వానించడాన్ని రద్దు చేశారు. పార్టీలోని ఒక్క నాయ ుడు వ్యతిరేకత వ్యక్తం చేస్తే పార్టీ నాయకుడిగా ఆమె కార్యక్రమానికి ఆహ్వానించేవాడినని, హృదయపూర్వకంగా ఆహ్వానిస్తామని, ఆమె తప్పకుండా రావలసి ఉంటుందని ఠాక్రే అభిప్రాయం వ్యక్తం చేశారు. సున్నితమైన అంశాల్లో నా ఆదేశం లేకుండా ఎటువంటి చర్యలు తీసుకోవదని పార్టీ నాయకుల ను ఉద్దేశించి ఠాక్రే అన్నారు. సాహిత్యసమ్మేళనుకు సంబంధించి ఆర్గ నైజర్లు చేసిన పనికి తాను పశ్చాత్తాపం పడుతున్నట్లు ఆయన వెల్లడించారు. సెఘాల్‌ను ఆహ్వానించనందుకు పదిమంది రచయితలు, విలేకరులు సమావేశాన్ని రద్దు చేయాలని పిలుపునిచ్చారు.

'జర్దారీ ఆస్తులన్నీ జప్తు చేయండి'



ఇస్లామాబాద్, జనవరి 7: నకిలీ ఖాతాల ద్వారా సుమారు రూ.22 వేల కోట్ల మేర అవినీతికి పాల్పడిన కేసులో పాకిస్థాన్ మాజీ అధ్యక్షుడు అసిఫ్ అలి జర్దారీ ఆస్తులను జప్తు చేయాల్సిందిగా జాయింట్ ఇన్వెస్టిగేషన్ టీం(జేఐటీ) సుప్రీం కోర్టుకు సిఫారసు చేసింది. ఆమేరకు జేఐటీ.. కరాచీ, లాహోర్‌లలోని ప్రఖ్యాత బిలావల్ హౌజ్, ఇస్లామాబాద్‌లోని జర్దారీ ఇంటిని జప్తు చేయాలని కోరుతూ శనివారం సుప్రీం కోర్టుకు నివేధిక సమర్పించింది. కరాచీలోని 5 ప్లాట్లతో పాటు న్యూయార్క్, దుబాయిల్లో ఉన్న జర్దారీ ఆస్తులను కూడా జప్తు చేయాలంది. దర్యాప్తు బృందం జర్దారీ పట్టణ, వ్యవసాయ భూములు, జర్దారీ గ్రూప్, అతని సోదరి ఫరీల్ తాల్పూర్ ఆస్తులపై విచారణ జరపాల్సిందిగా నివేదికలో కోరింది.జర్దారీ, ఓమ్ని గ్రూప్స్ ప్రభుత్వ నిధుల్లో అక్రమాలకు పాల్పడినట్లు, నగదును 'హుండి'. 'హవాలా', ద్వారా దేశం నుంచి బదిలీ చేసినట్లు ఆరోపించింది. ఆయన ఆస్తులను దేశం నుంచి బదిలీ చేసే అవకావం ఉన్నందున ఈ కేసులో తీర్పు వెలువడే వరకు ఆస్తులను జప్తు చేయాల్సిందిగా కోరింది. కాగా, జర్దారీ, తాల్పూర్‌లు ఈ నివేదికను ఊహాగానాలుగా, రాజకీయ వేదింపులను లక్ష్యంగా చేసుకుని రూపొందించారని ఆరోపించారు. జర్దారీ, ఇక్బాల్ మెమాన్ పేరుతో ఓ బినామి కంపెనీని స్థాపించగా, దాన్ని 1998లో జప్తు చేశారు. ఈ కేసులో జర్దారీ అత్యంత సన్నిహితుడైన హుస్సేన్ లవాయి గతేడాది జులైలో అరెస్టు కాగా, మరో సన్నిహితుడు ఓమ్ని గ్రూప్ చైర్మన్ అన్వర్ మజీద్, అతని కుమారుడు అబ్దుల్ ఘనీ మజీద్‌ను గతేడాది ఆగస్టులో అరెస్టు చేశారు.

గోడకు బదులు స్టీల్ కంచె



వాషింగ్టన్, జనవరి 7: మెక్సికో సరిహద్దులో గోడ విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కాస్త వెనక్కి తగ్గారు. గోడకు బదులు స్టీల్‌తో దృఢమైన కంచె చేయాలని ట్రంప్ యంత్రాగం నిర్ణయించింది. ఈ విషయాన్ని అ్యక్షుడు ట్రంప్ వెల్లడించారు. అమెరికా పాక్షిక షట్‌డౌన్ ముగించేందుకు తన యంత్రాంగం, డెమోక్రటిక్ నేతలతో చర్చలు జరుపుతోందని ట్రంప్ వెల్లడించారు. త్వరలో సమస్య పరిష్కారమవుతుందన్నారు. మెక్సికోతో సరిహద్దుల్లో గోడ నిర్మాణానికి నిధులు కేటాయిస్తేనే ద్రవ్య వినిమయ బిల్లు ఆమోదిస్తానని ట్రంప్ పట్టుబట్టడం.. అందుకు డెమోక్రటిక్ నేతలు అంగీకరించకపోవడంతో అక్కడ పాక్షిక షట్‌డౌన్ కొనసాగుతున్న సంగతి తెలిసిందే.ఈ విషయంలో డెమోక్రటిక్ నేతలు కూడా పట్టుదలతో ఉండడంతో షట్‌డౌన్ ముగించేందుకు ట్రంప్ కాస్త తన పట్టు వీడారు. "మేము ప్రస్తుతం సరిహద్దుల్లో కాంక్రీటు గోడకు బదులుగా స్టీలు కంచె ఏర్పాటు చేయాలని ప్రణాళిక వేస్తున్నాం. ఇది దృఢంగా ఉండడమే కాకుండా వలసలను అడ్డుకుంటుంది. ఇదే మంచి పరిష్కారం. స్టీలు కంచెను అమెరికాలోనే తయారు చేస్తాం" అని ట్రంప్ పేర్కొన్నారు. అమెరికా ఉపాధ్యక్షుడు మైక్ పెన్స్, పలువురు కీలక డెమోక్రటిక్ నేతలతో చర్చలు అనంతరం ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారు. డెమోక్రాట్లకు, పెన్స్‌కు జరిగిన సమావేశం ఫలితంగా జరిగిందని ట్రంప్ తెలిపారు. సరిహద్దు రక్షణ గురించి చాలా అంశాలు చర్చించినట్లు చెప్పారు. స్టీలు కంచె విషయంపై కూడా చాలా మంది అభిప్రాయాలు తీసుకున్నామన్నారు. కాంక్రీటు గోడ నిర్మాణాన్ని డెమోక్రాట్లు ఇష్టపడడం లేదని, అందుకే స్టీలు కంచె నిర్మించనున్నట్లు తెలిపారు. వాస్తవంగా కాంక్రీటు గోడ కంటే స్టీలు కంచెకే ఎక్కువ ఖర్చవుతుంది. కానీ దృఢం గా చాలా బాగుంటుందని ట్రంప్ అభిప్రాయపడ్డారు.

తిరువారూర్ ఉప ఎన్నిక వాయిదా!

తిరువారూర్, జనవరి 7: తమిళనాడులోని తిరువారూర్ ఉపఎన్నికలు రద్దు చేస్తున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఎన్నికల నిర్వాహణ పనులు నిలిపివేయాలంటూ ఈసీ సోమవారం ఆదేశాలు జారీ చేసింది. జనవరి 28న తిరువారూర్ ఉప ఎన్నికలు జరగాల్సి ఉంది. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత కరుణానిధి మృతితో తిరువారూర్ ఉప ఎన్నికలు అనివార్యమైన విషయం తెలిసిందే. అయితే, తమిళనాడు వ్యాప్తంగా ఇటీవల సంభవించిన గజ తుఫాను బాధితులకు అందాల్సిన పరిహారం ఇంకా అందలేదని, పూర్తి అయ్యే వరకు ఉప ఎన్నికలు వాయిదా వెయ్యాలని పలు పార్టీలు ఈసీకి ఫిర్యాదు చేశాయి. బాధితులకు అందాల్సిన నష్టపరిహారం పంపిణీ పూర్తి అయ్యేంతవరకు ఉప ఎన్నికలు వాయిదా వేయాలన్న అఖిలపక్షం డిమాండ్ మేరకు ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకుంది. డీఎంకేతో సహా పలు పార్టీలు ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించాయి. తిరువారూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిథ్యం వహించిన కరుణానిధి ఆగస్టు 7న కన్ను మూసిన విషయం తెలిసిందే.







Career
విద్య-ఉపాధి-వికాసం

దంత వైద్యులకు దశ తిరగడం ఖాయం!



నేటి సమాజంలో మార్పులకు అనుగుణంగానే అన్ని రంగాల్లో మార్పులుంటున్నాయనే చెప్పాలి. ఎందుకంటే రోజురోజుకు మారుతున్న జీవనవిధానాల్లో మార్పుల వల్ల ఆరోగ్యాలలో కూడా మార్పువచ్చింది. వయసుతో సంబంధం లేకుండా రకరకాల రుగ్మతలు పెరుగుతున్నాయి. వాటికి తగ్గట్టుగానే హాస్పిటళ్లు వాటికి సంబంధించిన కోర్సులకు డిమాండ్ పెరుగుతుంది. అందులో భాగంగానే డెంటల్ హాస్పిటళ్లు, డెంటిస్ట్‌ల అవసరం పెరుగుతుందనే చెప్పాలి. అందుకే జనరల్ సర్జన్‌లతో సమానంగా డెంటిస్టుల కెరీర్ ఉంటుందనే చెప్పాలి. దీంతో బ్యాచిలర్ ఆఫ్ డెంటల్ సర్జన్ కోర్సులో చేరాలకునే విద్యార్థుల సంఖ్య పెరుగుతోంది. దంత సమస్యలు పెరగడం, డిమాండ్‌కు సరిపడా డెంటిస్టులు అందుబాటులో లేకపోవడంతో బిడిఎస్‌కు డిమాండ్ పెరిగింది. ఈ నేపథ్యంలో డెంటిస్ట్‌గా మారేందుకు అందుబాటులో ఉన్న కోర్సులు ప్రవేశాలు ఉన్నత విద్య దంత వైద్య రంగంలో కెరీర్ ఎలా ఉంటుందో చూద్దాం.

బైపిసి విద్యార్థులు నీట్ ద్వారా బిడిఎస్ కోర్సులో చేరొచ్చు. బ్యాచిలర్ ఆఫ్ డెంటల్ సర్జన్(బిడిఎస్) కోర్సును పూర్తి చేసిన వారు దంత సంబంధిత వ్యాధులకు చికిత్సలకు అందిస్తారు. వీరిని డెంటిస్ట్‌లుగా వ్యవహారిస్తారు. డెంటిస్ట్‌లు దంతవ్యాధుల నుంచి సంరక్షణ, దంతక్షయం, పళ్లమధ్య ఖాళీలు, చిగుళ్ల సమస్యలు, దంతాల సర్దుబాటు, కృత్రిమ దంతాలు అమర్చడం వంటి సేవలు అందిస్తారు.

బిడిఎస్:

కోర్సు కాలపరిమితి ఐదు సంవత్సరాలు. ఇందులో ఒక సంవత్సరం ఇంటర్న్‌షిప్ ఉంటుంది. నాలుగేళ్ల కోర్సు తర్వాత ఇంటర్న్‌షిప్ ప్రారంభమవుతుంది. ఇంటర్న్‌షిప్‌లో విద్యార్థులు హౌస్ సర్జన్‌గా పనిచేయాల్సి ఉంటుంది. ఈ దశలో కాలేజీకి అనుబంధంగా ఉన్న లేదా నిర్దేశించిన హాస్పిటల్‌లో సీనియర్ డాక్టర్ పర్యవేక్షణలో వాద్యార్థులు ప్రాక్టికల నాలెడ్జ్ పెంచుకుంటారు. హౌస్ సర్జన్సీలో మూడు నెలలపాటు గ్రామీణ ప్రాంతాల్లోని శాటిలైట్ క్లినిక్స్‌లో పనిచేయాల్సి ఉంటుంది.

బోధనాంశాలు:

అనాటమీ, హ్యూమన్ ఫిజియాలజీ, బయోకెమిస్ట్రీ అండ్ న్యూట్రిషన్, డెంటల్ అనాటమీ, ఎంబ్రియాలజీ అండ్ ఓరల్ మెడిసిన్ అండ్ రేడియాలజీ తదితర సబ్జెకుటలను బోధిస్తారు.



ఇంటర్న్‌షిప్:

ఇంటర్న్‌షిప్‌లో భాగంగా విద్యార్థులు వివిధ రకాలవంటి సమస్యలతో బాధపడుతున్న పేషెంట్లను కలుస్తారు. తద్వారా ఒక వ్యాధికి సంబంధించి అకడమిక్‌గా నేర్చుకున్న విషయాలు, లక్షణాలను వాస్తవ పరిస్థితుల్లో గుర్తించడం, సదరు వ్యాధికి గురైన రోగులకు సీనియర్లు అందిస్తున్న చికిత్స తీరును పరిశీలించడం ద్వారా పూర్తిస్థాయి డెంటిస్ట్‌కు కావాల్సిన సామర్థ్యాలను అలవర్చుకుంటారు. బిడిఎస్ తర్వాత ఉన్నత విద్య పరంగా మాస్టర్ ఆఫ్ డెంటల్ సర్జన కోర్సు అందుబాటులో ఉంటుంది.

ఎండిఎస్:

బిడిఎస్ పూర్తి చేసినవారు మాస్టర్ ఆఫ్ డెంటల్ సర్జన్ కోర్సు చదివేందుకు అర్హులు. ఇందులో పలు స్పెషలైజేషన్స్ ఉంటాయి. అవి ఓరల్ పాథాలజీ అండ్ మైక్రో బయాలజీ, ఓరల్ మెడిసిన్ అండ్ రేడియాలజీ, పబ్లిక్ హెల్త్ డెంటిస్ట్ . కన్జర్వేటివ్ డెంటిస్ట్ అండ్ ఎండోడెంటిక్స్, పెన్డోడెంటిక్స అండ్ ప్రివెంటివ్ డెంటిస్ట్రీ, ఆర్థోడెంటిక్స్ అండ్ డెంటో ఫేషియల ఆర్థోపెడిక్స్, పరియోడెంటిక్స్, ఓరల్ అండ్ మ్యాక్స్‌లోఫేషియల్ సర్జరీ తదితరాలు, ఎండిఎస్ తర్వాత ఆసక్తి ఉంటే పిహెచ్‌డి కూడా చేయొచ్చు.

> నేడు డాక్టర్లకు ఉన్న డిమాండ్ తెలిసిందే. అదేవిధంగా అందులో భాగమైన డెంటల్ డాక్టర్లకు ఈ మధ్య కాలంలో డిమాండ్ బాగానే పెరిగిందనే చెప్పాలి. తదనుగుణంగా ఆకోర్సుకు కావల్సిన అర్హతలు తదితర అంశాలు మీకోసం..

అడ్మిషన్

దేశవ్యాప్తంగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించే నేషనల్ ఎలిజిబులిటీ కం ఎంట్రన్స్ టెస్ట్(నీట్) -యూజిలో సత్తా చటడంద్వారా బిడిఎస్ కోర్సులో ప్రవేశాలను సొంతం చేసుకోవచ్చు. అలాగే నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ నిర్వహించే నీట్ పిజిలో ప్రతిభ చాటి ఎండిఎస్ కోర్సులో ప్రవేశించవచ్చు.

అవకాశాలు:

బిడిఎస్ పూర్తి చేసిన వారికి ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో అవకాశాలు ఉంటాయి. ప్రైవేటు హాస్పిటల్‌లో జూనియర్ డాక్టర్ /హౌస్ స్టాఫ్‌గా కెరీర్ ప్రారంభిచొచ్చు. తర్వాత అర్హత అనుభవం ఆధారంగా సీనియర్ డాక్టర్, చీఫ్ మెడికల్ ఆఫీసర్ / రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ (ఆర్ఎంఒ) వంటి హోదాలు పొందవచ్చు. ప్రభుత్వ రంగానికి సంబంధించి పిహెచ్‌సి, జనరల హాస్పిటల్స్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, జిల్లా ఆసుపత్రుల్లో డెంటల్ సర్జన్‌గా కెరీర్ ప్రారంభమవుతుంది. అనుభవం పరితీరు ఆధారంగా పదోన్నతులుంటాయి. ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌ల్లోని మెడికల్ సర్వీసెస్‌లో కూడా డెంటిస్ట్‌లు అవకాశాలు ఫార్మాస్యూటికల్ పరిశ్రమలు, పరిశోధన సంస్థల్లో అవకాశాలుంటాయి. టీచింగ్‌పై ఆసక్తి ఉన్నవారు బోధనా రంగంలోఎ స్థిరపడొచ్చు. మెడికల్ కాలేజ్/ ఇన్‌స్టిట్యూట్‌లలో క్లినికల్ అసిస్టెంట్ / క్లినికల్ ట్యూటర్‌గాకెరీర్ ప్రారంభించవచ్చు.

ఉండాల్సిన నైపుణ్యాలు:

నైపుణ్యతపైనే దంత వైదుయలు కెరీర్ ఆధారపడి ఉంటుంది. కాబట్టి విద్యార్థులు కోర్సులో చేరిన రోజునుంచే థియరీతోపాటు క్లినికల్ నాలెడ్జ్‌పై ఎక్కువగా దృష్టిపెట్టాల్సి ఉంటుంది. సబ్జెక్టుపై పట్టు పెంచుకోవాలి. తద్వారా ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. నైపుణ్యతను పెంచుకోవడమే ధ్యేయంగా క్లినికల్ స్కిల్స్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. ఇంటర్న్‌షిప్‌లో నిరంతరం వార్డుల్లో పర్యటించి వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్న పేషెంట్లను పరిశీలించాలి. తద్వారా క్లినికల్ నాలెడ్జ్ పెరుగుతుంది. నైపుణ్యత అలవడుతుంది. వృత్తిలో భాగంగా రోగులతో మాట్లాడటం వారిలో నమ్మకం కలిగించడం ముఖ్యం. కాబట్టి విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ ను పెంపొందించుకోవాలి. డెంటిస్ట్‌గా రాణించాలంటే ఎండిఎస్ కోర్సు చేయడం తప్పనిసరి.

సేవచేసే గుణం, సహనం, ఆత్మవిశ్వాసం, ఏకాగ్రత ఉండాలి. దీనితో పాటు దృఢచిత్తంతో వ్యవహరిచగలగాలి. నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం, కమ్యూనికేషన్ స్కిల్స్ కష్టపడే మనస్తత్వం కొత్త విషయాలను నేర్చుకోవాలనే ఆసక్తి ఉంటే వారు ఈరంగంలో పైస్థాయికి తొందరగ ఎదగగలుగుతారు.

నేవీలో స్పోర్ట్స్ కోటా ఖాళీలు

భారత రక్షణశాఖ పరిధిలో ఇండియన్ నేవీ (ఐఎస్) సెయిలర్ పోస్టుల భర్తీకి స్పోర్ట్స్ కోటా ఎంట్రీ -ఈ ఏడాది బ్యాచ్‌లో చేరటానికి అవివాహిత పురుషుల నుంచి ఇండియన్ నేవల్ అకాడమీ దరఖాస్తులను ఆహ్వానిస్తుంది.



స్పోర్ట్స్ విభాగాలు: అథ్లెటిక్స్, ఆక్వాటిక్స్, బాస్కెట్‌బాల్, బాక్సింగ్, క్రికెట్, ఫుట్‌బాల్, జిమ్నాస్టిక్స్, హ్యాండ్‌బాల్, హాకి, కబడ్డి, వాలీబాల్, వెయిట్ లిఫ్టింగ్, రెజ్లింగ్, స్క్వాష్, బెస్ట్ ఫిజిక్యూ, కయాకింగ్ / కనోయింగ్, ఫెన్సింగ్, గోల్ఫ్, టెన్నిస్, రోయింగ్,షూటింగ్, సెయిలింగ్ అండ్ విండ్ సర్ఫింగ్, ఇక్వెస్ట్రెయిన్ పోస్టుల వారీగా **అర్హతలు:** డెరెక్ట్ ఎంట్రీ పెట్టి **ఆఫీసర్** : ఏదైనా గ్రూప్‌లో ఇంటర్ లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణత. **సీనియర్ సెకండరీరిక్రూట్‌మెంట్** : ఏదైనా గ్రూప్‌లో ఇంటర్ లేదా తత్సమాన కోర్సు ఉత్తీర్ణత. **మెట్రిక్ రిక్రూట్స్**: పదోతరగతి లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణత. **గమనిక:** సంబంధిత క్రీడల్లో అంతర్జాతీయ / జూనియర్ లేదా సీనియర్, నేషనల్ ఛాంపియన్‌షిప్, సీనియర్ స్టేట్ ఛాంపియన్‌షిప్, ఆలిండియా యూనివర్సిటీ ఛాంపియన్‌షిప్ స్థాయిలో పాల్గొన్న క్రీడాకారులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. **వయోపరిమితి:** డైరెక్ట్ ఎంట్రీ పెట్టీ ఆఫీసర్ కు 17-22 ఏండ్ల మధ్య ఉండాలి. మిగితా పోస్టులకు 17- 21 సంవత్సరాల మధ్య ఉండాలి. **శారీరక ప్రమాణాలు:** ఎత్తు -157 సెం.మీ. ఎత్తుకు తగ్గబరువు, ఛాతీ ఉండాలి. గాలి పీల్చినప్పుడు కనీసం 5 సెం.మీ వ్యాకోచించాలి. **జీతభత్యాలు:** ట్రెనింగ్‌లో నెలకు రూ.14,600/- స్టైఫండ్ ఇస్తారు. శిక్షణ తర్వాత రూ.21,700-43,100+రూ. 5,200/- ఎంఎస్‌పి+ డిఎ చెల్లిస్తారు. **పదోన్నతులు:** సెయిలర్ నుంచి మాస్టర్ చీఫ్ పెట్టీ ఆఫీసర్ వరకు ఉంటుంది. **ఎంపికవిధానం:** రాతపరీక్ష, ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్, స్పోర్ట్స్ ట్రయల్స్‌ద్వారా. అర్హత కలిగిన అభ్యర్థులను ప్రత్యేకమైన నేవల్ కేంద్రాలలో ట్రయల్స్ కోసం పిలుస్తారు. ట్రయల్స్‌లో క్వాలిఫై అయిన అభ్యర్థులు, ఐఎన్ఎస్ హమ్లా, ముంబై వద్ద వైద్య పరీక్షలకు హాజరుకావాలి.బేసిక్ ట్రైనింగ్ ను ఐఎన్ఎస్ చిల్కాలో ఇస్తారు. **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్‌ద్వారా, **దరఖాస్తు ఆఖరుతేదీ:** జనవరి 26, **వెబ్‌సైట్:** www.joinindiannavy.gov.in

మెట్రోలో ఖాళీలు

కర్ణాటకలోని బెంగుళూరు మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్(బిఎమ్ఆర్‌సిఎల్) ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ విభాగాల్లో ఖాళీగా ఉన్న కింద పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. **ఖాళీలసంఖ్య:** 174, **విభాగాలవారీగా ఖాళీలు:** మెయింటెనర్-134, జూనియర్ ఇంజినీర్-21, సెక్షన్ ఇంజినీర్-19**అర్హత:** మెయింటేనర్ పోస్టులకు మెట్రిక్యులేషన్‌తోపాటు సంబంధిత ఇంజినీరింగ్ ట్రేడుల్లో ఐటిఐ, జూనియర్ ఇంజినీర్ పోస్టులకు సంబంధిత బ్రాంచీల్లో మూడేండ్ల ఇంజినీరింగ్ డిప్లొమా, సెక్షన్ ఇంజినీర్ పోస్టులకు సంబంధిత బ్రాంచీల్లో ఇంజినీరింగ్ బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణత. **పేస్కేల్** : మెయింటేనర్ పోస్టులకు రూ.10,170-18,500/-జూనియర్ ఇంజినీర్ పోస్టులకు రూ. 14000- 26950/ -సెక్షన్ ఇంజినీర్ పోస్టులకు రూ.16,000-30,770/- వయోపరిమితి: 35 సంవత్సరాలకు మించరాదు. ఫీజువివరాలు: రూ. 826/-, ఎస్సి,ఎస్టిలకు రూ.354/-



ఎంపికవిధానం: రాతపరీక్ష, మెడికల్ టెస్ట్‌ద్వారా, **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌ద్వారా, **దరఖాస్తు ఆఖరుతేదీ:** ఫిబ్రవరి2, **వెబ్‌సైట్:** www.bmrc.co.in

డిగ్రీతోపాటు ఉపకారవేతనం

సైన్స్ సబ్జెక్టుల్లో కెరియర్‌ను ప్లాన్ చేసుకోవాలనుకునే వారు ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సి చదవడం ఉపయోగకరంగా ఉంటుంది. ఈ కోర్సుల్లో ప్రవేశానికిగాను నిర్వహించే ప్రవేశపరీక్ష 'నెస్ట్'. ఈ నేషనల్ ఎంట్రన్స్ స్క్రీనింగ్ టెస్ట్ ప్రకటన ఈమధ్యే విడుదలైంది. దీనిలో అర్హతసాధిస్తే ప్రముఖ యూనివర్సిటీల్లో గల కోర్సుల్లో చదివే అవకాశం మీసొంతం అవుతుంది. వీటిల్లో చదువుతో పాటు స్టైఫండ్ కూడా ఉంటుంది. ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సి పూర్తిచేసిన వారికి మంచి భవిష్యత్తు ఉంటుంది. మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేసిన తరువాత పిహెచ్‌డి చేసి జాతీయ, అంతర్జాతీయ సంస్థల్లో శాస్త్రవేత్తలుగా స్థిరపడవచ్చు. విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్‌లుగా అర్హత సాధించవచ్చు. బేసిక్ సైన్స్‌లో మాస్టర్స్ చేస్తే అధ్యాపకులుగా స్థిరపడ వచ్చు. భువనేశ్వర్‌లోని నేషనల ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రిసర్చ్ లోనూ, ముంబయి యూనివర్సిటీ అటామిక్ ఎనర్జీ డిపార్ట్‌మెంట్ సెంటర్‌ఫర్ ఎక్స్‌లెన్స్ ఇన్ బేసిక్ సైన్స్‌లోనూ అత్యాధునిక పరిశోధక ప్రయోగ శాలలు, కంప్యుటేషనల్ సౌకర్యాలున్నాయి. ప్రముఖ శాస్త్రవేత్తలతో విద్యా బోధన నిర్వహిస్తారు. ఈ సంస్థలు బయాలజీ, కెమిస్ట్రీ, మాథమెటిక్స్, ఫిజిక్స్ వంటి సబ్జెక్టుల్లో అయిదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎంఎస్‌సి కోర్సులను అందిస్తున్నాయి. ఈ కోర్సుల్లో అర్హతసాధించినవారు భారత ప్రభుత్వం నెలకురూ.5000/-, చొప్పున అందించే ఇన్‌స్పైర్ స్కాలర్‌షిప్, సమ్మర్ ప్రాజెక్టు కోసం ఏడాదికి అందించే రూ.20,000/- పొందటానికి అర్హులు. నెస్ట్ ప్రవేశ పరీక్షకు మన తెలుగు రాష్ట్రాల్లో ఇంటర్మీడియట్ లేదా తత్సమాన పరీక్షను 2017లేదా 2018లో పూర్తి చేసిన ఎంపిసి, బైపిసి, ఎంబైపిసి విద్యార్థులు, అదేవిధంగా 2019లో పరీక్షలు రాస్తున్న వారు కూడా అర్హులు. జనరల్ కేటగిరీ ఒబిసి విద్యార్థులకు ఇంటర్‌లో 60% మార్కులుండాలి. ఎస్సి, ఎస్టి, పిడి విద్యార్థులు 55%మార్కులు సాధించాలి.

సన్నద్ధమవ్వండిలా:

బయాలజీ: జనరల్ బయాలజీ, సెల్ బయాలజీ, జెనటిక్స్, ఎకాలజీ అండ్ ఇవల్యూషన్, బయోటెక్నాలజీ, ఎనిమల్ ఫిజియాలజీ, ప్లాంట్ ఫిజియాలజీ, డిఎన్ఎ థరామ్ల ఆర్‌డిఎన్ఎ టెక్నాలజీ, ట్రాన్స్‌లేషన్, ట్రాన్‌స్క్రిప్షన్ మొదలైనవి. కెమిస్ట్రీ: ఆరాగానిక్ కెమిస్ట్రీలో జనరల్ ఆర్గానిక్ కెమి స్ట్రీ, రియాక్షన్ మెకానిజం, స్టీరియో కెమిస్ట్రీ, నేమ్‌డ్ రియాక్షన్స్, ఏరోమాటిసిటి, కార్బోహైడ్రేట్స్, అమైనో యాసిడ్స్, పాలిమర్స్, ఫిజికల్ కెమిస్ట్రీలో మోల్ కానె ప్ట్, సొల్యూషన్స్, సాలిడ్ స్టేట్,ఎలక్ట్రోకెమిస్ట్రీ,కెమికల్ కెనటిక్స్, థర్మోడైమిక్స్ సంబంధిత అంశాలు ఇనార్గానిక్ కెమిస్ట్రీలో సంశ్లిష్ట సమ్మేళనాలు, ఎస్,పి బ్లాక్ మూలకాలు డి, ఎఫ్ బ్లాక్ మూలకాలు మెటలర్జీ మొదలైనవి.

ఫిజిక్స్ :జనరల్‌ఫిజిక్స్, ఆప్టిక్స్, మోడ రన్ ఫిజిక్స్, ఎలక్ట్రిసిటీ, మాగ్నటిజం, మెకానిక్స్.

మాథమెటిక్స్: కాలిక్యులస్, త్రికోణమితి, కోఆర్డినేట్ జామెట్రీ, ఆల్జీబ్రా, వెక్టర్స్. అభ్యర్థు లను బట్టి ధోరణిలో కాకుండా సబ్జెక్టు ను అవగాహన చేసుకొని విభిన్న అంశాలను అన్వయించ గలిగితే నెస్ట్‌లో మంచి స్కోరు సాధించవచ్చు. పాత ప్రశ్నా పత్రా లను నెట్‌లో చూడవచ్చు.



పరీక్షావిధానం: సెక్షన్-1 జనరల్ సెక్షన్,అన్ని గ్రూపులవారికి ఉంటుంది. ఇందులో మైనస్ మార్కులుండవు. మొత్తం 30 మార్కులుంటాయి. సెక్షన్ 2నుంచి సెక్షన్ -5: వీటిలో బయాలజీ, కెమిస్ట్రీ మాథమాటిక్స్, ఫిజిక్స్ విభాగాలకు సంబంధించిన ప్రశ్నలుంటాయి. అన్ని సెక్షన్లలోని ప్రశ్నలకు సమాధానం రాసే వీలు విద్యార్థులకు ఉంటుంది. ప్రతీ సెక్షన్‌కూ 50 మార్కులుంటాయి. దీనిలో ఎక్కువ మార్కులు సాధించాలంటే మూడింటిని మాత్రమే పరిగణనలోకి తీసుకుంటారు. వీటికి మైనస్ మార్కులుంటాయి. ఈ పరీక్ష నైసర్ స్థాయిలో విద్యార్థుల విశ్లేషణ, తార్కిక సామర్థ్యాలను పరీక్షించేలా ఉంటుంది. ప్రశ్నలు ఐఐటి, జెఇఇ అడ్వాన్స్‌డ్ స్థాయిలో ఉంటాయి. అందుకని మొదట సిలబస్. పరీఠ విధానలపై పూర్తి అవగాహన తెచ్చుకోవాలి. ప్రాథమిక అంశాలతో సన్నద్ధత ప్రారంభించాలి. అందుకు తెలుగు అకాడమీ, సిబిఎస్ఇ, ఎన్‌సిఆర్‌టి పుస్తకాలు చదవటం మంచిది. ఆ తరువాత రోజుకు ఐదు, ఆరు గంటలు కేటాయించి పరీక్షను ముందు నుంచే సన్నద్ధ మవ్వటం మంచిది. చదివిన దానిని పున ఃశ్చరణ చేసుకోవాలి. మాదిరి ప్రశ్నాపత్రాలను బాగా ప్రాక్టీస్ చేయాల్సి ఉంటుంది.

చిరునామా: ఎడిటర్, వార్త దినపత్రిక 396, లోయర్ ట్యాంక్‌బండ్ హైదరాబాద్-500080.

Email:
vaarthacareer@gmail.co

పిహెచ్‌డి ప్రోగ్రాం

యుజిసిచే గుర్తింపు పొందిన ప్రముఖ వరల్డ్ యూనివర్సిటీ ఆఫ్ డిజైన్ (జూగిదీ) డిజైనింగ్‌ను కెరియర్‌గా ఎంచుకునే విద్యార్థు ల కోసం పిహెచ్‌డి ప్రోగ్రాంను నిర్వహిస్తోంది. ఇప్పుడు ఈ కోర్సు దరఖాస్తులను ఆహ్వాని స్తోంది. పిహెచ్‌డి ప్రోగ్రాంలో డిజైన్ మేనేజి మెంట్, విజువలఆర్ట్స్, ఆర్కిటెక్చర్ మొదలైనవి యూనివర్సిటీతెలిపింది. 2019 అకడమిక్ ఇయర్‌లో అడ్మిషన్‌కు ఆహ్వానం పలుకుతూ ఈ కోర్సులో చేరినవారు జనవరి 11 లోగా తమ దరఖాస్తులను సమర్పించుకోవల్సిందిగా కోరింది.

శత్రుత్వాన్ని జయించండిలా..



నిజ జీవితంలో మనం ఎంత సమర్థవంతంగా పనిచేసినప్పటికీ, విమర్శల పాలుకాక తప్పదు. మన పోటీదారులు, కష్టమర్లు, ఇతరులు ఏ చిన్న పొరబాటు సంభవించినా మనలను ఎత్తిపోడవడానికి సంసిద్ధులవుతారు. వాటిని ఎలా జయించాలో చూద్దాం:-

శత్రుత్వాన్ని ఎప్పుడూ వ్యక్తిగతంగా తీసుకోవద్దు. దానిని వ్యాపార లేదా కార్యాలయ పరంగా స్వీకరించడం చేయాలి. అసలు ఆ శత్రుత్వానికి గల మూలకారణం ఏమిటో కనిపెట్టండి.

అంతేకానీ... అవతలవారు కోపంగా మీ మీదకు వస్తే మీరు అంతే స్థాయిలో రెచ్చిపోకండి.

- ఆ కారణాన్ని ఓపికగా వినండి.

సగం విని ఆవేశం తెచ్చుకోవద్దు. అందువల్ల మీరు అల్లరిపాలవుతారు.

- మృదువుగా మాట్లాడండి. మృదుత్వం వల్ల అవతలవారి కోపం మంచులా కరిగిపోతుంది. చిరునవ్వు, థాంక్స్ లాంటి బాడీ లాంగ్వేజితో వారి కోపాన్ని తరిమికొట్టండి.
- తప్పు మీదయితే మనస్ఫూర్తిగా 'సారీ' చెప్పండి. కాకపోతే అలా ఎందుకు జరిగిందో మూలకారణాలు వెతకండి.
- అనవసరంగా మిమ్మల్ని నిందలపాలు చేయడానికి పూనుకున్నట్లయితే మీరు ధైర్యంగా ఎదురు చెప్పండి. లేకపోతే మిమ్మల్ని అసమర్థులుగా పరిగణించే అవకాశం వుంది.

వార్త, ఖమ్మం, మంగళవారం 8 జనవరి 2019

సర్పంచ్ అభ్యర్థి ఖరారుపై ఇరు వర్గాల ఘర్షణ

రాయపర్తి, (రూరల్) జనవరి 7, ప్రభాతవార్త: మండలంలోని పోతురెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి సర్పంచ్ అభ్యర్థి ఖరారుపై ఇరువర్గాల ఘర్షణ చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం రాయపర్తి మండలం పోతురెడ్డిపల్లి ,చుట్టు పక్కల తండాలను కలిపి ప్రభుత్వ ఇటీవల నూతన గ్రామపంచాయితీగా ఏర్పాటు చేసింది,స్థానిక సర్పంచ్ పదవిని ఎస్టీకి మహిళకు రిజర్వాడు చేసింది, అందుకు నూతన గ్రామపంచాయితికి చెందిన గ్రామస్థులు గ్రామపంచాయితీ సర్పంచ్‌ను ఏకగ్రీవం చేయడానికి నిర్ణయించుకున్నారు. గతంలో కిష్టాపురం గ్రామపంచాయితీలో పోతురెడ్డిపల్లి తదితర తండాలు వున్న సమయంలో సర్పంచ్‌గా పనిచేసిన వ్యక్తి తమకు తెలియకుండ గ్రామాన్ని ఏకగ్రీవం చేయడం ఏమిటని ఆయన గ్రామంలో ఘర్ణకు దిగారు, దింతో గ్రామస్థులకు మాజీ సర్పంచ్ వర్గానికి గొవడచోటుచేసుకుంది. ఇట్టి విషయంపై సోమవారం ఒకరిపై ఒకరు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేసుకున్నారు. పిర్యాదుపై ఎస్ఐని వివరణ కోరగా పిర్యాదు అందిన విషయం వాసస్తవమేనని గ్రామంలో విచారణ చేపట్టి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

ఎపికి అన్యాయం చేసిన బిజెపితో కటీఫ్

పార్టీ అధికార ప్రతినిధి పదవికి రాజీనామా

ప్రభాతవార్త, విశాఖపట్నం: ఆర్ఎస్ఎస్ భావజాలంతో 25 సంవత్సరాల పాటు పార్టీకి సేవలందించి, సంపూర్ణ ప్రజాదరణ చూరగొని కేంద్రంలో అధికారం చేపట్టాం. విభజన గాయంతో కూనారిల్లుతున్న ఏపీ రాష్ట్రానికి అన్ని విధాలా సాయం చేస్తామని హామీ ఇచ్చాం.. కాని రాజకీయ పరిస్థితుల కారణంగా ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో బీజేపీ పూర్తిగా విఫలమైంది. కన్నతల్లి వంటి రాష్ట్రానికి, పుట్టిన గడ్డ అయిన విశాఖనగరానికి తీరని అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకోలేక పోతున్నాను.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న రామకోటయ్య

జరిగిన అన్యాయాన్ని పార్టీ పెద్దలకు చెప్పుకోలేక రాష్ట్ర ప్రజలు, విశాఖ వాసుల ప్రశ్నలకు సమాధానం చెప్పలేక తీవ్ర మనస్థాపంతో సతమతమవుతున్నానని, అందుకే తాను బీజేపీ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, రాష్ట్ర అధికార ప్రతినిధి పదవికి రాజీనామా చేస్తున్నట్టు రామకోటయ్య స్పష్టం చేశారు. సోమవారం నగరంలోని ఓ హోటల్లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విభజన హామీల అమలులో బీజేపీ ఘోరంగా విఫలమైందన్నారు. దేశానికి మార్గదర్శకంగా ఉండాల్సిన వారు స్థాయి మరిచి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారన్నారు. ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు తనను పూర్తిగా కలిచి వేశాయన్నారు. పుట్టిన గడ్డ, తల్లి లాంటి రాష్ట్రానికి అన్యాయం జరుగుతోందని ఆయన ఆరోపించారు. అధికారంలో ఉండి, సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత ఉండి కూడా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ పెద్దలు రాజకీయ కక్షలు, కార్పణ్యాల కారణంగా రాష్ట్రానికి తీరని ద్రోహం చేస్తుంటే చూస్తూ ఊరుకోలేకపోతున్నానన్నారు. ప్రజలకు సమాధానం చెప్పలేని స్థితిలో బీజేపీ ఉందన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజల మనోభావాలను బీజేపీ ఘోరంగా దెబ్బ తీసిందన్నారు.

బ్రాహ్మణుల సమస్యల గుర్తింపునకు ప్రత్యేక కమిటీ

రాష్ట్రంలోని బ్రాహ్మణులు విధి నిర్వహణలో కొన్ని సమస్యలతో సతమతమవుతున్నారని వాటికి శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం చొరవ తీసుకోబోతుందని రామకోటయ్య స్పష్టం చేశారు. ఇటీవల తాను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమై ఈ విషయమై చర్చించానన్నారు.

బిజెపియేతర రాష్ట్రాలపై కేంద్రం కక్షసాధింపు

- వచ్చే ఎన్నికలలో బిజెపి అధికారంలోకి రాదు
- కోటిపల్లి బహిరంగసభలో ఆర్థికమంత్రి యనమల

కె.గంగవరం (ద్రాక్షారామ)జనవరి 7,ప్రభాతవార్త : వచ్చే ఎన్నికలలో బిజెపి పార్టీ అధికారంలోనికి రాదని, ఇక ప్రధనిమోడీ ఆటలు సాగవని రాష్ట్ర ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు వ్యాఖ్యానించారు. ఆయన తూర్పుగోదావరి జిల్లాలోని కె.గంగవరం మండలంలో గల కోటిపల్లి గ్రామంలో సోమవారం నిర్వహించిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో పాల్గొని ఇక్కడ ఏర్పాటు చేసిన బహిరంగసభలో ప్రసంగించారు. ఇప్పటికే బిజెపి ఏతర రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం కక్షసాదింపు దోరణి అవలంబిస్తూందని అది మంచి పద్దతి కాదన్నారు. సన్ రైజ్ రాష్ట్రమయిన ఆంధ్రప్రదేశ్ వేగంగా అభివృది చెందుతూ 4 స్థానం దక్కించుకోగా మనతో విడిపోయి లాభ పడిన తెలంగాణరాష్ట్రం ఆరవస్దానంలో నిలిచిందన్నారు. దేశం మాత్రం 57 స్దానంలో ఉందని ఆయన వివరించారు. అయితే కేంద్రం రాష్ట్రం అభివృద్ధి చెందడం ఇష్టంలేని విధంగా ప్రవర్తిస్తూ ప్రత్యేక హోదా ఇవ్వకుండా అడ్డుకుందని ఆయన విమర్శించారు. పేదవాడికి కూడా నష్టం జరిగే విధంగా ఉపాధికూలీ పనులకు రావాల్సిన నిధులు ఇవ్వకుండా అడ్డుకున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. కేంద్రంఇంకా ఎన్ఆర్ఇజిఎస్ నిధులు ఇంకా 1300 కోట్లు బకాయిఉందని దీనినికూడా ఇవ్వడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న కంద్ర ప్రభుత్వానికి వచ్చే ఎన్నికలలో ప్రజలు సరైన గుణపాఠం చెప్పాలని ఈ సందర్భంగా మంత్రి యనమల పిలుపునిచ్చారు. అదే విధంగా స్థానిక ఎంఎల్ఏ అభ్యర్దన మేరకు జొన్నాడ యానాం రోడ్డుకు పనులు ప్రారంబించేందుకు ఏర్పాట్లు చేస్తానన్నారు. దీనితో పాటు కోటిపల్లి నుండి ముక్తేశ్వరం బ్రిడ్జికి తనవంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అంతకు ముందు ఇక్కడ పర్యటకశాఖ రూ.2.50 కోట్లతో నిర్మించిన పర్యాటక భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంఎల్ఏ తోట త్రిమూర్తులు, తెలుగుదేశం పార్టీ నాయకులు రేవు శ్రీను, ఆత్మచైర్మన్ అల్లూరి దొరబాబు, ఎంపిపి పెట్టా శ్రీనివాసరావు, బిజెపి నాయకులు కర్రి చిట్టిబాబు, ఆర్డీఓ రాజశేఖర్, తహశీల్దార్ యార్ఖాన్, ఎంపిడిఓ డివిఎల్ఎన్ శాస్త్రి, మండల ప్రత్యేకాదికారి కిశోర్, పప్పుల సాయిబాబు, అయినవిల్లి సూరిబాబు, చిల్లే నాగేశ్వరరావు, పలువురు విఆర్ఓలు, గ్రామకార్యదర్శులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సమావేశంలో భాగంగా చంద్రన్న సంక్రాంతి కానుకలను మం త్రి చేతుల మీదుగా అందచేసారు.

దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేస్తాం

- నమ్మి ఓటు వేస్తే నట్టేట ముంచారు
- అధికారంలోకి రాగానే అనంతకు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ
- వైఎస్ఆర్సీకి ఒక్క అవకాశం ఇవ్వండి
- మాజీ ఎంపి, సమన్వయ కర్త అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం టౌన్, జనవరి 7 ప్రభాతవార్త : అధికార పార్టీ ప్రజాప్రతినిధుల అండతో సాగిస్తున్న దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేస్తామని మాజీ ఎంపి, వైఎస్ఆర్‌సీపీ అనంతపురం అర్బన సమన్వయకర్త అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. వైఎస్ జగన్ చేట్టిన ప్రజా సంకల్పయాత్ర ముగింపు దశకు వచ్చిన సందర్భంగా సోమవారం అనంతపురం రూరల్ మండలం రుద్రం పేట పంచాయితీలో వైఎస్ఆర్‌సీపీ నేతలు సంఘీభావ పాదయాత్ర చేపట్టారు. అజయ్‌ఘోష్ కాలనీ వికలాంగుల కాలనీ, విశ్వశాంతి నగర్, మదర్‌థెరిస్సా కాలనీల్లో పర్యటించి వైఎస్ఆర్‌సీపీ అధికారంలోకి వచ్చాక చేపట్టబోయే సంక్షేమపథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు నమ్మిఓటు వేస్తే నాయకులు నట్టేట ముంచారన్నారు. పదేళ్లుగా పింఛన్ తీసుకున్న వారివి తొలగించారన్నారు. పింఛన్ ఇవ్వండని అడిగితే ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. తెలుగుదేశం జన్మభూమికమిటీ మెంబర్లు చెప్పిన వారికే పింఛన్లు ఇస్తున్నారన్నారు. అనంతపురం నగరంలో అరాచక శక్తులు రాజ్యమేలుతున్నాయన్నారు. ప్రజాప్రతినిధుల అండతో స్థలాలు ఆక్రమిస్తున్నారన్నారు.

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ వైద్యశాలల్లో చికిత్సలు

- రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి
- స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి పరిటాల సునీత



అనంతపురం జిల్లా అత్మకూరు మండలం ముట్టాల గ్రామంలో సీసీ రోడ్ల శిలాఫలకాన్ని అవిష్కరిస్తున్న మంత్రి పరిటాల సునీత, తదితరులు

రాప్తాడు, జనవరి 7, ప్రభాతవార్త: కార్పొరేట్ తరహాలో ప్రభుత్వ అసుపత్రుల్లో వైద్య సేవలు, చికిత్సలు అమలు చేస్తున్నామని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి పరిటాల సునీత పేర్కొన్నారు. అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గంలోని ఉప్పరపల్లి, ముట్టాల గ్రామాల్లో 6వ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని 6వ రోజు అధునిక విద్య, వైద్య సదుపాయాలు, అత్యుతమ్మ ప్రమాణాలు అంశంపై నిర్వహించారు. ముందుగా సీసీ రోడ్లతోపాటు పూర్తయిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. మంత్రి పరిటాల సునీత ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఎన్‌టీఆర్ వైద్య సేవ రూ.5లక్షలకు పెంపు, ప్రయివేటు అసుపత్రుల్లో కాన్పులకు వర్తింపు, 455 అసుపత్రుల్లో 1044 వ్యాధుల చికిత్సకు, 12 లక్షల మందికిపైగా రూ.5330 కోటుల విలువైన వైద్యసేవలు అందజేశామన్నారు. రా ష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తూ అన్ని వర్గాలవారికి అందేలా చర్యలు చేపడుతోందన్నారు. ఏపీని ఎడ్యుకేషన్ నాలెడ్జ్ హబ్‌గా తయారు చేయడానికి సీఎం చంద్రబాబు అవిరళ కృషిచేస్తున్నారన్నారు. జిల్లా ప్రజలు అయనకు అండగా నిలవాలన్నారు. కడు నిరుపేదలకు లబ్ది చేకూరేలా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులకు రూ.4500 కోట్లు నిధులు వెచ్చించారన్నారు. బడికొస్తా పథకం కింద చదువుకునే విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రభుత్వ పథకాల లబ్దికి అర్హులుంటే వారి నుంచి అర్జీలు తీసుకొని ఈనెల 11వ తేదీలోగా పింఛన్లు, రేషన్‌కార్డులు, పకా 2 గృహాలు మంజూరు చేస్తామన్నారు. ప్రతి నెలా ఒకటోతేదీ ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు వస్తాయో.. రావో గానీ, లబ్దిదారులకు పింఛన్లు ఇళ్లకు వద్దకు వెళ్లి పారదర్శకంగా ఇస్తున్నామన్నారు. ఉచిత బియ్యాన్ని 5 కేజీలకు పెంచడంతోపాటు రంజాన్, క్రిస మ్రస్, సంక్రాంతి పండుగలను ప్రజలు సంతోషంగా జరుపుకునేందుకు కానుకల రూపంలో సరకులను ఉచితంగా ఇస్తున్నామన్నారు. వ్యవసాయినికి 7 గంటల ఉచిత విద్యుత్తు, ఎస్‌టీ, ఎస్సీ రైతులకు నూరుశాతం, బీసీలకు 90శాతం రాయితీతో డ్రిప్ పరికరాలు అందజేస్తున్నామన్నారు. జన్మభూమిలో ఏర్పాటు చేసిన వ్యవసాయ అనుబంధ రంగాల స్టాళ్లను పరిశీలించిన అనంతరం గర్భిణీలకు సీమంతాలు చేశారు. అనంతరం మంత్రి చేతులమీదుగా అర్హులైన వారికి రేషన్, పెన్షన్లు, ఎన్‌టీఆర్ గృహ నిర్మాణ ధృవపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ వెంకటేశ్వర్లు, ఐసీడీఎస్ పీడీ చిన్మయాదేవి, తహసీల్దార్ అందే హరికుమార్, ఎంపీడీఓ ఓబులమ్మ, జడ్పీటీసీ వేణుగోపాల్, ఎంపీపీలు కన్నెగంటి మాధవి, మారెక్క,

అర్హులైన అందరికి ప్రభుత్వ పథకాలు అందాలి

- సమస్యల పరిష్కారానికి అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలి: మన్మోహన్ సింగ్

శ్రీకాళహస్తి, జనవరి 7, ప్రభాతవార్త: సమాజంలో అర్హత కల్గిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని అందించుటకు అధికారులు అప్రమత్తంగా వ్యవహారించాలని రాష్ట్ర రెవెన్యూ మరియు ఎండోమెంట్స్ శాఖ ప్రత్యేక కార్యదర్శి, భూపరిపాలన కమిషనర్ డాక్టర్ మన్మోహన్ సింగ్ పిలుపు నిచ్చారు. సోమవారం ఆయన చిత్తూరుజిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని మాజీ మంత్రి, ప్రస్తుత శాసనసభ్యుడు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి స్వగ్రామమైన ఊరందూరులో ఏర్పాటు చేసిన 6వ విడత జన్మభూమి కార్యక్రమాలలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. శాసనసభ్యుడు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమాల్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. అయితే క్షేత్ర స్థాయిలో వాటిని చేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులు సిబ్బందిపై ఉందని అలాగే చట్టాల్ని చేసే ప్రజా ప్రతినిదులు కూడా అవి సక్రమంగా అందుతున్నాయా? లేదా? అని పరిశీలించుకుంటూ అందేలా చూడాలని సూచించారు. అలాగే ప్రభుత్వం రూపొందించి అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్గి ఉండాలని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న ఆహర్నిశ కృషి అభినందనీయం అన్నారు. నేడు జిడిపిలో 7.5శాతం దేశం అభివృద్ద సాధిస్తే అప్పులతో ప్రారంభమైన ఆంధ్రప్రదేశ్ పాలన 11.5శాతం సాధించటం గర్వకారణమన్నారు. అభివృద్ది చెందిన చైనా దేశం కూడా 6.2శాతంలో ఉండగా మనం దూసుకుపోతున్నామన్నారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాలు, అభివృద్దిలో భాగస్వామ్యం అయినపుడే ఏదైనా సాధ్యమౌతుందన్నారు. ప్రభుత్వం వేరు ప్రజలు వేరు అనే భావం విడనాడాలని ఆయన సూచించారు. చిత్తూరుజిల్లాలోని 66 మండలాల్లో 65 మండలాల్ని కరువు మండలాలుగా ప్రకటించామన్నారు. ఈ ప్రాంతం ప్రజలు స్వర్ణముఖి నదిపై చెక్‌డ్యాంలు, బోరు బావులు కావాలని కోరారని ఈ సమస్యల్ని సిఎం దృష్టికి తీసుకెళతానని రైతుల అభ్యర్థనల్ని తప్పక తీర్చుటకు ప్రయత్నిస్తామని డాక్టర్ మన్‌మన్మోహన్ సింగ్ వివరించారు.

ముఖ్యమంత్రి కృషి, పట్టుదల అభినందనీయం

స్థానిక శాసనసభ్యుడు మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమాల్లో గతం నుంచి ఈ నియోజకవర్గంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పందన అభినందనీయం అన్నారు. 1999లో జన్మభూమి కార్యక్రమాలకు ముఖ్యమంత్రియే హాజరయ్యారన్నారు. గతంలో జరిగిన పలు కార్యక్రమాల్లో ఆయన స్వయంగా పాల్గొనటం ఈ ప్రాంతాలపట్ల ఆయనకు గల గుర్తింపుకు నిదర్శనం అన్నారు. ఈ జన్మభూమికి ఉన్నతాధికారులు రావటం సంతోషమన్నారు. తమపై గల అభిమానానికి నిదర్శనం అన్నారు. సభ ప్రారంభంలో 6వ తరగతి విద్యార్థిని రాధ నమోనమో ఆంధ్ర ప్రదేశ్ పాటతో సాగింది. రెడ్డెప్ప, సాబోంల్ హరినాథ్ పాటలు, మిమిక్రి, జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు సంక్రాంతి నృత్యాలు, పాటలు, సభను ఆకట్టుకున్నాయి. సభలో ముఖ్యమంత్రి సందేశంను చదివి వినిపించారు. పంచాయతీలో 2014 సంవత్సరం నుంచి సాధించిన ప్రగతి, పెన్షన్లు, రేషన్‌కార్డులు, చంద్రన్న కానుకలు, ఎన్‌టిఆర్ విద్యావైద్యసేవలు, చంద్రన్నబీమా, విద్యుత్ భద్రత, మరుగుదొడ్లు, సిసి రోడ్లు, బిటి రోడ్లు మానవ వనరుల అభివృద్ధి, విద్యావికాసాన్ని వివరించారు.

ఎన్టీఆర్ వైద్యసేవ బకాయిలు 50 శాతం చెల్లిస్తాం

సీఎం చంద్రబాబుతో చర్చించా: మంత్రి ఫరూఖ్

అనంతపురం, జనవరి 7, ప్రభాతవార్త ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్టీఆర్ వైద్యసేవ కొనసాగించాలని, బంద్‌లు తక్షణమే వీడనాడాలని, ఎన్టీఆర్ వైద్యసేవ బకాయిలను వెంటనే 50శాతం చెల్లించేందుకు ప్రభుత్వం సిద్దంగా వుందని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి ఫరూఖ్ పేర్కొన్నారు. మంత్రి ఫరూఖ్ సోమవారం అనంతపురంకు వచ్చిన సందర్భంగా ఏపీ సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి అసోషియేషన్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.సోమయాజులు నేతృత్వంలో ఆ సంఘం బృంద నాయకులు డా.గుత్తా రవీంద్ర, మోహన్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, మనోరంజన్ తదితరులు మంత్రిని కలిసి తమ సమస్యలను విన్నవించారు. ఎన్టీఆర్ వైద్య సేవ పథకాన్ని పకడ్బందీగా నిర్వహించి రోగులకు సేవలందించే విషయంలో ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చేందుకు తాము సిద్దంగా వున్నామని అయితే ఎన్టీఆర్ వైద్య సేవ బకాయిలు పేరుకుపోవడం వల్ల తమకు ఇబ్బందిగా వుందని తప్పని పరిస్థితుల్లోనే ఎన్టీఆర్ వైద్య సేవ పథకానికి సంబంధించి రోగులను చేర్చుకోకుండా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని వారు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. బకాయిలు పూర్తిగా చెల్లిస్తే ఆందోళన విరమించడానికి సిద్దంగా వున్నామని సంఘ నాయకులు మంత్రి దృష్టికి తీసుకెళ్లగా ఈ విషయాన్ని ఇప్పటికే సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లానని, బకాయిలను 50శాతం వెంటనే చెల్లిస్తాం, సమ్మెను నిలుపుదల చేయాలని మంత్రి ఫరూక్ డాక్టర్లకు సూచించారు. మంగళవారం విజయవాడలో సంఘం ముఖ్యులతో చర్చించి తగిన నిర్ణయాన్ని తెలియజేస్తామని ఆ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.సోమయాజులు తెలియజేశారు. ఇదిలా వుండగా సంఘ ప్రతినిధులు సోమవారం రాత్రి విజయవాడకు బయల్దేరి వెళ్లారు. మంత్రితోపాటు స్థానిక శాసనసభ్యులు ప్రభాకర్ చౌదరి ఉన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా.వెంకటేశ్వరరావు, సర్వజన సూపరింటెండెంట్ డా.జగన్నాథం, ఐఎంఎ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.మనోరంజన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల మనుగడ సాగాలంటే బిజెపిని ఓడించాల్సిందే

- మైనార్టీల ఆత్మీయసభలో మంత్రి ఫరూక్, విప్ షరీఫ్
- పలువురు మైనార్టీ నాయకులు టిడిపిలో చేరిక

అనంతపురం, జనవరి 7 ప్రభాతవార్త : దేశంలో ముస్లిం మైనార్టీల మనుగడ సాగాలంటే రానున్న ఎన్నికల్లో బిజెపిని నామరూపాల్లేకుండా ఓడించాలని, అందుకు ముస్లింలంతా ఏకత్రాటిపైకి రావాలని రాష్ట్ర ఆరోగ్య శాఖామాత్యులు ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు. సోమవారం నగరంలోని లలిత కళా పరిషత్‌లో నిర్వహించిన మైనార్టీ ఆత్మీయసభను అర్బన్ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి అధ్యక్షతన నిర్వహించగా మంత్రితో పాటు మండలి విప్ షరీఫ్, ఉర్దూ అకాడమీ చైర్మన్ నౌమాన్, నగర మేయర్ స్వరూప, డిప్యూటీ మేయర్ గంపన్న, జామియా మసీదు ముతవల్లీ షకీల్‌షఫీ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గౌస్‌మోద్దీన్, టిడిపి మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సైఫుద్దీన్, మాజీ మున్సిపల్ చైర్మన్ నూర్‌మహ్మద్,, కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు ఆదెన్న, నగర టిడిపి అధ్యక్షుడు ఆదినారాయణ తదితరులతో పాటు పలువురు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ దేశంలో అన్నికులాలు, మతాలు సోదరభావంతో సాగుతూ సమానంగా అభివృద్ధిని సాధించాలన్నదే ముఖ్యమ ంత్రి నారా చంద్రబాబునాయుడు ధ్యేయమని వివరించారు. రాష్ట్రాన్ని సెక్యులర్ విధానాతో ప్రగతివైపుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు. నాడు గోద్రాలో జరిగిన అల్లర్లలో 300 మంది ముస్లింలు మృతి చెందారని, అప్పట్లో గుజరాత్ ముఖ్యమంత్రిగా వున్న నరేంద్రమోదీపై చర్యలు తీసుకోవాలని చంద్రబాబునాయుడు డిమాండ్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అంతేకాకుండా అప్పట్లో మోదీ రాష్ట్రానికి వస్తే అరెస్టు చేస్తామని నిరద్వందంగా ప్రకటించిన విషయాన్ని ఆయన మైనార్టీలకు వివరించారు. ఆవిషయాలను మనసులో పెట్టుకునే మోదీ ఇప్పుడు రాష్ట్రంపైనా, చంద్రబాబునాయుడుపైనా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం చంద్రబాబునాయుడు ఎంతగా కేంద్రానికి కోరుతున్నా బిజెపి నాయకులు, మోదీ కక్షపూరిత చర్యలను మాత్రం వీడటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం సహకరించినా, లేకపోయినా



మంత్రి ఫరూఖ్ సమక్షంలో పలువురు ముస్లిం మైనార్టీనాయకులు టీడీపీలో చేరిన దృశ్యం

రాష్ట్రాభివృద్ధి కోసం పాటుపడ్తున్న ఘనత చంద్రబాబునాయుడేదన్నారు. అటు మత సామరస్యాన్ని కాపాడుతూ.. ఇటు ముస్లిం మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ముఖ్యమంత్రి నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా విప్ షరీఫ్, ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరిలు మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల సంక్షేమానికి తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు, పథకాలను వివరించారు.

భారీగా మైనార్టీ నాయకులు తెదేపాలో చేరిక : ఈసందర్భంగా పలువురు మైనార్టీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. మంత్రి ఫరూక్, ఇతర ప్రజాప్రతినిధులు మైనార్టీ నాయకుల సమక్షంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రషీద్ అహ్మద్, సాలార్‌బాషా, ముర్షీదాబేగం, రామకృష్ణ తదితరులు తమ అనుచరులు, పార్టీ కార్యకర్తలతో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి మంత్రి, ఇతర ప్రజాప్రతినిధులు పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్పొరేటర్లు సరిపూటి రమణ, షరీనా, నసీమా, రాజారావు, లక్ష్మిరెడ్డి, నటేష్‌చౌదరి, టిడిపి నాయకులు లింగారెడ్డి, మారుతిగౌడ్, బోయ సత్యనారాయణ, పూలబాషా, కంతాదేవి, జెన్నె క్రిష్ణవేణి, వడ్డేవాణి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు నాయుడుపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి

- అబద్ధపు పునాదులపై దౌర్జన్యాల పాలన
- బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్ విష్ణువర్ధన్‌రెడ్డి

కదిరి,జనవరి 6,ప్రభాతవార్త : అపద్దపు పుణాదులపై దౌర్జన్యాల పాలనా? ముఖ్యమంత్రి స్థాయిలో బిజెపి మహిళను ఫినిష్ చేస్తాననడం ఎంత దుర్మార్గం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై హత్యాయత్నం కేసునమోదు చేయాలని, బిజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నెహ్రుయువ కేంద్ర జాతీయవైస్‌చైర్మెన్ ఎస్‌విష్ణువర్ధన్‌రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై ఘటుగావిమర్శలు చేశారు. సోమవారం కదిరిపట్టణం లోని ఆయన నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలుగు దేశం పార్టీనాయకులు అధికారులపైనా ప్రతిపక్షపార్టీ నాయకులపైనా దాడులకు దిగబడుతున్నారని, అంటే ప్రజలు ఏదో అనుకొంటారునొన్నారో ఏమో కాని చంద్రబాబు నాయుడు ఆ పార్టీ నాయకులకన్నా ముందే ప్రతిపక్ష పార్టీలనేతలను హతమార్చి జరగనున్న ఎన్నికల్లో తానే అధికారంలో అనుభవించాలన్న లక్ష్యంతో రాష్ట్ర పరిపాలన చేప్తున్నాడని, అందుకు నిదర్శనం మెన్న తిరుపతిలో అమిత్‌షాపై దాడి, విశాఖలో ప్రతిపక్షనాయకులు జగన్‌మోహన్‌రెడ్డిపై కత్తితో హత్యాయత్నం, నిన్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కన్నా లక్ష్మినారాయణపై హత్యాయత్నం చేయడం, బిజెపి మహిళాకార్పోరేటర్ పై స్వయాన ముఖ్యమంత్రే మహిళఅని చూడకుండా ఏమి తమాషా చేస్తారా? మిమ్మలను ఫినిష్‌చేస్తానంటు భయపెట్టడం వంటివి అందుకు అద్దం పడుతున్నా యన్నారు. రాష్ట్రాన్ని అవినీతి ఊబిలో కూరకపోయింది, అందుకు బిజెపిపార్టీ నాయకులు వాస్తవాలు ప్రజలకు వివరిసే ప్రతిపక్షపార్టీలను అంతం చేసి వాటి వాలపై రాజకీయం చేయాలని చూస్తున్నారు. ప్రదామంత్రి రాష్ట్రకు వస్తున్నారంటే తెలుగుదేశం పార్టీనాయకులక ఎందుకు వణుకు పడుతుంది. ఇక్కడరాకూడదన్న దురుద్దేశంతో పోలీసుల ద్వారా రక్షణకల్పించలేమని కుంటిసాకులు చెపుతారా పోలీసు లు.ప్రజలు ప్రభుత్వానికి చెల్లించే నిధులతో జీతాలు తీసుకొంటున్న పోలీస్‌లు ప్రజలకు బాధ్యతగా పనిచేయాలి. తెలుగు దేశంపార్టీ కార్యకర్తలుగా పనిచేయడం పోలీస్‌వ్యవస్థకే సిగ్గుచేటన్నారు. కన్నాలక్ష్మినారాయణపై దాడి. బిజెపి మహిళా కార్పోరేటర్‌పై దాడి, ఇలా దౌర్జన్యాలకు తెలుగుదేశంనాయకులు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న విష్ణువర్ధన్‌రెడ్డి

పాల్పడుతుంటే పోలీస్‌లకు పిర్యాదులు చేస్తే ఇంతవరకు కేసులు కట్టక పోవడం ఎంతవరకు సమంజసమన్నారు. ప్రతిపక్ష నాయకులు జగన్‌మోహన్‌రెడ్డిపై కత్తితో హత్యాయత్నాం జరిగితే అందుకు కేంద్ర ప్రభుత్వం ఎన్.ఐ.ఎకి కేసువిచారణ అప్పగించాలని అదేశాలు ఇస్తే, ఒప్పుకోరా? అక్కడ ఏమిజరిగింది వాస్తవాలు బయటకు వస్తే తెలుగుదేశం రౌడీఇజం బయటపడుతుందని ముఖ్యమంత్రికి భయంచుట్టుకొని అడుకొంటారా? అంటు ముఖ్యమంత్రి తీరుపై విష్ణువర్ధన్‌రెడ్డి మండిపడ్డాడు, ప్రధానమంత్రి పర్యటనకు పోలీస్‌లు రక్షణ కల్పించలేకపోతే బిజెపి పార్టీ కార్యకర్తల రక్షణకల్పించి రాష్ట్రాని రప్పిస్తామన్నారు. చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా అవినీతి రాష్ట్రంగా తీర్చిదిద్దు తున్నారన్నారు. సమావేశంలో బిజెపి నాయకులు రోద్దం ఉత్తంరెడ్డి, జిల్లాకార్యదర్శి డిఎల్అంజీ, ఉపాధ్యక్షులు కేశవరెడ్డి, దేరంగుల గంగరాజు, జెట్టి ఆంజనేయులు. లక్ష్మినారాయణ. మల్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి శంకర్ తదితరులు పాల్గోన్నారు.

దేశ రక్షణకు పునరంకితం కావాలి:

విపత్తు నిర్వహణ జాతీయ సదస్సులో అరుణాచల్ ప్రదేశ్ గవర్నర్ బి.డి. మిశ్రా

ప్రభాతవార్త, విశాఖపట్నం దేశ రక్షణ కోసం నిరంతరం సన్నద్ధంగా ఉండాల్సిన అవసరం ఉందని అరుణాచల్‌ప్రదేశ్ గవర్నర్ డాక్టర్ బి.డి.మిశ్రా అన్నారు. సోమవారం ఉదయం ఏయూ వైవిఎస్‌మూర్తి ఆడిటోరియంలో నిర్వహించిన విపత్తు నిర్వహణ జాతీయ సదస్సులో ఆయన పాల్గొని దేశ రక్షణ అంశంపై ప్రసంగించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీవ్యక్తి దేశ భక్తితో సాగాలని, దేశ రక్షణ వికాసానికి పునరంకితం కావాలన్నారు. ప్రపంచంలో అత ్యధికంగా యుద్ధాలను ఎదుర్కొన్నది భారతదేశమేనని ఉదాహారణలతో వివరించారు. నూతన సంవత్సరంలో అందరూ సానుకూలం దృక్పధం, ఆశావాదంతో సాగాలని సూచించారు సరిహద్దు వద్దనే కాకుండా అంతర్గంగా సైతం పలు విపత్తులు నిత్యం దర్శనమిస్తున్నాయన్నారు. వీటిని ఎదుర్కోవడానికి సమాయత్తం, సన్నద్ధత ఎంతో అవసరం అన్నారు. మనదేశంలో జాతీయగీతాన్ని ఆలపించడానికి న్యాయ స్థానాలను ఆశ్రయించాల్సిన అవసరం లేదన్నారు. ఎప్పుడైనా, ఎక్కడైనా జాతీయ గీతాన్ని ఆలపించాలన్నారు. నేడు యుద్ధ తంత్రంలో ఎంతో మార్పు వచ్చిందన్నారు. గత నాలుగు సంవత్సరాల కాలంలో రాజకీయ నాయకుల ఆలోచనల్లో సైతం ఎంతో మార్పు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆంధ్రాయూనివర్సిటీ వీసీ ఆచార్య జి.నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్రవిశ్వ విద్యాయం పూర్వ విద్యార్థులు దేశంలో అత్యున్నత హోదాల్లో పని చేస్తున్నారని అన్నారు. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థతో కలిసి వర్సిటీ పనిచేస్తోందన్నారు. పరిశోధన, శిక్షణ, సర్వే అంశాలలో పరస్పర సహకారంతో ముందుకు సాగుతామన్నారు.

భక్తులకు చేరువగా శ్రీవారి ఆలయాలు

● దేశవ్యాప్తంగా టిటిడి నిర్మాణాలు

● ఫిబ్రవరిలో అమరావతిలో భూమిపూజ



దేశవ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న టిటిడి శ్రీవారి ఆలయాలు(నమూనా)

తిరుమల, జనవరి7 ప్రభాతవార్త ప్రతినిధి: కోట్లాదిమంది హిందువుల ఆరాధ్య దైవంగా కొనియాడబడుతున్న కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి వారి నమూనా ఆలయాలను దేశవ్యాప్తంగా టిటిడి నిర్మిస్తోంది. ఈ ఆలయాలకు ఆయా ప్రాంతాల్లోని దాతలు స్థలాన్ని కేటాయిస్తే టిటిడి అక్కడ శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయ నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించి కసరత్తుచేస్తుంది. అఖిలాండ బ్రహ్మాండకోటి నాయకుడు, కోట్లాదిమంది భక్తుల ఆరాధ్యదైవంగా కొనియాడబడుతున్న తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామికి ప్రపంచవ్యాప్తంగా భక్తులు వున్నారు. అక్కడి భక్తుల, ప్రజల కోరికమేరకు ఆయా ప్రాంతాల్లో శ్రీవారి ఆలయాల నిర్మాణం జరుగుతోంది. ఇప్పటికే దేశంలో దేశరాజధాని ఢిల్లీలో, కురుక్షేత్రలో, రుషికేశ్‌లో, వాణిజ్య రాజధాని ముంబైలో, చెన్నైలో, బెంగుళూరులో ఇలా ప్రధాన నగరాల్లో టిటిడి శ్రీనివాసుని ఆలయాలు నిర్మించి అక్కడి భక్తులకు హిందూధర్మాన్ని తెలియజేసేలా స్వామివారి ప్రాభవాన్ని దశదిశలా వ్యాప్తింపజేసే ప్రణాళికలు రూపొందించింది. ఆయా ప్రాంతాల్లోని శ్రీవారి ఆలయాలను ప్రతిరోజూ రెండువేల మంది వరకు దర్శించుకుంటుంటే శని, ఆదివారాల్లో ఐదువేల మందివరకు దర్శించుకుని స్వామివారి ఆశీస్సులందుకుంటున్నారు. అక్కడ అర్చకులు, ఉద్యోగులు ఆలయాలకు విచ్చేసే భక్తులకు అవసరమైన దర్శనం, సౌకర్యాలు కల్పిస్తున్న విషయం విదితమే. ప్రస్తుతం తమిళనాడు రాష్ట్రంలోని కన్యాకుమారిలో అక్కడి భక్తుల కోరిక మేరకు టిటిడి రెండేళ్ల క్రిందట శ్రీవారి ఆలయాన్ని నిర్మించేందుకు సుముఖత చూపింది. దాదాపు 22.50 కోట్ల రూపాయల అంచనాలతో నూతనంగా శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయాన్ని నిర్మించారు. ఈనెల 27వతేదీ విగ్రహప్రతిష్ట, మహాకుంభాభిషేక మహోత్సవం నిర్వహించనుంది. భక్తులకు ఆలయంలో సౌకర్యాలు కల్పించింది. ఇక్కడ తిరుమలలో జరిగే తరహాలోనే స్వామివారికి అన్ని నిత్యకైంకర్యాలు, ప్రసాదాల నివేదన, లడ్డూ ప్రసాదం విక్రయం జరుగుతుంది. ఇదే తరహాలోనే తెలంగాణారాష్ట్రం హైదరాబాద్ మహానగరంలోని జూబ్లీహిల్స్‌లో 12కోట్ల రూపాయలతో టిటిడి నూతనంగా నిర్మించిన శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో విగ్రహప్రతిష్ట చేయనుంది. ఈ శుభ కార్యక్రమాన్ని మార్చి 13వ తేదీన నిర్వహించనుంది. హైదరాబాద్‌కు చెందిన భక్తులు ఆయా రోజుల్లో ఈ ఆలయాని్న సందర్శించేలా ఏర్పాట్లుకూడా చేపట్టింది.

అలాగే నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని పోలినట్లే ధీటుగా శ్రీవారి ఆలయాన్ని 150కోట్ల రూపాయల అంచనాలతో నిర్మించాలని ఇప్పటికే రాష్ట్రప్రభుత్వం యోచించింది. ఇందుకు అవసరమైన స్థలాన్ని కూడా సిఆర్‌డిఎ కేటాయించిన విషయం విదితమే. ఇక్కడ ఆలయ నిర్మాణానికి రానున్న ఫిబ్రవరిలో భూమిపూజ వైభవంగా చేపట్టనుంది. దేశవ్యాప్తంగా వున్న శ్రీవారి ఆలయాలకంటే ధీటుగా అమరావతిలోని శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయాన్ని ఆధ్యాత్మికభావం ఉట్టిపడేలా నిర్మితం చేయాలని నిర్ణయించారు. మొత్తంమీద టిటిడి శ్రీవారి ఆలయాల నిర్మాణం చేపట్టి భక్తుల్లో భక్తిభావాన్ని పెంపొందించేలా చూడటంమాత్రం అభినందనీయంగా మారింది.

విద్యుత్ బిల్లులు పెంచేందుకు రంగం సిద్ధం

● ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తున్న విద్యుత్ నియంత్రణ మండలి

● రాష్ట్రంలో మొదటిసారి విశాఖలో ఎపిఇఆర్‌సి సమావేశం

● నేడు విజయవాడలో, రేపు తిరుపతిలో సదస్సులు

● ఎపి ఇఆర్‌సి ఛైర్మన్ జస్టిస్ భవానీ ప్రసాద్

ప్రభాతవార్త, విశాఖపట్నం : రాష్ట్రంలో విద్యుత్ బిల్లులు పెంచేందుకు రంగం సిద్ధమైంది. 2019-20 నుంచి 2023-24 సంవత్సరానికి గానూ విద్యుత్ బిల్లు ఛార్జీలు పెంచేందుకు రాష్ట్రంలోని రెండు డిస్కంలు సిద్ధమయ్యాయి. ఈ నేపథ్యంలో విద్యుత్ సమగ్ర ఆదాయ ఆవశ్యకత-ఛార్జీల ప్రతిపాదనలపై ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ కమిషన్ (ఏపీఈఆర్‌సీ) ప్రజాభిప్రాయాన్ని సేకరించేందుకు సోమవారం నుంచి నడుం బిగించింది. మంగళవారం విజయవాడ కేంద్రంగానూ, బుధవారం తిరుపతి కేంద్రంగానూ అభిప్రాయ సేకరణ చేయనున్నట్టు కమిషన్ విశాఖలో ప్రకటించింది. అనంతరం హైదరాబాద్‌లోనూ ప్రజాభిప్రాయ సేకరణ చేస్తామని అనంతరం కమిషన్ తన విధానాన్ని ప్రకటిస్తుంది. ఏపీఈఆర్‌సి ఇచ్చే ఆదేశాలకనుగుణంగా విద్యుత్ ఛార్జీల ధరలు పెరిగే అవకాశాలున్నాయి. తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(ఈపీడీసీఎల్) పరిధిలోని అయిదు జిల్లాలైన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలకు చెందిన వినియోగదారుల నుంచి విశాఖలోని ఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ప్రజాభిప్రాయం సేకరించింది. ఏపీఈఆర్‌సీ ఛైర్మన్ జస్టిస్ భవానీ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన పలువురు పారిశ్రామికవేత్తలు, రైతులు, విద్యుత్ వినియోగదారులు పెద్దఎత్తున హాజరై తమ తమ సమస్యలను విన్నవించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ నిర్వహించిన సమావేశంలో బెల్లం రైతులకు విద్యుత్ సబ్సిడీ ఇవ్వాలనే డిమాండ్ ఎక్కువగా వచ్చింది.



సమావేశంలో మాట్లాడుతున్న ఎపిఇఆర్‌సి ఛైర్మన్ జస్టిస్ భవానీ ప్రసాద్

ఉత్తరాంధ్రలో ఎక్కువ మంది చెరుకు పంటపై ఆధారపడుతున్నారని, ఈ ప్రాంతం ఎక్కువగా తుఫాన్ బారిన నిరంతరం పడి అతి వృష్టి, అనావృష్టికి గురి కావడం వల్ల వరి కన్నా చెరుకు పంటపైనే ఎక్కువ మంది రైతులు ఆధారపడుతున్నారని సమావేశంలో వివరించారు. కడియం నర్సరీలకు విద్యుత్ రాయితీ ఇవ్వడం, బెల్లం తయారీ చేసే రైతులకు ఆ అవకాశాన్ని కల్పించకపోవడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వాణిజ్యం చేస్తున్న నర్సరీ రైతులకు ఉచితంగా కరెంట్ ఇస్తూ బెల్లం తయారీ రైతులకు ఇవ్వకపోవడాన్ని తీవ్రంగా నిరసించారు. సింగిల్ బల్బుతో ఉండే ఇళ్లు ఈ రోజుల్లో అతి తక్కువని శ్లాబ్‌ల యూనిట్‌లను పెంచాలని పలువురు సూచించారు. 0-నుంచి 50 యూనిట్లకు ఉన్న శ్లాబ్‌ను 100 వరకూ పెంచాలని కోరారు. దీనిపై కమిషన్ సానుకూలంగా స్పందించింది. ఈ సందర్భంగా కమిషన్ ఛైర్మన్ భవానీ ప్రసాద్ మాట్లాడుతూ మరో ఏడెనిమిది మాసాల్లో తన పదవీ కాలం ముగియనుందన్నారు. గత నాలుగేళ్లుగా ఈ పదవిలో ఉన్నానని, ఎందరో విద్యుత్ అధికారులు, విద్యుత్ వినయోగదారుల సమస్యలు తెలుసుకుని పరిష్కరించే అవకాశం దక్కిందన్నారు. తనకు ఇదే ఆఖరి సమావేశం కావొచ్చని అభిప్రాయ పడ్డారు. మళ్లీ ఇలాంటి పదవి చేపడతానో లేదో కానీ ఇప్పుడు చేస్తున్న పదవి మాత్రం తనకు ఎంతగానో సంతృప్తినిచ్చిందని వివరించారు. కమిషన్‌కు చెందిన సోదర సభ్యులు పి.రామ్మోహన్‌రావు, రఘు తనకు ఎంతగానో నాలుగున్నరేళ్లుగా సహకరిస్తున్నారని గుర్తు చేశారు. ఈ సమావేశంలో ఏపీఈఆర్‌సీ సభ్యులు పి. రామ్మోహన్‌రావు, రఘు, ఈపీడీసీఎల్ సీఎండీ హెచ్‌వై దొర, డైరెక్టర్లు బొడ్డు శేషుకుమార్, చంద్రశేఖర్ రావు, శోభా హైమావతి పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

నేడు ఓర్వకల్లు విమానాశ్రయం ప్రారంభం

● ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు పూర్తి : కలెక్టర్

కర్నూలు టౌన్, జనవరి 7, ప్రభాతవార్త : ఓర్వకల్ విమానాశ్రయం మంగళవారం ప్రారంభించడానికి వస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ సత్యనారాయణ అన్నారు. సోమవారం కర్నూలు కలెక్టరేట్‌లో జరిగిన విలేకరు సమావేశంలో ఆయన మాట్లాడుతు ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమానికి లైజర్ అధికారిగా కర్నూలు ఆర్‌డిఓ బికె వెంకటేశ్వర్లు, కర్నూలు, ఓర్వకల్ తహశీల్దార్లను నియమించామన్నారు. సోలార్‌పార్క్ కార్యక్రమానికి ఆర్‌డిఓ నంద్యాల, గడివేముల తహశీల్దారును ఇంచార్జీలుగా నియమించామన్నారు. కాన్సర్ ఆసుపత్రి శంఖుస్థాపన కార్యక్రమా నికి సంబంధిత అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. ముఖ్యమంత్రి సభ జరుగే ప్రదేశాల్లో కరెంటు తీగలు లేకుండా, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని ట్రాన్స్‌కో అధికారులను ఆదేశించారు. పులికనుమలో జరిగే జలహారతి కార్యక్రమానికి ఏర్పాట్లు చేయాలని జలవనరుల శాఖాధికారులను కలెక్టరు ఆదేశించారు. కబడ్డీ, వాలిబాల్ తదితర గ్రామీణ ఆటలను ఏర్పాటు చేయాలని సెట్కూర్ సిఇఓ సుధాకర్‌రెడ్డిని ఆదేశించారు. ముగ్గల పోటీలను ఎద్దులబండి, హరిదాసులను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారుల ఆదేశాలు జారీ చేశారు. వివిధ శాఖలకు సంబంధించిన ఫోటో ఎగ్జిబిషన్లను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామ పంచాయతీ, వార్డులకు సంబంధించిన అభివృద్ధిపై వాల్ పెయింట్స్‌ను సంబందిత ఎంపిడిఓలు, ఇఓఆర్‌డిలు రాయించాలన్నారు. ప్రతిరోజు జన్మభూమి గ్రామసభలకు సంబందించిన నివేదికలను నమూనాలో సూచించిన విధంగా సంబందిత అధికారులు అప్‌లోడ్ చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పి ఫక్కీరప్ప, ఇరిగేషన్ సిఇ నారాయణ రెడ్డి, డిఆర్‌ఓ వెంకటేశం, సిపిఓ ఆనంద్‌నాయక్, తదితర అధికారులు పాల్గొన్నారు.



ప్రారంభానికి సిద్ధమైన రన్‌వే

పోలీస్ పహారాలో ఓర్వకల్లు : ముఖ్యమంత్రి జిల్లా పర్యటన సందర్భంగా ఓర్వకల్లు జిల్లాలో పోలీసుల పహారాలోకి వెళ్లింది. ఓర్వకల్లు సమీపంలో కర్నూలు విమానాశ్రయ ప్రాంతంలో పెద్ద ఎత్తున్న పోలీసులు గస్తీ నిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రాంతాల్లో పోలీసులు అప్రమత్తంగా ఉంటు, తనిఖీలు పూర్తి చేశారు. ఈ మేరకు బందోబస్తు పర్యవేక్షణ బాధ్యతలను ఆడిషనల్ ఎస్‌పిలకు అప్పగించారు. బందోబస్తు విధుల్లో ఇద్దరు అడిషనల్ ఎస్‌పిలు, 16 మంది డిఎస్‌పిలు, 56 మంది సిఐలు, 98 మంది ఎస్‌ఐలు, 302 మంది ఏఎస్‌ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, 829 మంది కానిస్టేబుళ్లు, 48 మంది మహిళా పోలీసులు, 489 మంది హోంగార్డులు, 16 స్పెషల్ పార్టీ బృందాలు, 12 ప్లటూన్ల ఏఆర్ సిబ్బందిని కేటాయించారు. సిఎం పర్యటన ఏర్పాట్లలో భాగంగా కర్నూలు ఎయిర్ పోర్టు పరిసర ప్రాంతాలు, గని అల్ట్రా మెగా సోలార్ పార్కు పైలాన్, హెలిప్యాడ్ ప్రాంతాలను ఆదివారం ఉదయం ఎస్‌పి కె ఫక్కీరప్ప పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఐపిఎస్ అధికారి విద్యాసాగర్ నాయుడు, అడిషనల్ ఎస్‌పి మాధవరెడ్డి, డిఎస్‌పిలు బాబు ప్రసాద్, శ్రీనివాసులు, రూరల్ సిఐ పవన్ కిషోర్, ఇంటెలిజెన్స్ సిఎమ్ సెక్యూరిటి సిబ్బంది, రెవెన్యూ అధికారులు వున్నారు.

నిబంధనలకు తూట్లు!

◆ ఫిబ్రవరి 17న హైదరాబాద్‌లో శ్రీనివాస కల్యాణం రద్దు

తిరుమల, జనవరి7 ప్రభాతవార్త ప్రతినిధి: టిటిడి శ్రీనివాస కల్యాణం ప్రాజెక్టు నిబంధనలను నిర్వాహకుడు ఉల్లంఘించిన కారణంగా తెలంగాణా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ఫిబ్రవరి 17న నిర్వహించాల్సిన శ్రీనివాసకల్యాణం రద్దుచేసినట్లు టిటిడి పేర్కొంది. ఎల్‌బి స్టేడియంలో జరగాల్సిన ఈ కల్యాణాన్ని టిటిడి రద్దుచేస్తూ భక్తుల నుంచి ఎలాంటి విరాళాలు స్వీకరించడంలేదని స్పష్టం చేసింది. 2018 అక్టోబర్ 28న ఆర్గనైజర్ కేటగిరి క్రింద శ్రీదత్తగిరి మహారాజ్ ఛారిటబుల్‌ట్రస్టు ఆధ్వర్యంలో శ్రీనివాసకల్యాణం నిర్వహించేందుకు టిటిడి నిర్ణయించింది. ఆ తరువాత స్వామివారి కల్యాణం ఫిబ్రవరి 17వతేదీకి వాయిదా పడింది. ఈ క్రమంలో భక్తులనుంచి విరాళాలను ఆహ్వానిస్తూ శ్రీ శ్రీనివాస కల్యాణం (రిజిష్టర్ నంబర్ బికె 4, సిఎస్ నెంబరు 418/2018) కార్యదర్శి బి.కృష్ణంరాజు పేరుతో కరపత్రాలు, లేఖలను ముద్రించడం టిటిడి దృష్టికి వచ్చింది. విరాళాలందించవారికి తిరుమలలో ఎల్1 దర్శనం కల్పించడంతోబాటు ప్రసాదాలు, శేషవస్త్రం, అమ్మవారి వస్త్రం, పట్టుపంచ అందిస్తామని కరపత్రాల్లో పేర్కొన్నారు. దాతలందరినీ కల్యాణం జరిగే వేదికపై కూర్చోబెడతామని కూడా ఆర్గనైజర్ తెలిపారు. ఈ కారణంగా శ్రీనివాసకల్యాణం నిబంధనలను ఆర్గనైజర్ అతిక్రమించడంతో కల్యాణాన్ని టిటిడి రద్దుచేసింది. శ్రీనివాసకల్యాణాలకు భక్తుల నుంచి టిటిడి ఎలాంటి విరాళాలు స్వీకరించదని తెలిపింది. శ్రీనివాసకల్యాణం ట్రస్టుకు భక్తులు అందించే విరాళాలతో టిటిడికి ఎలాంటి సంబంధంలేదని తెలియజేసింది. అయితే భక్తుల కోరిక మేరకు నిత్యకల్యాణంపచ్చ తోరణంగా విరాజిల్లుతున్న ఏడుకొండల శ్రీవేంకటేశ్వరునికి తిరుమలలో నిత్యం నిర్వహించే కల్యాణోత్సవం తరహాలో టిటిడి శ్రీనివాసకల్యాణం ప్రాజెక్టు ఆధ్వర్యంలో కల్యాణాలు నిర్వహిస్తున్న విషయం విదితమే. ఈ నిబంధనలు పక్కదారిపడితే ఆయాప్రాంతాల్లో టిటిడి రద్దుచేస్తోంది.

తిరుమల శ్రీవారి సేవలో ఎపి హైకోర్టు సిజె ప్రవీణ్‌కుమార్



తిరుమల శ్రీవారి ఆలయంలో ధ్వజస్తంభానికి మొక్కుతున్న ఎపి హైకోర్టు సిజె


తిరుమల, జనవరి7 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రవీణ్‌కుమార్ దంపతులు సోమవారం ఉదయం శ్రీవేంకటేశ వ్వరస్వామివారిని దర్శించుకున్నారు. రాష్ట్రహైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి హోదాలో తొలిసారిగా ఆయన తిరుమలకు చేరుకోవడంతో అధికారయంత్రాంగం దగ్గరుండి దర్శనం ఏర్పాట్లుచేపట్టి ంది. ఉదయం విఐపి బ్రేక్‌దర శ్శనాల సమయంలో జస్టిస్ ప్రవీణ్‌కుమార్ దంపతులు శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇవో అనిల్‌కుమార్‌సింఘాల్, ఆలయ డిప్యూటీ ఇవో పి.హరీంద్ర నాథ్ శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. మేల్‌ఛాట్‌వస్త్రంతో సత్కరించి నూతన సంవత్సర క్యాలండర్లు,డైరీలు బహుకరించారు. ఈ సందర్భంగా జస్టిస్ ప్రవీణ్‌కుమార్ వెంట చిత్తూరుజిల్లా కలెక్టర్ పిఎస్ ప్రద్యుమ్న, టిటిడి సివిఎస్‌వో గోపీనాధ్‌జెట్టీ, తిరుపతి అర్బన్ జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ వున్నారు.

తిరుమలలో లడ్డూల దందా!

◆ విజిలెన్స్‌కు చిక్కిన దళారీ

తిరుమల, జనవరి7 ప్రభాతవార్త: తిమింగళాలను వదలిపెట్టి చిన్నచేపను టిటిడి విజిలెన్స్‌పట్టుకుందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గతంలో దాదాపు 26వేలకుపైగా సబ్సిడీ లడ్డూలను దిగమింగిన దళారుల ఉదంతంమరచిపోకముందే తాజాగా సోమవారం తిరుమలలో లడ్డూల పాతదళారీ టిటిడి విజిలెన్స్‌కు పట్టుబడటం చర్చనీయాంశంగా మారింది. ఒకటి,రెండు టోకెన్లుకాదు ఏకంగా 20లడ్డూ టోకెన్లు కలిగివున్న దళారీని టిటిడి విజిలెన్స్‌వలవేసి పట్టుకుంది. ప్రకాశంజిల్లా బేస్తవారికోటగ్రామంకు చెందిన వి.రామాంజనేయరెడ్డి భక్తుడు వేషంలో తిరుమలకు వచ్చాడు. ఇక్కడే వుంటూన్న ఇతను కొందరి సహకారంతో సర్వదర్శనం భక్తుడిలాగా కాంప్లెక్స్‌కు చేరుకుని ఇక్కడ సబ్సిడీక్రింద 70 రూపాయలకు 4 లడ్డూలు ఇచ్చే టోకెన్ పొందుతాడు. ఇలా ముగ్గురు నలుగురు కలసి ఈ లడ్డూటోకెన్లు పొందిన తరువాత బయటకు వస్తారు. బయట ప్రాంతంలో అదనపు లడ్డూలు అవసరమైన భక్తులకు ఒక్కో లడ్డూను 60, 70 రూపాయలకు విక్రయించి సొమ్ము చేసుకుంటారు. తిరుమలలో టిటిడి అదనపులడ్డూలను ఒక్కొక్కటి 50 రూపాయలకు విక్రయిస్తుంది. అయితే ఈ దళారీ భక్తులకు 60 రూపాయలకు విక్రయించేవాడని విజిలెన్స్ విచారణలో తేలింది. ఇలా సోమవారం 20 లడ్డూటోకెన్లు కలిగి ఆలయం ముందు అఖిలాండం వద్ద వుండగా విజిలెన్స్‌వింగ్ ఏవిఎస్‌వో, సిబ్బంది పట్టుకున్నారు. పూర్తిగా సబ్సిడీ లడ్డూల టోకెన్లను ఇలా బయట దళారీమార్కెట్‌లో విక్రయించేవాడు. అతను తీసుకున్న 4 లడ్డూలకు 70 రూపాయలు చెల్లిస్తే బయటి మార్కెట్‌లో 200 రూపాయలు నుంచి 240 రూపాయల వరకు విక్రయిస్తున్నట్లు తేలింది. దీంతో అతనిని విజిలెన్స్ అదుపులోకి తీసుకుని తిరుమల 1టౌన్ పోలీసులకు అప్పగించారు. ఇంకా తిరుమలలో ఇలాంటి దళారులు వున్నారని బహిరంగ వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

శ్రీవారి ఆశీస్సుల కోసం 10న తిరుమలకు వైఎస్ జగన్!



తిరుమల, జనవరి7 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రతిపక్షనేత, వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 10వ తేదీ గురువారం తిరుమలకు చేరుకుని, శ్రీవేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోనున్నట్లు పార్టీ వర్గాల సమాచారం. ఆయన రాష్ట్రంలో చేపట్టిన ప్రజాసంకల్ప యాత్ర పూర్తికాగానే చివరి రోజు వైఎస్ జగన్ తిరుమలకు వచ్చి శ్రీవారిని దర్శించుకోనున్నట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. వైఎస్ జగన్ ప్రజాసంకల్ప యాత్ర విజయవంతం కావాలని పలువురు నేతలు ఇప్పటికే తిరుమల శ్రీవారిని ప్రార్ధించినట్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో జగన్ పాదయాత్ర 9వ తేదీ ఇచ్చాపురంలో ముగించుకుని 10వ తేదీ తిరుపతి నుంచి నడక మార్గంలో తిరు మలకు చేరుకుని స్వామివారి ఆశీస్సులందుకోను న్నారు.

8న తూ.గో జిల్లా గొల్లప్రోలులో శ్రీనివాస కల్యాణం

తిరుమల, జనవరి7 ప్రభాతవార్త: నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న ఏడుకొండల శ్రీవేంకటేశ్వరునికి తిరుమలలో నిత్యం నిర్వహించే కల్యాణోత్సవం తరహాలో టిటిడి శ్రీనివాస కల్యాణం ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీ తూర్పుగోదావరి జిల్లాలోని గొల్లప్రోలులో టిటిడి శ్రీనివాస కల్యాణం నిర్వహిస్తోంది.

చరిత్ర మరుగున పడకూడదనే ఎన్టీఆర్ సినిమా!

◆ హరికృష్ణ ఒక కడిగిన ముత్యం : నిమ్మకూరులో నందమూరి బాలకృష్ణ



విలేకరులతో మాట్లాడుతున్న బాలకృష్ణ, పక్కన విద్యాబాలన్

ప్రభాతవార్త-గుడివాడ: చరిత్ర మరుగన పడిపోకుండా భావితరాలకు తెలియచెప్పాలనే సంకల్పంతోనే దివంగత మాజీ ముఖ్యమంత్రి, తన తండ్రి ఎన్టీఆర్ బయోపిక్‌ను రెండు భాగాలుగా సినిమా రూపంలో ప్రజలకు అందిస్తున్నట్లు ప్రముఖ తెలుగు సినీ కథానాయకుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూ రి బాలకృష్ణ స్పష్టం చేశారు. కృష్ణాజిల్లా, పామర్రు మండలంలోని ఎన్టీఆర్ స్వగ్రామమైన నిమ్మకూరులో కథానాయకుడు, మహానాయకుడు' అనే రెండు భాగాలుగా ఎన్టీఆర్ బయోపిక్‌ను విడుదల చేస్తున్న నేపథ్యంలో ఇక్కడి ఎన్టీఆర్-బసవతారకం విగ్రహాలకు పూలమాలలతో చిత్రయూనిట్ నివాళులు పలికి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ ఎన్టీఆర్ ఏ పార్టీకీ, ఏ కులానికి సంబంధించిన వ్యక్తి కాదనీ, ఆయన అందరి అభిమానాలను చూరగొన్న వ్యక్తి అని కొనియాడారు. తెలుగు సామ్రాజ్యాన్ని నాడు గౌతమీ పుత్ర శాతకర్ణి ప్రారంభిస్తే, నేడు తెలుగువాడి ఆత్మగౌరవాన్ని నందమూరి తారక రామారావు పరిరక్షించారని ప్రశంసించారు. అందుకే గౌతమీపుత్ర శాతకర్ణి చిత్రానికి దర్శకుడు క్రిష్‌తోనే ఎన్టీఆర్ బయోపిక్‌ను కూడా నిర్మించినట్లు వివరించారు. నాడు గౌతమీపుత్ర శాతకర్ణి సినిమాను 80 రోజుల్లో పూర్తిచేయగా, నేడు కథానాయకుడు, మహానాయకుడు కూడా అంతే వేగంతో నిర్మించారన్నారు. ఎన్టీఆర్ పాత్రను ఆయన కుమారుడైన తాను పోషించడం ఒక అరుదైన అవకాశమని ఆయన చెప్పుకొచ్చారు. తన తండ్రి ఎన్టీఆర్ సొంత బ్యానర్‌పై నిర్మించిన చిత్రాల్లో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చేవారనీ, అదేబాటలో తాను పయనిస్తున్నట్లు చెప్పారు. తాను నిర్మించే ప్రతి చిత్రం ఒక వైవిధ్యంతో కూడుకుని, ఒక సామాజిక పాఠాన్ని అందించే విధంగా ఉంటుందన్నారు. ఎన్టీఆర్ సినిమాలో తన తల్లి పాత్రలో జాతీయ ఉత్తమ నటీ అవార్డు గ్రహీత విద్యాబాలన్ నటించినట్లు వివరించారు. ఆమె తన తల్లి పాత్రలో అంతర్లీనమై, పరకాయ ప్రవేశం చేశారన్నారు. కథానాయకుడు సినిమాలో తన తండ్రి ఎన్టీఆర్, తల్లి బసవతారకం మధ్య జరిగిన ప్రముఖ ఘట్టాలు ఉంటాయని వివరించారు. ఇలావుంటే పేదల సంక్షేమం కోసం తెలుగు దేశంపార్టీ పుట్టిందనీ, చైతన్యరథం రథసారథిగా తన సోదరుడు హరికృష్ణ కూడా విశేష సేవ చేశారని కొనియాడారు. హరికృష్ణ కడిగిన ముత్యమనీ, తండ్రికి తగ్గ తనయుడిగా హరికృష్ణ నిలిచారనీ, అయితే ఆయన అకాల మరణం తమను బాధించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యాబాలన్, కల్యాణ్‌రాం, డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్, ఆర్టీసీ చైర్మన్ వర్ల రామయ్య, ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన తదితరులు పాల్గొన్నారు.

రిపబ్లిక్‌డే శకటాన్ని ఎందుకు తిరస్కరించారు?: మంత్రి కాలవ

◆ ఢిల్లీ పెద్దల రాజకీయ దురుద్దేశానికిదే నిదర్శనం

◆ పొందూరు ఖద్దర్‌కు ప్రపంచ ప్రఖ్యాతి

రాయదుర్గం జనవరి 7 ప్రభాతవార్త : జనవరి 26న జరుగనున్న గణతంత్ర దినోత్సవంలో ప్రదర్శనకు ఆంధ్రప్రదేశ్ శకటం ఎంపిక జర్గకపోవడంతో కేంద్రం ఏపీ ప్రజలను తీవ్ర నిరాశ మిగిల్చిందని గ్రామీణ గృహనిర్మాణ, పౌరసంబందాల శాఖా మంత్రి కాలవ శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం రాయదుర్గం పట్టణంలోని మంత్రి కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నేను పార్లమెంటు సభ్యుడిగా ఉన్నప్పుడు అనేక సందర్భాల్లో ఏపీ శకటం ప్రదర్శనకు ప్రాధాన్యతనిచ్చినట్లు మంత్రి ఈ సందర్భంగా గుర్తుచేశారు. రాష్ట్ర విభజన అనంతరం నాలుగు సంవత్సరాలుగా వివిధ కారాణాల వల్ల ఏపి శకటం ఢిల్లీ వీధుల్లో గణతంత్ర వేడుకల్లో స్థానం సంపాదించుకోక పోవడం చాలా బాదాకారమని మంత్రి వాపోయారు. ఈ సారి గణతంత్ర వేడుకులకు అద్భుతమైన కాన్సెప్టతో మనం శకటం తయారుచేయాలని బావించి ఈ క్రమంలో దానికి సంబందించిన నమూనాని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వంకు సమర్పించడం జరిగిందన్నారు. చాలా పురాతనమైన ఆశయాలతో కూడిన ఈ నమూనా అక్కడ పరిశీలనచేసే ఉన్నత స్థాయి బృందం ప్రశంసలు కూడా పొందిదని వివిధ దశల్లో ఈ ఎంపిక కార్య క్రమంలో ఆంధ్రప్రదేశ్ శకటం అద్భుతంగా ఉండబోతోందని అధికారులే ప్రశంసించారని మంత్రి తెలిపారు. ఈ శకటం నమూనా పరిశీలిస్తే స్వదేశీ ఖాదీకి అత్యంత ప్రాధాన్యతనిస్తు రూపొందించిన శకటమని అట్లాగే సర్వోదయ ఉద్యమానికి సంబందించిన ఆనవాళ్ళతో మిళితమైన శకటం అన్నారు. దీంతో పాటు ఆరోజు స్వదేశీ ఉద్యమంలో అత్యంత కీలక గంటాలు, సాదా సీదా మహిళ త్యాగాలను చాటే సంఘటనలకు సంబందించిన అంశాలను ఈ శకటంలో పొందపరచినట్లు మంత్రి తెలిపారు. ఈ స్వదేశీ ఉద్యమంలో అప్పట్లో మాగంటి అన్నపూర్ణ, ఎలమంచిలి సత్యవతి తమ నగలు మొత్తం గాంధీజీ ఆశయ సాధన కోసం విరాళంగా ఇచ్చిన ఘట్టాలను ఇందులో పొందపరచడం జరగిందన్నారు. ఈ ఇద్దరిలో నాడు గాంధీజీ నింపిన స్ఫూర్తి మహాత్ముని పిలుపును అందుకుని స్పందించిన కోట్లాది మంది భారతీయుల్లో అనేక మంది స్ఫూర్తిదాతలు మనకు కనిపిస్తారని ఆయన చెప్పారు. అలాంటి వారిలో యువతి వితంతువు ఎలమంచిలి సత్యవతి తన బంగారాన్ని ఈ స్వదేశీ ఉద్యమానికి బహుకరించిన ఘట్టాని పొందపరచడం జరగిందన్నారు. దీంతో పాటు స్వదేశీ ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి 20లక్షల చరకాలు విక్రయించడం ద్వారా కోటి రూపాయల నిధులు సేకరించాలని పిలుపునిస్తే పెద్ద ఎత్తున ఈ చరకాల విక్రయం జరిగి కోటి రూపాయల నిధుల సమీకరణ ఉందన్నారు. తిలక్ పీస్ మెమోరియల్ సంస్థ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఈ స్వాతంత్ర సంగ్రామంలో బాగంగా ఈ ఘట్టం జరిగిందన్నారు. అదే విదంగా ఈ రోజు పొందూరు ఖద్దర్ గురించి గొప్పగా చెప్పుకుంటాం అక్కడ గాంధీజీ ఇచ్చిన స్ఫూర్తి లేదా ఆయన ఇచ్చిన పిలుపు ఈ రోజు కూడా ప్రత్యంక్షంగా మనుకు దాని ఆనవాళ్ళు కనిపిస్తున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో తయారయ్యే పొందూరు ఖద్దర్ ప్రపంచ ప్రఖ్యాత గాంచిన గొప్పతనం ఉందని అంత నాణ్యమైన ఖద్దరు మరెక్కడా లబించదని చెప్పారు. అప్పట్లో గాంధీజీ ఇచ్చిన పిలుపు నేడు ప్రధాన మంత్రి నరేంద్రమోది నోటివెంట వినిపిస్తోందని దాన్నే మనం నేడు అమలు చేస్తున్నామని గ్రామంలో తయారై పేరు పొందిన ఖద్దరు నమూనాను పొందపరచినా ఎంపికకు నోచుకోక పోవడం దురదృష్ట కరమని మంత్రి తెలిపారు. ఏపి నుండి పంపిన ఈ శకటం ను తిలకించి ఇది చాలా బాగుంది ఖాదీకి సంబందించినశకటాలు ఏ రాష్ట్రం నుండి రాలేదని ఏపీ నుండి ఇంత మంచి ప్రతిపాధన రావడం చాలా సంతోషదాయకమని అక్కడున్న పరిశీలన బృందం ప్రారంభంలో ప్రశంసలు కురిపిస్తే చివరికి ఎంపిక దగ్గరికి వచ్చేటప్పటికి మన శకటంకు రిపబ్లిక్ వేడుకల్లో చోటు కల్పించక పోవడం నిజంగా దుర్మార్గం అని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.

మొదటి విడత 39,832 వార్డులకు నోటిఫికేషన్

హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పంచాయితీ ఎన్నికలకు సంబంధించి మొదటి విడత నామినేషన్ల ఘట్టం మొదలైంది. మొదటి విడత పోలింగ్‌లో భాగంగా 4,480 గ్రామపంచాయితీలలో 39,832 వార్డులకు సంబంధించి రిటర్నింగ్ అధికారులు నోటిఫికేషన్ విడుదల చేసారు. చాలా గ్రామపంచాయతీలలో మొదటి రోజు నామినేషన్లు ఒక్కటి కూడా దాఖలు కాలేదు.
గ్రామ సర్పంచ్‌లను ఏకగ్రీవంగా ఎన్నికునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ఉదయం 10.30గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. 10న సాయంత్రం 5గంటల వరకు నామినేషన్లను పరిశీలించి అర్హులైన అభ్యర్థుల జాబితాలను ప్రకటించనున్నారు. 11న సాయంత్రం 5గంటల వరకు నామినేషన్లపై అప్పీళ్లను స్వీకరించి, 12న వాటిని పరిష్కరించనున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు ఈనెల 13వ తేది మధ్యాహ్నం 3గంటలతో ముగియనుంది. నామినేషన్ల ఉపసంహరణ అనంతరం బరిలో నిలిచిన తుది అభ్యర్థుల జాబితాలను రిటర్నింగ్ అధికారులు ప్రకటిస్తారు. 21వ తేదిన ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు తొలి విడత పోలింగ్ జరగనుంది. అదే రోజు మధ్యాహ్నం 2గంటల నుంచి లెక్కింపు ప్రారంభించి అప్పటికప్పుడు ఫలితాలను ప్రకటిస్తారు. ఫలితాలు ప్రకటించిన అనంతరం ఉప సర్పంచ్ ఎన్నిక జరపనున్నారు. తొలివిడలతో 39 రెవెన్యూ డివిజన్లు, 197 మండలాల పరిధిలో పంచాయితీ ఎన్నికలు జరగనున్నాయి.

ఎన్నికల అమలులో ఉంది: అశోక్‌కుమార్

రాష్ట్రవ్యాప్తంగా పంచాయితీలకు ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఎన్నికలు జరుగుతున్న ప్రాంతాలలోనే ఎన్నికల కోడ్ అమలులో ఉందని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సెక్రటరీ ఎం.అశోక్‌కుమార్ స్పష్టం చేశారు. నోటిఫికేషన్ విడుదల అయనప్పటి నుంచి కోడ్ అమలులో ఉందన్నారు. పంచాయితీలకుగానీ, పట్టణ మున్సిపాలిటీలకు కూడా ఈ కోడ్ వర్తిసు ఒదన్నారు.

పంచాయతీ సెక్రటరీ సస్పెన్షన్

గుర్రంపోడ్ మండల చామలోని మండలంలో విధులు నిర్వహిస్తున్న గ్రేడ్-4 అధికారి స్వరూపారాణిపై సస్పెన్షన్ వేటు పడింది. ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు ఆమెను సస్పెండ్ చేస్తున్నట్లు నల్గొండ జిల్లా కలెక్టర్ ఎ.శ్రీకాంత్ తెలిపారు. ఎన్నికల విధుల్లో ఆమె నిర్లక్ష్యంగా వహించడంతో పాటు నిబంధనలు పాటించలేదని అందుకే ఆమెను సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు.
కాగా సింగరేణి కాలనీస్ కంపెనీ లిమిటెడ్, టిఎస్‌ఆర్‌టిసలో విధులు నిర్వహిస్తున్న వారు కూడా ఎన్నికలలో పోటీ చేయవచ్చునని సెక్రటరీ అశోక్‌కుమార్ స్పష్టం చేశారు. సింగరేణి, టిఎస్‌ఆర్‌టిసిలో ఉన్న మేనేజింగ్ ఏజెంట్, మేనేజర్, సెక్రటరీ స్థాయిలో ఉన్న వారు మాత్రం పోటీకి అర్హులు కాదని ప్రకటించారు.

విద్యారంగ సమస్యలపై ఫిబ్రవరి 18న పార్లమెంట్ ముట్టడి

హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త : విద్యారంగంలో ఎదుర్కొంటున్న సమస్యలపై ఫిబ్రవరి 18న పార్లమెంట్ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి సి.రంగరాజ్ అన్నారు. హైదరాబాద్‌లో సోమవారం ఎఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కమిటి సమావేశం జరిగింది. ఇందులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో విద్యా రంగం సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. విద్యార్థుల హక్కులను కాలరాస్తూ విద్యారంగంలోని సమస్యలను పరిష్కరించకుండా కాషాయికరణకు కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఇందులోభాగంగానే 2016 న్యూ ఎడ్యుకేషన్ పాలసీని తీసుకొచ్చిందని తెలిపారు. విద్యారంగానికి 10 శాతం నిధులు అవసరం ఉంటే బడ్జెట్‌లో అరకొరకగా కేటాయించి ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తోందన్నారు. దేశవ్యాప్తంగా 40 వేల ప్రభుత్వ పాఠశాలలను మూసివేయాలని చూస్తోందని చెప్పారు. అలాగే యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే విధంగా యుజిసిని రద్దు చేస్తూ భారత ఉన్నత విద్య కమిషన్‌ను తీసుకొస్తూ రాజకీయాలకు నిలయాలుగా చేయాలని చూస్తోందని విమర్శించారు. ఈనేపథ్యంలోనే పార్లమెంట్ ముట్టడికి నిర్ణయించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యాక్షుడు రావి శివరామకృష్ణ, రాష్ట్ర కమిటి అధ్యక్షుడు ఎన్ అశోక్‌స్టాలిన్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆర్ఎస్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి వర్ధన్నపేటలో సైన్స్ ఎగ్జిబిషన్

వర్ధన్నపేట, జనవరి 7, ప్రభాతవార్త: వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని శివాణి ప్రైవేటు ఉన్నత పాఠశాలలో మంగళవారం నుండి జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి పెగడ రాజీవ్ తెలిపారు. పట్టణ కేంద్రంలోని శివాణి పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల విద్యతోపాటు వైజ్ఞానిక రంగాలలో తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవడం కోసం ఇలాంటి సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అందుకు అనుగుణంగా ప్రతి విద్యార్థి తమలో దాగి యున్న నైపుణ్యాలను బయటకు తీయడం కోసం ఇలాంటి ప్రభుత్వ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు.నేటి నుండి 10వ తారీకు వరకు నిర్వహించే సైన్స్ ఎగ్జిబిషన్‌కు జిల్లాలోని 16 మండ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలకు చెందిన 231 బాలురు, 194 మంది బాలికలు పాల్గొంటారని ఆయన అన్నారు.మూడు రోజుల పాటు (8,9,10) తేదీలలో నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేయడం కోసం 13 కమీటీలను ఏర్పాటు చేసినట్లు డిఈవో తెలిపారు.పాల్గొనే విద్యార్థులు తమ వెంట చలి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని దుప్పట్లు, షెటర్స్ తెచ్చుకోవాలన్నారు.సైన్స్ ఎగ్జిబిషన్‌కు హాజరైయే విద్యార్థులకు, అధ్యాపక బృందానికి, అథిధిలుకు అన్ని సౌకర్యాలు కల్పిపిస్తున్న శివాణి పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞుతలు తెలిపారు. అదేవిధంగా 8న వర్ధన్నపేట, రాయపర్తి, పర్వతగిరి, సంగెం, 9న, పరకాల,శాయంపేట్, ఆత్మకూరు,దామెర, నల్లబెల్లి,నర్సంపేట, ఖానాపూర్, 10న, నడికుడి, చెన్నరావుపేట్, దుగ్గొండి ,గీసుగొండ మండలాలకు చెందిన వారు పాల్గొనాలని డిఈవో సూచించారు.

ఆర్‌టిసి బస్సును ఢీకొట్టిన ట్యాంకర్

రాయపర్తి,(రూరల్) జనవరి 7, ప్రభాతవార్త: వరంగల్ నుండి ఖమ్మం వెళ్లుతున్న తొర్రూర్ డిపోకు చెందిన ఆర్‌టీసి బస్సును ట్యాంకర్ వెనుక నుండి ఢీకొట్టిన సంఘటన మండంలోని జగన్నాదపెల్లి బస్టాండ్ వద్ద సోమవారం చోటుచేసుకుంది.స్థానికుల కథనం ప్రకారం తొర్రూర్ డిపోకు చెందిన ఆర్‌టీసి బస్సు మండలంలోని జగన్నాదపెల్లి గ్రామ బస్టాండ్ వద్ద ప్రయాణికులకు దింపుతున్న క్రమంలో అదేక్రమంలో వెనుక నుండి వస్తున్న సిమెంటు ట్యాంకర్ అదుపు తప్పి బస్సును ఢీకొట్టింది, బస్సులోని పలువురి ప్రయాణికులకు స్వల్పగాయాలైనట్లు వారు తెలిపారు. బస్సు కండెక్టర్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లక్ష్మణ్‌రావు తెలిపారు.

కెటిఆర్‌పై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు

మంథని ఎమ్మెల్యే డి.శ్రీధర్‌బాబు

కరీంనగర్, జనవరి 5 ప్రభాతవార్త ప్రతినిధి: సర్పంచులు ఏకగ్రీవం చేసుకుంటే రూ. 15 లక్షల నజరానా ఇస్తారని టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసి డెంట్ కెటిఆర్ ప్రకటించి ప్రజా స్వామ్య స్ఫూర్తిని దెబ్బ తీసారని మంథని ఎమ్మెల్యే డి. శ్రీధర్‌బాబు ఆరోపించారు. శనివారం డిసిసి కార్యాలయంలో మాట్లాడుతూ కెటఆర్‌పై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు. గ్రామాలలో సద్భావనపూర్వకంగా ఎంపికలు జరగాలి అన్ని వర్గాలకు పోటీ చేసే హక్కు ఉంది. గ్రామాల్లో రాజకీయాలను కలుషితం చేయవద్దని అభిప్రాయపడ్డారు. నజరానాల ప్రకటన సరైంది కాదని ఏకగ్రీవాలకు డబ్బుతో ప్రోత్సహించవద్దన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీధర్‌బాబు

నన్ను సస్పెండ్ చేసే అధికారం ఉత్తమ్‌కు లేదు: సర్వే

పంజాగుట్ట, జనవరి 7, ప్రభాతవార్త : తాను దళిత సామాజికవర్గానికి చెందిన వ్యక్తిని ఐనప్పటికీ జనరల్ స్థానం నుంచి పోటీచేసి గెలుపొందానని కాంగ్రెస్‌పార్టీ నేత సర్వే సత్యనారాయణ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నుంచి తనను సస్పెండ్ చేసే అధికారం టీపీసీసీ చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కుంతియాలకు ఉందా? అని ప్రశ్నించారు. తనపై చర్యలు తీసుకోవాలంటే కాంగ్రెస్ అధిష్టానం తీసుకోవాలి అని సృష్టం చేశారు. చస్తే సోనియా గాంధీ కాళ్ల దగ్గరే చస్తానన్నారు. సోమవారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అసలు తెలంగాణ కాంగ్రెస్ నేతలకు బుద్ధి, జ్ఞానం లేదని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్‌పార్టీ నుంచి తనను సస్పెండ్ చేయడంపై సర్వే సత్యనారాయణ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్లు అమ్ముకునే వారే గాంధీభవన్‌లో సమీక్షలు చేస్తున్నారని సర్వే సత్యనారాయణ విమర్శించారు. దీన్ని ప్రశ్నించినందుకే తనను బహజుష్కరించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలో కోసం పార్టీ హైకమాండ్ పంపిన నిధులు ఏమయ్యాయని నిలదీశారు. భట్టివిక్రమార్కతో పాటు తనను ఎన్నికల్లో ఓడించేందుకు సొంత పార్టీ నాయకులే కుట్ర పన్నారన్నారు.

13 నుంచి అంతర్జాతీయ పతంగుల పండుగ

హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం ప్రతీ ఏటా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ పతంగుల పండుగను సంక్రాంతి సందర్భంగా ఈ నెల 13 నుంచి 15 వరకు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం తెలిపారు. ఇదే సమయంలో వివిధ దేశాల ప్రతినిధులు తయారు చేసిన మిఠాయిలతో పాటు చేనేత వస్త్ర ప్రదర్శన కూడా ఉంటుందని చెప్పారు. సోమవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పతంగుల పండుగ నిర్వహణతో తెలంగాణ రాష్ట్రం పేరు ప్రఖ్యాతులు ప్రపంచవ్యాప్తంగా మార్మోగిపోతాయన్నారు. పతంగుల పండుగను వీక్షించడానికి ఈ ఏడాది 9 లక్షల మంది ప్రజలు వస్తారని ఆశిస్తున్నామనీ, గత ఏడాదితో పోలిస్తే ఈ సంఖ్య దాదాపు లక్ష ఎక్కువని చెప్పారు. ఈ పండుగలో 19 దేశాల నుంచి 42 అంతర్జాతీయ 60 జాతీయ ఆటగాళ్లు రంగురంగుల పతంగులను ఎగురవేస్తారని వివరించారు. అలాగే, ఈ పతంగుల పండుగను నిర్వహించే సమయంలోనే అంతర్జాతీయ స్థాయి మిఠాయిల ప్రదర్శన ఉంటుందనీ, పతంగులను ఎగురవేయడంతోపాటు పసందైన మిఠాయి రుచులను ప్రజలు ఆస్వాదించవచ్చన్నారు. మిఠాయిల పండుగలో భాగంగా దాదాపు 1000 రకాల మిఠాయిలు మిఠాయి ప్రియులకు అందుబాటులో ఉంటాయని ఈ సందర్భంగా వెంకటేశం తెలిపారు.



వివిధ మిఠాయిలతో మహిళలు, పలురకాల పతంగులతో పురుషులు

ప్రారంభమైన స్థానిక నామినేషన్ల పర్వం

వర్ధన్నపేట, జనవరి 7, ప్రభాతవార్త: రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికల కోసం సోమవారం నోటిఫికేషన్ విడుదల చేయడంతో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వారు సర్పంచ్, వార్డు సభ్యులుగా ఆయా నామినేషన్ కేంద్రాలలో నామినేషన్లు దాఖలు చేశారు. మండలంలోని అంబేడ్కర్‌నగర్ 01, బండౌతపురం01, బొక్కలగూడెం, చంద్రుతండ 01, చెన్నారం 01,దమ్మన్నపేట 03, దివిటిపెల్లి, ఇల్లంద 02, కడారిగూడెం, కాశగూడెం 01, కట్ర్యాల01, కొత్తపెల్లి, ల్యాబర్తి, నల్లబెల్లి, రామవరం, రాందాన్‌తండ 01, రామోజీ కుమ్మరిగూడెం తండ 01 ఉప్పరపెల్లి 02, ఎన్నికల కేంద్రాలలో సోమవారం పోటిచేసే అభ్యర్థులు తమ నామినేషన్లు ఎన్నికల అధికారులకు అందజేశారు. వీటితోపాటు 21 మంది వార్డు సభ్యులుగా నామినేషన్లు అందజేశారు.

ప్రధాని మోడీని కలిసిన టిఆర్ఎస్ ఎంపిలు

హైదరాబాద్, జనవరి 7 ప్రభాతవార్త : టిఆర్ఎస్ పార్టీకి చెందిన పార్లమెంటు, రాజ్యసభ సభ్యులు సోమవారం ప్రధానమంత్రి నరేంద్రమోడీని కలిశారు. దేశ రాజధానిలో టిఆర్ఎస్ కార్యాల యానికి భూ కేటాయింపుపై వారు ప్రధానితో చర్చించారు. ఈసందర్భంగా పార్టీ ఎంపీ జితేం దర్‌రెడ్డి మాట్లాడుతూ రాజ్యసభ, లోక్‌సభల్లో టిఆర్ఎస్ ఎంపీల సంఖ్య 17గా ఉందని తెలిపారు. అర్బన్ డెవలప్‌మెంట్ గైడ్‌లైన్స్ ప్రకారం 1000 గజాల స్థలం ఇవ్వాలని కోరారు. రాజేంద్రప్రసాద్ రోడ్డులో ఖాళీగా ఉన్న స్థలాన్ని టిఆర్ఎస్ పార్టీకి కేటాయించాలని ప్రధానిని కోరినట్లు ఆయన చెప్పారు.

కెటిఆర్ వాస్తవాలే చెప్పారు: కర్నె

హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త : కేంద్ర వివక్షపై కేటిఆర్ వాస్తవాలు చెప్పారని..కేంద్ర మాజీమంత్రి దత్తాత్రేయ నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ పేర్కొన్నారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పథకాలకు నిధులివ్వాలని నీతి ఆయోగ్ చెప్పినా ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. పచ్చి అబద్దాలు మాట్లాడే బిజెపి నేతలు తెలంగాణలో ఉండటం దురదృష్టకరమన్నారు. దత్తాత్రేయ తన స్థాయికి తగ్గట్లుగా మాట్లాడాలని సూచించారు. వ్యవసాయానికి ఉచిత్ విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ, 24 గంటల కరెంటు బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎందుకివ్వటం లేదని ప్రశ్నించారు.

టిఆర్ఎస్‌లో చేరిన రామగుండం ఇండిపెండెంట్ ఎమ్మెల్యే చందర్

హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త : రామగుండంలో చందర్..సోమారపు సత్యనారా యణలకు కలిపి లక్ష ఓట్లు వచ్చాయని..వచ్చే పార్లమెంటు ఎన్నికల్లోనూ ఈ ఓట్లు మనకు పడాలని టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ కోరారు. ఆయన సమక్షంలో సోమవారం తెలంగాణ భవన్‌లో రామగుండం ఇండిపెండెంట్ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ టిఆర్ఎస్‌లో చేరారు. చందర్‌కు గులాబీ కండూవా కప్పి కేటిఆర్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా కేటిఆర్ మాట్లాడుతూ రామగుండంలో కాంగ్రెస్ గెలవకపోవటం మన అదృష్టమని పేర్కొన్నారు. మన సోదరుడు చందర్ గెలవటం సంతోషమని..మీరంతా కేసిఆర్ శిష్యులే కొన్ని కారణాలతో పార్టీకి దూరంగా ఉన్నారు..ఇప్పుడు మళ్లీ తిరిగి వచ్చారన్నారు. ఒకవైపు సోమారపు మన పార్టీ లీడర్‌అని, ఇంకోవైపు మన సన్నిహితుడు చందర్ అని పేర్కొన్నారు. పదవులు శాశ్వతం కాదన్నారు. ఇద్దరు కలిసి పనిచేయాలని, కలిసికట్టుగా పార్టీని బలోపేతం చేయాలన్నారు. సోమారం కేసిఆర్‌కు సన్నిహితుడని..అవసరమం అయినప్పుపడు సహకరిస్తా అని ఆయన చెప్పారన్నారు. అది పెద్దమాట అని, చందర్ ఆయన సలహాలు తీసుకోవాలని సూచించారు. పాత విషయాలు పక్కనపెట్టి కలిసి పనిచేసుకొండని కేటిఆర్ వారిని కోరారు. రాజకీయాల్లో ఎదిగేకొద్ది ఒదగాలని పేర్కొన్నారు. రామగుండం అభివృద్ధికి కలిసి పనిచేద్దామన్నారు. రామగుండంలో మెడికల్ కాలేజీ, మైనింగ్ కాలేజీ ఏర్పాటు చేస్తానని సిఎం కేసిఆర్ హామి ఇచ్చారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటామన్నారు. మీ నియోజకవర్గ బాధ్యతలను తాను వ్యక్తిగతంగా తీసుకుంటానన్నారు. అందరం కలిసి మెలిసి రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేద్దామన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో రామగుండం నుంచి లక్ష ఓట్లు మనకు పడాలన్నారు. మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ సేవలను పార్టీ వినియోగించుకుంటుందని కేటిఆర్ హామీ ఇచ్చారు.

22 వేల మందికి పైగా చిన్నారులకు విముక్తి

- కొత్తగా ఆపరేషన్ స్మైల్ 5 ప్రారంభం
- సిఐడి చీఫ్ గోవింద్‌సింగ్ వెల్లడి

హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక పోలీసు శాఖ ప్రారంభించిన ఆపరేషన్ స్మైల్ పథకం వల్ల 22 వేల మందికి పైగా చిన్నారుల ఆచూకిని కనుగొని వారి సొంత వారికి అప్పగించడం జరిగిందని సిఐడి చీఫ్ గోవింద్ అన్నారు. తప్పిపోయిన బాలల కోసం ఏర్పాటైన ఆపరేషన్ స్మైల్ అద్భుత ఫలితాలనిచ్చిందని, దీనిని స్ఫూర్తిగా తీసుకుని ఆపరేషన్ స్మైల్ 5కు అంకురార్పణ చేస్తున్నట్లు డిజిపి కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్ర మంలో ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో ఇకముందు తప్పిపోయిన బాలలకు సంబంధించిన కేసులను తీవ్రంగా పరిగణిస్తామని, ఈ కేసుల పరిష్కారానికి పోలీసులకు ప్రత్యేకంగా తర్ఫీదును ఇస్తామని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా పోలీసు శాఖతో పాటు మహిళా, శిశు సంక్షేమ విభాగం, కార్మిక, ఆరోగ్య, స్వచ్ఛంద సంస్థలను భాగస్వాములను చేస్తామని ఆయన తెలిపారు. వీధుల్లో బిక్షగాళ్లుగా వున్న బాలలు, పరిశ్రమలో మగ్గుతున్న పసివారు, వెట్టిచాకిరిలో వున్న చిన్నారులు, అనాధలుగా తిరుగుతున్న బాలల విషయంలో ఇకముందు కచ్చితంగా వ్యవహరిస్తామని ఆయన తెలిపారు. 2015 జనవరి నుంచి ఇప్పటి వరకు ఈ పథకం విజయవంతంగా అమలవుతుందని, నలుగురు బాలలు పెద్దవారైనా వారి చిత్రాలను ఫోటో మార్పిడి ద్వారా గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించడం జరి గిందని ఆయన తెలిపారు. ఇందులో చాలా మంది బాలలు ఇతర రాష్ట్రాలకు చెందిన వారు కూడా వున్నారని ఆయన వెల్లడించారు. కొన్ని ఘటనల్లో కేసులు నమోదు చేయడంతో పాటు విచారణ కూడా చేశామని గోవింద్ సింగ్ తెలిపారు. ఆపరేషన్ స్మైల్ 5 ప్రారంభోత్సవ కార్యక్రమానికి పోలీసు శాఖ నుంచి ఎనిమిది మంది అదనపు ఎస్పీలు, మరో ఎనిమిది మంది డిఎస్‌పి లు, 19 మంది ఇన్‌స్పెక్టర్లు, 90 మంది ఎస్ఐలు పాల్గొనగా ఇదే సమయంలో కార్మిక శాఖ, మహిళ శిశు సంక్షేమ శాఖ, యునిసెఫ్ ప్రతినిధులతో పాటు శాంతి భద్రతలు, మహిళా భద్రత విభాగం ఐజి స్వాతి లక్రా, ఎస్‌పి సుమతి తదితరులు పాల్గొన్నారు.

ఆగని ఆన్‌లైన్ ఫోరెక్స్ మోసాలు

ఆరు నెలల వ్యవధిలో మరో కేటుగాళ్ల ముఠా పట్టివేత
గోల్‌మాల్‌ను గుర్తించలేకపోయిన కేంద్ర విజిలెన్స్ విభాగం

డి.మురళీధర్ అమర్‌నాథ్, హైదరాబాద్: మోసగాళ్ల ఆగడాలకు, గోల్‌మాల్ వ్యవహారాలకు అంతే లేకుండా పోతోంది. ఎక్కడ అవకాశం దొరికితే అ క్కడ మోసాలు చేస్తూ అందినంత దోచుకోవడమే ల క్ష్యంగా కేటుగాళ్లు రాటుదేలి పోయి ఏకంగా కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో పనిచేసే స్టాక్ ఎక్స్ఛేంజి, సెబిని తమకు అనుకూలంగా వాడుకుంటూ వేల కోట్ల రూపాయలను దండుకుంటున్న వైనం ఇప్పుడు దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. గత జూన్ నెలలో ఈ తరహా మోసాన్ని సైబరాబాద్ పోలీసులు తొలిసారి గా రట్టు చేయగా తాజాగా మరో మోసకారి ముఠాను కూడా కటకటాల్లో నెట్టారు. ఇప్పటి వరకు వెలుగు చూడని మోసం అప్పట్లో తొలిసారిగా వెలుగులోకి రాగా మోసగాళ్ల దెబ్బకు దేశ వ్యాప్తంగా షేర్ మార్కెట్‌లో వున్న కొన్ని వేల మంది ఐదు కోట్ల రూపాయలకు పైగా నిండా మునిగారు. తాజా స్కాంలో 20 వేల మంది షేర్ బ్రోకర్లు మూడు వేల కోట్ల రూపాయలు పోగొట్టుకుని లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయించారు.
ఈ గోల్‌మాల్ వ్యవహారంలో వేల మంది మోసపోవడం, కోట్ల రూపాయల ను మోసగాళ్లు కొల్లగొట్టడం పెద్ద విషయం కాకున్నా మోసగాళ్లకు కేంద్ర ప్రభుత్వ సంస్థ సెబిలో కొందరు సహకరించడం ఒక ఎత్తయితే స్టా క్ ఎక్స్ఛేంజ్ అధికారులు సైతం చూసిచూడనట్లు వదిలి వేయడం మరో ఎత్తు. కాగా ఇందులో జరిగిన నగదు లావాదేవీలలో ఎక్కువ శాతం హవాలా రూపంలో కొనసాగడం మరో ఎ త్తు. కేంద్ర ప్రభుత్వ పర్యవేక్షణలో కొనసాగే స్టాక్ ఎక్స్ఛేంజి, సెబి అధికారులు కొత్తరకం మోసాలకు దిగిన కేటుగాళ్లతో చేతులు కలపడం, వీరికి హవాలారాయుళ్లు సహకరించడం పోలీసులను షాక్‌కు గురిచేసింది. కాగా ఈ తరహా మోసాలపై నిఘా వుంచాల్సిన విజిలెన్స్ విభాగం కూడా గమనించ లేక పోవడం విశేషం.
దేశంలో సరికొత్త మోసానికి తెరలేచింది. ఆన్‌లైన్ ఫోరెక్స్ గోల్‌మాల్ వ్యవహారాలు ఇప్పుడు దేశ వ్యాప్తంగా హాట్ టాఫిక్‌గా మారింది. ఆన్‌లైన్ ఫోరెక్స్ పేరిట వెలుగు చూసిన ఈ స్కాం మొదట మహారాష్ట్రతో పాటు తెలుగు రాష్ట్రాల్లో కొనసాగగా తాజాగా మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ కేంద్రంగా మరో కుంభకోణం రట్టయ్యింది. ఈ స్కాంలు ఇంత హాట్ టాఫిక్‌గా మారడం వెనుక పెద్ద కథ వుందని చెప్పాలి. ఆన్‌లైన్ మోసాలకు అలవాటు పడ్డ మహారాష్ట్రకు చెందిన ఒక ముఠా స్టాక్ ఎక్స్ఛేంజిలో కీలక భూమిక వహించే ముంబాయికి చెందిన సెబి అధికారులతో దోస్తీ చేసి వారికి నజరానాలు సమర్పించి తెలివిగా దేశ వ్యాప్తంగా పేరొందిన, ముఖ్యమైన షేర్ బ్రోకర్ల వివరాలను సేకరించింది. ఇందుకుగానూ ఈ మోసగాళ్ల ముఠా తమకు సహకరించిన సెబి అధికారులకు ఒక్కో షేర్ బ్రోకర్ వివరాలు చెప్పినందుకు మూడు రూపాయల నుంచి ఐదు రూపాయల వరకు చెల్లించినట్లు పోలీసుల విచారణలో తేలింది. నిబంధనల ప్రకారం సెబి అధికారులు తమ వద్ద వున్న షేర్ బ్రోకర్ల వివరాలను ఇతరులను ఎట్టి పరిస్థితుల్లోనూ వెల్లడించకూడదు. ఇలా చేయడం నేరంగా పరిగణించబ డుతుంది.
కానీ ముంబాయికి చెందిన కొందరు సెబి అధికారులు నిబంధనలకు విరుద్ధంగా మోసగాళ్లు ఇచ్చే కొన్ని వేల రూపాయలకు కక్కుర్తిపడి తమ వద్ద రహస్యంగా వుండే ముఖ్యమైన, కీలకమైన షేర్ బ్రోకర్ల వివరాలను కేటుగాళ్లకు ఇచ్చేశారు. ఇక దీని తరువాత మోసగాళ్ల ముఠా దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు చెందిన షేర్ బ్రోకర్లను ఫోన్లు చేస్తూ తమది పలానా కంపెనీ అని, ఆన్‌లైన్ రంగంలో కొత్తగా వచ్చిందని, పెట్టుబడులు పెడితే పది శాతం నుంచి 25 శాతం వడ్డీతో సమానమైన లాభాలు వస్తాయని పదే పదే చెప్పేది. ఈ క్రమంలో ఊరుపేరులేని వెబ్‌సైట్లను ఆన్‌లైన్‌లో వుంచేది.
స్టాక్ బ్రోకర్లకు నమ్మకం కలిగేలా మొదట తమలోనే కొందరిచేత ఐదు లక్షల రూపాయల నుంచి పది లక్షల రూపాయలను పెట్టుబడులుగా ఆన్‌లైన్ బిజినెస్‌లో పెట్టించి వారికి దండిగా లాభాలు వచ్చినట్లు మోసగాళ్లు వెబ్‌సైట్‌లో వుంచేవారు. ప్రపంచ వ్యాప్తంగా తమకు అనేక వ్యాపారాలు వున్నాయని, ఎక్కడి వ్యాపారంలో అయినా పెట్టుబడులు పెట్టవచ్చని, పలానా చోట ఇప్పుడు పెట్టుబడులకు అను కూలంగా వున్నాయని మోసగాళ్లు తాము సంప్రదించే స్టాక్ బ్రోకర్లను నమ్మబలికే వారు. ఇందుకుగానూ తమ వద్ద వున్న స్టాక్ బ్రోకర్ల సెల్‌ఫోన్లకు గంపగుత్తగా మెసేజ్‌లు పంపుతారు. ఈ క్రమంలో తమకు సహకరించిన సెబి అధికారులతోనూ అప్పుడప్పుడు మాట్లాడించేవారు. ఇలా స్టాక్ బ్రోకర్లను మోసగాళ్లు అనేక రకాలుగా ప్రలోభ పరిచేవారు. ఇలా మాయమాటలతో నమ్మబలికే మోసగాళ్ల వలలో చిక్కుకున్న వేలాది మంది ఇప్పుడు లక్షలాది రూపాయలు పోగొట్టుకుని విల విలలాడుతున్నారు. అప్పట్లో మహారాష్ట్ర కేంద్రంగా వెలుగు చూసిన ఫోరెక్స్ మోసం ఇప్పుడు ఇండోర్ కేంద్రంగా రట్టయ్యింది. ఇండోర్‌లోని హైబ్రో మార్కెట్ రిసర్చ్ ఇన్‌వెస్ట్‌మెంట్ అడ్వైజ్ ప్రైవేట్ లిమిటెడ్, (వేస్2 క్యాపిటల్ కాం), ది ఇక్విటాం ఫైనాన్సియల్ రీసర్చ్ ప్రైవేట్ లిమిటెడ్ (దిఇక్విటాం.కాం), ట్రేడ్ బిజ్ రిసర్చ్ (ట్రేడ్ బిజ్ ఇండియా కాం), సఫల్ రిసర్చ్ (సఫల్ రిసర్చ్ కాం) అనే సంస్థలను స్వప్నిల్ ప్రజాపతి, అఖిలేష్ రఘువంశీ, సంతోష్ సింగ్, సాగర్ సాహు అనే వ్యక్తులు నిర్వహిస్తూ ఈ తరహా మోసాలు చేయసాగారు. తెలివిగా షేర్ మార్కెట్లో డి మ్యాట్ ఖాతాలున్న వారికి ఫోన్‌లు చేసి షేర్ మార్కెట్‌లో పెట్టుబడులపై ఉచిత సలహాలు ఇచ్చి వారి నుంచి డబ్బులు లాగే వారు. షేర్ మార్కెట్‌పై తమకు మంచి పరిజ్ఞానం వుందని నమ్మించి కొన్ని రోజుల పాటు లాభాలు వచ్చేలా చేసి ఆనక నిండా ముంచారు. సైబరాబాద్‌లోని కొందరు బాధితులు చేసిన ఫిర్యాదుపై స్పందించిన పోలీసులు ఈ నలుగురిని అరెస్టు చేశారు. ఈ ముఠా దేశ వ్యాప్తంగా 20 వేల మందికి టోకరా, మూడు వేల కోట్ల రూపాయల లూటీ చేసిందని పోలీసులు చెబుతున్నారు.

మోసం సాగేతీరు ఎలా ఉంటుందంటే..?

ఇక కేటుగాళ్ల మోసం ఎలా వుంటుందనే విషయాన్ని ఒకసారి పరిశీలిస్తే అనేక సంచలన విషయాలు వెలుగు చూడసాగాయి. మొదట మోసగాళ్ల మాటలను నమ్మి లక్ష రూపాయలను పెట్టుబడిగా పెట్టిన స్టాక్ బ్రోకర్లకు నెల తిరక్కుండానే పది వేల రూపాయల నుంచి పాతిక వేల రూపాయల వరకు లాభాలు చూపించే వారు. దీంతో మోసగాళ్ల మాటలు నిజమని నమ్మే చాలా మంది స్టాక్ బ్రోకర్లు ఐదు లక్షల రూపాయల నుంచి పది లక్షల రూపాయల వరకు పెట్టుబడులు పెట్టే వారు. ఇక పెట్టుబడుల స్వీకరణ సమయంలో స్టాక్ బ్రోకర్లు బ్యాంకుల ద్వారా లావాదేవీలు జరపకుండా మోసగాళ్లు జాగ్రత్త పడ్డతీరు పోలీసులను సైతం ఔరా అనిపించింది. పెట్టుబడుల స్వీకరణలో మెజారిటీ లావాదేవీలంతా హవాలా రూపంలోనే జరిగేవి. ఇదే తమ అభిమతమని మోసగాళ్లు నమ్మించే వారు. లాభాలు పది శాతం నుంచి 25 శాతం వరకు వస్తే దీనిపై ఐటి శాఖ, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాలు దాడులు చేసే ప్రమాదం వుందని భయపెట్టేవారు. ఇలా స్టాక్ బ్రోకర్లను అనేక రకాల ప్రలోభాలు, ఒత్తిళ్లకు గురిచేసి వారి నుంచి లక్ష లాది రూపాయలను తీసుకునే మోసగాళ్లు దీని తరువాత నెల రోజుల పాటు వారితో సంప్రదింపులు జరిపే వారు. మీ పెట్టుబడులకు రెండు మూడు రోజుల్లో 15 శాతం లాభాలు వస్తున్నాయి...20 శాతం లాభాలు ఇస్తునాం...చూడండి అంటూ ఊరిస్తూ చివరకు ఫోను ్లు సిచాఫ్ చేసేవారు. ఇలా మహారాష్ట్ర, ఇండోర్‌కు చెందిన ముఠాలు దేశ వ్యాప్తంగా 50 వేల మందిని నిలువునా ముంచి వారి వద్ద నుంచి ఎని మిది కోట్ల రూపాయలను దండుకుని బిచాణా ఎత్తివేసింది. ఇప్పటి వరకు ఈ తరహా మోసకారి ముఠాలను దేశంలో తొలిసారిగా సైబరాబాద్ పోలీసులు పట్టు కోవడం గమనార్హం. ఇటువంటివి ఎన్ని ముఠాలున్నాయనే అంశంపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

సెబి, స్టాక్‌ఎక్స్ఛేంజిల పాత్రపై చర్యలు శూన్యం

ఇదిలావుండగా ఈ గోల్‌మాల్‌లో సెబి, స్టాక్ ఎక్స్ఛేంజి అధికారుల పాత్ర వెలుగు చూసినా దీనిపై కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంపై విమర్శలు రాసాగాయి. మోసగాళ్లకు స్టాక్ బ్రోకర్ల వివరాలను ఇవ్వడం నేరమని ఈ కేసును విచారిస్తున్న సైబరాబాద్ పోలీసులు చెబుతున్నారు. అయితే కేంద్ర విజిలెన్స్‌వి భాగం ఈ విషయంలో ఇప్పటి వరకు గప్‌చిప్‌గా వుండడం గమనార్హం. గత జూన్ నెలలో తొలిసారిగా ఈ తరహా మోసం వెలుగు చూసినపుడే కేంద్రం రంగం లో దిగివుంటే ఇండోర్ ముఠా అరాచకాలు సాగివుండేవి కాదనడంలో ఎలాంటి సందేహం లేదు. మోసగాళ్లకు సర్కారీ విభాగాల అధికారులు సహకరించడం త మను ఆశ్చర్యానికి గురిచేసిందని ఈ కేసును విచారిస్తున్న సైబరాబాద్ పోలీసులంటున్నారు. ఇదే సమయంలో మోసగాళ్లు తమ ఆన్‌లైన్ మోసాలలో తొలిసారిగా హవాలా రూపంలో పెట్టుబడుల రూపంలో డబ్బులు వసూలు చేయడం కూడా సంచలన అంశంగా పోలీసులు చెబుతున్నారు.

నేటి నుండి రెండు రోజుల సమ్మె

స్తంభింపనున్న రవాణా ● బ్యాంకుల మూత

హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త : కేంద్రప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై ఈనెల 8, 9 తేదీల్లో రెండు రోజుల పాటు దేశవ్యాప్త సార్వత్రిక సమె ్మ జరుగనుంది. ఇందులోభాగంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో సమ్మెను జయప్రదం చేసేందుకు కార్మిక సంఘాలు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశాయి. ఈ సమ్మెలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, కార్మికులు, ఆర్టీసీ, విద్యుత్, టెలికం, రైల్వే, ఆటో, బ్యాంకు, పోస్టల్ తదితర విభాగాలకు చెందిన వారు పాల్గొంటారు. ప్రధానంగా కార్మిక వర్గానికి సంబంధించిన అపరిష్కృతంగా ఉన్న 12 డిమాండ్ల సాధన కోసం దేశవ్యాప్త సమ్మె జరుగుతోంది. కార్మికులకు కనీస వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, రక్షణ, రైల్వే, బ్యాంకు, బీమా తదితర రంగాల్లో ఎఫ్‌డీఐలను అనుమించరాదని తదితర డిమాండ్లతో సమ్మె చేస్తున్నారు. దేశవ్యాప్తంగా 10 కార్మిక సంఘాలు ఇదే తేదీల్లో చేస్తున్న సమ్మెకు తామూ సంఘీభావం తెలుపుతున్నట్లు భారతీయ బ్యాంకు సంఘానికి (ఐబీఏ) అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘం (ఏఐబీఈఏ), బ్యాంకు ఉద్యోగుల భారతీయ సంఘం ఇప్పటికే ప్రకటించి ఆమేరకు సమ్మె ఏరా ్పట్లు చేస్తున్నాయి. అలాగే కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా సమ్మెలో తాము కూడా పాల్గొంటున్నట్లు తెలంగాణ ఆర్టీసీ, ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీలు వెల్లడించాయి. దీనికి సంబంధించి ఇప్పటికే రెండు రాష్ట్రాల ఆర్టీసీ యాజమాన్యాలకు సమ్మె నోటీసులు ఇచ్చాయి.

కేంద్రప్రభుత్వం ఎంఏ యాక్ట్ సవరణ బిల్లుతో కార్మికుల నడ్డి విరిచే ప్రయత్నాలు చేస్తోందని ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలు తెలిపారు. ఈ చర్యను కచ్చితంగా అడ్డుకుని తీరతామని స్పష్టం చేశారు. డీజిల్ ధర పెంపుతో ఆర్టీసీలు తీవ్రంగా నష్టపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వీటన్నిటి దృష్ట్యా తాము కూడా రెండు రోజుల సమ్మెలో పాల్గొంటున్నామని తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో జరిగే సమ్మెలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, టీచర్స్ అండ్ వర్కర్స్ జేఏసి పాల్గొంటోంది. ఈమేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సమ్మె నోటీసులు కూడా ఇచ్చాయి. ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, రెగ్యులర్ ఉద్యోగులకు చెల్లిస్తున్న విధంగానే వీరికి వేతనాలు పెంచాలని, ఇతర సౌకర్యాలు కల్పించాలనేదే తమ ప్రధాన డిమాండ్‌గా వెల్లడించారు. అలాగే మహిళలకు 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు, డిఎ, హెల్త్ కార్డులు, బస్ పాస్‌లు, ఉద్యోగ భద్రత కల్పించాలి. విధి నిర్వహణలో మరణించిన ఉద్యోగి కుటుంబంలో ఒకరికి ఉపాధి కల్పించడంతోపాటు 20 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియో చెల్లించాలన్నారు. అంతేకాకుండా పదకొండవ పిఆర్‌సిని ప్రారభ తేదీ నుండి వర్తింప చేయాలని, రెగ్యులర్ ఉద్యోగులతోపాటు, ఐఆర్ చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు.

నేడు, రేపు ఆర్టీసి బస్సులు.. ఆటోలు, క్యాబ్‌లు బంద్

కేంద్ర ట్రేడ్ యూనియన్ల పిలుపు మేరకు మంగళ, బుధవారాలు దేశమంతా కేంద్ర ప్రభుత్వ ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా 2 రోజులు సమ్మె జరుగనుంది. దీనిలో భాగంగా రాష్ట్రంలోని రవాణా రంగ కార్మికులు కూడా ఆ సమ్మెలో పాల్గొంటున్నారు. తెలంగాణ ఆర్టీసీకి సంబంధించి అన్ని కార్మిక సంఘాలు సమ్మెలో పాల్గొంటున్నాయి. అలాగూ కేంద్ర ప్రభుత్వం తీసుకొను ్తన్న మోటార్ వాహనాల సవరణ బిలు -2018ని నిరసిస్తూ మంగళవారం తెలంగాణ వ్యాప్తంగా ఆటోలు..క్యాబ్‌లు బంద్ పాటించనున్నాయి. దీంతో ఆటోలు, క్యాబ్‌లపై ఆధారపడి ప్రయాణించేవారికి ఇబ్బంది కానుంది.

మోటార్ వాహనాల బిల్లును కేంద్రంపై బలంతంగా రద్దుతోందని కార్మిక సంఘాల నాయకులు తెలిపారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఆటో, క్యాబ్‌ల బంద్ పాటించడంతోపాటు..బుధవారం నిరసన కార్యక్రమాలు చేపడుతామని ఆయా సంఘాల నాయకులు ప్రకటించారు. ఈ బిల్లును ఎన్డీయే ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్ల కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు ఫైనాన్షియర్ల దోపిడిని అరికట్టాలని కోరారు.

మానుకోట సాయికి అమెరికాలో శస్త్ర చికిత్స



మానుకోటలో సాయి కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్ (ఇన్‌సెట్) అమెరికా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సాయికృష్ణ

● కాపాడేందుకు వైద్యనిపుణుల బృందం కృషి
● 2.50 లక్షల డాలర్లు ఖర్చు అవుతుందని అంచనా
● కొనసాగుతున్న ప్రత్యేక పూజలు, ప్రార్థనలు

ప్రభాతవార్త ప్రతినిధి - వరంగల్: అమెరికాలోని మిచిగాన్ రాష్ట్రంలో దుండగుల కాల్పులకు గాయపడి అపస్మారక స్థితిలో చికిత్స పొందుతున్న పూస సాయికృష్ణ అత్యవసర శస్త్ర చికిత్సలు కొనసాగుతున్నాయి. వైద్య బీమా లేకపోవడంతో 2.50 లక్షల డాలర్లు ఖర్చు అవుతుం దని వైద్య బృందం అంచనా వేయడంతో ఆ దిశలో కదిలిన మిత్ర బృందానికి తోడ్పాటు నందిస్తూ ఒకే రోజున భారీ స్థాయిలో భిన్న వర్గాలు విరాళాలు అందించడం విశేషం. మరోపక్క సాయికృష్ణను కాపాడాంటూ ప్రత్యేక పూజలు, ప్రార్థనలను కొనసాగు తున్నాయి. తెలంగాణలోని మహబూబాబాద్‌లో ఆయన కుటుంబాన్ని పరామర్శి స్తున్న వారి సంఖ్య పెరుగుతోంది.

ఉన్నత చదువు కోసం అమెరికా వెళ్లిన సాయికృష్ణ అక్కడి లారెన్స్ టెక్ యూనివర్సిటీలో ఎంఎస్ పూర్తి చేసుకుని ఆకస్మికంగా దుండగుల చేతిలో కాల్పులకు గురై గాయపడిన విషయం విదితమే. ఈ సమాచారం ఆయన కుటుంబ సభ్యులను తల్లడిల్లేలా చేసింది. విషమంగా ఉన్న ఆయనకు శస్త్ర చికిత్సలు చేస్తున్న వైద్య బృందం నిర్ధేశించిన వ్యయాన్ని భరించేందుకు ముందుకు వచ్చిన వందలాది మంది దాతలు తమ వంతు సహాయంగా ఆన్‌లైన్‌లో డాలర్లు పంపారు.

సాయికృష్ణ మిత్ర బృందం రూపొందించిన సైట్‌లో ప్రత్యేకంగా చేసిన విజ్ఞప్తికి దేశ విదేశాల ప్రజలు పంపిన స్వల్ప విరాళాలే సోమవారం వరకు 2.50 లక్షల డాలర్లకు చేరుకోవడం ప్రతి ఒక్కరి దాతృత్వాన్ని స్పష్టం చేసో ్తంది. 7 వేల మంది వరకు ఇలా విరాళాలు పంపిన వారు అందులో ఉండడం విశేషం. ఇదే సందర్భంలో సాయికృష్ణ కుటుంబ సభ్యులు అమెరికా వెళ్లేందుకు తమ వంతు యత్నాలను ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ సోమవారం మానుకోటలో ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ ఘటనపై సీఎం కేసీఆర్‌కు సమాచారం అందించామని.. అన్ని విధాల ప్రభుత్వపరంగా తోడ్పాటు నందిస్తామని హామీ ఇచ్చారు.

ఆంగ్లో ఇండియన్ నామినేటెడ్ సభ్యుడిగా స్టీఫెన్‌సన్

● ఎన్నికల ప్రధానాధికారి రజత్‌కుమార్‌కు అభినందన
● 17న అసెంబ్లీ, 19న మండలి సమావేశాలకు గవర్నర్ నోటిఫికేషన్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి / హైదరాబాద్,జనవరి7: తెలంగాణలో గంగా జమునా తహజీబ్‌ను కొనసాగించడానికి ప్రభుత్వం అసెంబ్లీకి సంబంధించిన వ్యవ హారాల్లో నిర్ణయాలు తీసుకుంది. ప్రొటెమ్ స్పీకర్‌గా ముస్లిం వర్గానికి చెందిన ముంతాజ్ అహ్మద్ ఖాన్‌ను ఎంపిక చేయడం తో పాటు అసెంబ్లీ నామినేటెడ్ సభ్యుడిగా క్రిస్టియన్ మతానికి చెందిన ఆంగ్లో ఇండియన్ ఎల్విస్ స్టీ ్ఫెన్ సన్‌ను నియమించాలని నిర్ణయం తీసుకుంది. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం టీఆర్‌ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అధ్యక్షతన ప్రగతి భవన్‌లో సోమవారం జరిగింది.

ఈ సమావేశంలో హోమ్ శాఖ మంత్రి మహమూద్ అలీ, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వేదాంతం నరసింహాచార్యులు, ప్రభుత ్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్‌కె జోషి, ఇతర సంబంధిత అధిఆకరులు కూడా పాల్గొన్నారు. చరిత్రలో గతంలో ఎన్నడూ లేనివిధంగా ఇతర సభ్యులతోపాటుగానే ప్రమాణ స్వీకారం చేయడానికి వీలుగా అసెంబ్లీలో నామినేటెడ్ సభ్యుడి నియామకం జరపాలని ఈ సమావేశంలో తీర్మానం చేశారు. సాధారణంగా నామినేటెడ్ సభ్యుడి నియామకంలో జాప్యం జరుగుతుంది. దీనివల్ల నామినేటెడ్ మెంబర్ ఇతర సభ్యులతో కలిసి ప్రమాణ స్వీకారం చేయడం సాధ్యపడదు. ఫలితంగా విలువైన పదవీ కాలాన్ని కోల్పోతారు. ఈ సమస్యను నివారించ డానికి తెలంగాణ ప్రభుత్వం తన మొదటి కేబినెట్ సమావేశంలోనే అసెంబ్లీలో నామినేటెడ్ సభ్యుడి నియామకానికి నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించి గవర్నర్‌కు ప్రతిపాదనలు పంపింది.

గవర్నర్ ఆమోదం తెలిపిన వెంటనే గెజిట్ విడుదల అవుతుంది. చట్టసభల్లో ఆంగ్లో ఇండి యన్ల ప్రాతినిధ్యం ఉండాలనే రాజ్యాంగ నిబంధన మేరకు తెలంగాణ అసెంబ్లీలో ఈ నియామకానికి ప్రభుత్వం చర్యలు తీసు కుంది.

2018 డిసెంబర్ నెలలో తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలను అత్యంత ప్రశాంతంగా విజయవంతంగా నిర్వహించినందుకు భారత ఎన్నికల సంఘాన్ని మంత్రివర్గ సమావేశం అభినందించింది. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి డాక్టర్ రజత్ కుమార్‌ను, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగాన్ని కూడా కేబినెట్ ప్రత్యేకంగా అభినందించింది. సభ్యులకు రాజ్యాంగం, అసెంబ్లీ నిబంధనల ప్రతులు తెలంగాణ అసెంబ్లీకి ఎన్నికైన శాసన సభ్యులకు భారత రాజ్యాంగం ప్రతులను, తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో అసెంబ్లీకి సంబంధించిన వివిధ నిబంధనల పుస్తకాలను, బుక్‌లెట్లను, ఇతర సమాచారాన్ని అంది వ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి సంబంధించిన ప్రతులను అసెంబ్లీ కార్యదర్శి నర్సింహాచార్యులు ప్రగతి భవన్‌లో ముఖ్య మంత్రికి చూపించారు.

కాగా, ముందస్తు అసెంబ్లీ ఎన్నికల్లో అద్భుత విజయం సాధించి రెండోసారి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కెసిఆర్ అసెంబ్లీ నిర్వహణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ మేరకు ఈనెల 17 నుంచి తొలి అసెంబ్లీ సభా సమావేశాల నిర్వహణకు గవర్నర్ నరసింహన్ సమనింగ్ నోటిఫికేషన్లు సోమవారం సాయంత్రం జారీ చేశారు. అసెంబ్లీ సమావేశం తొలి రోజు ఉదయం 11-30 గంటలకు ప్రారంభమవుతుందని ఆ నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. అదే విధంగా 19వ తేదీ నుంచి శాసన మండలి సమావేశాల నిర్వహణకు మరో సమనింగ్ నోటిఫికేషన్ జారీ చేశారు. శాసన మండలి సమావేశం తొలిరోజు ఉదయం 11=30 గంటలకు ప్రారంభమవుతుందని ఆ నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు.

ఈనెల 19న ఉభయ సభల సభ్యులను ఉద్దేశించి గవర్నర్ నరసింహన్ ప్రసంగిస్తారు. 20న గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ ఉంటుంది.

'పవన్‌కళ్యాణ్‌ను రాజకీయంగా వాడుకున్నారు'

హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త: సినిమా పరిశ్రమలో కొణిదెల, నందమూరి కుటుంబాల మధ్య మాటల యుద్ధం ముదురుతుంది. ఒకరికొకరు కత్తులు దూసుకుంటున్నారు. సోషల్ మీడియాలో నాగబాబు మరోసారి కౌంటర్ ఇచ్చారు. నందమూరి ఫ్యామిటీ వాళ్లే సూపర్ స్టార్లా? సినిమా పరిశ్రమలో మరే స్టార్లు లేరా అంటూ నిప్పులు చెరిగారు.

టిడిపి గెలిపించిన జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఎవరో బాలయ్యకు తెలియదా అంటూ ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్‌ను రాజకీయంగా టిడిపి వాడుకుని ఇప్పుడు పవన్ ఎవరో తెలియదు అనడం మమ్మల్ని ఎంతగానో బాధించిందంటూ నాగబాబు ఆవేదన వ్యక్తం చేశారు. బాలయ్య ఎవరో నాకు తెలియదు అంటే రాద్ధాంతం చేస్తున్న నందమూరి అభి మానులు గతంలో బాలయ్య కామెంట్లకు ఏం సమాధానం చెప్తారన్నారు.



ఆర్డినెన్స్ పత్రులను చించి నిరసన తెలుపుతున్న బిసి నాయకులు. చిత్రంలో జాజుల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

బిసిలకు న్యాయం చేయకపోతే మూల్యం తప్పదు: జాజుల

సైఫాబాద్, జనవరి 7 ప్రభాతవార్త: గ్రామ పంచాయితీరాజ్ ఎన్నికల్లో బిసిల రిజర్వేషన్‌ల శాతాన్ని 34 శాతం నుంచి 22 తగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా అనేక మంది బిసిలు సోమవారం బషీర్‌బాగ్‌లోని డా. బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం ఎదుట ఆర్డినెన్స్ ప్రతులను చిత్తు, చిత్తుగా చించివేసి తీవ్రంగా నిరసన వ్యక్తం చేశారు. ఆర్డినెన్స్‌ను వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గాల కేంద్రాలలో ఆర్డినెన్స్‌ల పత్రులు దగ్ధం కార్యక్రమంలో భాగంగా నేడు ఈ ఆందోళన కార్యక్రమాన్ని బిసిలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ చరిత్రలో తొలిసారిగా గ్రామ పంచాయితీ ఎన్నికల్లో బిసిల రిజర్వేషన్‌లను తగ్గిస్తూ ఎన్నికలు జరుగుతున్నాయని, నేడు నామినేషన్ల ఘట్టం ప్రారంభమైందని, ఈ రోజు బిసిలకు చికటి రోజని ఆవేదన వ్యక్తం చేశారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో బిసిల ఓట్లతో గద్దెనెక్కిన ముఖ్యమంత్రి కెసిఆర్ గ్రామ పంచాయితీ ఎన్నికల్లో బిసిల రిజ్వేషన్‌ల శాతాన్ని తగ్గిస్తూ వెన్నుపోటు పోడిచారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా కెసిఆర్ అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్ళి ప్రధాన మంత్రిపైన వత్తిడి తీసుకువచ్చి పార్లమెంట్‌లో బిల్లు పెట్టించాలని, అలాగే సుప్రీంకోర్టులో రివ్యూ ఫిటిషన్ దాఖలు చేసి, సినీయర్ న్యాయవాదులను నియమించి కోర్టులో వాదనలు వినిపించేందుకు క ృషి చేయాలని, అన్ని బిసి సంఘాలతో చర్చలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామ పంచాయితీ ఎన్నికల్లో సర్పంచ్‌లుగా కూడా కాలేకపోతున్నామని బిసిలు రాష్ట్ర వ్యాప్తంగా తీవ్రమైన ఆందోళనతో ఉన్నారని, రానున్న ఎంపిటిసి, జెడ్‌పిటిసి, మున్సిపల్ ఎన్నికల్లోనైనా న్యాయం చేసేందుకు ప్రభుత్వం క ృషి చేయాలని, లేని పక్షంలో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు. టిఆర్‌ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ గ్రామపంచాయితీ ఎన్నికలన్నీ ఏకగ్రీవం కావాలని ప్రకటించారని, ఆదే మాట ప్రకారం జనాభా దామాషా ప్రకారం ఉన్న బిసిలు ఏకగ్రీవంగా నిలవాలని కెటిఆర్ అంటే తాము ఆహ్వానించేవారమని, జనరల్ స్థానాల్లో బిసిలను పోటికి నిలబెట్టి గెలిపించుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిసి నేతలు భాగ్యలక్ష్మి, విక్రమ్‌గౌడ్, శ్యాం కుర్మ, రాజేష్‌గౌడ్, భాస్కర్, నాగరాజు, ఎం.రాజేందర్, వరికుప్పల మధు తదితరులు పాల్గొన్నారు.

నుమాయిష్‌లో తెలంగాణ అటవీశాఖ స్టాల్

హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త: తెలంగాణ అటవీ శాఖ నుమాయిష్‌లో స్టాల్‌ను ప్రారంభించింది. ప్రధాన అటవీ సంరక్షణ అధికారి పి.కె.ఝా ఇతర అధికారులతో కలిసి ప్రదర్శనను ప్రారంభించారు. పెద్దలకు పర్యావరణ పరిరక్షణ, ప్రకృతి ప్రాధాన్యతను గుర్తుచేయడం, పిల్లలకు అటవీశాఖ నుమాయిష్‌లో స్టాల్‌ను ప్రారంభించింది. ప్రధాన అటవీ సంరక్షణ అధికారి పి.కె.ఝా ఇతర అధికారులతో కలిసి ప్రదర్శనను ప్రారంభించారు. పెద్దలకు పర్యావరణ పరిరక్షణ, ప్రకృతి ప్రాధాన్యతను గుర్తు చేయటం, పిల్లలకు అటవీ జంతులవులపై అవగాహన కలిగించేలా హరితం, శివం, సుందర ం నినాదంతో ఏర్పాటు చేశారు. ఈ సారి అటవీ శాఖ స్టాల్‌ను తీర్చిదిద్దారు. గత కొన్ని సంవత్సరాలుగా అటవీశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ కార్యక్రమాలను ఇందులో ఏర్పాటు చేశారు. తెలంగాణాకు హరితహారం, స్కూల్ ఎ ి ల్లలకు ప్రాధాన్యత, వన దర్శిని కార్యక్రమం, తెలంగాణలో ఎకో టూరిజం స్పాట్లు వాటి వివరాలు, పట్టణ ప్రాంతాల కోసం అభివృద్ధి చేస్తున్న అర్బన్ ఫారెస్టు, అడవులు, జంతుజాలం రక్షణకు తీసుకుంటున్న చర్యలు-గడ్డి క్షేత్రాల పెంపకం, ఈ యేడాదిని కూడా అగ్ని ప్రమాదాలు లేని సంవత్సరంగా పాటించడం లాంటి పలు అంశాలను ఏర్పాటు చేశారు. అటవీశాఖ ద్వారా చేపట్టిన పథకాలు, కార్యక్రమాలు ఆరోగ్య, అభివృద్ధి తెలంగాణాలో భాగస్వామ్యం అవుతు న్నాయని, ఇందుకు అటవీశాఖ అధికా రులు, సిబ్బంది గర్వపడుతు న్నారని ప్రధాన అటవీ సంరక్షణ అధికారి పి.కె.ఝా ఈ సందర్భంగా వెల్లడించారు.

ఓటు బ్యాంకు రాజకీయాలకే ఇబిసిలకు రిజర్వేషన్లు: ఆర్.కృష్ణయ్య

హైదరాబాద్, జనవరి 7 ప్రభాతవార్త : అగ్రవర్ణాల్లో ఆర్థికంగా వెనుకబడిన వారికి 10% రిజర్వేషన్ కల్పిసూ ్త కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య తప్పుపట్టారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రిజర్వేషన్ల మూల సిద్దాంతానికి విరుద్దంగా ఉందన్నారు. అగ్రవర్ణాల్లోని పేదలు రిజర్వేషన్లు అడగటం లేదని, వారిని ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లేలా ప్రభుత్వం ప్రయత్నించాలని సూచించారు. పేదరిక నిర్మూలనకు రిజర్వేషన్లు ప్రాతిపదికన కాదన్నారు. ఓటు బా ్యంకు రాజకీయం కోసమే కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని ఆయన ఆరోపించారు. అగ్రవర్ణాల్లోని ఆర్థికంగా వెనుకబడిన వారికి రిజర్వేషన్లు కల్పించడం వల్ల ఓపెన్ కేటగిరిలో వెనకబడిన వర్గాలకు అన్యాయం జరిగే అవకాశం ఉందని ఆర్.కృష్ణయ్య అభిప్రాయ పడ్డారు.

అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్లు చారిత్రాత్మక నిర్ణయం: ఇబిసి నేత రవీందర్‌రెడ్డి

అగ్రవర్ణ పేదలకు 10% రిజర్వేషన్లు కల్పించాలని ప్రధానమంత్రి నరేంద్రమోడి తీసుకున్న నిర్ణయం చరిత్రలో నిలుస్తుందని ఇబిసి జాతీయ అధ్యక్షులు వల్లపురెడ్డి రవీందర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తాము 20 ఏళ్లుగా చేస్తున్న పోరాటం ఫలించందని కేంద్ర క్యాబినెట్ ఇబిసి రిజర్వేషన్లు ఆమోదించినందున ఇందుకు సంబంధించి చట్ట సవరణకు పార్లమెంటులో ప్రవేశపెట్టే బిల్లుకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇబిసిలకు రిజర్వేషన్లు కల్పించాలని 2008లోనే ఎస్‌ఆర్ సిన్హా కమిషన్ కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసిందని వాటిని ప్రభుత్వాలు ఇప్పటివరకు తొక్కిపెట్టారని రవీందర్‌రెడ్డి ఆరోపించారు. 70 ఏళ్ల స్వాతంత్ర్యం తరావ్త అగ్రవర్ణపేదలను ఆదుకోవాలనే ఆలోచన ప్రభుత్వాలకు రావటం గమనార్హమన్నారు. ఇబిసిల సంక్షేమం కొరకు 10% రిజర్వేన్లతోపాటు ఇబిసి కార్పొరేషన్, ఇబిసి కమిషన్, ఇబిసి మంత్రిత్వ శాఖ మిగిలిన వర్గాలకు కలిస్తున్న అన్ని సంక్షేమ పథకాలను ఇబిసిలకు వర్తింప జేయాలని రవీందర్‌రెడ్డి డిమాండ్ చేశారు.

ఆర్థికపరమైన రిజర్వేషన్లు రాజ్యాంగం అనుమతించదు: ఓవైసి

ఇబిసి రిజర్వేషన్లను ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసి తప్పుపట్టారు. ఆర్థికపరమైన రిజర్వేషన్లు రాజ్యాంగం అనుమతించదన్నారు. పేదరికాన్ని నిర్మూలించేందుకు అనేక పథకాలు తేవొచ్చాని సూచించారు. దళితులకు సామాజిక న్యాయం కోసమే రిజర్వేషన్లు కల్పించారన్నారు. దేశంలో ఇప్పటి వరకు 49.5% రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయని, ఎస్సీలకు 15%, ఎస్టీలకు 7.5%, ఓబిసిలకు 27% రిజరే ్వషన్లు అమలు అవుతోందన్నారు. ఇబిసిలకు 10% పెంపుతో రిజర్వేషన్లు 59.5 చేరనుందని..దీనికి రాజా ్యంగం అనుమతించదన్నారు.

పది శాతం రిజర్వేషన్‌లు చారిత్రాత్మకం: జి.కరుణాకర్‌రెడ్డి

సైఫాబాద్, జనవరి 7 ప్రభాతవార్త: అగ్రవర్ణాలలోని పేదలకు విదా , ఉద్యోగ రంగాలలో పది శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వం భావించడం చారిత్రాత్మకమైన నిర్ణయమని ఓసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జి.కరుణాకర్‌రెడ్డి చెప్పారు. గత రెండున్నర దశాబ్ధాలుగా వివిధ రాష్ట్రాలలో రిజర్వేషన్లపై అగ్రవర్ణ పేదల కోసం తమ సంఘం ఆధ్వర్యంలో ఆనేక ఉద్యమాలు నిర్వహించడం జరిగిందని, ఈ నేపథ్యంలో ప్రభుత్వం నుంచి ప్రకటన రావడం హార్షించదగ్గ పరిణామమని సోమవారం నాడిక్కడ పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

సామాజిక వివక్ష అంతరించి ఆర్థిక వివక్ష కొనసాగుతున్న నేపథ్యంలో ఆర్థిక వెనుకబాటు ప్రతిపదికన రిజర్వేషన్లు కల్పించవలసిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. గత 68 సంవత్సరాల నుంచి అమలు జరుగుతున ్న కుల, మత ప్రాతిపదికన రిజర్వేషన్ల వల్ల అగ్రవర్ణాలుగా పిలువబడుతున్న నిరుపేద ఓసిలు ఆనేక ఇబ్బందులతో అన్ని రంగాలలో దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్లకు ప్రభుత్వం రాజ్యాంగ సవరణకు ప్రయత్నించడాని కి అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలపాలని, ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడి వ్యతిరేకిస్తే సహించేది లేదని జి.కరుణాకర్‌రెడ్డి హెచ్చరించారు. గత 15 సంవత్సరాల నుంచి యుపిఎ, ఎన్‌డిఎ ప్రభుత్వాలు అగ్రవర్ణ పేదలను ఓబిసి జాబితాలో చేర్చాలన్న మేజర్ జనరల్ సిన్హా కమిటి నివేదికను కూడా తక్షణమే పార్లమెంట్‌లో చర్చించాలని డిమాండ్ చేశారు. నిరుపేద ఓసిలకు రిజర్వేషన్లు కల్పించే రాజ్యాంగ సవరణకు సుప్రీంకోర్టు తిరస్కరించకుండా న్యాయ నిపుణులతో సమీక్షించాలని, కేవలం ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాజకీయ కోణంలో కాకుండా అమలు చేసే విధంగా ప్రయత్నించాలని ఆయన కోరారు.

కేంద్ర నిర్ణయంతో కెసిఆర్‌కు కనువిప్పు కలగాలి: లక్ష్మణ్

హైదరాబాద్, జనవరి 7 ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం ఈబిసిల కోసం తీసుకున్న నిర్ణయంతోనైనా రాష్ట్రంలో ఉన్న టిఆర్‌ఎస్ పార్టీకి..సిఎం కేసిఆర్‌కు కనువిప్పు కలగాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా.కె. లక్ష ్మణ్ కోరారు. పంచాయతీ ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లను కుదించి బిసిలకు కేసిఆర్ తీరని అన్యాయం చేశారని ఆయన మండిపడ్డారు. బిసి రిజర్వేషన్లను ఆదరాబాదరగా కుదిస్తూ ఆర్డినెన్స్ తీసుకురాకున్నట్లుయితే బిసిలకు న్యాయం జరిగేదన్నారు. యధావిధిగా 34% రిజర్వేషన్లు కొనసాగేలా సిఎం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అగ్రవర్ణాలతో ఆర్థికంగా వెనుకబడిన 10% రిజర్వేషణ్లు కల్పిస్తూ కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడంపై హార్షం వ్యక్తం చేస్తూ..అగ్రవర్ణ పేదలకు విద్య, ఉద్యోగాల్లో 10% రిజర్వేషన్లు కల్పించడం వల్ల అందరికీ సమాన అవకాశాలు కలుగుతాయన్నారు. గతంలో ఎన్డీఏ నేతృత్వలంలోని బిజెపి ప్రభుత్వం ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయ్ ఆర్థికంగా వెనుకబడిన వర్గాల కోసం కమిషన్ చేసిందన్నారు. తర్వాత ఏర్పడిన కా ంగ్రెస్ నేతృత్వంలోని యూపిఏ ప్రభుత్వం కమిషను పరిశీలించకుండా పక్కన పెట్టిందన్నారు. ఈబిసి రిజర్వేషన్‌ను 10% పెంచడం ద్వారా రిజర్వేషన్ల శాతం పెరగనుందన్నారు. సుప్రీంకోర్టు ఇటీవల 50% మించకుండా రిజర్వేషన్లు అమలు చేయాలని ఇచ్చిన తీర్పు నేపథ్యంలో ఈ రిజర్వేషన్ల పెంపు ద్వారా రాజా ్యంగ సవరణకు అవకాశం ఏర్పడిందని లక్ష ్మన్ పేర్కొన్నారు. అగ్రవర్ణాల్లోని పేదలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత నరేంద్రమోడీకి దక్కుతుందని లక్ష్మణ్ కొనియాడారు. మోడీ ప్రభుత్వం అన్ని సామాజికవర్గాలకు న్యాయం చేస్తుందన్నారు. సామాజిక న్యాయం కేవలం బిజెపితోనే సాధ్యమవుతుందనడానికి ఇదొక నిదర్శమన్నారు. ఈ నిర్ణయం తో ఎస్సీ, ఎస్టీ బిసి రిజర్వేషన్ల ఖాతాల్లో కోత విధించలదేన్నారు. వారి రిజర్వేషన్లు తగ్గే అవకాశాల్లేవన్నారు. అందుకే మోడీ ప్రభుత ్వం సబ్ కా సాత్..సబ్ కా వికాస్..లో భాగంగా అన్ని కులాలకు, వర్గాలకు సమన్యాయం కల్పిస్తూ ఎన్డీఏ ప్రభుత్వం చేపట్టి చర్య అని పేర్కొన్నారు. అన్ని మతాల్లోనూ పేదలకు న్యాయం చేయడానికి తీసుకున్న నిర్ణయమన్నారు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం రాజ్యాంగ విరుద్దమైన మతపరమైన రిజర్వేషన్లు కలి ంచేందుకు తహతహలాడుతోన్న కాంగ్రెస్, టిఆర్‌ఎస్ పార్టీలకు గుణపాఠం చెప్పా లని ప్రజలను కోరుతున్నానని వెల్లడించారు.

ఇబిసి రిజర్వేషన్ల పెంపు రాజకీయ లబ్ధికే

ప్రధాని నిర్ణయంపై కాంగ్రెస్, టిజెఎస్ నేతల స్పందన

హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త: అగ్రకులాల్లో ఆర్థికంగా వెనుకబడిన (ఈబీసీ) వారికి 10 శాతం రిజర్వేషన్ పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఎన్నికల జిమ్మిక్కేనని టీ కాంగ్రెస్ నేతలు వ్యాఖ్యానించారు. సార్వత్రిక ఎన్నికల ముందు ప్రధాని మోడీ తీసుకున్న నిర్ణయంతో ఒరిగేమీ లేదని పేర్కొన్నారు. ఈమేరకు ఈబీసీ రిజర్వేషన్ల కోటా పెంపుపై సోమవారం కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి.హనుమంతరావు మాట్లాడుతూ ఎన్నికల ముందు వాగ్దానాలు చేయడం రాజకీయ నాయకులకు పరిపాటిగా మారిందని విమర్శించారు. తెలంగాణ సీఎం కేసీఆర్ ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని అసెంబ్లీలో బిల్లు పాస్ చేసి పంపిస్తే అక్కడ బిల్లు పాస్ కాలేదని గుర్తు చేశారు. ఇప్పుడు మోదీ కొత్త అస్త్రం తెరపైకి తెచ్చారనీ, ఎన్నికలు దగ్గర పడటంతో అగ్ర కులాల ఓటర్లను ఆకట్టుకునేందుకు మోడీ 10 శాతం రిజర్వేషన్ అంశం తీసుకువచ్చారని ఆరోపించారు. 25 ఏళ్ల క్రితం అమలైన మండల కమిషన్ 27 శాతం ఉంటే దాన్ని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. స్థానిక సంస్థలలో తమ రిజర్వేషన్ కోటాను తగ్గించారనీ, మరి కొత్తగా 10 శాతం రిజర్వేషన్ల పెంపు ఎలా అమలవుతుందో అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు.

రిజర్వేషన్లు 50 శాతం మించడానికి వీల్లేదు : శ్రీధర్‌బాబు

ఈబీసీ రిజర్వేషన్‌లను పెంచుతూ ప్రధాని మోడీ తీసుకున్న నిర్ణయం బిజెపి ఎన్నికల జిమ్మిక్కని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు విమర్శించారు. కేంద్రం పార్లమెంటులో ఈ బిల్లును ప్రవేశపెట్టనున్న సందర్భంగా అసలు విషయం బయటపడుతుందని పేర్కొన్నారు. రిజర్వేషన్లు 50 శాతం మించడానికి వీల్లేదనీ, అలాంటప్పుడు వీటిని ఏ విధంగా అమలు చేస్తారో ప్రధాని మోడీ చెప్పలేదని వ్యాఖ్యానించారు. ప్రధాని మోడీ ఎన్నికల ముందు చర్చ చేసి ఓట్లు దండుకోవాలని చూస్తున్నారనీ, బీజేపీకి ఈబీసీ వర్గాల ప్రజలపై చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. ఎన్నికైన వెంటనే రిజర్వేషన్ల గురించి ఎందుకు ఆలోచించలేదని ఆయన ప్రశ్నించారు.

మూడు నెలల సమయం సరిపోదు : కోదండరామ్

ఈబీసీ రిజర్వేషన్ల పెంపు హడావుడిగా తీసుకున్న నిర్ణయమని టీజేఎస్ అధ్యక్షుడు ప్రొ.కోదండరాం అన్నారు. ఈ రిజర్వేషన్ల బిల్లు పార్లమెంటు ఉభయ సభల్లో ఆమోదం పొందడం అంత తేలిక కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ముందుగా ఈ బిల్లుకు సంబంధించి రాజ్యాంగ సవరణ చేయాల్సి ఉంటుందనీ, దీనికి ఉభయ సభలు ఆమోదం తెలపాలని పేర్కొన్నారు.

ఆసీస్‌గడ్డపై కోహ్లీసేన నయా చరిత్ర!

- 72 ఏళ్ల రికార్డు బద్దలు
- నెరవేరిన టీమిండియా దశాబ్దాల కల...
- 2-1తో కోహ్లీసేన చారిత్రక సిరీస్ విజయం...



సిడ్నీ: ఆస్ట్రేలియా గడ్డపై కోహ్లీసేన చరిత్ర సృష్టించింది. బోర్డర్-గవాస్కర్ టెస్టు సిరీస్‌ను కైవసం చేసుకుని రికార్డులు తిరగరాసింది. 72ఏళ్ల నుంచి అందని ద్రాక్షగా మిగిలిపోయిన టెస్టు సిరీస్‌ని ఎట్టకేలకు భారత్ జట్టు సోమవారం చేజిక్కించుకుని సరికొత్త రికార్డు నెలకొల్పింది. ఆస్ట్రేలియా గడ్డపై తొలిసారి సిరీస్ గెలిచి సగర్వంగా నిలిచింది. 4టెస్టుల సిరీస్‌ను 2-1తేడాతో భారత్ కైవసం చేసుకోవడంతో 72ఏళ్ల నిరీక్షణకు తెరపడింది. దీంతో టీమిండియా దశాబ్ధాల కల నెరవేరింది. ఆసీస్ గడ్డపై ఇన్నేళ్ల తర్వాత తొలి టెస్టు సిరీస్‌ను టీమిండియా కైవసం చేసుకుని దిగ్గజాలకు కూడా సాధ్యం కాని బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని కోహ్లీసేన సాకారం చేసింది. గతంలో 1980-81, 1985-86, 2003-04 పర్యటనల్లో భారత్ సిరీస్‌ను డ్రాగా చేసుకుంది. ఇప్పటివరకు ఆస్ట్రేలియా గడ్డపై ఆడిన 47టెస్టుల్లో భారత్‌కు 7 విజయాలు దక్కాయి. 1947 నుంచి ఆస్ట్రేలియా పర్యటనకి 12సార్లు వెళ్లిన భారత్ జట్టు...అక్కడ టెస్టు సిరీస్ గెలవడం మాత్రం ఇదే తొలిసారి.

కంగారుల గడ్డపై దశాబ్ధాల టీమిండియా పర్యటనని ఒకసారి పరిశీలిస్తే...

1947-48లో ఐదు టెస్టుల సిరీస్‌ను ఆస్రేలియా 4-0తో కైవసం చేసుకుంది.
1967-68లో ఐదు టెస్టుల సిరీస్‌ను ఆస్ట్రేలియా 4-0తో గెలుచుకుంది.
1977-78లో ఐదు టెస్టుల సిరీస్‌ను ఆస్ట్రేలియా 3-2తో కైవసం చేసుకుంది.
1980-81లో మూడు టెస్టుల సిరీస్ 1-1తో డ్రాగా ముగిసింది.
1985-86లో మూడు టెస్టుల సిరీస్ 0-0తో డ్రాగా ముగిసింది.
1991-92లో ఐదు టెస్టుల సిరీస్‌ను ఆస్ట్రేలియా 4-0తో కైవసం చేసుకుంది.
1999-2000లో మూడు టెస్టుల సిరీస్‌ను ఆస్ట్రేలియా 3-0తో కైవసం చేసుకుంది.
2003-04లో నాలుగు టెస్టుల సిరీస్ 1-1తో డ్రాగా ముగిసింది.
2007-08లో నాలుగు టెస్టుల సిరీస్‌ను ఆస్ట్రేలియా 2-1తో గెలుచుకుంది.
2011-12లో నాలుగు టెస్టుల సిరీస్‌ను ఆస్ట్రేలియా 4-0తో కైవసం చేసుకుంది.
2014-15లో నాలుగు టెస్టుల సిరీస్‌ను ఆస్ట్రేలియా 2-0తో కైవసం చేసుకుంది.
2018-19లో తొలిసారి టీమిండియా నాలుగు టెస్టుల సిరీస్‌ను 2-1తో కైవసం చేసుకుంది.

డ్రాగా ముగిసిన చివరి టెస్టు....

వరుణుడు అంతరాయం కలిగించడంతో ఆఖరి రోజు ఆట రద్దై చివరి టెస్టు డ్రాగా ముగిసింది. దీంతో సిరీస్‌ను 3-1తో ముగించాలన్న భారత్ ఆశలు మాత్రం నెరవేరలేదు. మూడో టెస్టు గెలుపుతోనే భారత్‌కు సిరీస్ విజయం దాదాపు ఖాయమైంది. ఇక చివరిదైన నాలుగో టెస్టుల్లో టీమిండియా పట్టుబిగించి ఆసీస్‌ను పాలోఆన్‌లోకి నెట్టింది. దీంతో అందరూ సిరీస్‌ను విజయంతో ముగిస్తారని అనుకున్నారంతా. అయితే, ఆ ఆశలపై వరుణుడు నీళ్లు చల్లాడు. కుల్‌దీప్ 5 వికెట్లతో విజృంభించడంతో ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 300పరుగులకు ఆలౌట్ అయ్యింది. 322 పరుగుల భారీ ఆధిక్యం సాధించిన భారత్...ఆసీస్‌ను పాలోఆన్‌కు ఆహ్వానించింది. వెలుతురులేమితో నాలుగోరోజు ఆట నిలిచిపోయే సమయానికి ఆస్ట్రేలియా రెండో ఇని న్నింగ్స్‌లో వికెట్ నష్టపోకుండా 6 పరుగులు చేసింది. అనంతరం ఆటకు వర్షం అంతరాయం కలిగించడంతో నాలుగోరోజు ఆట ముగిసింది. వరుణుడు తన ప్రతాపాన్ని కొనసాగించడంతో ఐదో రోజు ఆట ఒక్క బంతి కూడా పడకుండానే తుడిచి పెట్టుకుపోయింది. దీంతో 2-1తో ఆధిక్యంలో ఉన్న భారత్ సిరీస్‌ను కైవసం చేసుకుంది. భారత్ జట్టు టెస్టు సిరీస్ గెలవడంలో మిడిలార్డర్ బ్యాట్స్‌మెన్ చతేశ్వర్ పుజారా క్రియాశీలక పాత్ర పోషించాడు. సిరీస్‌లో జరిగిని 4 టెస్టుల్లో ఏకంగా మూడు శతకాలు సాధించిన పుజారా...ఏడు ఇన్నింగ్స్‌ల్లో కలిపి మొత్తం 521 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అతనితో పాటు రిషబ్‌పంత్ 350 పరుగులు, కెప్టెన్ విరాట్ కోహ్లీ 282 పరుగులతో ఆకట్టుకున్నారు. బౌలింగ్‌లోనూ భారత్ ఫాస్ట్ బౌలర్లు ఆసీస్ పేసర్ల కంటే మెరుగ్గా రాణించారు. జస్‌ప్రీత్ బుమ్రా 21 వికెట్లతో కెరీర్‌లో అత్యుత్తమ గణాంకాల్ని నమోదు చేయగా అతని తర్వాత మహ్మద్ షమీ 16, ఇషాంత్ శర్మ 11 వికెట్ల తో మెరిశారు. ఈ సిరీస్‌లో మూడు సెంచరీలు నమోదు చేసిన భారత నయావాల్ పుజారా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌తో పాటు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌ను గెలుచుకున్నాడు.



4టెస్టుల సిరీస్‌లో భారత్ విజయాలు ఇలా....

అడిలైడ్ వేదికగా జరిగిన తొలి టెస్టులో 31 పరుగుల తేడాతో టీమిండియా విజయం సాధించగా... ఆతర్వాత పెర్త్ టెస్టులో 146 పరుగులతో ఆస్ట్రేలియా, మెల్‌బోర్న్ టెస్టులో 137 పరుగుల తేడాతో భారత్ గెలుపొందిన విషయం తెలిసిందే. కెప్టెన్ విరాట్ కోహ్లీ శతకం సాధించిన పెర్త్ టెస్టులో ఓడిపోయిన టీమిండియా...పుజారా సెంచరీలు బాదిన అడిలైడ్, మెల్‌బోర్న్‌లో అలవోక విజయాల్ని అందుకుంది. తాజాగా సిడ్నీ టెస్టులోనూ చతేశ్వర పుజారా (373బంతుల్లో 22ఫోర్లతో 193)శతకం సాధించగా..డ్రాగా ముగించింది.


ఈవిజయం నాకు ప్రపంచకప్ కంటే గొప్పది : కోహ్లీ



సిడ్నీ: ఆస్ట్రేలియాలో తొలిసారి భారత్ టెస్టు విజయాన్ని నమోదు చేయడంతో ఆసీస్‌గడ్డపై సిరీస్ విజయాన్ని నమోదు చేసిన తొలి ఆసియా కెప్టెన్‌గా విరాట్‌కోహ్లీ చరిత్ర పుటల్లోకెక్కాడు. చివరిదైన నాలుగో టెస్టు డ్రాగా ముగియడంతో సిరీస్ భారత్ వశమైంది. 2011 ప్రపంచకప్ విజయం కంటే....ఈ గెలుపు తనకు ఎంతో గొప్పదని కోహ్లీ పేర్కొన్నాడు. ట్రోఫీ ప్రధానోత్సవం అనంతరం కోహ్లీ మీడియాతో మాట్లాడాడు. ఈ విజయం నా కెరీర్‌లో ఎంతో ఉత్తమమైనది. భారత్ ప్రపంచకప్ గెలిచినప్పుడు....ఆ జట్టులో నేను చిన్నవాడిని. ఆ సమయంలో జట్టులోని ప్రతి ఒక్కరూ విజయంతో ఎంతో భావోద్వేగానికి గురవడం నేను చూశా. అయితే నేను అప్పుడు అలా ఫీల్ కాలేకపోయా. ఇక్కడికి మూడుసార్లు వచ్చిన అనంతరం విజయం ఎంత కఠినమో తెలిసొచ్చింది. నేను టెస్టు కెప్టెన్‌గా ఆస్ట్రేలియా గడ్డపైనే బాధ్యతలు చేపట్టా. ఇక్కడి నుంచే మార్పు ప్రారంభమైంది. ఇప్పుడు ఈ విజయం ఎంతో ప్రత్యేకమైనదని కోహ్లీ అన్నాడు. మా ఆటగాళ్లను చూసి నేను గర్వపడుతున్నా. ఇది వారి విజయమే. ముఖ్యంగా బౌలర్లు ప్రదర్శించిన ఆధిపత్యం గతంలో ఎప్పుడూ నేను చూడలేదు. ఇక్కడే కాదు ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికాల్లో కూడా బౌలర్లు మెరుగైన ప్రదర్శన చేశారు. ఈవిజయం యువ జట్టుకు ఒక పునాదిరాయి లాంటిదని విరాట్ అన్నాడు. తొలిసారి ఆస్ట్రేలియాలో టెస్టు విజయాన్ని నమోదు చేసిన కోహ్లీసేనను ఆసీస్ కెప్టెన్ పైన్ కూడా అభినందించారు.

భారత్‌గర్వపడేలా చేశారు

కోహ్లీ సేనకు రాష్ట్రపతి కోవింద్ ప్రశంస



న్యూఢిల్లీ: కోహ్లీసేన సరికొత్త చరిత్రను లిఖించింది. ఆస్ట్రేలియాపై 2-1తేడాతో చారిత్రక సిరీస్ విజయాన్ని నమోదు చేసింది. చివరిదైన నాలుగో టెస్టు వర్షం కారణంగా డ్రాగా ముగియడంతో 2-1తేడాతో ఈ సిరీస్‌ను భారత్ కైవసం చేసుకుంది. ఆస్ట్రేలియా గడ్డపై సిరీస్ గెలవాలన్న దశాబ్ధాల కల నెరవేరడంతో క్రికెట్, సినీ, రాజకీయ ప్రముఖులు కోహ్లీసేపై ట్విట్టర్‌లో ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. భారత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ టీమిండియాకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

-ఆస్ట్రేలియాలో తొలిసారిగా టెస్టు సిరీస్‌ను గెలిచినందుకు కోహ్లీసేనకు శుభాభినందనలు. టీమిండియా ఆల్‌రౌండ్ ప్రతిభ మమ్మల్ని గర్వపడేలా చేసింది. దీన్నే అలవరుచుకోండి : **రామ్‌నాథ్ కోవింద్, భారత రాష్ట్రపతి**

- ఆస్ట్రేలియాలో టెస్టు సిరీస్ గెలిచి కోహ్లీసేన చరిత్ర సృష్టించింది : **ఐసిసి**

- మరిచిపోలేని ఈ విజయాల్ని అందించిన టీమిండియాకు అభినందనలు. భారత్‌లోని ప్రతి క్రికెట్ అభిమాని గర్వపడు తున్నాడు. టీమిండియా సమిష్టి కృషితోనే ఈ విజయం సాధ్యమైంది : **వీరేంద్ర సెహ్వాగ్**
- టీమిండియా అద్భుతంగా ఆడింది. మిమ్మల్ని చూసి గర్వపడుతున్నా. భారత బ్యాటింగ్ లైనప్‌కి వెన్నముకగా నిలిచిన పుజారాకు అభినందనలు. కీపిటప్. బుమ్రా బౌలింగ్ అద్భుతం : **హార్భజన్‌సింగ్**
- తొలిసారిగా ఆసీస్‌లో సిరీస్ నెగ్గిన టీమిండియాకు అభినందనలు. మీ ప్రదర్శన

ఎంతో నచ్చింది : మిచెల్ జాన్సన్; ఆసీస్ మాజీ క్రికెటర్

- ఈ చారిత్రక విజయం ప్రతి భారతీయుడిని గర్వపడేలా చేసింది : **మహ్మద్ కైఫ్, మాజీ క్రికెటర్**
- కెప్టెన్ కోహ్లీకి అభినందనలు. టీమిండియా బాగా ఆడింది : అమిత్ మిశ్రా
- ఇండియన్ క్రికెట్ టీం జిందాబాద్: అనుపమ్ ఖేర్, బాలీవుడ్ నటుడు.
- బాగా ఆడాడు. టీమిండియాకు అభినందనలు : శివరాజ్‌సింగ్ చౌహాన్, మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి

క్రికెట్ బుకీ సంజీవ్‌చావ్లాను

భారత్‌కు అప్పగిస్తాం!



లండన్: క్రికెట్ బుకీ సంజీవ్ కుమార్ చావ్లాను భారత్‌కు అప్పగించేందుకు మార్గం సుగమమైంది. అక్టోబర్ 2017న వెస్ట్‌మినిస్టర్ మ్యాజిస్ట్రేట్స్ కోర్టు ఇచ్చిన తీర్పుని పున:పరిశీలించిన హైకోర్టు అతడిని భారత్‌కు అప్పగించాలని తీర్పు వెలువరించింది. ఈ తీర్పు భారత్‌కు లీగల్‌గా గొప్ప విజయం కావడం విశేషం. 2000లో జరిగిన మ్యాచ్ ఫిక్సింగ్ కేసులో దక్షిణాఫ్రికా ఆటగాడు హ్యాన్సీక్రోన్జేకు సంబంధమున్న భారత బుకీ సంజీవ్ కుమార్ చావ్లా ఆ ఘటన తర్వాత లండన్‌లో తలదాచుకున్నాడు. దీంతో అతడిని భారత్‌కు అప్పగించాలని వెస్ట్‌మినిస్టర్ మ్యాజిస్ట్రేట్స్ కోర్టులో భారత హోం సెక్రటరీ తరుపన పిటిషన్ దాఖలైంది. ప్రపంచంలోని చాలా దేశాలు మానవహక్కుల విషయంలో చాలా కఠినమైన నిబంధనలను పాటిస్తాయి. తమ వద్దనుంచి నేరగాడిని తీసుకువెళ్లిన దేశాల్లో మానవహక్కుల ఉల్లంఘన జరుగుతుందని భావిస్తే అవి నేరస్థుల అప్పగింతకు అంగీకరించవు. ఈ నిబంధన భారత్‌కు నేరస్తులను అప్పగించే విషయంలో అడ్డుగా మారింది. భారత పిటిషన్‌పై విచారణ జరిపిన వెస్ట్‌మినిస్టర్ మ్యాజిస్ట్రేట్ కోర్టు భారత్‌లోని జైళ్లలో మానవహక్కుల ఉల్లంఘనలు చోటు చేసుకుంటాయని, దీంతో క్రికెట్ మ్యాచ్ ఫిక్సింగ్ కేసుతో సంబంధం ఉన్న బుకీని ఇండియాకు అప్పగించేందుకు వ్యతిరేకించింది. అయితే, తాజాగా అక్కడి హైకోర్టు మాత్రం నవంబర్ నెలలో ఢిల్లీలోని తీహార్ జైల్లో అలాంటి మానవ హక్కుల ఉల్లంఘన జరగడంలేదని అతడిని భారత్‌కు అప్పగించాలని వెస్ట్‌మినిస్టర్ మ్యాజిస్ట్రేట్స్ కోర్టు తీర్పుని సవరించింది. దీంతో 2000 స్పాట్ ఫిక్సింగ్ కేసుతో సంబంధం ఉన్న భారత క్రికెట్ బుకీ సంజీవ్ చావ్లాను త్వరలోనే అక్కడి అధికారులు భారత్‌కు అప్పగించనున్నారు. లండన్‌లోని భారత అప్పగింత కేసుల తరుపున వాదిస్తోన్న క్రౌన్ ప్రాసిక్యూషన్ సర్వీస్ అధికార ప్రతినిధి మాట్లాడుతూ హైకోర్టు తీర్పు అనంతరం ఈ కేసు తిరిగి వెస్ట్‌మినిస్టర్ మ్యాజిస్ట్రేట్ కోర్టు డిస్ట్రిక్ట్ జడ్జి వద్దకు పంపబడుతుందని పేర్కొన్నారు. జనవరి 7న జిల్లా జడ్జి ఇచ్చిన తీర్పును కొట్టివేసి, హైకోర్టు తీర్పుని హోం సెక్రటరీకి పంపుతారు. హోంసెక్రటరీకి ఈకేసుకు సంబంధించిన ఉత్తర్వులు అందిన తర్వాత రెండు నెలలలోపే అతడిని అప్పగించే తేదీని ఖరారు చేస్తుందని అన్నారు. నిజానికి భారత్‌లోని జైళ్లలో మానవహక్కుల ఉల్లంఘనపై ఇప్పటికే కొన్ని విమర్శలు ఉన్నాయి. ఆ విమర్శలను తమకు అనుకూలంగా మలుచుకుని నేరస్తుల తరపు న్యాయవాదులు విదేశీ కోర్టుల్లో బలంగా వాదిస్తున్నారు. క్రికెట్ బుకీ సంజీవ్ చావ్లా, పురూలియా ఆయుధాల జారవిడత కేసులో నిందితుడు కిమ్‌డేవీ, సిక్కు ఉద్యమకారుడు కరమ్‌జీత్ సింగ్‌లు ఈ కారణాలు చూపే భారత్‌కు కాకుండా విదేశాల్లో తప్పించుకుని తిరుగుతున్నారు.

మా బౌలర్లను మోకరిల్లేలా చేశాడు: ఇయాన్ చాపెల్



సిడ్నీ:టీమిండియా ఆటగాడు చతేశ్వర పుజారా అద్భుతమైన తీరుతో తమ బౌలర్లను మోకరిల్లేలా చేశాడని ఆసీస్ దిగ్గజ ఆటగాడు ఇయాన్ చాపెల్ పేర్కొన్నాడు. కోహ్లీ కింగ్‌డమ్‌లో అసాధారణ బ్యాటింగ్‌తో పుజారా ఆకట్టుకున్నాడంటూ చాపెల్ ప్రశంసించాడు. నాలుగు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌ను టీమిండియా 2-1తో సొంతం చేసుకుని ఆసీస్‌గడ్డపై చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా చాపెల్ మాట్లాడుతూ....భారత క్రికెట్‌లో ఇప్పుడు విరాట్ కోహ్లీ రాజు కావొచ్చు. కానీ..ఆ రాజ్యంలో పుజారా కూడా ఎన్నో గౌరవాలకి అర్హుడని నిరూపించాడు. ఈసిరీస్‌లో టీమిండియాకు ఎంతో మంచి జరిగింది. సిరీస్ చేజిక్కించుకోవడమే కాదు...పుజారాలోని పట్టుదల, క్రమశిక్షణ, ఓపిక విలువు తెలిసిందని కొనియాడాడు. పుజారా అద్భుతమైన బ్యాటింగ్ నుంచి మా జట్టు చాలా నేర్చుకుని ఉంటుంది. సుదీర్ఘ సమయం క్రీజులో నిలిచిన పుజా రా....భీకరమైన ఆస్ట్రేలియా బౌలర్లని సైతం అసహనంతో మోకాళ్లపై కూలబడేలా చేశాడు. ఆస్ట్రేలియాలో మూడు సెంచరీలు చేసిన అతడు సునీల్ గవాస్కర్ రికార్డును సమం చేశాడు. ఆసీస్ గడ్డపై ఏడు ఇన్నింగ్స్‌ల్లో మూడు సెంచరీలు సాధించి 521 పరుగులు చేయడం అంటే సాధారణ విషయం కాదు. పటిష్టమైన మా బౌలింగ్ లైనప్‌ను కకావికలం చేసి మరీ శతకాలపై శతకాలు సాధించాడని చాపెల్ ప్రశంసలు కురిపించాడు.

విజయదరహాసంతో

కోహ్లీసేన స్టెప్పులు

సిడ్నీ: టీమిండియా చారిత్రక టెస్టు సిరీస్ విజయాన్ని నమోదు చేయడంతో మ్యాచ్ అనంతరం ఈ చిరస్మరణీయ విజయాన్ని కోహ్లీసేన సిడ్నీ మైదానంలో వినూత్నంగా జరుపుకుంది. విజయం అనంతరం ఆటగాళ్లు మైదానంలో స్టెప్పులు వేశారు. వికెట్ కీపర్ రిషబ్‌పంత్ కొరియోగ్రఫీలో వీరంతా డ్యాన్స్ చేయడం విశేషం. ఎలా స్టెప్పులు వేయాలో పంత్ వారికి నేర్పించాడు. అయితే ఈ సిరీస్‌లో మూడు శతకాలు బాదిన పుజారా....సహచర ఆటగాళ్లతో కలిసి స్టెప్పులు వేసేందుకు కాస్త ఇబ్బందిపడ్డాడు. ఇందుకు సంబందించిన వీడియో వైరల్‌గా మారింది. మ్యాచ్ అనంతరం మీడియా సమావేశంలో ఈ డ్యాన్స్‌పై విలేకర్లు ప్రశ్నించారు కూడా. ఆ వీడియోలో పుజారా ఏదో చేయడానికి ప్రయత్నించాడు. అది ఏంటి...? అని అడగ్గా...రిషబ్‌పంత్‌నే అడగండి. పంత్ వచ్చి ఇలా చేయాలి అంటే....మేం దాన్ని ఫాలో అయ్యాం. చాలా సులువైన స్టెప్పులు అవి...కానీ పుజారా చేయలేకపోయారని నవ్వుతూ కోహ్లీ సమాధానమిచ్చాడు. అనంతరం కోహ్లీసేన భారత్ ఆర్మీ అనే గ్లోబల్ ఫ్యాన్ గ్రూప్‌తో కలిసి స్టెప్పులేసింది. మేరే దేశ్ కీ ధర్తీ అనే పాటకు కోహ్లీతో పాటు ఇతర క్రికెటర్లు కూడా డ్యాన్సులతో సంబరాలు జరుపుకున్నారు. వారంతా డ్యాన్స్ చేస్తున్నప్పుడు తీసిన వీడియో బిసిసిఐ ట్విట్టర్ వేదికగా పంచుకుంది. భారత్ ఆర్మీ గ్రూప్ టీమిండియాకు తమ స్టైల్‌లో స్వాగతం పలికిందని క్యాప్షన్‌లో పేర్కొంది.

ఆసీస్‌గడ్డపై సిరీస్ గెలిచిన

ఆసియా కెప్టెన్ కోహ్లీనే

సిడ్నీ: కోహ్లీసేన భారత టెస్టు క్రికెట్‌లో చరిత్ర సృష్టించింది. ఆస్ట్రేలియాను వారి సొంత గడ్డపైనే మట్టికరిపించి తన సత్తాను క్రికెట్ ప్రపంచానికి చాటింది. ఆస్ట్రేలియాలో తొలి సిరీస్ విజయాన్ని నమోదు చేసి బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని సగర్వంగా ముద్దాడింది. ఈవిజయంతో భారత అభిమానుల చిరకాల స్వప్నం నెరవేరింది. నాలుగో టెస్టు ఐదో రోజు ఆట వర్షం కారణంగా రద్దు కావడంతో భారత్ 2-1తేడాతో సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఈ సిరీస్ విజయంతో భారత్ మరికొన్ని మైలురాళ్లను చేరుకుంది. ఆ విశేషాలు చూద్దాం.

- 72ఏళ్ల తర్వాత ఆసీస్ గడ్డపై భారత్‌కు తొలి సిరీస్ విజయమిది. గతంలో 1980-81, 1985-86, 2003-04 పర్యటనల్లో భారత్ సిరీస్‌ను డ్రా చేసుకుంది. ఇప్పటివరకు ఆస్ట్రేలియా గడ్డపై ఆడిన 47టెస్టుల్లో భారత్‌కు 7 విజయాలు దక్కాయి.
- ఆస్ట్రేలియా గడ్డపై సిరీస్ గెలిచిన తొలి ఆసియా కెప్టెన్ విరాట్ కోహ్లీనే.

-దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా దేశాల్లో భారత్ సిరీస్ విజయాలను నమోదు చేసింది.

- 1967-68లో న్యూజిలాండ్‌లో 3-1తేడాతో, 1971లో ఇంగ్లాండ్‌లో 1-0తేడాతో, 1986లో ఇంగ్లాండ్‌లో 2-0తేడాతో, 2008-09లో న్యూజిలాండ్‌లో 1-0తేడాతో, 2018-19లో ఆస్ట్రేలియాలో 2-1తేడాతో భారత్ సిరీస్ విజయాలను సొంతం చేసుకుంది.

విరాట్ కోహ్లీ నేతృత్వంలో విదేశీగడ్డపై సిరీస్ విజయాలు...

2015లో శ్రీలంకలో 2-తేడాతో, 2016లో వెస్టిండీస్‌లో 2-0తేడాతో, 2016లో వెస్టిండీస్‌లో 2-0తేడాతో, 2017లో శ్రీలంకలో 3-0తేడాతో, 2018-19 ఆస్ట్రేలియాలో 2-1తేడాతో విజయాలు నమోదు చేసింది.

ఆస్ట్రేలియాలో పర్యాటక జట్లు నమోదు చేసిన విజయాలు...

ఇంగ్లాండ్ రికార్డు స్థాయిలో 13సార్లు ఆసీస్ గడ్డపై సిరీస్ విజయాలు నమోదు చేయగా....విండీస్

ప్రపంచ జట్టులో ఆడతా యువరాజ్ సింగ్



కోల్‌కతా: ఇంగ్లాండ్‌లో నిర్వహించే ఐసిసి వన్డే ప్రపంచకప్‌లో ఆడేందుకు శక్తివంచన లేకుండా ప్రయత్ని స్తున్నానని టీమిండియా ప్రపంచకప్‌ల హీరో యువరాజ్‌సింగ్ ఆశాభావం వ్యక్తం చేశాడు. కెరీర్‌లో అత్యుత్తమ ంగా ఆడుతున్నప్పుడే ఆటకు వీడ్కోలు పలకాలని ఆశపడుతున్నట్లు వెల్లడించాడు. బెంగాల్ జట్టుతో రంజీ మ్యాచ్ ఆడుతున్న యువీ....క్రికెట్ నాకన్నీ ఇచ్చింది. ఆటకు వీడ్కోలు పలికేటప్పుడు అత్యుత్తమంగా ఉండాలని కోరుకుంటున్నా. బాధతో వెళ్లిపోవద్దని తెలిపాడు. క్రికెట్ నాకు అన్నీ ఇచ్చింది. ఆటను వీడేటప్పుటు అత్యు త్తమ దశలో ఉండాలనుకుంటున్నా. ఎలాంటి పశ్చాత్తాపం లేకుండా నిష్క్రమించాలి. ప్రస్తుతం రంజీ ట్రోఫీ చివరి లీగ్ మ్యాచ్ ఆడబోతున్నా. తర్వాత జాతీయ టీ20 టోర్నీలో పాల్గొనాలి. ఆపై ఐపిఎల్ ఉంది. అన్నిం టిలోనూ అత్యుత్తమ ప్రదర్శన చేస్తానని ఆశిస్తున్నానని యువీ చెప్పాడు. ఆస్ట్రేలియాలో అదరగొడుతున్న టీమి ండియాపై యువీ ప్రశంసలు కురిపించాడు. టీమిండియా బ్యాటింగ్ గతంలో కన్నా మెరుగ్గా ఉంది. ఆటగా ళ్లంతా బాగా కష్టపడుతున్నారు. ముఖ్యంగా పుజారా, కోహ్లీ, బుమ్రా. బ్యాటింగ్ ఆర్డర్‌లో దిగువన వచ్చి రిషబ్ పంత్ పరుగులు చేయడం టీమిండియాకు బలం. పంజాబ్ యువ కెరటం, అండర్-19 సంచలనం శుభ్‌మ న్‌గిల్ ప్రపంచకప్ తర్వాత టీమిండియాకు ప్రాతినిథ్యం వహిస్తాడని యువీ ధీమా వ్యక్తం చేశాడు. ఈ సీజన్ లో అతడు 7 మ్యాచుల్లో 125.80సగటుతో 629 పరుగులు చేశాడు. యువ ఆటగాళ్లను ప్రోత్స హించాలని యువీ పేర్కొన్నాడు.

రన్నరప్‌గా నిలిచిన

తెలంగాణ జట్టు

హైదరాబాద్: జాతీయ సీనియర్ సెపక్‌తక్రా చాంపియన్‌షిప్‌లో తెలంగాణ మహిళల జట్టు ఆకట్టుకుంది. జోధ్‌పూర్‌లో జరిగిన ఈ టోర్నీలో మహిళల రేగు ఈవెంట్‌లో తెలంగాణ రన్నరప్‌గా నిలిచింది. ఫైనల్లో తెలంగాణ 11-21, 16-21తో మణిపూర్ చేతిలో ఓడిపోయింది. అంతకుముందు జరిగిన సెమీఫైనల్లో తెలంగాణ 11-21, 21-17, 26-24తో సీమ సురక్షాబల్ (ఎస్‌ఎస్‌బి)పై, క్వార్టర్స్‌లో 21-16, 21-18తో ఒడిశాపై గెలుపొందింది. ఫైనల్ అనంతరం జరిగిన బహుమతి ప్రధాన కార్యక్రమంలో భారత సెపక్‌తక్రా సమాఖ్య కారదర్శి యోగేందర్ సింగ్ ముఖ్య అతిథిగా విచ్చేసి విజేతలకు ట్రోఫీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో భారత సెపక్‌తక్రా అధ్యక్షుడు ఎస్ఆర్ ప్రేమ్‌రాజ్ పాల్గొన్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 Air Surcharge: Delhi : 40 Ps.